


శ్రీ విళంబినామ సంవత్సర
రేలంగి తంగిరాల వారి
2018 - 2019
గంటల పంచాంగం

T.T.D.



ప్రచురణ
తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి

శ్రియై నమః

శ్రీ వేంకటేశాయ నమః

శ్రీ విళంబినామ సంవత్సర

సిద్ధాన్త పంచాఙ్గమ్

2018 - 2019

తిరుమల తిరుపతి దేవస్థానముల ఆస్థాన సిద్ధాంతి

శ్రీ తంగిరాల వేంకటకృష్ణ పూర్ణప్రసాద సిద్ధాంతిగారిచే విరచితము

తిరుమల తిరుపతి దేవస్థానముల ఆస్థాన పణ్డితులు

అప్పికట్ల శ్రీమాన్ పణ్డిత వేదాన్తం దేశికాచార్యులవారిచే పరిష్కృతము



తిరుమల తిరుపతి దేవస్థానముల కార్యనిర్వహణాధికారి వారగు

మహారాజశ్రీ **అనిల్ కుమార్ సింఘాల్**, ఐ.ఎ.ఎస్., గారిచే ప్రకటితము


తిరుపతి

2018



ॐ

ఓం నమో వేంకటేశాయ




శ్రీ వేంకటేశ భగవాన్

ఓమ్॥ మత్వాదౌ శరణం వ్రజేతి చరణౌ సంసారసిన్ధుస్తదా
జానుం సంస్పశతీతి జానుమపి పాణిభ్యాం స్వయం దర్శయన్।
శేషాద్రౌ జగతోఽస్య రక్షణధియాఽ తిష్ఠద్దయాసాగరః
సశ్శ్రేయాంసి చతుర్భుజః కలయతాం శ్రీ శ్రీనివాసః ప్రభుః॥

కీ.శే. శ్రీమాన్ పణ్డిత వేదాన్తం జగన్నాథాచార్యః
తిరుమల తిరుపతి దేవస్థాన ఆస్థాన విద్వాన్

ॐ

ఓం పద్మావత్యై నమః



శ్రీ పద్మావతీ దేవి

ఓమ్॥ ఈశానాం జగతోస్య వేంకటపతేర్విష్ణోః పరాం ప్రేయసీం
తద్వక్షస్థల నిత్యవాసరసికాం తత్క్షాంతి సంవర్ధినీమ్।
పద్మాలంకృతపాణిపల్లవయుగాం పద్మాసనస్థాం శ్రియం
వాత్సల్యాదిగుణోజ్జ్వలాం భగవతీం వందే జగన్మాతరమ్॥

పూర్వాచార్య!

నిత్యధ్యాన శ్లోకములు

శ్రీ వేంకటేశ్వర స్తోత్రం :

శ్లో॥ శ్రియఃకాన్తాయ కళ్యాణ। నిధయే నిధయేఽర్థినాం।
శ్రీ వేంకట నివాసాయ। శ్రీనివాసాయ మంగళం॥

శ్రీ సరస్వతీ స్తోత్రం:

శ్లో॥ సరస్వతీ త్వియందృష్ట్వా। వీణాపుస్తకధారిణీ।
హంసవాహన సంయుక్తా। విద్యాదానకరీమమ॥

శ్రీ హయగ్రీవ స్తోత్రం :

శ్లో॥ జ్ఞానానంద మయం దేవం। నిర్మల స్ఫటికాకృతిమ్।
ఆధారం సర్వ విద్యానాం। హయగ్రీవముపాస్మహే॥

శ్రీ విఖనసాచార్య స్తోత్రం :

శ్లో॥ శ్రౌతస్మార్తాదికం కర్మ। నిఖిలం యేన సూత్రితం।
తస్మై సమస్త వేదార్థవిదే విఖనసే నమః॥

శ్రీ గురు ప్రార్థన :

శ్లో॥ నిత్యానందైక కందాయ। నిర్మలాయ చిదాత్మనే।
జ్ఞానోత్తమాయ గురవే। సాక్షిణే బ్రహ్మణే నమః॥

నవగ్రహ ప్రార్థన :

శ్లో॥ ఆదిత్యాయచ సోమాయ। మంగళాయ బుధాయచ।
గురు శుక్ర శనిభ్యశ్చ। రాహవే కేతవే నమః॥

సూర్యస్తవం :

శ్లో॥ ఉదయే బ్రహ్మరూపశ్చ। మధ్యాహ్నేతు మహేశ్వరః।
అస్తకాలే స్వయం విష్ణుః। త్రిమూర్తిశ్చ దివాకరః॥

చంద్ర దర్శనం (నెలపొడుపు) :

శ్లో॥ క్షీరసాగర సంపన్న। లక్ష్మీప్రియ సహోదర।
హిరణ్య మకుటాత్ భాసిన్। బాలచంద్ర నమోస్తుతే॥

కర దర్శనం :

శ్లో॥ కరాగ్రే వసతే లక్ష్మీః। కరమధ్యే సరస్వతీ।
కరమూలే స్థితా గౌరీ। ప్రభాతే కరదర్శనం॥

నిద్రలేచునపుడు (భూప్రార్థన) :

శ్లో॥ సముద్ర వసనే దేవీ। పర్వతస్తన మండితే।
విష్ణుపత్ని నమస్తుభ్యం। పాదస్పర్శం క్షమస్వమే॥

పరాశర ప్రార్థన :

శ్లో॥ ధర్మజ్ఞం ధార్మికం ధీరం। ధర్మాత్మానం దయానిధిం।
ధర్మశాస్త్ర ప్రవక్తారం। పరాశరమునింభజే॥

పరమ భాగవతోత్తములు :

శ్లో॥ ప్రహ్లాద నారద పరాశర పుండరీక వ్యాసాంబరీష శుక శౌనక । భీష్మ దాల్భ్యాన్,
రుక్మాంగదార్జున వశిష్ఠ విభీషణాదీన్ పుణ్యానిమాన్ పరమభాగవతాన్ స్మరామి॥

గోమాత ప్రార్థన :

శ్లో॥ గావో మేమాతరస్సర్వా। గావోమే పితరస్సదా।
గావో మమాగ్రతస్సంతు। గావోమే సంతుపృష్టతః।
గావోమే పార్శ్వతస్సంతు। గవాంబృందేవసామ్యహం॥

తులసీ ప్రార్థన :

శ్లో॥ యన్మూలే సర్వతీర్థాని। యన్మధ్యే సర్వదేవతాః।
యదగ్రే సర్వ వేదాశ్చ। తులసీంత్వాం నమామ్యహమ్॥

అశ్వత్థ ప్రార్థన (రావిచెట్టు) :

శ్లో॥ మూలతో బ్రహ్మరూపాయ। మధ్యతో విష్ణురూపిణే।
అగ్రత శ్శివరూపాయ। వృక్షరాజాయతే నమః॥

బిల్వవృక్ష ప్రార్థన (మారేడు) :

శ్లో॥ త్రిదళం త్రిగుణాకారం। త్రినేత్రంచ త్రియాయుధం।
త్రిజన్మ పాపసంహారం। ఏకబిల్వం శివార్పణం॥

శ్రీ వేంకటేశ వజ్రకవచ స్తోత్రమ్

నారాయణం పరబ్రహ్మ సర్వకారణ కారణమ్,
ప్రపద్యే వేంకటేశాఖ్యం తదేవ కవచం మమ.

సహస్రశీర్షా పురుషో వేంకటేశ శ్శిరోఽవతు
ప్రాణేశః ప్రాణనిలయః ప్రాణాన్ రక్షతు మే హరిః.

ఆకాశరాట్ సుతానాథ ఆత్మానం మే సదావతు,
దేవదేవోత్తమోఽపాయా ద్దేహం మే వేంకటేశ్వరః.

సర్వత్ర సర్వకార్యేషు మంగాంబాజాని రీశ్వరః,
పాలయేన్మాం సదా కర్మసాఫల్యం నః ప్రయచ్ఛతు.

య ఏతద్వజ్రకవచ మభేద్యం వేంకటేశితుః,
సాయం ప్రాతః పఠేన్నిత్యం మృత్యుం తరతి నిర్భయః.

* * *

శ్రీ లక్ష్మ్యష్టోత్తరశతనామ స్తోత్రమ్

దేవ్యువాచ :

దేవదేవ మహాదేవ త్రికాలజ్ఞ మహేశ్వర,
కరుణాకర దేవేశ భక్తానుగ్రహకారక.
అష్టోత్తరశతం లక్ష్మ్యాః శ్రోతు మిచ్ఛామి తత్త్వతః.

ఈశ్వర ఉవాచ :

దేవి సాధు మహాభాగే మహాభాగ్య ప్రదాయకమ్,
సర్వైశ్వర్యకరం పుణ్యం సర్వపాప ప్రణాశనమ్.

సర్వదారిద్ర్యశమనం శ్రవణాద్భుక్తి ముక్తిదమ్,
రాజవశ్యకరం దివ్యం గుహ్యాద్గుహ్యతరం పరమ్.

దుర్లభం సర్వదేవానాం చతుష్షష్టికళాస్పదమ్,
పద్మాదీనాం వరాన్తానాం నిధీనాం నిత్యదాయకమ్.

సమస్తదేవ సంసేవ్య మణిమాద్యష్ట సిద్ధిదమ్,
కిమత్ర బహునోక్తేన దేవీ ప్రత్యక్షదాయకమ్.

తవ ప్రీత్యాద్య వక్ష్యామి సమాహితమనాః శృణు,
అష్టోత్తర శతస్యాస్య మహాలక్ష్మీస్తు దేవతా.

క్లీం బీజ పదమిత్యుక్తం శక్తిస్తు భువనేశ్వరీ,
అఙ్గన్యాసః కరన్యాసః స ఇత్యాది ప్రకీర్తితః.

ధ్యానమ్ :

వన్దే పద్మకరాం ప్రసన్న వదనాం సౌభాగ్యదాం భాగ్యదాం
హస్తాభ్యా మభయప్రదాం మణిగణైర్నానావిధైర్భూషితామ్,
భక్తాభీష్టఫలప్రదాం హరిహరబ్రహ్మాదిభిః సేవితాం,
పార్శ్వే పఙ్కజ శఙ్ఖ పద్మ నిధిభిర్యుక్తాం సదా శక్తిభిః.

సరసిజనయనే సరోజహస్తే ధవళతరాంశుకగన్ధమాల్యశోభే,
భగవతి హరివల్లభేమనోజ్ఞే త్రిభువనభూతికరి ప్రసీదమహ్యమ్.

ప్రకృతిం వికృతిం విద్యాం సర్వభూతహితప్రదామ్,
శ్రద్ధాం విభూతిం సురభిం నమామి పరమాత్మికామ్. 1

వాచం పద్మాలయాం పద్మాం శుచిం స్వాహాం స్వధాం సుధామ్,
ధన్యాం హిరణ్మయీం లక్ష్మీం నిత్యపుష్టాం విభావరీమ్. 2

అదితిం చ దితిం దీప్తాం వసుధాం వసుధారిణీమ్,
నమామి కమలాం కాన్తాం క్షమాం క్షీరోదసమ్భవామ్. 3

అనుగ్రహపరాం బుద్ధిం మనఘాం హరివల్లభామ్,
అశోకా మమృతాం దీప్తాం లోకశోకవినాశినీమ్. 4

నమామి ధర్మనిలయాం కరుణాం లోకమాతరమ్,
పద్మప్రియాం పద్మహస్తాం పద్మాక్షీం పద్మసున్దరీమ్. 5

పద్మోద్భవాం పద్మముఖీం పద్మనాభప్రియాం రమామ్,
పద్మమాలాధరాం దేవీం పద్మినీం పద్మగన్ధినీమ్. 6

పుణ్యగన్ధాం సుప్రసన్నాం ప్రసాదాభిముఖీం ప్రభామ్,
నమామి చన్ద్రవదనాం చన్ద్రాం చన్ద్రసహోదరీమ్. 7

చతుర్భుజాం చన్ద్రరూపా మిన్దిరా మిన్దుశీతలామ్,
ఆహ్లాదజననీం పుష్టిం శివాం శివకరీం సతీమ్. 8

విమలాం విశ్వజననీం తుష్టిం దారిద్ర్యనాశినీమ్,
ప్రీతిపుష్కరిణీం శాన్తాం శుక్లమాల్యామ్బరాం శ్రియమ్. 9

భాస్కరీం బిల్వనిలయాం వరారోహాం యశస్వినీమ్,
వసున్ధరా ముదారాఙ్గాం హరిణీం హేమమాలినీమ్. 10

ధనధాన్యకరీం సిద్ధిం స్త్రైణసౌమ్యాం శుభప్రదామ్,
నృపవేశ్మగతానన్దాం వరలక్ష్మీం వసుప్రదామ్. 11

శుభాం హిరణ్యప్రాకారాం సముద్రతనయాం జయామ్,
నమామి మఙ్గళాం దేవీం విష్ణువక్షఃస్థలస్థితామ్. 12

విష్ణుపత్నీం ప్రసన్నాక్షీం నారాయణసమాశ్రితామ్,
దారిద్ర్యధ్వంసినీం దేవీం సర్వోపద్రవవారిణీమ్. 13

నవదుర్గాం మహాకాళీం బ్రహ్మవిష్ణుశివాత్మికామ్,
త్రికాలజ్ఞానసంపన్నాం నమామి భువనేశ్వరీమ్. 14

లక్ష్మీం క్షీరసముద్రరాజతనయాం శ్రీరఙ్గధామేశ్వరీం
దాసీభూత సమస్తదేవవనితాం లోకైక దీపాఙ్కురామ్,
శ్రీమన్మన్దకటాక్షలబ్ధవిభవ బ్రహ్మేన్ద్రగంగాధరాం
త్వాం త్రైలోక్యకుటుమ్బినీం సరసిజాం వన్దే ముకున్దప్రియామ్. 15

మాతర్నమామి కమలే కమలాయతాక్షి
శ్రీవిష్ణుహృత్కమలవాసిని విశ్వమాతః,
క్షీరోదజే కమలకోమలగర్భగౌరి
లక్ష్మి ప్రసీద సతతం నమతాం శరణ్యే 16

త్రికాలం యో జపేద్విద్వాన్ షణ్మాసం విజితేన్ద్రియః,
దారిద్ర్యధ్వంసనం కృత్వా శ్రియమాప్నోత్యయత్నతః.

దేవీనామ సహస్రేషు పుణ్యమష్టోత్తరం శతమ్,
యేన శ్రియ మవాప్నోతి కోటిజన్మదరిద్రతః.

భృగువారే శతం ధీమాన్ పఠేద్వత్సరమాత్రకమ్,
అష్టైశ్వర్యమవాప్నోతి కుబేర ఇవ భూతలే.

దారిద్ర్యమోచనం నామ స్తోత్ర మమ్బాపరం శతమ్,
యేన శ్రియ మవాప్నోతి కోటిజన్మ దరిద్రతః .

భుక్త్వాతు విపులాన్భోగానస్యాః సాయుజ్య మాప్నుయాత్,
ప్రాతఃకాలే పఠేన్నిత్యం సర్వదుఃఖోపశాన్తయే,
పఠంస్తు చిన్తయే ద్దేవీం సర్వాభరణభూషితామ్.

ఇతి లక్ష్మ్యష్టోత్తర శతనామ స్తోత్రం సంపూర్ణమ్.

* * *

సూర్యాష్టకమ్

ఆదిదేవ! సమస్తుభ్యం ప్రసీద మమ భాస్కర !
దివాకర! సమస్తుభ్యం ప్రభాకర నమోస్తుతే. 1

సప్తాశ్వరథ మారూఢం ప్రచండం కశ్యపాత్మజమ్,
శ్వేతపద్మధరం దేవం తం సూర్యం ప్రణమామ్యహమ్. 2

లోహితం రథ మారూఢం సర్వలోకపితామహమ్,
మహాపాపహరం దేవం తం సూర్యం ప్రణమామ్యహమ్. 3

త్రైగుణ్యం చ మహాశూరం బ్రహ్మ విష్ణు మహేశ్వరమ్,
మహాపాపహరం దేవం తం సూర్యం ప్రణమామ్యహమ్. 4

బృంహితం తేజసాం పుంజంవాయురాకాశమేవ చ
ప్రభుస్త్వం సర్వలోకానాం తం సూర్యం ప్రణమామ్యహమ్. 5

బంధూక పుష్ప సంకాశం హారకుండల భూషితమ్,
ఏకచక్రరథం దేవం తం సూర్యం ప్రణమామ్యహమ్. 6

విశ్వేశం విశ్వకర్తారం మహాతేజః ప్రదీపనమ్,
మహాపాపహరం దేవం తం సూర్యం ప్రణమామ్యహమ్. 7

శ్రీ విష్ణుం జగతాంనాథం జ్ఞానవిజ్ఞాన మోక్షదమ్,
మహాపాపహరం దేవం తం సూర్యం ప్రణమామ్యహమ్. 8

సూర్యాష్టకం పఠేన్నిత్యం గ్రహపీడా ప్రణాశనమ్,
అపుత్రో లభతే పుత్రం, దరిద్రో ధనవాన్ భవేత్. 9

ఆమిషం, మధుపానం చ యః కరోతి రవేర్దినే,
సప్తజన్మ భవే ద్రోగీ జన్మజన్మ దరిద్రతా. 10

స్త్రీ తైల మధుమాంసాని యే త్యజంతి రవేర్దినే
న వ్యాధి శోక దారిద్ర్యం సూర్యలోకం చ గచ్ఛతి.

* * *

నవగ్రహస్తోత్రములు

సూర్య: జపాకుసుమ సంకాశం। కాశ్యపేయం మహాద్యుతిం।
తమోరిం సర్వపాపఘ్నం। ప్రణతోస్మి దివాకరం॥

చంద్ర: దధిశంఖ తుషారాభం। క్షీరోదార్ణవ సంభవం।
నమామి శశినం సోమం। శంభోర్మకుట భూషణం॥

కుజ : ధరణీగర్భ సంభూతం। విద్యుత్కాంతి సమప్రభం।
కుమారం శక్తి హస్తం। తం మంగళం ప్రణమామ్యహం॥

బుధ : ప్రియంగు గుళికాశ్యామం। రూపేణ ప్రతిమం బుధం।
సౌమ్యం సౌమ్యగుణోపేతం। తం బుధం ప్రణమామ్యహం॥

గురు : దేవానాంచ ఋషీణాంచ। గురుం కాంచన సన్నిభం।
బుద్ధిమంతం త్రిలోకేశం। తం నమామి బృహస్పతిం॥

శుక్ర : హిమకంద మృణాలాభం। దైత్యానాం పరమం గురుం।
సర్వశాస్త్ర ప్రవక్తారం। భార్గవం ప్రణమామ్యహం॥

శని : నీలాంజన సమాభాసం। రవిపుత్రం యమాగ్రజం।
ఛాయామార్తాండ సంభూతం। తం నమామి శనైశ్చరం॥

రాహువు: అర్ధకాయం మహావీరం। చంద్రాదిత్య విమర్దనం।
సింహికా గర్భసంభూతం। తం రాహుం ప్రణమామ్యహం॥

కేతు : ఫలాశ పుష్పసంకాశం। తారకాగ్రహ మస్తకం।
రౌద్రం రౌద్రాత్మకం ఘోరం। తం కేతుం ప్రణమామ్యహం॥

* * *

తిరుపతి (శ్రీ వేంకటాద్రి) నగర్యాః

విషువచ్ఛాయాంగుళాని 2–55	అక్షాంశాః + 13.44
భూమధ్యాత్ దేశాంతరకాలః	అయనాంశాః భా. 24–6–29
ఘ॥0–29 గం. + 0–12 ని.లు	వార్షికాయన గతిః 0–0–51

స్ఫుటలగ్న ప్రమాణ, పుష్కరకాలాః

లగ్నం	ఘ.వి.	గం.ని.సె.	ఘ.వి.	గం.ని.
మేషం	౪-౨౮	1-47-12	౩-౭	1-15
వృషభం	౫-౦౪	2-01-36	౨-౨౨	0-57
మిథునం	౫-౩౦	2-12-00	౪-౨౫	1-46
కర్కాటకం	౫-౨౮	2-11-12	౧-౧౫	0-30
సింహం	౫-౧౦	2-04-00	౩-౩౮	1-27
కన్యా	౫-౦౬	2-02-24	౨-౨౩	0-57
తులా	౫-౧౮	2-07-12	౪-౧౫	1-42
వృశ్చికం	౫-౩౧	2-12-24	౧-౧౭	0-31
ధనుస్సు	౫-౧౯	2-07-36	౩-౪౩	1-29
మకరం	౪-౪౪	1-53-36	౨-౧౩	0-53
కుంభం	౪-౧౪	1-41-36	౩-౨౩	1-21
మీనం	౪-౦౮	1-39-12	౦-౫౮	0-23

శ్లో॥ సర్వజ్ఞః సకలామరార్చితపదస్సప్తాచలాధీశ్వరః
సర్వాభీష్ట ఫలప్రదాన నిపుణః శశ్వత్ప్రసన్నాననః ।
వేదాన్తైరనుమేయ సుందరవపు ర్మోహాభిగమ్యస్సదా,
కళ్యాణం భవతాం కరోతు భగవాన్ పద్మావతీ వల్లభః ॥

తా॥ సర్వజ్ఞుఁడును సమస్త దేవతలచే పూజింపబడు పాదపద్మములు కలవాడును ఏడుకొండలకు అధిపతియు సమస్తములైన (అందఱి) కోరికలను నెరవేర్చుటయందు సమర్థుడును, చిఱునవ్వుతో విరాజిల్లు ముఖారవిందుడును, "ధ్యేయస్సదా" "ఆ ప్రణఖాత్ సర్వ ఏవ సువర్ణః" మొదలగు ఉపనిషద్వాక్యములచే నూహింపదగిన సుందరమైన దేహము కలవాఁడును, పుంసాం మోహన రూపుడు గావుననే ఎన్ని మాఱులు చూచినను తనివితీరనివాడును, **శ్రీ పద్మావతీ వల్లభుండునైన శ్రీ శ్రీనివాస భగవానుడు మీకు మంగళములను అనుగ్రహింతురు గాక.**

శ్రీమాన్ పణ్డిత వేదాన్తం దేశికాచార్యులు
తి.తి.దే. ఆస్థాన పణ్డితులు, అప్పికట్ల,
బాపట్ల మండలం, గుంటూరు జిల్లా
సెల్ : 94411 62035 / 94406 45921

శ్రీయైనమః
శ్రీనివాసాయ నమః
శ్రీమద్విఖనస మహాగురుభ్యో నమః

శ్రీ విళంబినామ సంవత్సర పంచాఙ్గ విషయసూచికా

ఈ పంచాంగము నందలి తిథి, నక్షత్ర, యోగ, కరణముల సమయములు అంత్యమును, గ్రహప్రవేశ సమయములు ప్రారంభమును, అమృతాది, వర్జ్యములు ప్రారంభాంత్యములను తెలుపును.

శ్రీరస్తు

శ్రీలక్ష్మీ వేంకటేశః ప్రసన్నో భవతు!

శ్రీ శ్రీనివాస పరబ్రహ్మణేనమః!

పీఠికారంభః

శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్ ।
ప్రసన్నవదనం ధ్యాయేత్సర్వ విఘ్నోపశాంతయే ॥

యస్యద్విరదవక్త్రాద్యాః పారిషద్యాఃపరశ్శతమ్ ।
విఘ్నం నిఘ్నంతి సతతం విష్వక్సేనం తమాశ్రయే ॥

శ్రీమాన్ శ్రీ శేషపృథ్వీ ధరశిఖరపరిస్పందిపాదారవింద–
ద్వంద్వో మందీకృతేందుద్యుతిరుచిరుచిరస్వాన్తనస్సంత నోతు ॥

లక్ష్మీం లక్ష్మీ వియోగాసహ నిజహృదయఃకో పిఽ కారుణ్యపూర్ణో
దేవాధీశఃప్రపుల్లాంబుజదళనయనస్సర్వదా సర్వదోనః ।
కందర్పకోటి సదృశం కమనీయవేషం ముక్తావళీలలితకంఠ ముదారహారమ్ ।
పీతాంబరద్యుతి విరాజిత దివ్యదేహం శ్రీ వేంకటేశ వపురాత్మని సన్నిధత్తామ్ ॥

మానాతీత ప్రథిత విభవాం మంగళం మంగళానాం
వక్షఃపీఠీం మధువిజయినో భూషయన్తీం స్వకాన్త్యా ।
ప్రత్యక్షానుశ్రవిక మహిమ ప్రార్థినీనాం ప్రజానాం
శ్రేయోమూర్తిం శ్రియమశరణస్త్వాం శరణ్యాం ప్రపద్యే ॥

శ్రీ విష్ణుచిత్తకుల నందనకల్పవల్లీం శ్రీ రంగరాజహరిచందన యోగదృశ్యామ్ ।
సాక్షాత్ క్షమాం కరుణయా కమలామివాన్యాం గోదామనన్యశరణశ్శరణం ప్రపద్యే ॥

విశదోర్ధ్వపుండ్రవిలసన్ముఖాంబుజం లలితోపవీతకలితోరువక్షసమ్ ।
కరపద్మవజ్రకలితత్రిదండకం కలయే యతీంద్రమహనీయవిగ్రహమ్ ॥

ఆరోగ్యం పద్మబంధుర్వితరతు సతతం సంపదం శీతరోచిః ।
భూలాభం భూమిపుత్రస్సకలగుణయుతాం వాగ్విభూతిం చ సౌమ్యః ॥

సౌభాగ్యం దేవమంత్రీ వితరతు సతతం భార్గవశ్శౌర్యమార్కిః ।
ధైర్యం రాహుశ్చకీర్తిం సకలశుభ యుతాం కేతురిష్టార్థ సిద్ధిమ్ ॥

అబ్దాదౌ బంధుసంయుక్తో మంగళస్నానమాచరన్ ।
వస్త్రైరాభరణైర్దేహమలంకృత్య తతశ్శుచిః ॥

శ్రీ వేంకటాచలాధీశం శ్రీనిధిం కరుణానిధిమ్ ।
నమస్కృత్యహృషీకేశం యతిరాజం చ నిత్యశః ॥

సంవత్సరఫలం సమ్యగృశ్శృణోత్యేకమానసః ।
దద్యుర్మనోరథం సర్వం దేవతాఃఫలముత్తమమ్ ॥

జ్యోతిశ్శాస్త్రం మహాపుణ్యం ప్రమాణత్వేన నిశ్చితమ్ ।
చంద్రార్కౌతత్రసాక్షిత్వం భజేతేనిశ్చలంయతః ।

యథాశిఖామయూరాణాంనాగానాంమణయో యథా ।
తథా వేదాంగశాస్త్రాణాం జ్యౌతిషం మూర్ధ్ని సంస్థితమ్ ॥

శ్రీవత్స జన్మా–ఖిల సౌరతంత్ర సిద్ధాంత విజ్ఞానమతిర్హనూమాన్ ।
శ్రీ తంగిరాలాన్వయజోఽహ మార్యః శ్రీ శేషశైలేశ కృపావిశేషః ॥

సోయం యథామతి మతాని విమృశ్య విద్వదాచారరీతిమవిలంఘ్య గురూపదేశమ్ ।
శ్రీ వేంకటేశకృపయా వితనోమి సాంగం పంచాంగమత్ర విబుధాస్సదయా భవంతు ॥

గురువందనమ్

దైవజ్ఞ ప్రథమస్య పూర్ణ యశసశ్శ్రీబాలపూర్ణస్య యః
పుత్రశ్శ్రీ పిడపర్తి వంశజని సుబ్రహ్మణ్యశాస్త్రీ కృతీ ।
సూర్యార్యాది పురాతనాద్యతనసిద్ధాంతేషు గోలాదివి–
త్రిస్కంధాంబుధిపారగం మమ గురుం వందే సదాశ్రేయసే ॥

దైవజ్ఞ ప్రశంసా, దైవజ్ఞ నివాసః

శ్రీ వేంకటేశాప్ప నృసింహతాత కేశాదిదేవై రభిరక్ష్యమాణమ్ ॥
గోదావరీ పశ్చిమయోజనాంత శ్రీ గోస్తనీతీర విరాజమానమ్ ॥
శ్రీ వేదవేదాంగ విదుత్తమైర్బుధైః జ్యోతిర్విదగ్రేసర పండితైశ్చ ॥
ఈద్యైర్వదాన్యైరభిభూషితం చ చకాస్తి రేలంగిపురం సురమ్యమ్ ॥
యద్వంశే బహవశ్శ్రుతిస్మృతివిధౌ సజ్జ్యోతిషే పండితాః ।
శ్రీవత్సాభిధగోత్రజాస్త దనుమత్పైతామహోఽ త్యంతధీః ॥
శ్రీమత్పండిత సార్వభౌమ హనుమాన్వేదార్థవిత్సాత్త్విక–
స్తత్తత్కర్మసుకాలనిర్ణయకృతే పంచాంగకర్తా పురా ।
తస్యాత్మజో వేంకటకృష్ణ సోమయాజీసుసిద్ధాన్తవిదగ్రగణ్యః
శ్రీరామభక్తః ప్రతివత్సరం సత్పంచాంగమత్యంతముదాఽ కరోచ్చ
జ్యాయాన్ వేంకటహనుమాన్ ద్వితీయోకస్తు పూర్ణదైవజ్ఞః
తార్తీయోఽ యంహనుమాన్ వేంకటకృష్ణాఖ్యదైవవిత్పుత్రాః
చత్వారస్తనుజాః హనుమత్సిద్ధాంతినః తృతీయస్తేషు
ప్రభాకరపూర్ణశర్మోఽ యం శ్రీనివాసకరుణాకాంక్షీ, ప్రభాకరానూజః
శ్రీమాన్ ప్రభాకర పథానుగః వేంకటేశ పదధ్యాతా,
వేదాధ్యయననైష్ఠికః గణితే బహూళ ప్రజ్ఞః గణకేషు విచక్షణః
ధీమాన్ మౌహూర్తికశ్చాపి జ్యోతిర్విద్యావిశేషవిత్

పూర్ణో వేంకట కృష్ణశ్చ ప్రసాదేన సమన్వితః
ఆసూర్యం చ్యవనోంగిరోఽ త్రిముఖరానభ్యర్చ్యమాన్యాన్మునీ
నాచార్యానపరాన్మయా సుమనసా శ్రీతాతపాదం గురుమ్
పంచాంగంసు విరచ్య వేంకటవిభోః పాదాబ్జయోరర్పితం
సశ్శ్రేయాంసి దయామయః కలయ తాం శ్రీ వేంకటేశః ప్రభుః ॥

– తిరుమల తిరుపతి దేవస్థానముల ఆస్థాన సిద్ధాంతి

పంచాంగకర్త

తి.తి.దే. ఆస్థాన సిద్ధాంతులు కీ.శే. దైవజ్ఞ శేఖర బ్రహ్మశ్రీ తంగిరాల చినహనుమత్సిద్ధాంతిగారి కుమారుడు మరియు దైవజ్ఞ కీ.శే. శ్రీ ప్రభాకర పూర్ణయ్య సిద్ధాంతిగారి సోదరుడు

శ్రీ తంగిరాల వేంకటకృష్ణ పూర్ణప్రసాద సిద్ధాంతి,


తిరుమల తిరుపతి దేవస్థానముల ఆస్థాన సిద్ధాంతి

(శ్రీ పూర్ణ జ్యోతిర్నిలయం), రేలంగి - 534 225

ప.గో.జిల్లా, ఆంధ్రప్రదేశ్.

మొబైల్ : 94405 95873

శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు



శ్రీ విళంబినామ సంవత్సర పంచాంగము 2018 - 19

శ్లో॥ శ్రీ వేంకటాచలాధీశం శ్రియధ్యాసితవక్షసం।
శ్రిత చేతన మందారం శ్రీనివాసమహంభజే॥

శ్రీకల్యాణగుణావహం రిపుహరం దుస్స్వప్న దోషాపహం
గంగాస్నాన విశేషపుణ్యఫలదం గోదాన తుల్యంన్నృణాం।
ఆయుర్వృద్ధిదముత్తమం శుభకరం సంతాన సంపత్ప్రదం
నానాకర్మ సుసాధనం సముచితం పంచాంగ మాకర్ణ్యతాం॥

కలియుగాబ్దములు	**5119**	**శ్రీ శంకరాచార్యాబ్దములు**	**2090**
విక్రమార్క శకాబ్దములు	**2075**	**శాలివాహన శకాబ్దములు**	**1940**
హిజరీ శకాబ్దములు	**1438-39**	**శ్రీరామానుజాబ్దములు**	**1001**
శ్రీమధ్వాచార్యాబ్దములు	**902**	**భారత స్వతంత్రాబ్దములు**	**71**
అమరావతి ఆంధ్రరాష్ట్రావతరణాబ్దములు	**4**	**ఇంగ్లీషు**	**2018-2019**

అథ బ్రహ్మణః ఆయుః ప్రమాణాధికం

శ్రీమద్భగవద్దివ్యనాభికమల జాతస్య పరార్థద్వయజీవినః చతుర్ముఖ బ్రహ్మణః పరమాయుః వర్ష శతమేవ । తత్ప్రమాణ సౌరాబ్దాః 31104000 కోటయః । ద్వితీయ పరార్థే ప్రథమవాసరే గతఘటికాదయః ఘటి 17 విఘ 42 ప్రాణకాల (0) గుర్వక్షరోచ్చారణకాలః 3 నిమేషః 19 లవత్రుటయః 3 సంప్రతి చతుర్దేత్రుటౌ గతసౌర మాసాదయః 21,42,732 ఇదానీం శ్వేతవరాహకల్పే స్వాయంభువాద్యాః షణ్మనవో గతాః, సప్తమే వైవస్వత మన్వంతరే 27 మహాయుగాని గతాని. అధునా 28 తమే మహాయుగే వర్తమానం కలియుగం వ్యవహ్రియతే.

"యుగంభవేత్ వత్సర పంచకేన యుగాని తు ద్వాదశ వర్ష షష్ట్యాం" అను ప్రమాణముచే ప్రభవాది 5 సంవత్సరములు ఒక యుగము చొప్పున (5x12=60) 12 యుగములుగా నగుచున్నవి. ఇట్లుగ కృష్ణయజుర్వేద తైత్తిరీయ బ్రాహ్మణము 10 ప్రపాఠకము, 4వ అనువాకము చెప్పుచున్నది.

1	2	3	4	5	
సంవత్సరో-సి	**పరివత్సరో-సి**	**ఇదావత్సరో-సి**	**ఇదువత్సరో-సి**	**ఇద్వత్సరో-సి**	**॥ ఇతి ॥**

ఇందులకు విద్యారణ్య భాష్యము..............!

ప్రభవాదిషు షష్టి సంవత్సరేషు ఏకైకస్మింశ్చక్రమేణ సంవత్సర పరివత్సరాది శబ్దాః వర్తన్తే... హే అగ్నేత్వం సంవత్సరోసి ప్రభవాది రూపోసి, పరివత్సరోసి విభవ రూపోసి, ఇదావత్సరోసి శుక్లరూపోసి, ఇదువత్సరోసి – ప్రమోదరూపోసి, ఇద్వత్సరోసి – ప్రజాపతిరూపోసి, పంచస్వేతేషు అనుగతాకారః వత్సరః ఏతద్రూపోసి. ఏవమంగిరశ్శ్రీముఖ భావ యుగాదిషు ఏకాదశసు పంచకేషు యోజయితవ్యం.

అనగా, ప్రభవాది అయిదు సంవత్సరములలో "1. సంవత్సరము, 2. పరివత్సరము, 3. ఇదావత్సరము, 4. ఇదువత్సరము, 5. ఇద్వత్సరము" అను నామములు కలవై యున్నవి. ఇటులనే ప్రతి అయిదు సంవత్సరములకు నామములు తెలియదగియున్నవి. **ఇప్పుడు ఇజ్య దేవతాకమగు 7వ యుగమున (వర్తమానమున పంచవత్సరాత్మకమగు సప్తమ యుగమున), 2వది అగు 'పరివత్సర' నామముగల ఈ విళంబినామ సంవత్సరము సూర్య దేవతాకమైనందున యిందు యవలు (బియ్యము) దానము విశేషపుణ్య ఫలప్రదము.**

దయాసముద్రుడగు శ్రీ వేంకటేశ ప్రభువు అన్నియును శుభప్రదములుగను, సుఖప్రదములుగను ఉండునట్లు అనుగ్రహింతురుగాక.

సూర్య సిద్ధాంత పంచాంగ ప్రమాణములు

సృష్ట్యాది ఖగోళ సిద్ధాంతములయిన అష్టవిధ సిద్ధాంతములలో సూర్య సిద్ధాంతము అత్యంత ప్రాచీనమైనది మరియు మొట్టమొదటిది. సూర్య సిద్ధాంతాన్ని సూర్య భగవానుడు మయాసురునకు ఉపదేశించినట్లు సంవాద రూపంలో ఉన్నది.

ఇది సూర్య భగవానుడు మయబ్రహ్మకు ఉపదేశించుట వలననూ ఎవరిచేతనూ వ్రాయబడకపోవుటవలననూ వేదములవలే అపౌరషేయమయింది. వేదాంగములో ప్రధానమైనది జ్యోతిషము. వేదాహి యజ్ఞార్థ మభిప్రవృత్తాః కాలానుపూర్వ్యా విహితాశ్చ యజ్ఞః। తస్మాదిదం కాలవిధాన శాస్త్రం యోర్జ్యోతిషం వేద సవేద యజ్ఞాన్॥ వేదాంగములలో మొదటిదైన జ్యోతిషశాస్త్రము వలన ఇహపర సాధకమగు, ధర్మాత్మకమగు, సత్కర్మ యోగ్యమగు కాలజ్ఞానము లభించునని లగధ మహాముని చెప్పియున్నారు. ఇహపరసాధకమగు సత్కర్మకు జ్యోతిషశాస్త్రము మూలమైయున్నది. ఇట్టి జ్యోతిష్యశాస్త్రమునకు దృష్టాదృష్టములు అనుభేదములు రెండు విధములు. దృష్టము లోక సిద్ధమగును. అదృష్టము విధి సిద్ధమగును. అందుకు తగిన కాలమును చూపుటచేత శాస్త్రము వలన ఫలము కూడా ద్వివిధము ఎట్లనగా విశేష సంస్కార సాధిత గ్రహణ సమాగమాది ఫలము దృష్టమగుటచేత, ఆ విషయమున దృష్టఫలకత్వమును, పితృప్రీణన స్వర్గాదులు అదృష్టమగుటచేత నా విషయమున శాస్త్రము అదృష్టఫలకత్వమగునని చెప్పబడియున్నది. దృష్టము, అదృష్టములు విజ్ఞాన శాస్త్ర, వేదశాస్త్రముల వంటివి. పారలౌకిక శ్రేయస్సుకు ఆధ్యాత్మికత తోడైతే విజ్ఞానశాస్త్రము ఖచ్చితత్వమునకు సంబంధించినది. "తత్తద్గతి వశాన్నిత్యం యథా దృక్తుల్యతాం గ్రహాః ప్రయాంతి తత్ ప్రవక్ష్యామి స్ఫుటీకరణమాదరాత్" ఇత్యాది సూర్య సిద్ధాంత వచనముల ప్రకారము ఎప్పటికప్పుడు గ్రహములను దృక్తుల్యములను చేయవలెను. గణితమునకు ఆధారము సూర్య సిద్ధాంతమే గాని ప్రత్యేకించి దృగ్గణితము అను సిద్ధాంతము లేనేలేదు. కాని గ్రహాదులకు అవసరమగుచోట ఖచ్చితత్వమును సాధించుటకు అవసరమగు ప్రక్రియ దృక్ సంస్కారము చేయవలసియుండును.

"మందాది సాధారణ సంస్కృతార్కేందుభ్యాం తిథ్యాది సాధనక్రమముపదిశ్య। అనంతరాధికారేషు తత్సంస్కృద్గ్రహాత్క్రాంతి చ్ఛాయాచరదళాదికం స్ఫుటం దృక్తుల్యతాని గచ్ఛేదయనే విషువర్ద్వయో నక్షత్ర గ్రహయోగేషు గ్రహాస్తోదయ సాధనే శృంగోన్నతౌతు చంద్రస్య దృక్కర్మాదా విదం స్మృతం ఇత్యాది ప్రతిపాదనాత్"।

రవ్యాది గ్రహములలో రవిచంద్రులకు మినహా తక్కిన గ్రహములకు బీజ సంస్కారములు చేయవలెను. కర్మ సాక్షీ భూతులై ప్రత్యక్ష దైవములుగా భావింపబడుతున్న రవిచంద్రులకు తిథ్యాధి పంచాంగానయనమునందు బీజ సంస్కారము చేయనవసరము లేదు. బీజ సంస్కారము ఎక్కడ చేయదగినది? ఎక్కడ చేయకూడనిది? ఈ క్రింది ప్రమాణములచే నిరూపించబడుతున్నది.

తిథి కౌస్తుభే: "స్వదేశోచిత నిర్బీజగ్రహైః పంచాంగ సాధనం సబీజైర్గ్రహణాదీనాం పుణ్యకర్మణి శస్యతే" స్వదేశ సంస్కృత గ్రహములగు బీజ సంస్కారము జేయని రవిచంద్రులనుపయోగించి పంచాంగ సాధన జేయుట, గ్రహణాదులయందు బీజయుక్తమైన గ్రహములతో సాధించుటయూ పుణ్యకర్మలకు ప్రశస్తమైయున్నది.

జ్యోతిస్సిద్ధాంత సారసంగ్రహే: "చంద్రార్క శశితుంగానాం బీజం తిథ్యాది సాధనే న కర్తవ్యంతు, కర్తవ్యం చంద్రార్క గ్రహణాదిషు"

కాలార్కే: "మాంద్యైక కర్మ సంశుద్ధ వ్యర్కేందూత్పాదితా తిథిః శ్రాద్ధాదిషు పరిగ్రాహ్యా గ్రహణాదౌతు బీజయుక్" దృక్సిద్ధ సూర్య చంద్రులచేత సాధింపబడిన తిథ్యాదులు వైదిక కర్మార్హములైనవి గావు అని చెప్పబడుచున్నది మరియు గ్రహణాదులందు బీజ సంస్కారములు చేయవలసిన సందర్భములను వివరించుచున్నారు.

శాకల్య సంహితాయాం : "గ్రహణేగ్రహయోగేన కాలభాల్లగ్న సాధనే శృంగోన్నత్యుదయాస్తేషు గ్రహేబీజం విధీయతే" దృష్ట కర్మోపయోగి యగు సూర్య చంద్ర గ్రహణాదులయందు, గ్రహసమాగమ శృంగోన్నత్యుదయాస్తమయ చ్ఛాయరవ్యాది సాధనమున బీజ సంస్కారము చేయవలసియున్నది. తిథ్యాది సాధనేక్వాపి నార్కేంద్వోర్బీ జయోగితా। అన్యథా సాయనార్కస్య రాశి సంక్రమణ శ్రాద్ధం ప్రసజ్జే నయుజ్యతే

స్మృతిశ్చ: **"ప్రత్యహం తిథి నక్షత్ర యోగస్యానయనే విధుః।
అబీజ సంస్కృతోగ్రాహ్యో గ్రహణాదౌ సబీజకః"**

**విష్ణు ధర్మోత్తరే : "యంత్ర వేధాదినాజ్ఞాతం యద్బీజం గణకైస్తతః।
గ్రహణాధౌ పరీక్షేత నతిథ్యాది కదాచన"**

"శ్రీ శంకర భారతీంద్ర గురుచరణై ప్రణీత ఖచర దర్పణే మాంద్యైక కర్మ సంస్కృత చంద్రార్కౌ తిథిభయోగకరణానాం యోగ్యోస్యాతాం గ్రహణే చంద్రోనైస్సంస్కృతోగ్రాహ్యః" సిద్ధాంత రత్నే "మాందం కర్మైక మర్కేంద్వోః కార్యం తిథాది సాధనే" **సూర్య సిద్ధాంతే** "మాందం కర్మైకం అర్కేంద్వోః, భౌమాదీనామథోచ్యతే" తిథ్యాది సాధనే చంద్ర సూర్యయోః మాందం కర్మైకమేవాలం సూర్య సిద్ధాంత సమతత్వాత్। సూర్య సిద్ధాంతోక్త రీత్యైవాస్మిన్ తంత్రే తృతీయాధికరణే చంద్రసూర్యయోః స్ఫుటప్రక్రియా తాభ్యాం తిథ్యాద్యానయనం చ ప్రతిపాదితం హి। తథా చ సూర్య సిద్ధాంతే తిథి నిర్ణయాధి కర్మోపయుక్త కాలజ్ఞానార్థిక సూర్య చంద్ర స్పష్టీకరణావసరే "మాందం కర్మైక మర్కేందోః" ఇత్యేవోక్త్వా తత్ప్రకరణం పరిసమాప్య భౌమాదీనాం మథోచ్యత ఇతి ప్రకరణాంతర మారబ్ధం। **సిద్ధాంత శిరోమణౌ** "స్ఫుటౌ రవీందు మృదునైవ వేద్యౌ శీఘ్రాఖ్య తుంగస్య తయోరభావాత్" ఇత్యాది వచనై మందఫల సంస్కృత స్పష్ట సూర్యచంద్రాభ్యామేవ తిథ్యాధికం సాధనీయమితి స్పష్టం॥ పైన ఉటంకించబడిన సూర్య సిద్ధాంత, సిద్ధాంత శిరోమణి మరియు ధర్మశాస్త్రముల ననుసరించి తిథ్యాదులను కేవలం మందాది సాధారణ సంస్కారములచేతనే సాధించవలెనని తెలియుచున్నది. ఇది శాస్త్ర శిష్టాచార సమ్మతము.

స్కాంద పురాణే : "తస్మాత్ కేవల దృక్సిద్ధై నైవ శ్రాద్ధాధికం చరేత్ దృక్సిద్ధ ఖేటగ్రహసాధితాసు, కుర్వన్తికేచిత్తిథిషు ప్రమాదాత్ శ్రాద్ధాధికం కేచిత్ పితృశాప తప్తాః పుణ్యక్షయా ద్దుర్గతి మాప్నుయాంతి" దృఙ్మండల గ్రహానయనమునకు సాధకమైన దృక్సంస్కారము గ్రహములయందు చేయవలసియున్నది. ఇది తిథ్యాది పంచాంగ నయనమునకు అక్కర్లేదు. దృగ్లౌకికమాత్రో పయోగియనబడియున్నది. ఈ విషయము పై ప్రమాణములచే శాస్త్ర శిష్టాచార సిద్ధము.

బాణవృద్ధి రసక్షయం : "తిథేస్తు పంచఘటికా పర్యంతం వృద్ధి సంజ్ఞికాం। తత్తిథేస్సర్క ఘటికా పర్యంతం క్షయ సంజ్ఞికాం। ఏతద్వృద్ధిక్షయే కించిద్వైషమ్య మదివీక్షితాం॥ పై ప్రమాణము రీత్యా తిథి వృద్ధి (5) ఘటికలు తిథి క్షయ (–6) ఘటికలు మాత్రమే ఉండునని దీనికి బహు కొంచెం వ్యత్యాసముతో వృద్ధి క్షయములు యుండతగునని శాస్త్ర వచనము, అందుచేత పూర్వపద్ధతి తిథి నక్షత్రాది గణనము అనగా పంచాంగా నయనమునకున్నూ, దృక్సిద్ధముగా సంస్కరించి కుజాది పంచ గ్రహాదులను గణన చేయుట శ్రేష్ఠమని తెలియుచున్నది.

పండుగలు - వివరణలు - విజయదశమి నిర్ణయం

విజయదశమి 18-10-2018, గురువారముగా నిర్ణయం

2018 అక్టోబరు 18వ తేదీ గురువారము ఆశ్వయుజ శుక్ల నవమీ ప.గం.2-06, శ్రవణం రా.గం.12-14, అపరాహ్ణకాలం ప.గం.1-09 ల 3-30 వరకు, సాయంకాలం గం.3-30 ల 5-50, అక్టోబరు 19వ తేదీ ఆశ్వయుజ శుక్ల దశమి సా.గం.4-12, ధనిష్ఠ రా.గం.2-48 వరకు, అపరాహ్ణకాలం ప.గం.1-09 ల 3-29 వరకు. సాయంకాలం గం.3-29 ల 5-49 వరకు. పరిశీలించగా మొదటి రోజు శ్రవణ నక్షత్రముతో కూడి గం.1-24 ని॥లు అపరాహ్ణ కాలములో నవమి విద్ధతో యున్న దశమి, రెండవ రోజు శ్రవణ నక్షత్ర సంబంధంలేని సూర్యోదయ, అపరాహ్ణ కాలములందు పూర్తిగా వ్యాపించిన దశమి ఉన్ననూ, ఈ విధముగా రెండురోజులలోను అపరాహ్ణ వ్యాప్తి కలిగిన "దిన ద్వయే తద్వ్యాప్తౌ పూర్వైవ" ఈ రెండు రోజులలో ఏది విజయదశమి నిర్ణయమునకు తగినది, అని ఆలోచించగా స్కాందంలో **"అశ్వినే దశమీ శుక్లా శ్రవణేన సమన్వితా విజయదశమీ ప్రోక్తా సాచైవ అత్యంత దుర్లభా"** ఆశ్వయుజ శుక్ల దశమి శ్రవణంతో కూడిన ఆ దశమీ విజయదశమీ ఇది అత్యంత దుర్లభమైనది. **"ఆశ్వినస్య సితే పక్షే దశమ్యాం తారకోదయే సకాలో విజయోజ్ఞేయః సర్వ కార్యార్థ సిద్ధిదః ఈషత్సంధ్యా మతిక్రాంతః కించిదుద్భిన్న తారకః విజయోనామ కాలోయం సర్వ కార్యార్థ సాధకః"** సంధ్యాకాలము గడిచిన తదుపరి నక్షత్రములు ఉదయించు కాలము విజయకాలమని చెప్పబడియుండుటచేతనూ, 18వ తేదీ నక్షత్రములుదయించుకాలము నాటికి శ్రవణముతో కూడిన దశమీ యుండి మరుసటి రోజు సాయంత్రం నక్షత్రోదయ సమయమునకు దశమి లేకుండట చేతనూ మొదటి రోజునే విజయదశమిగా గ్రహించదగును. **"అస్యాం అపరాజితా దేవీపూజా కార్యా సా శ్రవణార్క్ష యుత సాయంకాల వ్యాపినీ పూర్వ విద్ధాచ గ్రాహ్యా"** నవమి విద్ధయున్న దశమీ నాడే అపరాజితా దేవీ పూజను ఆచరించదగునని, సాయంత్రము ప్రభువులు యాత్ర జేయదగుననియూ, మరుసటి రోజు సాయంత్రము నక్షత్రోదయ కాలమునకు దశమిలేకుండా ఏకాదశీ యాత్రలకు పనికిరాదనుటచే విజయదశమి 18వ తేదీన ఆచరించదగును. రెండు రోజులు దశమి అపరాహ్ణ వ్యాప్తియుండి రెండవ రోజు శ్రవణ నక్షత్రము లేకుండుటచే మొదటిరోజునే విజయదశమిగా భావించదగునని తెలియుచున్నది.

మకరసంక్రాంతి నిర్ణయం

మకరసంక్రాంతి పండుగ 15-01-2019, మంగళవారముగా నిర్ణయం

నిత్యకర్మానుష్ఠానమునకు యోగ్యమగు సాంప్రదాయ సూర్య సిద్ధాంత పూర్వ పద్ధతి ప్రకారము 2019 జనవరి 14వ తేదీ పుష్య శుక్ల నవమి సోమవారము రాత్రి గం.1-11 ని॥లకు రవి మకరరాశి ప్రవేశముతో ఉత్తరాయణ పుణ్యకాలము ప్రారంభమగును. **ఉత్తరాషాఢ మకరే శ.ర్కః, ప్రవేశాత్పరదినే మకర సంక్రమణ ప్రయుక్త ఉత్తరాయణ పుణ్య కాలః** తిరుమలకు 14వ తేదీ సూర్యాస్తమయం సా.గం.6-00 లకు, 15వ తేదీ సూర్యోదయం గం.6-45, మకర సంక్రమణము రాత్రి పూర్వభాగమందుగాని, ఉత్తరభాగ మందుగాని, నిశీధ కాలముందు సంక్రమణము జరిగిన పరదినమే పుణ్యకాలము. **"అత్ర సూర్యాస్తమయ కాలానంతరము ప్రవేశాత్పరదినే మకర సంక్రమణ పుణ్య కాలం భవతి" యథామస్తమయ వేళాయాం మకరం యత్ర భాస్కరా ప్రదోషేవార్ధ రాత్రౌవా స్నానం దానం పరేహని" "ఝుష ప్రదోషే యదివార్ధరాత్రౌ పరేహ్ణి పుణ్యం యదికర్కపశ్చాత్" "ప్రత్యుషః కర్కటంభానోః ప్రదోషే మకరం యది షష్ఠి నాడ్యస్తు విజ్ఞేయాః పూర్వాః పూర్వోత్తరాః స్మృతాః"** యనుటచే కర్కటక సంక్రమణము ఉషః కాలమందు జరిగిన పూర్వము ఘుడియల కాలమున్నూ, మకర సంక్రమణము ప్రదోష కాలమున జరిగిన పరమందు ఘుడియలుగా పుణ్యకాలమును భావించవలెను. పగలు రెండు ఘుడియలు మిగులుయుండగా సంక్రమణము జరిగిన ఆసన్న పూర్వకాలము పుణ్యకాలము.

మహోదయం అలభ్య యోగం

పౌష్యమాసే శ్రవణర్క్ష వ్యతీపాత సోమవారయుతా యది మహోదయాఖ్యో అలభ్య యోగః

4-2-2019 పుష్య బహుళ అమావాస్య సోమవారం రాత్రి 1-26 గం॥ శ్రవణం రాత్రి తె.గం.5-14, సిద్ధియోగం ఉదయం గం.7-56 వరకు తదుపరి వ్యతీపాత యోగం.

అర్కశ్రోణ వ్యతీపాతయుక్తా పౌషమాఘయోః అర్థోదయో సవిజ్ఞేయః కించి న్న్యూనా మహోదయాః

మహోదయా అలభ్య యోగం నందు సముద్ర స్నానం విశేష ఫలితమునిచ్చును.

శ్రీ విళంబినామ సంవత్సర ఫలితము

ర శు చం బు			
	వర్ష లగ్నము		రా
కే			
కు శ		గు	ల

చం బు	ర శు		ల
	జగ లగ్నము		రా
కే			
కు శ		గు	

ఈ సంవత్సరమున రాజు – రవి, మంత్రి – శని, సైన్యాధిపతి – అర్ఘాధిపతి – మేఘాధిపతి, శుక్రుడు (పూర్వ) సస్యాధిపతి, నీరసాధిపతి – కుజుడు, ధాన్యాధిపతి – రవి, రసాధిపతి – గురుడు, రవి రాత్రియందార్ద్ర ప్రవేశముచే, సమస్త జీవరాసులు సుఖించును. పూర్వాహ్ణమున రవి మేషరాశి ప్రవేశముచే జగద్విపత్తు, పశుపాలకుడు యముడగుటచే పశునష్టం. గోష్టాగార ప్రాపక, గోష్టాద్బహిషకర్త శ్రీకృష్ణుడగుటచే పశువులకు సుఖం, ప్రాణికోటికి సుఖం, రెండు తూముల వర్షం. సముద్రములందు 9 భాగములు, పర్వతములందు 9 భాగములు, భూమియందు 2 భాగములు వర్షించును. 16 వీసములలో 8 వీసముల పంట ఫలించును. ఎఱ్ఱని ధాన్యములు, ఎఱ్ఱని భూములు బాగుగా ఫలించును. మాగాణి పంటలు మధ్యమ ఫలములు. ఎండుమిర్చి, వేరుశనగ, కందులు బాగుగా ఫలించును. అధిక జ్యేష్ఠ బహుళ దశమినాటికి తొలకరి వర్షములు కురియును. అస్మిన్దేశే లోక వ్యవహారతః చాంద్రమాన వశాదయ: "విళంబి" నామ సంవత్సరః బార్హస్పత్యమానేన (కాశీప్రాంతే) "విరోధికృన్నామ" సంవత్సరః గురూదయవశాత్ వైశాఖాబ్దము అని వ్యవహరించబడును. ప్రభవాది 60 సంవత్సరములలో 32వది శ్రీ విళంబినామ సంవత్సరము ప్రభవాది 60 సంవత్సరములను ఒక యుగమునకు 5 సంవత్సరముల చొప్పున 12 యుగములుగా విభజించిరి. సూర్యదేవతాకమగు శ్రీ విళంబి నామ సంవత్సర 7వ యుగమున రెండవదియగు పరివత్సర నామకము అగునది. అధిపతి సూర్యుడు, ఇందు యవదానము మహాఫలము, అయువు, ఆరోగ్యము, ఐశ్వర్యము లభించును. అబ్దాధిపతి – రవి, రవినారాధించిన సమస్త ఐశ్వర్యములు లభించును. నవనాయకులలో నలుగురు శుభులు, ఐదుగురు పాపులు, 21 మంది ఉపనాయకులలో శుభులు 11 గురు, పాపులు 10 గురు. ఈ సంవత్సరము వర్షలగ్నము కన్య – జగల్లగ్నము, మిధునము వర్షలగ్నమును పరిశీలించగా.

వర్షలగ్నము పరిశీలించగా తత్కాల గ్రహ సంపత్తి: పూర్వాభాద్ర 4, మీనే రవి:, ఉత్తరాభాద్ర 3 చంద్ర:, మూల 2 కుజ:, రేవతి 2 బుధ:, విశాఖ 3 గురు: (వక్రీ), రేవతీ 1 శుక్ర:, పూర్వాషాఢ 1 శని:, ఆశ్లేష 1 రాహు:, శ్రవణం 3 కేతు:.

1.లగ్న రాజ్యాధిపతి బుధుడు సప్తమ స్థానస్థితి (నీచ) రవి, శుక్ర, చంద్ర యుతి లగ్నాధిపతి లగ్నమును వీక్షించుట. రవి, శుక్ర, చంద్రులు లగ్నమును వీక్షించుట. 2. ద్వితీయ భాగ్యాధిపతి శుక్రుడు ద్వితీయాధి షష్టస్థానస్థితి, లగ్నాధిపతి బుధ, చంద్ర, రవి యుతి – ద్వితీయమందు చతుర్థ, సప్తమస్థానాధిపతియైన గురుస్థితి. 3. తృతీయ అష్టమాధిపతి కుజుడు చతుర్థస్థాన స్థితి, పంచమ షష్టాధిపతి శనియుతి 4. చతుర్థ, సప్తమాధిపతి గురుడు ధనస్థానస్థితి, చతుర్థమందు కుజ, శని స్థితి 5. పంచమ, షష్టాధిపతి శని, చతుర్థ కేంద్రస్థితి, కుజయుతి, పంచమమందు కేతుస్థితి, రాహు వీక్షణ 6. గురు, శనులు షష్ఠస్థానమును వీక్షించుట. 7. సప్తమాధిపతి గురుడు ధనస్థానస్థితి, సప్తమమందు భాగ్యాధిపతి శుక్రుడు ఉచ్ఛ సప్తమమందు రవి, చంద్ర, బుధ స్థితి, కుజవీక్షణ 8. అష్టమాధిపతి కుజుడు చతుర్థ కేంద్రస్థితి – శని యుతి గురు వీక్షణ అష్టమమునకు 9. భాగ్యాధిపతి శుక్రుడు సప్తమ కేంద్ర మందు ఉచ్ఛ, రవి, చంద్ర, బుధ యుతి. 10. రాజ్యాధిపతి బుధుడు సప్తమ కేంద్రమునకు నీచస్థితి, రవి, చంద్ర, శుక్ర యుతి. 11. లాభాధిపతి చంద్రుడు సప్తమ కేంద్ర స్థితి, రవి, బుధ, శుక్రయుతి – లాభమున రాహుస్థితి – కేతు వీక్షణ 12. వ్యయాధిపతి రవి సప్తమ కేంద్రమున మిత్ర క్షేత్రస్థితి, చంద్ర, బుధ, శుక్ర యుతి

1. లగ్న – లగ్నాధిపతియగు బుధుడు నైసర్గిక శుభగ్రహము, ద్వితీయ భాగ్యాధిపతి యగు శుక్రయుతి చేతను, సప్తమ కేంద్రమందు, కేంద్ర కోణాధిపతుల కలయిక వలనను, రాష్ట్ర ప్రభుత్వము బలముగా నుండును. ప్రజల ఆరోగ్యము బాగుండును. నాయకుల ప్రజల గౌరవము మిక్కిలి బాగుండును. లగ్నమునకు శని వీక్షణ, లగ్నాధిపతి, వ్యయాధిపతి కలయిక వలన ప్రభుత్వము మధ్య మధ్య ఒడిదుడుకులను ఎదుర్కొంద వలసి యుండును. ప్రజల ఆరోగ్యము కొంత లోపించును. ప్రభుత్వము ప్రజల అనవసర ఖర్చులను ఎదుర్కొనవలసి యుండును. 2. ద్వితీయ – భాగ్యాధిపతి శుక్రుడు సప్తమ కేంద్ర ఉచ్ఛస్థితి వలనను, ద్వితీయమందు నైసర్గిక శుభగ్రహమగు గురుని స్థితిచేతను, ద్వితీయాధిపతి, లాభాధిపతి యుతిచేతను, ప్రభుత్వమునకు ఆదాయము బాగుండును. ప్రజలు ప్రభుత్వమునకు సహకరింతురు. వస్తు నిల్వలు సమృద్ధిగా యుండును. బ్యాంకుల ఆదాయము బాగుండును. స్టాక్ మార్కెట్ అభివృద్ధి పథములో నడుచును. వ్యాపార సంస్థలు, వ్యాపారస్తుల ఆదాయము సంతృప్తికరముగా ఉండును. 3. తృతీయ, అష్టమాధిపతి కుజుడు చతుర్థ కేంద్ర మిత్రక్షేత్ర స్థితిచే విహారశాఖ, పర్యాటక శాఖలు, రైళ్లు, ఆర్.టి.సి., విమానయాన, కమ్యూనికేషన్, వార్త సంస్థలు, రేడియో శాఖలు, సమర్థవంతముగా పనిచేయును. అధిపతి శని యుతి వలన మధ్య మధ్య ఈ రంగములో అపశృతులు వినబడును. 4. చతుర్థ, స్థాన మందు శని, కుజ స్థితి వలన వ్యవసాయము, పాడి పరిశ్రమలు, పౌల్ట్రీలు, పంచాయితీ రాజ్, మున్సిపాలిటీలు, భూగర్భ గనులు, విద్యాసంస్థలు, రీసెర్చి సెంటర్లు వీనియందు తగిన అభివృద్ధి యుండదు. ఈ శాఖల పనితీరు చాలా మందకొడిగా సాగును. ఈ శాఖల యందు మధ్య మధ్య ఊహించని దుస్సంఘటనలు జరుగు అవకాశము కలదు. 5. పంచమమున కేతు స్థితి చేతను, రాహువీక్షణ వలనను, అధిపతి కుజయుతి వలనను, సాంఘిక సంక్షేమ హాస్టల్స్, విద్యావైజ్ఞానిక

విషయములు, చలన చిత్ర నాటక రంగములు, వినోదములు, క్రీడా రంగములు, ఊహించని రీతిగా అభివృద్ధిని సాధించలేవు. చలనచిత్ర నాటక రంగమున ప్రముఖులకు కొంత అరిష్టము, క్రీడారంగమున పతకములు సాధించలేరు. జూదరులు, వ్యసనపరులు ప్రబలు అవకాశము కలదు. 6. షష్ఠాధిపతి శని స్థానమును వీక్షించుటచేతను, గురువీక్షణ వలనను, పోలీసు రక్షణ శాఖలు సమర్థవంతముగా పనిచేయును. నక్సలిజం, రౌడీయిజం అరికట్టబడును. దేశరక్షణకై అధికారులు తగిన విధముగా శ్రమింతురు. నావిక, సైనిక రంగములు సమర్థవంతముగా పనిచేయును. పై రంగములలో నూతన యోగములు జరుపబడును. ఉద్యోగుల జీతభత్యములు సకాలమునకు చెల్లింపబడును. 7. ఇరుగు పొరుగు రాష్ట్రములలో మైత్రీ భావముండును. విదేశీయుల సహకారముండును. ప్రేమ వివాహములు అధికమగును. 8. ప్రభుత్వమునకు, ప్రతిపక్ష ప్రజా వ్యతిరేకతయున్నను, తట్టుకుని ప్రభుత్వము పాలన సాగించును. 9. భాగ్యాధిపతి శుక్రుడు ఉచ్ఛ స్థాన కేంద్ర స్థితిచేతను, ప్రభుత్వ ఆదాయము బాగుండును. స్థిర, చరాస్తుల అభివృద్ధి యుండును. వాణిజ్యాభివృద్ధి యుండును. ప్రజలు సుఖశాంతులతో జీవనము సాగింతురు. నాయకులు సన్మానములు పొందుదురు. 10. రాజ్యాంగ నిర్ణయములు, అధికారుల తీరుతెన్నులు కొంత అసంతృప్తికరముగా నుండును. 11. స్వచ్ఛంద సంస్థల యందును, ఆశ్రమములు, దేవాలయములు యుండును, మ్లేచ్ఛుల ప్రమేయముండును. ఈ శాఖల యందు పనితీరు మెరుగుగా నుండదు. నేరస్థుల సంఖ్య పెరుగును. జైళ్ళ యందలి అధికారులు అప్రమత్తముగా నుండవలయును. 12. ప్రభుత్వము పాలనాపరముగా అధిక ఖర్చుల నెదుర్కొనవలసి యుండును. సంవత్సరాది నుండి మే 2వ తేదీ వరకు ధనురాశి యందు కుజ శనుల సమాగమము, మే 2వ తేదీ నుండి నవంబరు 6వ తేదీల మధ్య మకరరాశిలో కుజుడు వక్రించి, స్తంభించి సుమారు 6 మాసముల పైగా ఉండుటచే ఎట్టిటి భూములు అధిక ధరలు పలుకును, సిమెంట్, స్టీల్ వ్యాపారములు వృద్ధి చెందుతాయి. అరణ్య ప్రాంతాలలో అగ్నిసంబంధ ప్రమాదములు, సహజ వాయు, ఉత్పత్తి కర్మాగార సంబంధ అగ్ని ప్రమాదములు కలుగుటకు అవకాశం కలదు. సంవత్సర ఉత్తరార్థంలో యజ్ఞయాగాది క్రతువుల పట్ల ప్రజలు అధిక ఆసక్తి చూపిస్తారు.

శ్రీ విళంబినామ సంవత్సర జగల్లగ్నం : శ్రీ స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ విళంబి నామ సంవత్సర చైత్ర బహుళ చతుర్దశి స్థిరవారం తేది.14-4-2018 శనివారం ఉదయం గం॥10-05 ని॥లకు రవి మేషరాశి ప్రవేశం.

తత్కాల గ్రహసంపత్తి: అశ్విని -1 రవిః, ఉత్తరాభాద్ర 2, చంద్రః, పూర్వాషాఢ 3, కుజః, ఉత్తరాభాద్ర 3 వక్రీ బుధః, విశాఖ 3 గురుః (వక్రీ), భరణి 3, శుక్రః, పూర్వాషాఢ 1 శనిః, ఆశ్లేష 1, రాహుః, శ్రవణం 3, కేతుః.

జగల్లగ్నం పరిశీలించగా.......!

1. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వముల మధ్య సహకారము, సమిష్టి ఉండును. ప్రతి పక్షముల విమర్శలను ఎదుర్కొని గురువీక్షణచే సమర్థవంతముగా పాలన సాగించును.
2. ప్రభుత్వ ఆదాయము, బ్యాంకుల ఆదాయము పెరుగును, స్టాక్ మార్కెట్ మధ్య మధ్య పతనమగుచుండును. చట్టసభల యందు వాగ్వివాదములు చెలరేగును.
3. తృతీయాధిపతి లాభమున ఉచ్ఛ యందుండుటచేతను, వానిని గురుడు వీక్షించుట చేతను, రైళ్ళు, విహారయాత్రలు, పర్యాటక శాఖలు, వార్తా పత్రికలు, రేడియో, టి.వి.రంగముల పనితీరు మెరుగుగా నుండును.
4. పాడి పరిశ్రమలు, భూగర్భ గనులు, గృహనిర్మాణ శాఖల పనితీరు తృప్తికరముగా నుండును. రెవిన్యూ భూసంస్కరణలు అమలు జరుగును.
5. పంచమమున గురుని స్థితిచేతను, అధిపతి వీక్షణ వలనను, విద్యా వినోద రంగములు, చలనచిత్ర, నాటక రంగములు వైజ్ఞానిక విషయములు, ఈ శాఖలు అభివృద్ధి నొందును, క్రీడలు అభివృద్ధి నొందును.
6. దేశరక్షణకు ప్రభుత్వము పటిష్టమైన చర్యలను చేపట్టును.
7. సప్తమాధిపతి పంచమ కోణస్థితి చేతను, విదేశీ మైత్రి యుండును. మధ్య మధ్య యుద్ధ వాతావరణము సైనిక చర్యలు ఉండును.
8. ప్రతిపక్షముల విమర్శలను ఎదుర్కొని సమర్థవంతమైన పాలన సాగించును.
9. భాగ్యాధిపతి భాగ్యమును వీక్షించుట చేతను, శుభ గురుని వీక్షణ వలనూ ప్రభుత్వ ఆదాయమునకు లోటు ఉండదు. నాయకుల గౌరవము మిక్కిలి వృద్ధియగును. ఇరుగు పొరుగు దేశాలతో వాణిజ్య ఒప్పందములు సాగును. మైత్రి ఉండును.
10. రాజ్యాంగ నిర్ణయములు సంతృప్తికరముగా ఉండును. ఐక్యరాజ్య సమితి సహాయ సహకారములందించును.
11. ప్రభుత్వ ఆదాయము బాగుండును, సాంకేతిక సమాచార రంగములలో సాధించిన ప్రగతిని ప్రభుత్వం బాగుగా ఉపయోగించుకొని పారదర్శకంతో పరిపాలన సాగించడమే కాకుండా ప్రజల దగ్గర నుంచి సకాలంలో పన్నులు రాబట్టి ప్రగతి పథంలో ప్రభుత్వాన్ని నడిపిస్తారు.
12. స్వచ్ఛంధ సేవా సంస్థల అభివృద్ధికి, కళారంగ అభివృద్ధికి సైనికాభివృద్ధికి ప్రభుత్వము ఖర్చు చేయును.

సన్మార్గశ్రిత వత్సలం హితకరం దోషార్తి విధ్వంసినం, సర్వోపద్రవ వారిణం సకల సంపత్సౌఖ్య సౌభాగ్యదం।
సప్తాద్రీశ్వర మద్భుతాద్భుత మహాకారుణ్య సంవీక్షకం, వందే లోక హితార్థ దాన చతురం శ్రీ వేంకటేశం విభుం॥

స్వామి పుష్కరిణీ స్నానం, శ్రీ వేంకటేశ్వర దర్శనం, మహాప్రసాద స్వీకారం త్రయం త్రైలోక్య దుర్లభం, వరాహ క్షేత్రంలో శ్రీ వేంకటేశ్వరుని దర్శించి సమస్త శుభములు పొందగలరు. లోకకర్త సూర్యభగవానుడు, కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరస్వామి సమస్త జనులను, సన్మార్గములో నడిపించి, లోకమునకు శాంతి, రక్షణ, సమస్త సన్మంగళములను అనుగ్రహించును గాక! శ్రీశ్రీశ్రీశ్రీశ్రీ

చాంద్రమానాబ్ద ఫలములు - 2018 - 19

శ్లో॥ విషమస్థం జగత్సర్వం వివిధోపద్రవైర్యుతం।
మూషకైశ్చ ప్రపీడ్యంతే విలంబేచ సురేశ్వరి ॥

విళంబి వర్షేత్వరిబృంద రోగై: స్వల్పార్ఘ వృష్ట్యాపి చ చోర సంఘై:
నిస్వా: ప్రజాస్సత్వ విహీనమానా: విదేశగా: స్వోదరపోషణాయ ॥

సస్యములకు మూషికముల పీడలధికము, అల్పవృష్టి, చోరులధికము, ప్రజలు ఉదరపోషణార్థమై దేశవిదేశములు సంచరింతురు. ధాన్యాదులకు ధరలు తగ్గును. ప్రభుత్వముల మధ్య కలహములు.

బార్హస్పత్యమానాబ్ద ఫలము

శ్లో॥ కలహో నిఖిల జనానమీతిభయం స్యాద్విరోధి కృద్వర్షే।
ధరణీ సస్య సమృద్ధా ప్యవికలఫలదాయినీ సతతం ॥

ప్రజల మధ్య పరస్పర కలహములు, ఈతి భయములు, రాజకీయ కల్లోలములు, కొట్లాటలు, ప్రజాక్షోభలుండును. నాగపూర్, కన్యాకుబ్జదేశములందు సస్యపీడలుండును. సస్యహాని అయిననూ మొత్తము మీద పంటలు బాగుగా ఫలించును.

గురూదయాబ్ద ఫలము

శ్లో॥ వైశాఖే ధర్మపరా విగతభయా: ప్రముదితా: నృపా:।
యజ్ఞ ప్రకియా, ప్రవృత్తిర్నిష్పత్తి: సర్వసస్యానాం॥

గురూదయ ఫలం వైఖాఖాబ్దమగుటచే ప్రభుత్వములు చక్కగ పాలించును. అధికారులు ప్రజల మధ్య పరస్పర విశ్వాసము కలిగి న్యాయమార్గమున ప్రవర్తించెదరు. భయోత్పాతములు లేక ప్రజలు సుఖించెదరు. ధర్మకార్యములు యజ్ఞయాగాది క్రతువులు చేయుట యుండును. సమస్త ధాన్యముల ధరలు సరసముగా సమముగా ఉండును. సస్యములు బాగుగా ఫలించును.

కర్తరీ నిర్ణయము

ది.04-05-2018

వైశాఖ బహుళ పంచమి శుక్రవారము,
రా.11-29 ని.లకు డొల్లుకర్తరి ప్రవేశము

ది.11-05-2018

వైశాఖ బ.ఏకాదశీ శుక్రవారము
రా.9-21 ని.లకు నిజకర్తరీ ప్రారంభం

ది.28-05-2018

అధిక జ్యేష్ఠ శుక్లపూర్ణిమ మంగళవారము
ఉ.6-29 ని.లకు నిజ కర్తరీ త్యాగము.

మౌఢ్య నిర్ణయము

ది.21-10-2018 ఆశ్వయుజ శుక్ల ద్వాదశి ఆదివారం పశ్చాదస్తమిత శుక్రమౌఢ్యారంభం.

ది.31-10-2018 ఆశ్వయుజ బ.సప్తమి బుధవారము ప్రాగుదితః శుక్రః, శుక్రమౌఢ్య త్యాగము.

ది.12-11-2018 కార్తిక శుక్ల పంచమి సోమవారము నుండి పశ్చాదస్తమిత గురుమౌఢ్యారంభం.

ది.10-12-2018 మార్గశిర శుక్ల తదియా సోమవారము ప్రాగుదితః గురుః, గురుమౌఢ్య త్యాగము.

పశుపాలక వర్ష - వర్షాఢక నిర్ణయము

<u>పశుపాలకాది నిర్ణయః అస్మినబ్దే పశుపాలకః యమః</u>

1. <u>పశుపాలకః యముడుః</u>

అనర్ఘశ్చాల్పవృష్టిశ్చ స్వల్పక్షీరం తథా గవాం।
పశుపీడాభవేన్నిత్యం యమేతు పశునాయకే॥

పశుపాలకుడు యముడగుట వలన ధరలధికముగుట, అల్పవృష్టి, పాడిపంటలు తక్కువ అగుట వలన పశువులకు రోగాది పీడలు, పశువుల నష్టమధికమగును.

2. <u>శ్రీకృష్ణః గోష్ఠాగార ప్రాపకః</u>

బహుక్షీరప్రదాగావ స్సర్వేవ్యాధి వివర్జితాః॥
గోష్ఠాగార ప్రాపకే శ్రీకృష్ణే సస్య వివృద్ధయః॥

గోష్ఠాగార ప్రాపకుడు శ్రీకృష్ణుడగుట వలన గోజాతి పాలన చక్కగా సాగును. పాడిపంటలు సమృద్ధిగాయుండును. సమస్త ప్రాణికోటియూ రోగ వర్జితులై సుఖింతురు. ధరలు సరసముగా యుండును.

3. <u>శ్రీకృష్ణః గోష్ఠాద్బహిష్కర్తా :</u>

బహుక్షీరప్రదాగావ స్సర్వేవ్యాధి వివర్జితాః॥
గోష్ఠాద్బహి ప్రాపణంతు శ్రీకృష్ణేన కృతంతథా॥

గోష్ఠాద్బహిష్కర్త శ్రీకృష్ణుడగుట వలన ప్రాణికోటికి ఆదివ్యాధులుండవు. పాడిపంటలు సమృద్ధిగాయుండును. ధరలు తగ్గును. సుభిక్ష క్షేమారోగ్య సంపదలు కలుగును.

వర్ష నిర్ణయః

రాజు రవియగుట వలన రెండు తూముల వర్షము కురియును. మధ్యమ వర్షములు.

షష్ఠి యోజన విస్తీర్ణః శతయోజనమున్నతం,
ఆఢకస్య ప్రమాణంతు దేవమానేన గణ్యతే।
నవభాగస్సముద్రేషు భూధరేషుతద్విభాగౌ భువి,
పర్జన్యశ్చైవం వర్షతి చ త్రిధా॥

ఫలము : సముద్రములందు 9 భాగములు, పర్వతముల యందు 9 భాగములు, భూమి యందు 2 భాగముల వర్షము కురియును. మొత్తం 20 భాగములు వర్షం కురియును.

వర్షాఢక నిర్ణయం

సంవత్సరాది నుండి జనవరి 23 వరకు యవ్వన వయస్సు గల బ్రాహ్మణుని చేతియందునూ తదాది సంవత్సరాంతము వరకూ వృద్ధ వయస్సు గల బ్రాహ్మణుని చేతియందునూ వర్షకుంచముండను. ఫలితము సామాన్యము.

మేఘ నిర్ణయం

చతుర్మేఘ పక్షములో పుష్కర నామక మేఘం ఫలంః "పుష్కరో మంద వృష్టిశ్చ" అల్పవృష్టిని కలుగజేయును. నవమేఘ పక్షములో ద్రోణనామక మేఘ: ఫలం "నిరంతరం మహావర్షం మధ్య దేశీ తద్దైవచ అశుభం సర్వలోకానాం ద్రోణ మేఘస్య లక్షణం" ద్రోణనామక మేఘము మేరుపర్వతమునకు తూర్పు దిశలో పుట్టుచున్నది. తూర్పు సముద్ర తీర ప్రాంతములందు, మంచి వర్షములుండును. అధిక వర్షములు కలుగుటచే కలరా వ్యాధులు ప్రబలును. వరదల వలన పంటలు నశించును.

వాయు నిర్ణయం

ఉద్వహ నామక వాయువు. ఫలం సువృష్టి

విద్యుత్ నిర్ణయం

విద్యుత్ నామక విద్యుత్ ఫలం మధ్యమ వృష్టి

గర్జితం నిర్ణయం

అబ్ద నామక గర్జితం ఫలమబ్దశ్చేవ సుభిక్ష కృత్ ఫలం సుభిక్షం

సముద్ర నిర్ణయం

దధినామక సముద్రం, ఫలం: "దధిసస్యాభివృద్ధికృత్" అనుటచే పాడిపంటల సమృద్ధి కలుగును.

భూవాహక శేష నిర్ణయం

"అస్మిన్నబ్దే విరాటనామక శేషః భూమిం వహతి
"భూమిం వహే విరాటేతు భూమి స్వస్థాసుభిక్షక్త్
ప్రజానాం సుఖ మారోగ్యం సువృష్టి సర్వ దిక్షుషు"॥

విరాటుడు అను శేషుడు భూభారమును వహించుటచే పాడిపంటల సమృద్ధియునూ కలుగును. ప్రజలు భయోత్పాతములు లేక సుఖించెదరు, సుభిక్షము, సువృష్టి, ప్రజలకారోగ్యము.

భరణ్యాది చంద్రమండల ఫలము

రవికి ఆర్ద్రా ప్రవేశ కాలమునకు చంద్రుడు భరణ్యాది తృతీయ మండలములో ఉండెను. ఫలం : స్వల్ప వర్షం

రోహిణి స్థితి: రోహిణీ నక్షత్రము ఈ సంవత్సరమున సముద్రపు ఒడ్డున ఉండును. ఫలం: శ్లో॥ యది విధి ధిష్ణం పతతి తటస్థం, శుభజల వృష్టిర్ధన కణవృద్ధిః॥ సముద్రపు ఒడ్డున రోహిణీ వాసమైయున్న సంవత్సరమున సువృష్టి – సస్యవృద్ధి – తృణవృద్ధి – ధన వృద్ధి పాడిపంటలు సమృద్ధిగా ఉండుటచే ధరలు సరసముగా యుండును.

జ్యేష్ఠ పంచక ఫలం:

1. జ్యేష్ఠ శుక్ల ప్రతిపత్ గురువార ఫలం:

శ్లో॥ సుభిక్షం క్షేమమారోగ్యం సస్యవృద్ధి ప్రవర్షణం
బహుక్షీరప్రదాగావో జ్యేష్ఠాదౌ గురువాసరే॥

సస్యానుకూల వర్షములచే పంటలు అభివృద్ధి యుండును. గోవులు చక్కగా పాలనిచ్చును. సుభిక్షము ప్రజలు ఆరోగ్యముగా నుందురు.

2. ఆషాఢ శుక్ల పంచమీ మంగళవార ఫలం:

ఆషాఢ పంచమీ శుక్లా భౌమవారౌ యధాభవేత్ ఘోరం।
యుద్ధవిజానీయాత్ ప్రజానాం పీడనం మహత్॥

ఆషాఢ శుక్ల పంచమీ మంగళవారమగుటచే ప్రజలకు పీడ యుద్ధ వాతావరణము ఉండును.

3. ఆషాఢ శుక్ల స్వాతీయుక్త తిథి నవమీ ఫలం :

ఆషాఢే శుక్లపక్షేతు నవమీ స్వాతీ సంయుతా।
వాయుస్సర్వత్ర సంవాతి భూమౌ బీజం నవాపయేత్॥

ఆషాఢమాసమున స్వాతీ నక్షత్రం నవమితో కూడుకొని యుండుటచే అధికమైన గాలులు వీచును. విత్తనాలు నాటరాదు, అనుకూలముగాదు.

4. ఆషాఢ కృష్ణ రోహిణీయుక్త తిథి బహుళ ఏకాదశీ ఫలంః

"ఏకాదశ్యాంతు మధ్యమా" పంటలు మధ్యమము

5. పుష్య బహుళ అమావాస్య సోమవార ఫలం :

సస్యోత్పత్తిః ప్రజాస్సౌఖ్యం సోమవారే అమాయది।
రాజ్యభ్రంశో రాజ యుద్ధం క్లేశానాంచ ప్రవర్ధనం॥


పుష్యబహుళ అమావాస్య సోమవారమైనందున సస్యవృద్ధి, అంతర్గత కలహములు, కష్టములుండును.

పుష్కర నిర్ణయం

ది.11-10-2018 ఆశ్వయుజ శుక్ల తదియ గురువారం రాత్రి గం.7-48 ని॥లకు దేవ గురుడు బృహస్పతి వృశ్చికరాశి యందు ప్రవేశించి సంచరించుటచే ప్రవేశాత్పరదినే, అనగా ది.12-10-2018న శుక్రవారము నుండి భీమరథీ (తామ్రపర్ణి) నదికి పుష్కరములు ప్రారంభమగును. మహారాష్ట్రలోని పూణెకు సుమారు 125 కి.మీ. దూరములో ఉద్భవించి కర్ణాటకలోని రాయచూరుకు ప్రవహించి, ఉత్తరములో కృష్ణానదికి ఉపనదిగా మారినది. అక్టోబరు 12 నుండి 23వ తేదీ వరకు 12 రోజులపాటు పుష్కరములు జరుగును.

సంపూర్ణ చంద్రగ్రహణము

ది.27-7-2018 ఆషాఢ పూర్ణిమా శుక్రవారం రాత్రి సంపూర్ణ చంద్ర గ్రహణం. ఆద్యంత పుణ్యకాలము గం.3-55 ని॥లకు ఉత్తరాషాఢ, శ్రవణం నక్షత్రములలో మకరరాశి యందు కేతు గ్రస్త సంపూర్ణ చంద్రగ్రహణము సంభవించును. మకరరాశివారు ఈ గ్రహణమును వీక్షించగూడదు.



తేది.27-7-2018 చంద్రోదయం సా.గం.6-21
గ్రహణ స్పర్శకాలం రాత్రి గం.11-54 ని.లకు
నిమీలన కాలం రాత్రి గం.1-00 లకు
గ్రహణ మధ్యకాలం రాత్రి.1-53 ని.లకు
ఉన్మీలన కాలం రాత్రి గం.2-43 ని.లు
గ్రహణ మోక్షకాలం రాత్రి గం.3-49 ని.లు
ఆద్యంత పుణ్యకాలం గం.3-55 ని.లు

చంద్రగ్రహణమునకు ముందు మూడు యామములు వేధకాలము గాన, ఈ వేధ కాలములో భోజనాదులు చేయగూడదు. ఒక యామమనగా మూడు గంటలు. గ్రహణము సంభవించుటకు 3 యామములు అనగా 9 గంటలకు ముందుగానే భుజింపవలెను. బాలవృద్ధాతురుల విషయంలో సడలింపుగలదు. గ్రహణ కాలమందు స్నాన జపదానాదులు జేసిన విశేష పుణ్య ఫలప్రదము. "సర్వం గంగా సమం తోయం సర్వే వ్యాస సమాద్విజాః సర్వం భూమి సమం దానం గ్రహణే చంద్రసూర్యయోః" అను విశేషము గలదు. గ్రహణము అర్ధరాత్రి సంభవించును గాన నిత్య భోజన ప్రత్యబ్ధికాదులు పగలు గం.3-00 లోపుగా ఆచరించదగును.

నవనాయక నిర్ణయము

రాజా	రవిః	మంత్రీ	శనిః
సేనాధిపతి	శుక్రః	సస్యాధిపతి	కుజః
ధాన్యాధిపతి	రవిః	అర్ఘాధిపతి	శుక్రః
మేఘాధిపతి	శుక్రః	రసాధిపతి	గురుః
నీరసాధిపతి	కుజః		

శుభులు 4 + పాపులు 5 = మొత్తం 9

పురోహితాది ఉపనాయక నిర్ణయము

పురోహిత, గణక, పరీక్షకాది ఉపనాయక గ్రహములు శుభులు శుభఫలితములను, పాపులు పాప ఫలితములను ఇచ్చుదురు

పురోహితః	**కుజః**
పరీక్షకః	**చంద్రః**
గణకః	**బుధః**
గ్రామనాయకః	**చంద్రః**
దైవజ్ఞః	**శుక్రః**
రాష్ట్రాధిపః	**రవిః**
సర్వదేశోద్యోగి	**శనిః**
అశ్వాధిపః	**శనిః**
గజాధిపః	**కుజః**
పశ్వాధిపః	**శుక్రః**
దేవాధిపః	**కుజః**
నరాధిపః	**శుక్రః**
గ్రామపాలకః	**శనిః**
వస్త్రాధిపః	**గురుః**
రత్నాధిపః	**శనిః**
వృక్షాధిపః	**రవిః**
జంగమాధిపః	**కుజః**
సర్పాధిపః	**బుధః**
మృగాధిపః	**శుక్రః**
శుభాధిపః	**శుక్రః**
స్త్రీణామధిపతిః	**శుక్రః**

శుభులు 11 + పాపులు 10 = మొత్తం 21

రాజాది నవనాయక ఫలములు

1. రాజు : రవి:

శ్లో॥ అన్యోన్యవైరం క్షితిపాలకానాం నాత్యంబు ముంచంతి బలాహకాశ్చ ।
భూపాద్వయం శస్త్రభయం నరాణాం చోరాగ్ని బాధాబ్దపతౌ దినేశే॥

ప్రభువులకు పరస్పర విరోధము, అల్పవృష్టి, ప్రజలకు ప్రభువుల వలన శస్త్రముల వలన భయము, అగ్ని బాధలుండును. స్వల్పం "పయోగోషు జనేషు పీడా చోరాగ్ని బాధానిధనం నృపాణాం" పశువులు అల్పక్షీరదములు, పంటలు తక్కువ. ప్రజలకు దుర్మార్గులవల్లనూ, చోరాగ్ని రోగముల వల్లనూ బాధలుండును. రాజులకు ఇబ్బందులు తప్పవు. రాజు రవిగానున్న సంవత్సరములో రాజకీయ పరివర్తనములు, రాజకీయ కల్లోలములుండును. గోధుమలు, ధాన్యము మిర్చి, మిరియాలు, కందులు, వేరుశనగ, ఇంగువ, కొబ్బరికాయలు, కట్టెలు, కలప, పగడములు, కెంపులు, ముదుక నూలు వస్త్రములు, మామిడిపండ్లు, వక్కలు, గుర్రములు, ఎర్రని పదార్థములు, గులాబి రంగు, తెల్లని రంగులకు విద్యుచ్ఛక్తి కలుగజేయు వస్తువులకు ఆవాలు, చర్మములు, రసాయనపు ఎరువులు, పశువుల ధరలు పెరుగును.

2. మంత్రి : శని:

శ్లో॥ మధ్యవృష్టిర్మంద సస్యం సర్వేపాపరతా నరా:
ప్రజాపీడా భవేన్నిత్యం సూర్య పుత్రేతు మంత్రిణి॥

శని మంత్రగుట వలన వర్షములు తక్కువై పంటలు తగ్గును. చోర రోగాగ్ని బాధలు, ప్రజల ధన మాన ప్రాణహాని కలుగును. ధాన్యాదుల ధరలు పెరుగును.

3. సైన్యాధిపతి : శుక్రుడు:

శ్లో॥ సువృష్టిరత్యంత సమృద్ధ సస్యం సుభిక్షమర్ఘో బహుళో ధరిత్ర్యాం ।
నరాః స్త్రియాః కామరతాః ప్రమత్తాః సైన్యాధిపత్యే ఖలు భార్గవస్య॥

సైన్యాధిపతి శుక్రుడగుటచే సువృష్టి సస్య సమృద్ధి, సుభిక్షము, ధాన్యాదులకు న్యాయముగా ధరలుండును. వస్త్రములు, దూది, నూలు, వ్యాపార వాటాల ధరలు వెండి, బంగారు ధరలు పెరిగియే ఉండును. స్త్రీ పురుషులు కామాసక్తులై ఉందురు. దుర్మార్గులు స్త్రీల ధన, మాన, ప్రాణహానిని కలుగుజేయుదురు.

4. సస్యాధిపతి : కుజః

శ్లో॥ రక్తశాలిర్మహా శాలిస్తూవరీ చణకాదయః
రక్తభూమిస్సుఫలితా: భౌమే ధాన్యాదిపేసతి॥

సస్యాధిపతి (పూర్వ సస్యాధిపతి) కుజుడగుటచే కందులు, మిర్చి, వేరుశెనగ, ఎర్రని ధాన్యములు, ఎర్రని భూములు, పెద్ద ధాన్యములు బాగుగా పండును. అనగా మెట్ట ధాన్యములు బాగుగా పండును. మాగాణి పంటలు మధ్యమ ఫలదములు.

5. ధాన్యాధిపతి : రవి:

శ్లో॥ మధ్యవృష్టి ఫలం స్వల్ప మనర్ఘశ్చ మహద్భయం ।
రక్త సస్యాని జాయంతే సూర్యే ధాన్యాధి పేసతి॥

రవి ధాన్యాధిపతి (అపర సస్యాధిపతి) అగుటచే వర్షములు పంటలు తక్కువ. రాజకీయ ఒత్తిళ్ళచే కంట్రోలు పరిస్థితి ఏర్పడి ధాన్యాదుల ధరలు సరసముగా ఉండును. ఒకానొక సమయమున ధాన్యమునకు ధరలు పెరిగి నిలబడును. రాజకీయ ఒడిదుడుకులు గూండాల వలన ప్రజలకు భయమధికమగును. మిర్చి కందులు ఉలవలు వేరుశెనగలు బాగుగా ఫలించును. మిగతా అపర ధాన్యములు మధ్యమ ఫలదములు, కొబ్బరికాయలు, మామిడి, పనస, అరటి, నారింజాది ఫలముల ధరలు సరసమగును. వెండి బంగారు ధరలు పెరిగి నిలబడి యుండును.

6. అర్ఘాధిపతి : శుక్రః

శ్లో॥ అర్ఘాదిపోయదా శుక్ర స్సర్వధాన్యార్ఘ వృష్టయః
శ్వేత ధాన్యం సుఫలితం సుభిక్షం స్యాచ్ఛ భూతలే॥

సర్వ ధాన్యములు వాటి ధరలు, వర్షములు అనుకూలముగా యుండును. అందున తెల్ల ధాన్యములు బాగుగా ఫలించును. సుభిక్షము కలుగును. ఆహార ధాన్యములు బియ్యం పట్టు రాగి వస్త్రములు దూది ధరలు వ్యాపార వాటాల ధరలు అనుకూలముగా యుండును.

7. మేఘాధిపతి : శుక్రః

శ్లో॥ అతివృష్టి స్సుభిక్షంచ సస్యవృద్ధి ర్నిరామయాః ।
క్షీరప్రదాస్సదాగావ శ్శుక్రేమేఘాధిపే సతి॥

అతివృష్టి, సుభిక్షము, సస్యవృద్ధి, ప్రజలు ఆరోగ్యవంతులై ఉందురు, గోవులు వ్యాధులు లేక ఆరోగ్యముగా ఉండి సమృద్ధిగా పాలనిచ్చును.

8. రసాధిపతి : గురుః

శ్లో॥ చామీకరం స్యాత్సులభం తథాజ్యం కౌశేయ కార్పాస గుడాంబరాణి
సుఖే నలభ్యాన్యతివారి వృష్టిర్యదా సురేజ్యో రసనాయకస్స్యాత్॥

బంగారం, వెండి, నెయ్యి, పట్టు, ప్రత్తి, బెల్లం, పంచదార, చెరకు, వస్త్రములకు ధరలు తగ్గి ప్రజలకు అందుబాటులో యుండును. అత్యధిక వర్షములుండును. పాడిపంటలు సమృద్ధి కలిగియుండును.

9. నీరసాధిపతి : కుజః

శ్లో॥ నీరసపే క్షితితనయే నీరస వృక్షాస్సుపుష్ప ఫలసహితాః
స్వర్ణ మణి రక్త చందన కాష్ఠాదీనాం మహార్ఘతా నూనం॥

పుష్ప వృక్షములు, ఫలవృక్షములు ఫలపుష్పాదులతో గూడి యుండును. బంగారం మణులు రక్త చందనం కట్టెలు వీటికి ధరలు హెచ్చు తగ్గులధికమై యుండును. మిర్చి, పొగాకు ఇనుము ఉక్కు యంత్రపరికరములు రాగి ఇత్తడి కంచు మొదలగువాని ధరలు పెరిగి నిలబడును. అపరధాన్యముల ధరలు హెచ్చును. ధాన్యము, బియ్యం, ధరలు కంట్రోలు వలన తగ్గియుండును.

శ్రీ విళంబినామ సంవత్సర - (2018-2019)
గ్రహ సంచారములు

రవి సంచారము - 2018

	ఏప్రిల్	14	మేషం	ఉ.10-05
	మే	15	వృషభం	ఉ. 8-26
	జూన్	15	మిథునం	సా. 6-33
	జూలై	17	కర్కాటకం	ఉ.10-13
	ఆగష్టు	17	సింహం	రా. 9-32
	సెప్టెంబరు	17	కన్య	రా. 9-44
	అక్టోబరు	18	తుల	ఉ. 8-07
	నవంబరు	16	వృశ్చికం	తె. 5-25
	డిసెంబర్	16	ధనుస్సు	సా. 5-19
2019	జనవరి	14	మకరం	రా. 1-11
	ఫిబ్రవరి	13	కుంభం	ప.12-04
	మార్చి	15	మీనం	ఉ. 7-47

కుజ సంచారము

2018	మార్చి	19	ధనుస్సు (మూల3)లో	
	మే	2	మకరం	సా. 4-17
	జూన్	26	మకరం (శ్రవణం2)లో వక్రారంభం	
	ఆగష్టు	27	మకరంలో (ఉ.షా.3) వక్రత్యాగం	
	నవంబరు	6	కుంభం	ఉ.8-22
	డిసెంబర్	23	మీనం	ప.12-57
2019	ఫిబ్రవరి	5	మేషం	రా.11-48
	మార్చి	22	వృషభం	ప. 3-05

గురు సంచారము

2018 మార్చి 18 నుండి తుల (విశాఖ3) వక్రంలో, జూలై 10 తుల (స్వాతి 4) లో వక్రత్యాగం, అక్టోబరు 12 వృశ్చికరాశిలో ప్రవేశం రాత్రి 7-18, అతిచారముచే 2019 మార్చి 29 ధనురాశిలో ప్రవేశం రా.8-23 తదుపరి ధనూరాశిలో సంవత్సరాంతం వరకు

శని సంచారము

2018 మార్చి 18 నాటికి ధనుస్సు (పూ.షా.1) లో, ఏప్రిల్ 18 ధనుస్సు (పూ.షా.1) లోనే వక్రారంభం, సెప్టెంబరు 6 ధనుస్సు (మూల 3)లో వక్రత్యాగమై తదుపరి సంవత్సరాంతం వరకు ధనుస్సులోనే సంచరించును

బుధ సంచారము

2018	మార్చి	18	సంవత్సరాది నాటికి మీనం (రేవతి2) లో	
	మార్చి	23	మీనం (రేవతి 2) లో వక్రారంభం	
	ఏప్రిల్	15	మీనం (ఉ.భా.3)లో వక్రత్యాగం	
	మే	9	మేషం	సా.5-26
	మే	27	వృషభం	ఉ.8-22
	జూన్	10	మిథునం	ఉ.7-32
	జూన్	25	కర్కాటకం	సా.6-08
	జూలై	26	కర్కాటకం (ఆశ్లేష 4)లో వక్రారంభం	
	ఆగష్టు	19	కర్కాటకం (ఆశ్లేష 1)లో వక్రత్యాగం	
	సెప్టెంబరు	2	సింహం	రా.8-59
	సెప్టెంబరు	18	కన్య	తె.4-15
	అక్టోబరు	6	తుల	ప.12-43
	అక్టోబరు	26	వృశ్చికం	రా.8-45
	నవంబరు	17	వృశ్చికం (జ్యేష్ఠ 1)లో వక్రారంభం	
	డిసెంబర్	6	వృశ్చికం (విశాఖ4)లో వక్రత్యాగం	
2019	జనవరి	1	ధనుస్సు	ఉ. 9-49
	జనవరి	20	మకరం	రా. 9-05
	ఫిబ్రవరి	7	కుంభం	ఉ.10-10
	ఫిబ్రవరి	25	మీనం	ఉ. 9-01
	మార్చి	6	మీనం (ఉ.భా.1)లో వక్రారంభం	
	మార్చి	28	కుంభం(పూ.భా.1)లో వక్రత్యాగం	

శుక్ర సంచారము

2018	మార్చి	18	సంవత్సరాది నాటికి మీనం (రేవతి 2)లో	
	మార్చి	26	మేషం	ప. 3-47
	ఏప్రిల్	19	వృషభం	రా. 2-08
	మే	14	మిథునం	రా. 8-46
	జూన్	8	కర్కాటకం	తె. 2-41
	జూలై	4	సింహం	రా. 2-25
	ఆగష్టు	1	కన్య	ప. 12-27
	సెప్టెంబర్	1	తుల	రా.11-29
	అక్టోబర్	6	తుల (స్వాతి 4)లో వక్రత్యాగం	
	నవంబరు	16	తుల (చిత్ర 3)లో వక్రత్యాగం	
2019	జనవరి	1	వృశ్చికం	రా. 8-41
	జనవరి	29	ధనుస్సు	రా.11-28
	ఫిబ్రవరి	24	మకరం	రా.10-45
	మార్చి	21	కుంభం	తె. 3-44

రాహు కేతు సంచారము

2018 మార్చి 18 నాటికి రాహువు కర్కాటకం (ఆశ్లేష 1)లో కేతువు మకరం (శ్రవణం 3)లో తదుపరి 2019 మార్చి 7న రాహువు మిథునంలో, కేతువు ధనుస్సులో ప్రవేశించి సంవత్సరాంతం వరకు ఆయా రాశులలో సంచారం

గ్రహచారములు పాద ప్రవేశాదిగా దినచర్యయందు గమనించగలరు

మేష సంక్రమణ ఫలము

స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ విళంబినామ సంవత్సర చైత్ర బహుళ చతుర్దశీ స్థిరవారం ది.14-4-2018 ఉదయం 10-05 ని॥లకు రవి మేషరాశి ప్రవేశం తిథి - బహుళ చతుర్దశీ పశువులకు రోగములు, వారం - శనివారం, నక్షత్రం - ఉత్తరాభాద్ర సువృష్టి, సస్యాభివృద్ధి, లగ్నం - మిథునం పశునాశనం, యోగం - ఐంద్రం సువృష్టి, కరణం - భద్ర వర్షనాశనం, కాలం - పూర్వాహ్ణం జగద్విపత్తు, బహుళ పక్షం సువృష్టి, క్షేమారోగ్యములు. **<u>రవి ఆర్ద్రా ప్రవేశ ఫలములు :</u>** శ్రీ విళంబినామ సంవత్సర నిజ జ్యేష్ఠ శుక్ల దశమీ శుక్రవారం రాత్రి ది.22-06-2018 గం॥7-14 ని॥లకు రవి ఆర్ద్రా ప్రవేశము.

సమస్త శుభఫలములు కలుగును, సుఖ సౌఖ్యములు, చిత్ర విచిత్ర ధాన్యములు బాగుగా ఫలించుట, యుద్ధ వాతావరణములు, శుభములు చేకూరుట, సమస్త జీవరాశులు సుఖించుట, ప్రజలకు వ్యాధి పీడ, రాజులకు భయాందోళనలు కలుగును.

మకర సంక్రాంతి పురుష లక్షణము

స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ విళంబి నామ సంవత్సర పుష్య శుద్ధ నవమీ సోమవారం ది.14-1-2019 రాత్రి 1-11 ని॥లకు రవి మకరరాశి యందు ప్రవేశము. పక్షం - శుక్లం, దుర్భిక్షం, క్షామం, తిథి - నవమీ, ఈతి బాధలు, వారం - మంగళవారం ప్రజలకు దుఃఖము, నక్షత్రం - అశ్విని విరోధము, యోగం - సిద్ధం, సుభిక్షం, కరణం - బాలువ, లగ్నం - తుల, అల్ప సుఖం, కాలం రాత్రి నటులకు, నర్తన చేయువారికి హాని, ముహూర్తం సూర్యోదయాది 24వ, సూర్యాస్తమయాది 9వ ముహూర్తం పశువులకు హాని.



సంక్రమణమైన తదుపరి 60 ఘ. అనగా గం॥ 24-00 పుణ్యకాలము. **ఈ మకర సంక్రమణ పుణ్యకాలంలో పితృదేవతలను సంతృప్తి పరచుటకు పిండ ప్రదానములు చేయుట, తర్పణ దానములు చేయుటవలన వంశాభివృద్ధి, గోత్రాభివృద్ధి యగును.**

మహోదర నామకుడు - చోరులకు సుఖము కలుగజేయును, బిల్వోదక స్నానం - మహాభయము కలుగుజేయును, తిలాక్షత ధారణ - నువ్వుల పంట నశించును. రక్తవస్త్ర ధారణ - రోగదాయకము, చందన లేపనము - విషనాశనము, జాజిపుష్ప ధారణ - సుశోభనం, ముత్యాభరణ ధారణ - శుభదాయకము, రజిత పాత్ర భోజనం - సుభిక్షం, క్షీరాన్న భక్షణం - క్షత్రియులకు హాని, కదళీఫల భక్షణ - ఫలనాశనం, బిండి అను ఆయుధ ధారణ - చతుష్పాత్ జంతు నాశనం, రక్తచత్ర ధారణ - మహాయుద్ధ దాయకం, వ్యాఘ్ర వాహనం - అరణ్య జంతు నాశనం, క్రోధముఖం - జననాశనం, నివిష్టావస్థ - ధరలు మధ్యమం, దక్షిణదిగ్యానం - తద్దేశారిష్టం.

ఫలశృతి

సంక్రాంతి పురుషోత్పత్తికాలే దానం స్వశక్తి తః ఫలం కాంస్యాది దానాని దీయంతే దోషనాశనమ్ ॥
ఫలానిమూలాన్యజినం సువర్ణం గ్రామాం శుకాద్యం సతిలేక్షు గావః ధాన్యం ఖరాం శోర్మకర ప్రవేశ యాతాని-దానాని విశేషితాని ॥
తేజసే రూప సామర్థ్యః సార్వ భౌమః ప్రజాయతే యశ్శృణోతి మధు శుక్ల పక్షకే వర్షనాథ సచివాధికం ఫలం
ప్రాప్నుయాద్దురితముక్త విగ్రహశ్చాయురర్థ మతులం యశస్సుఖమ్॥

కందాయ ఫలములు

అశ్వి	భర	కృ	రో	మృ	ఆర్ద్ర	పు	పుష్య	ఆశ్రే	మఖ	పుబ్బ	ఉత్త	హస్త	చిత్త
3	6	2	5	1	4	0	3	6	2	5	1	4	0
1	2	0	1	2	0	1	2	0	1	2	0	1	2
2	0	3	1	4	2	0	3	1	4	2	0	3	1
స్వా	వి	అనూ	జ్యే	మూ	పూషా	ఉషా	శ్రవ	ధని	శత	పూభా	ఉభా	రేవ	*
3	6	2	5	1	4	0	3	6	2	5	1	4	*
0	1	2	0	1	2	0	1	2	0	1	2	0	*
4	2	0	3	1	4	2	0	3	1	4	2	0	*

ఇందలి బేసి సంఖ్యలు ధనలాభమును, సమసంఖ్యలు సమఫలమును, శూన్యసంఖ్యలు శూన్య ఫలితములను ఇచ్చును. మొదటి సున్న రోగభయము, మధ్యసున్న మనోభీతిని, చివరిసున్న హానిని తెలుపును. ఒక్కొక్క సంఖ్య 4 మాసములుండును.

ఆదాయ వ్యయములు			రాజపూజ్యావమానములు		
రాశి	ఆదాయం	వ్యయం	రాశి	రాజపూజ్యం	అవమానం
మేషం	2	14	మేషం	5	7
వృషభం	11	5	వృషభం	1	3
మిథునం	14	2	మిథునం	4	3
కర్కాటకం	8	2	కర్కాటకం	7	3
సింహం	11	11	సింహం	3	6
కన్య	14	2	కన్య	6	6
తుల	11	5	తుల	1	2
వృశ్చికం	2	14	వృశ్చికం	5	2
ధనుస్సు	5	5	ధనుస్సు	1	5
మకరం	8	14	మకరం	4	5
కుంభం	8	14	కుంభం	7	5
మీనం	5	5	మీనం	3	1

సర్వాదాయం 89 – సర్వవ్యయం 93 = ఫలితం = - 4

సంవత్సర ఫలితము

అశ్విని	పుష్యమి	స్వాతి	అభిజిత్	అర్థలాభం
భరణి	ఆశ్రేష	విశాఖ	శ్రవణం	మనస్తాపం
కృత్తిక	మఘ	అనూరాధ	ధనిష్ఠ	రాజపూజ్యం
రోహిణి	పుబ్బ	జ్యేష్ఠ	శతభిషం	యుద్ధభయం
మృగశిర	ఉత్తర	మూల	పూర్వాభాద్ర	అలంకారప్రాప్తి
ఆర్ద్ర	హస్త	పూర్వాషాఢ	ఉత్తరాభాద్ర	రోగభయం
పునర్వసు	చిత్ర	ఉత్తరాషాఢ	రేవతి	ఆయుర్వృద్ధి

2018 - 2019 శ్రీ విళంబినామ సంవత్సర కార్తెలు - వృష్టి నిర్ణయములు

సం.	కార్తెలు	తేదీలు	వారం	ప్రవేశ సమయం	నక్షత్రం	రాశి	లగ్నం	ఫలితములు
1.	భరణి	27-04-2018	శుక్ర	రా. 2-13	హస్త	కన్య	కుంభం	(స్త్రీ x పు) సువృష్టి, అధిక ఉష్ణం
2.	కృత్తిక	11-05-2018	శుక్ర	రా. 9-21	ఉ.భా.	మీనం	ధనుస్సు	(పు x పు) మహాతాపం, దాహం, అధిక ఉష్ణోగ్రతలు
3.	రోహిణి	25-05-2018	శుక్ర	సా. 6-44	హస్త	కన్య	వృశ్చిక	(పు x పు) మహాతాపం, దాహం
4.	మృగ	08-06-2018	శుక్ర	సా. 6-19	ఉ.భా.	మీనం	వృశ్చిక	(న x పు) తొలకరి వర్షములు
5.	ఆర్ద్ర	22-06-2018	శుక్ర	రా. 7-14	చిత్ర	తుల	ధనుస్సు	(స్త్రీ x స్త్రీ) సువృష్టి, సుభిక్షం, సస్యాభివృద్ధి
6.	పున	06-07-2018	శుక్ర	రా. 8-59	రేవతి	మీనం	మకరం	(పు x స్త్రీ) సువృష్టి
7.	పుష్య	20-07-2018	శుక్ర	రా. 10-30	స్వాతి	తుల	మీనం	(పు x స్త్రీ) సువృష్టి
8.	ఆశ్రే	03-08-2018	శుక్ర	రా. 10-53	అశ్విని	మేషం	మేషం	(స్త్రీ x పు) సువృష్టి
9.	మఘ	17-08-2018	శుక్ర	రా. 9-34	విశాఖ	తుల	మీనం	(స్త్రీ x స్త్రీ) ఆకాశం, మేఘచ్ఛాధితం
10.	పుబ్బ	31-08-2018	శుక్ర	సా. 6-00	అశ్విని	మేషం	కుంభం	(స్త్రీ x పు) సువృష్టి, సమృద్ధి వర్షములు
11.	ఉత్తర	14-09-2018	శుక్ర	ఉ. 11-10	విశాఖ	తుల	వృశ్చిక	(స్త్రీ x స్త్రీ) ఆకాశం, మేఘచ్ఛాధితం
12.	హస్త	27-09-2018	గురు	రా. 2-43	అశ్విని	మేషం	కర్కాటక	(పు x పు) దాహము
13.	చిత్ర	11-10-2018	గురు	ప. 3-01	విశాఖ	తుల	కుంభం	(స్త్రీ x స్త్రీ) ఆకాశం, మేఘాచ్ఛాదితం, వ్యసనం
14.	స్వాతి	24-10-2018	బుధ	రా. 12-35	అశ్విని	మేషం	కర్కాటక	(స్త్రీ x పు) సువృష్టి, అక్కడక్కడా వర్షములు
15.	విశాఖ	07-11-2018	బుధ	ఉ. 7-35	స్వాతి	తుల	వృశ్చికం	(స్త్రీ x స్త్రీ) ఆకాశం, మేఘాచ్ఛాదితం
16.	అనూ	20-11-2018	మంగళ	ప. 12-28	రేవతి	మీనం	కుంభం	(పు x స్త్రీ) సువృష్టి, శీతల వాయువులు
17.	జ్యేష్ఠ	03-12-2018	సోమ	ప. 3-35	చిత్ర	కన్య	మేషం	(స్త్రీ x స్త్రీ) ఆకాశం మేఘాచ్ఛాదితం
18.	మూల	16-12-2018	ఆది	సా. 5-19	ఉ.భా.	మీనం	వృషభం	(న x పు) వాయు ప్రాబల్యము

శ్రీ విళంబినామ సంవత్సర ప్రతదిన పట్టిక

2018-2019	శుక్ల పక్షము				కృష్ణ పక్షము					నక్షత్రములు			
మాసములు	ప్రతిపత్	షష్ఠి	ఏకాదశి	పూర్ణిమ ○	ప్రతిపత్	ఏకాదశి	మాస శివ రాత్రి	అమావాస్య ●	కృత్తిక	రోహిణి	ఆర్ద్ర	పున ర్వసు	శ్రవణం
1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14
మార్చి 2018	18	23	27	31	2	13	15	17	22	23	25	26	-
ఏప్రిల్	17	21	26	29	1,30	*12	14	16	18	19	21	22	10
మే	16	20	25	29	30	11	14	15	16	17	18	19	7
జూన్	14	19	*24	28	29	10	12	13	12	13	15	16	4
జూలై	14	18	23	27	28	9	11	13	9	10	12	13	1,28
ఆగష్టు	12	16	22	26	27	7	10	11	6	7	8	9	25
సెప్టెంబరు	10	15	20	25	26	6	8	9	2	3,30	5	6	21
అక్టోబరు	10	15	20	24	25	5	7	9	27	28	2,30	3,30	18
నవంబరు	8	13	19	23	24	*4	6	7	23	24	26	27	14
డిశంబరు	8	13	18	22	23	3	5	7	20	21	23	24	12
జనవరి 2019	6	12	17	21	22	1,31	4	5	17	18	20	20	8
ఫిబ్రవరి	5	11	16	19	20	-	3	4	12	14	16	17	4
మార్చి	7	12	17	21	21	2	4	6,5	9	13	15	16	4

గమనిక: * ఏకాదశి ముందు దినము స్మార్త ఏకాదశిగా గ్రహించవలయును

శ్రీ విళంబినామ సంవత్సర
వర్ష యోగములు

చైత్రం: (మార్చి 18 - ఏప్రిల్ 16 వరకు) మార్చి 18 నుండి ఏప్రిల్ 1ల మధ్య రవికి బుధుడు ముందు ఉండడం వలన వాయు ప్రభలమధికం. సూర్యునికి పురశ్శుక్ర సంచారముచే వత్సరాది నుండి మార్చిలో వర్షములు అక్కడక్కడ ఏప్రిల్ 14వ తేదీ నాటికి / దగ్గరలో అల్పవృష్టి, వర్షనాశనం అయిననూ, సస్యాభివృద్ధి, క్షేమారోగ్యములు, వత్సరాది నాటికి స్వల్పవృష్టి సూచన అయిననూ, చంద్ర, కుజ, గురులు దహన నాడులయందునూ బుధుడు మహావాయునాడుల యందు సంచారముచే వర్షములు లేక ఉష్ణోగ్రతలు అధికముగా యుండును. శుక్ర బుధులు మార్చి నెల 25వ తేదీ వరకు సమీపమందున్నను దహన నాడి సంచారముచే వాయు ప్రాబల్యమధికము. మార్చి 26 నుండి ఏప్రిల్ 18ల మధ్య గురు శుక్రుకు సమసప్తక సంబంధంచే అనావృష్టి యోగములు. 24-03 నుండి 30-03 తేదీల మధ్య ఏప్రిల్ 4,5,6, 21 - 26 తేదీల మధ్య వర్ష సూచనలు.

వైశాఖం: (ఏప్రిల్ 17 నుండి మే 15 వరకు) ఏప్రిల్ 27 నుండి నెలాఖరు వరకు అక్కడక్కడా వర్ష సూచనలు. నెల ప్రారంభంలో వర్షసూచన. తదుపరి అధిక ఉష్ణోగ్రతలు, మాసాంతంలో మహాతాపము. మార్చి 26 నుండి ఏప్రిల్ 18ల మధ్య గురు శుక్రులకు సమసప్తక సంబంధంచే అనావృష్టి యోగములు, అధిక గాడుపులు ఏప్రిల్ 14 నుండి మే 12 వరకు రవి గురుల సమసప్తక సంబంధంచే అనావృష్టి యోగములు. ఏప్రిల్ 2వ తేదీ నుండి బుధ శుక్రుల మధ్య సూర్యుని సంచారం వర్ష వినాశనం, ఏప్రిల్ 25 నుండి మే 26ల మధ్య కుజుని రాశి నక్షత్ర రీత్యా అనావృష్టి యోగములు.

అధిక జ్యేష్ఠం: (మే 16 నుండి జూన్ 13 వరకు) మే 20-21 తేదీలలో వర్షసూచనలు, మే 25 ప్రాంతమున అధిక తాపము, దాహకం, జూన్ 10 నాటికి వాయు భీభత్సం, ఈ మాసమంతయూ బుధ శుక్రుల మధ్య సూర్యుని సంచారం వర్ష లేమి. మే 26 వరకు కుజుని రాశి నక్షత్ర రీత్యా అనావృష్టి యోగములు.

నిజజ్యేష్ఠమాసం : (జూన్ 14 నుండి జూలై 13 వరకు) జూన్ 21 నుండి జూలై 4వ తేదీల మధ్య రవి సౌమ్య, కుజుడు అమృత, బుధుడు రస, గురుడు వాయు, శుక్రుడు జల, అమృతనాడులలో సంచరించుటచే అధిక వర్షములు, వాయు ప్రాబల్యముతో కురియును. జూన్ 22 నాటికి సస్యాభివృద్ధి సస్యోచిత వర్షములు. సువృష్టి. జూలై 5 నుండి రవి బుధులకు ప్రాగ్దిశయందు శుక్రుడు అమృతనాడి యందు సంచారము వలన వర్షములు. జూలై 6 సువృష్టి.

ఆషాఢం : (జూలై 14 నుండి ఆగష్టు 11 వరకు) ప్రాగ్దిశయందు శుక్రుడు అమృతనాడి యందు సంచారము వలన జూలై 16వ జూలై 26, 29 తేదీల మధ్య సువృష్టి కురియును. ఈ మాసమంతయూ రవి రసనాడి, కుజుడు అమృతనాడి, బుధుడు అమృతనాడి గురుడు శుక్రుడు జల రస నాడులయందు సంచరించుట చేతనూ చాంద్ర యోగములచే జూలై 14,15,16,17,18,19 తేదీలలో వర్షములు కురియును. ఆషాఢ బహుళ చతుర్థి పూర్వాభాద్ర నక్షత్రమైనందున ఆ రోజు కురిసిన వర్షములు భవిష్యత్‌లో భారీ వర్షములకు దారితీయునని తోచుచున్నది.

శ్రావణం: (ఆగష్టు12 నుండి సెప్టెంబరు 9 వరకు) ప్రాగ్దిశ యందు శుక్రుడు అమృతనాడి యందు సంచారము వలన, ఆగష్టు 11, 18-24 తేదీల మధ్య సువృష్టిగా వర్షములు కురియును. చాంద్ర యోగములచే ఆగష్టు 8,9,10,11,12,13,14,15,16 తేదీలలో వర్షములు.

భాద్రపదం: (సెప్టెంబరు 10 నుండి అక్టోబరు 9 వరకు) ఆశ్వయుజం ఆగష్టు 17 నాటికి ఆకాశం మేఘాచ్ఛాదితం అగుట స్వల్ప వర్షములు సెప్టెంబరు 16 నుండి అక్టోబరు 8ల మధ్య శుక్రునికి పురత: గురుని సంచారముచే దుర్భిక్షం కలుగును. చాంద్ర యోగములచే సెప్టెంబరు 4-12 తేదీల మధ్య వర్షములు కురియును.

ఆశ్వయుజం : (అక్టోబరు 10 నుండి నవంబరు 7వరకు) అక్టోబరు 16 నుండి 20 అక్టోబరుల మధ్య శుక్రునికి బుధుడు ముందు దగ్గరగా ఉండడం అనావృష్టి యోగం, అక్టోబరు 21వ తేదీన వర్షతుఫాన్ వాతావరణములు, అక్టోబరు 19, నవంబరు 9వ తేదీల మధ్య అక్టోబరు 31 నాటికి బుధ శుక్రుల సమాగమముచే అక్కడక్కడ వర్షములు కురియును. చాంద్ర యోగములచే అక్టోబరు 1-9 తేదీల మధ్య వర్షములు అక్టోబరు 29-31 తేదీల మధ్య వర్షములు

కార్తికం : (నవంబరు 8 నుండి డిశెంబరు 7 వరకు) నవంబరు 12 నాటికి, 18 నుండి నవంబరు 25వ తేదీల మధ్య సూర్యునకు ముందు గురువు ఉండడంచే అనావృష్టి, చాంద్రయోగములచే నవంబరు 1-8 తేదీల మధ్య వర్షములు. నవంబరు 22, డిశెంబరు 4వ తేదీల మధ్య బుధ శుక్రుడు మహావాయు నాడులందు సంచారముచే

వాయు ప్రాబల్యము, తుఫాను వాతావరణములు, నవంబరు 26-27 వర్షలేమి. ఉపద్రవములు, దుర్భిక్ష క్షామ పరిస్థితులు ఏర్పడును.

మార్గశిరం : (డిశెంబరు 8 నుండి జనవరి 5 వరకు) డిశెంబరు 10 నాటికి, 16 సమీపంలో మహావాయు తీవ్రత, పెనుముప్పు సంభవించును. ప్రకృతి వైపరీత్యములు కలుగు అవకాశములు కలవు. ఈ మాసములో డిశెంబరు 28 నుండి 2019 జనవరి 16 మధ్య కుజుని రాశి నక్షత్ర రీత్యా అనావృష్టి యోగములు.

పుష్యం : (జనవరి 6 నుండి ఫిబ్రవరి 4 వరకు) 2019 జనవరి 17 నుండి 28 తేదీల మధ్య గురు శుక్రుల వృశ్చికరాశి సమాగమము వలన అక్కడక్కడ వర్షసూచనలు. జనవరి 21-22 తేదీల మధ్య వర్షసూచనలు.

మాఘం : (ఫిబ్రవరి 5 నుండి మార్చి 6 వరకు) 2019 ఫిబ్రవరి 6వ తేదీ నుండి 18వ తేదీల మధ్య శుక్రునికి పురత: శనిసంచారము దగ్గరగా ఉండడంచేత అనావృష్టి యోగములు కలుగును. వర్షములు లేవు.

ఫాల్గుణం : (మార్చి 7 నుండి ఏప్రిల్ 5 వరకు) ఈ మాసంలో కుజ బుధ గురులు మహావాయు, వాయునాడులలో సంచారము చేయుటచే వాయు ప్రాబల్యము, అనావృష్టి యోగములు. వర్షములు లేవు.

* * **

సరకుల ధరలు

చైత్రం: ఈ నెలలో ప్రారంభంలో అన్ని రకముల ధాన్యములు, నువ్వులు, నూనె, ఉప్పు గిరాకీ, ఏప్రిల్ మొదటివారం నుండి సరసముగా ఉండును. ఏప్రిల్ 14 నుండి ఫలములు, తూనిక వస్తువులు, చెరకు మొదలైనవి తిల తైలాదుల ధరలు పెరుగును. పొట్టు ధాన్యములు నాశనమగుటచే ధరలు అధికము.

వైశాఖం : మొదటివారంలో బంగారు వస్తువులు, అన్న పదార్థములు, పాలు, వెన్న, నెయ్యి, ఆహార పదార్థముల కేటరింగ్ గిరాకీ అగును. అతి గాలులచే ప్రతిపంట నష్టమగును.

ఉభయ జ్యేష్ఠములు : జూన్ 15 నుండి తిలతైలాదుల ధరలు పెరుగును. ప్రతిపంట వృధా అగును. మిర్చి ధరలు సమమగును. ఎలక్ట్రానిక్ సాంకేతిక పనిముట్ల ధరలు సమముగా ఉండును.

ఆషాఢం : దూది, ప్రతి ధరలు తగ్గును. అధిక వర్షములు కురియును. ధాన్యము గిరాకీ అగును. ధరలు పెరుగును. ఉత్తరాషాఢ, శ్రవణం నక్షత్రములలో గ్రహణం సంభవించ నున్నందున శ్రీ ఫలములు, పటిక క్రయవిక్రయములు 5 మాసములు లాభసాటిగా ఉండును. వ్యాపారులు ధాన్య సంగ్రహణము చేయుటకు మంచికాలము.

శ్రావణం : ఆగష్టు 17 నుండి టెంకాయలు, నూనెలు, బెల్లము మరియు ఇతర రస ద్రవ్యముల ధరలు పెరుగును. ప్రత్తి దారము చింతపండు మిర్చి ధరలు పెరుగును. ధాన్య సంగ్రహణము చేయుటకు మంచికాలము.

భాద్రపదం : సెప్టెంబరు 18వ తేదీ నుండి కొబ్బరికాయలు, మాంస పదార్థములు, కాల్షియం లోహములు, తినుబంధారములు, అధిక ధరలు పలుకును. ధాన్య సంగ్రహణము చేయుటకు మంచికాలము.

ఆశ్వయుజం : అక్టోబరు 18 తరుపరి ధాన్యములు, బంగారు అభరణములు, వస్తువులు, వృధా అయి ధరలు కోల్పోవును. నిత్యావసన వస్తువుల ధరలు పెరుగును.

కార్తీకం : నవంబరు 16 ధాన్యముల వస్తువులు సమ ధరలు కలిగి యుండును. సర్వ లోహాదుల ఉత్పత్తి విశేషముగా అగును. స్టాక్ మార్కెట్టు షేర్లు ధరలు తగ్గి యుండును.

మార్గశిరం: ఈ మాసములో వస్తువులు సుభిక్షముగా ఉండును. డిశెంబరు 16 నుండి నెయ్యి, నూనె గిరాకీ, తిలలు, తైలములు, ప్రత్తి, దూది, దారములు గిరాకీ అగును. ముతక ధాన్యములు నిలిచి ఉండును.

పుష్యం : మినుములు, ఉలవల ధరలు పెరుగును. ధాన్యాదుల ధరలు సరసముగా ఉండును. ఒకానొక సమయమున ధాన్యమునకు ధరలు పెరిగి నిలబడును. మిర్చి కందులు ఉలవలు వేరుశెనగలు బాగుగా ఫలించును. మిగతా అపర ధాన్యములు మధ్యమము. కొబ్బరికాయలు, మామిడి, పనస, అరటి, నారింజాది ఫలముల ధరలు సరసమగును. వెండి, బంగారం ధరలు పెరిగి నిలబడియుండును. ఫిబ్రవరి ప్రారంభము నుండి ధర తగ్గును.

మాఘం : సస్య సమృద్ధి సర్వ ధాన్యములు, ఉప్పు, పుష్పములు తేజి అగును. కారములు, మసాలా సరకులు మిర్చి ధర పెరుగును. సుగంధ ద్రవ్యముల ధరలు పెరుగును.

ఫాల్గుణం : నిత్యావసర వస్తువుల ధరలు తగ్గి సమముగా ఉండును. గృహోపకరణ వస్తువులు కలప స్టీలు ధరలు సమముగా ఉండును. ఆహార పదార్థముల ధరలు పెరుగును.

* * **

2018 - 2019 శ్రీ విళంబి నామ సంవత్సర మాసాధిపతులు

క్రమ సంఖ్య	ఇంగ్లీషు తేదీలు	మాసములు	అశ్విని మఖ మూల	భరణి పుబ్బ పూ.షా	కృత్తిక ఉత్తర ఉ.షా	రోహిణి హస్త శ్రవణం	మృగశిర చిత్ర ధనిష్ఠ	ఆర్ద్ర స్వాతి శతభిషం	పునర్వసు విశాఖ పూ.భా	పుష్యమి అనూరాధ ఉ.భా	ఆశ్రేష జ్యేష్ఠ రేవతి
1.	18-03-2018	చైత్రం	బుధుడు	గురుడు	చంద్రుడు	శుక్రుడు	రవి	రాహువు	కేతువు	శని	కుజుడు
2.	17-04-2018	వైశాఖం	కేతువు	శని	కుజుడు	బుధుడు	గురుడు	చంద్రుడు	శుక్రుడు	రవి	రాహువు
3.	16-05-2018	అధిక జ్యేష్ఠం	రాహువు	కేతువు	శని	కుజుడు	బుధుడు	గురుడు	చంద్ర	శుక్రుడు	రవి
4.	14-06-2018	నిజ జ్యేష్ఠం	శుక్రుడు	రవి	రాహువు	కేతువు	శని	కుజుడు	బుధుడు	గురుడు	చంద్ర
5.	14-07-2018	ఆషాఢం	బుధుడు	గురుడు	చంద్ర	శుక్రుడు	రవి	రాహువు	కేతువు	శని	కుజుడు
6.	12-08-2018	శ్రావణం	శని	కుజుడు	బుధుడు	గురుడు	చంద్ర	శుక్రుడు	రవి	రాహువు	కేతువు
7.	10-09-2018	భాద్రపదం	కేతువు	శని	కుజుడు	బుధుడు	గురుడు	చంద్ర	శుక్రుడు	రవి	రాహువు
8.	10-10-2018	ఆశ్వయుజం	శుక్రుడు	రవి	రాహువు	కేతువు	శని	కుజుడు	బుధుడు	గురుడు	చంద్ర
9.	08-11-2018	కార్తీకం	గురుడు	చంద్రుడు	శుక్రుడు	రవి	రాహువు	కేతువు	శని	కుజుడు	బుధుడు
10.	08-12-2018	మార్గశిరం	శని	కుజుడు	బుధుడు	గురుడు	చంద్ర	శుక్రుడు	రవి	రాహువు	కేతువు
11.	06-01-2019	పుష్యం	కేతువు	శని	కుజుడు	బుధుడు	గురుడు	చంద్ర	శుక్రుడు	రవి	రాహువు
12.	05-02-2019	మాఘం	శుక్రుడు	రవి	రాహువు	కేతువు	శని	కుజుడు	బుధుడు	గురుడు	చంద్ర
13.	07-03-2019	ఫాల్గుణం	గురుడు	చంద్రుడు	శుక్రుడు	రవి	రాహువు	కేతువు	శని	కుజుడు	బుధుడు

ఫలితములు: జన్మ లేక నామ నక్షత్రగడికి క్రింది వరుసలోని మాసాధిపతికి గల ఫలితములను చూడవలయును.

మాసాధిపతుల ఫలితములు

1. రవి : పనుల తొందర, ఒత్తిడి, ఆలస్యం, తూర్పు ప్రయాణం, దుఃఖం, శిరోవేదన, భయం, రాజభీతి, నిరుత్సాహం, ఆశాభంగం, శ్రమ, కోపం.
(శాంతి :- రుద్రాభిషేకం, సూర్యస్తుతి)

2. చంద్రుడు : మాతృసౌఖ్యం, దధ్యన్నసౌఖ్యం, స్త్రీ సంభోగసుఖం, మనో నైర్మల్యం, ఆనందం, గౌరవం, కృషి వ్యాపారాదులు, పెద్దల దర్శనం, సర్వ కళాత్మభావం, లలిత కళల పట్ల కౌశల్యం, సప్త సంతాన పోషణం.

3. గురు : ధనలాభం, గురు ఆదరణం, జ్ఞానం, సుఖం, భార్యకు ఆభరణములు, సంతాన సౌఖ్యం, పడమరకు ప్రయాణం. మంచి వస్త్రధారణం. స్థిర వృద్ధి, శాస్త్ర విజ్ఞానం, ధైర్యం, సర్వశుభం, శివదర్శనం.

4. రాహు: ఆత్రుత, స్మశాన దర్శనం, దైన్యం, వ్యసనం, కడుపునందు, బొడ్డునందు వ్యాధి, కోపం, ధననష్టం, ప్రయాణంలో దొంగలభయం, గుండెజబ్బు, క్షయ, ఉబ్బసమువంటి దీర్ఘరోగ బాధ.
(శాంతి :- దుర్గాపూజ, రాహుస్తుతి.)

5. బుధ : బంధుగోష్ఠి, విద్వజ్జన సంగమం, వర్తకజన స్నేహం, వ్యాపారవృద్ధి, భవిష్యత్ ఆలోచనలు, హాస్య సంభాషణ, ధనలాభం, ప్రయత్నసిద్ధి.
(శాంతి :- విష్ణుభక్తి విష్ణు స్తోత్రములు, పూజలు)

6. శుక్రుడు : తెల్లనిబట్టలు ధరించుట, పరిమళ ద్రవ్యోపయోగము, స్త్రీ సంభోగ సౌఖ్యం, నూతన పరిచయములు, స్థిరలాభం, మధుర పదార్థలాభం, ధనలాభం, స్త్రీ లాభం, గోలాభం, సర్వసుఖం, లక్ష్మీ స్తోత్రం.

7. కేతువు : బంధువైరం, దుష్టస్త్రీ పీడ, మనశ్చాంచల్యం, దైవభక్తి, అతి కోపం, దీర్ఘతర్కం, పుణ్యకర్మలు, స్వల్పాధికారం కలుగుతుంది. పాము వల్ల ప్రమాదం. తరచు నష్ట ద్రవ్యలాభం. ప్రాయశ్చిత్తాదివ్రత కర్మాచరణం, క్రతుదీక్షా తత్పరత. (శాంతి:- మహారుద్రాభిషేకం, కేతుస్తుతి.)

8. శని : ఏనుగులవలన జంతువులవలన భయం, నల్లని వస్త్ర లాభం, కోపం, పరపీడ, నీచభయం, దుర్వార్తా శ్రవణం, నీచకార్యాచరణము బుద్ధి మాంద్యం, అనవసర ప్రసంగం, విరక్తి, గర్భశూల, గుండెపోటు. (శాంతి :- రుద్రాభిషేకం, తైలాభిషేకం, శనిస్తుతి)

9. కుజుడు : అధికారుల బెడద, ఆయుధముల వలన భయం, కార్యనాశనం, మనస్తాపం, మనఃకాఠిన్యం, దక్షిణ నైఋతి దిశాప్రయాణం, ఔషధసేవ, ధనమునకు ఇబ్బంది, ఆకారణ విరోధం, రక్తదర్శనం, ఒత్తిడులు, పనులలో ఆటంకం (శాంతి :- శివునకు అభిషేకం, కుజస్తుతి, దుర్గా స్తోత్రం)

శ్రీ విళంబినామ సంవత్సర రాశి ఫలితములు



మేషరాశి ఫలితములు

(అశ్విని: 1,2,3,4 పాదములు భరణి: 1,2,3,4 పాదములు కృత్తిక: 1వ పాదము)

ఆదాయం	**- 2**	**వ్యయం**	**- 14**
రాజపూజ్యం	**- 5**	**అవమానం**	**- 7**

ఈ రాశివారికి గురుడు సంవత్సరాది నుండి అక్టోబరు 11 వరకు తులారాశిలో రజితమూర్తిగాను, అక్టోబరు 12 నుండి 2019 మార్చి 29 వరకు వృశ్చికరాశిలో లోహమూర్తిగాను, తదుపరి అతిచారముచే సంవత్సరాంతము వరకు ధనూరాశిలోనూ సంచరించును. శని సంవత్సరాది నుండి సంవత్సరాంతము వరకు ధనూరాశిలోనే రజితమూర్తిగాను సంచరించును. రాహువు సంవత్సరాది నుండి 2019 మార్చి 7 వరకు కర్కాటకరాశిలో తామ్రమూర్తిగాను, తదుపరి సంవత్సరాంతము వరకు మిధునరాశిలో సువర్ణమూర్తిగాను సంచరించును. కేతువు సంవత్సరాది నుండి 2019 మార్చి 7 వరకు మకరరాశిలో తామ్రమూర్తిగాను, తదుపరి సంవత్సరాంతము వరకు ధనూరాశిలో సువర్ణమూర్తిగాను సంచరించును. వీరికి గురుని తులారాశి సంచారకాలం ఆరోగ్యం, ఐశ్వర్యం, కార్యవిజయం కలిగించును. 2018 అక్టోబరు 12 నుండి వృశ్చికరాశి సంచారకాలం ధననష్టం, అనారోగ్యం, స్థానచలనము కలిగించును. 2019 మార్చి 29 నుండి అతిచారముచే సంవత్సరాంతము వరకు ధనూరాశి సంచారంచే ధనలాభం, కార్యవిజయం, పితృవర్గ మూలక సుఖములను, పుణ్యకార్యాచరణ, తీర్థయాత్రలు, దైవదర్శనములను కలిగించును. సంవత్సరాది నుండి సంవత్సరాంతము వరకు శని భాగ్యరాశి సంచారముచే కొంత అసౌఖ్యమైనను ధనలాభం, కార్యవిజయము కలిగించును. రాహువు అర్ధాష్టమ స్థాన సంచారకాలము సుఖలోపం, అనారోగ్యం, మాతృమూలక క్లేశములు, 2019 మార్చి తదుపరి సంవత్సరాంతము వరకు తృతీయరాశి సంచారంచే సుఖము, ధైర్యము, కార్యజయములు కలిగించును. కేతువు సంవత్సరాది నుండి రాజ్యస్థాన సంచారకాలం కలహములను, కార్యనాశనమును కలిగించును. తదుపరి 2019 మార్చి 9వ తేది నుండి సంవత్సరాంతము వరకు భాగ్యస్థాన సంచారముచే శుభములను చేకూర్చును. సంవత్సరం ప్రారంభ, అంత్యములలో గురుబలము, సంవత్సరమంతయు శని బలము, సంవత్సరాంతములో రాహువు, కేతువు బలము కలదు. విద్యార్థులు ఉత్తీర్ణత నొందెదరు. ఉపాధ్యాయులకు స్థానచలన సూచనలు, వ్యాపారస్తులకు మధ్యమ ఫలితములు, వ్యవసాయదారులకు దాళ్వాపంట చేతికందును. చలనచిత్ర నాటక రంగములవారు సన్మానములను పొందెదరు. క్రీడాకారులకు సంవత్సర మధ్యకాలంలో గడ్డుపరిస్థితులెదురైనను సంవత్సరాంత్యములో ప్రోత్సాహకరముగా నుండును. రాజకీయ నాయకులకు సంవత్సర మధ్యకాలములో గడ్డుపరిస్థితి, కష్టములు, వృత్తి పనివారలకు, పొట్టీవారికి అన్ని రంగముల వారికి సంవత్సర ప్రారంభములోను, చివరి యందు లాభకరము, సంవత్సర మధ్యకాలమలో తీవ్ర నష్టములెదురగును. కావున గురుని అష్టమరాశి సంచార కాలములో దోషనివారణకు శివాభిషేకము చేయించి, శనగలు దానమివ్వవలెను. దత్తాత్రేయ, శివస్తోత్రములను పఠించవలయును. రాహు, కేతు దోష నివారణకు, దుర్గాస్తోత్ర పారాయణ, సుబ్రహ్మణ్య స్తోత్రపారాయణ, మంగళవార, శుక్రవార నియమములు పాటించవలయును. ఈ రాశివారికి అదృష్టసంఖ్య 9. 1,2,3,6 తేదీలు, ఆది, బుధ, గురువారములు కలసిన మంచి జరుగును.

<u>నెలవారీ ఫలితములు</u>

మార్చి : సమస్త దోషాలు పోయి సకల ఐశ్వర్యాలు కలుగుతాయి. ఉద్యోగస్తులు పై అధికారుల మన్ననలు పొందుతారు. ఉన్నతి లభిస్తుంది. స్థానబలం సాధించగల్గుతారు. అందరిని కలుపుకొని ముందుకు సాగుతారు. ఆర్థిక నిర్వహణ అనుకూలమవుతుంది. అన్ని వృత్తులవారికి లాభం ఆనందం కలుగుతుంది.

ఏప్రిల్ : భోగ భాగ్యములనుభవించుట, విద్యాప్రసంగములలో రాణించుట, గృహమున కల్యాణశోభ, చిరకాలముగా నిలిచి ఉన్న అపరిష్కృత సమస్యలకు పరిష్కారము లభించుట, గృహవాతావరణము అనుకూలముగా యుండుట, భార్యాసుతులకు ఆనందము కలిగించుట, గృహమున వస్తుభూషణ ఆభరణాదులు కొనుగోలుచేయుట, మాసము రెండవ భాగములో సామాన్య ఫలితములు అయిననూ నిరంతర ధనాదాయము కలుగును.

మే : వేళను అతిక్రమించి భుజించుట, సత్తువ లేని ఆహారము భుజించుట వలన ఆకలి మందగించుట, దుష్టులతో సంచరించుట, సదా సంచారము చేయుట, సౌఖ్యము తగ్గుట, దేహపీడ, వ్యవసాయము అంతంత మాత్రముగా యుండుట, ఈ విషయంలో సామాన్య లాభములు, ధనము ఖర్చు అగుట, స్త్రీ మూలకభయము, ప్రయాణములందు ఇబ్బందులు కలుగును. మాసాంతములో కార్యసిద్ధి, శరీర ధారుఢ్యము, ఉద్యోగ విషయమై కార్యసిద్ధి కలుగును.

జూన్ : తీర్థయాత్రలకై దూర ప్రయాణములు చేయుట. విద్యారంగములోని వారు శిక్షణ తరగతులు నిర్వహించుట, హాజరగుట, సభలు సమావేశములకు హాజరగుట. సభలో వాగ్ధాటి ప్రదర్శించి అందరి మన్ననలను పొంది తమ ఆధిక్యతను నిరూపించగలుగుదురు. సేద్యముల విషయమై శ్రద్ధ వహించుట, ప్రణాళికతో ముందుకు సాగుదురు.

జూలై : ప్రతీ పనియందు సమయస్ఫూర్తిని ప్రదర్శించి ముందుకు దూసుకుపోగలరు. కర్తవ్య నిర్వహణలో మెరుగ్గా ఉండి పై అధికారుల ప్రశంసలు పొందుతారు, ధైర్యంగా ఉంటారు. గృహ అలంకరణ వస్తువులు విరివిగా ఖరీదుచేయుట, ఆహ్లాదకరమైన వాతావరణమును సృష్టించగలరు. ఇంటాబయటా శుభములు, శుభకార్యనిర్వహణ, స్త్రీ సంతానం విషయంలో మెరుగైన వృద్ధిని చూస్తారు.

ఆగష్టు : సంతానం విషయం వారిని తీర్చిదిద్దే ప్రయత్నములు ఫలిస్తాయి. వారికి కోరుకున్న ఫలితాలు సంప్రాప్తిస్తాయి. ఉద్యోగస్తులకు యత్నబదిలీలు అనుకూలిస్తాయి. ఉన్నత అధికారుల సహాయంతో స్వస్థలం చేరగల్గుతారు. కళత్ర సౌఖ్యం ఉంటుంది. గృహమున ఆనందకరమగు వాతావరణం ఉంటుంది. ధనలాభం కల్గుతుంది.

సెప్టెంబరు : మానసికంగానూ, శారీరకంగానూ పటిష్టంగా యుంటారు. దృఢసంకల్పమే మీ విజయానికి కారణమవుతుంది. ఇతరుల విషయంలో సున్నితంగా ప్రవర్తించి వారి ఇబ్బందులను తొలగించగల్గుతారు. ఎప్పటినుంచో స్తంభించిన లావాదేవీలు క్రమంగా అనుకూలిస్తాయి.

అక్టోబరు : మాసం మొదటలో అప్రయత్నంగా సుఖముగా తలచిన కార్యములు నెరవేరుతాయి. దేహసౌఖ్యము ఆరోగ్యము, వస్త్రధాన్యాది లాభములు కలుగుతాయి. మాసం మధ్యలో స్త్రీ సౌఖ్యము, ఆనందము, ద్రవ్య, ధన లాభములు, నెలాఖరులో పనుల వత్తిడికి గురవుతారు. వ్యాపారస్తులకు ధనాదాయం మెండుగా ఉంటుంది.

నవంబరు : పని వత్తిడి ఎక్కువగుట, మత్తు పానీయములు సేవించుట వలన తలతిరుగుట, చిత్తచాపల్యత, శరీరమున గాయములు, సుఖము లేకుండుట, అధికారుల ఆగ్రహమునకు గురి అగుట, పరపీడ మొదలగునవి కలుగును. క్రోధము, అన్నహితవు లేకుండుట, సూర్య నమస్కారములు, సూర్యారాధన చేయుటచే ఉపశమనము కల్గును.

డిశెంబరు : అసంతృప్తి, మనః క్లేశములు, మిశ్రమ ఫలితములు, వృథా వ్యయమును జేయుట, మెడ నరములు, కండరముల సంబంధ అనారోగ్యములు, వైద్య సహాయము అవసరమగుట, అధిక రక్తపోటు సంబంధ అస్వస్థతతో కొంతకాలము ఇబ్బంది పడవలసి వచ్చును. వృత్తివ్యాపారములు కలసి వచ్చును. నీటి సంబంధ సాగు కలసివచ్చును.

జనవరి : చాకచ్యముతో కార్యనిర్వహణ, ధనలాభము, పెట్టుబడులు మంచి ఫలితముల నిచ్చును. భూసంబంధ కొనుగోళ్లుచేయుట వలన ధనలాభము కల్గును. పదిమందిపై అధికారవిస్తరణ, ధనధాన్య లాభములు ద్రవ్యలాభములు, మాతృసంబంధ బంధువులకు అనారోగ్యము, స్మశాన సందర్శనము చేయవలసి వచ్చును.

ఫిబ్రవరి : వృత్తి వ్యాపారములు అనుకూలము. అనధాన్య ప్రవర్ధనము, పుత్రపౌత్రవివర్ధనము. అధిక ధనలాభములు కల్గును. రాజకీయనాయకులకు అస్తిమితము, ఎదుగుదలకు చేసేప్రయత్నము అంతంత మాత్రము గనేయుండును. ఉన్నత అధికారులను కలియుటకు, పనులను సాధించుటకు సదాసంచారము చేయవలసివచ్చును. గృహమున శుభకార్యనిర్వహణ, ఆనందోత్సాహాలు కలుగుతాయి.

మార్చి : విద్యార్థులు కృషి, పట్టుదలతో విజయము సాధిస్తారు. ఉన్నతి కలుగును. పరీక్షలలో రాణిస్తారు. వ్యక్తిత్వపు బహుమతులు గెలుచుకుంటారు. వ్యాపారస్తులు లాభాల బాటలో పయనిస్తారు. రాజకీయంగా ఎదుగుదల వస్తుంది. అందరి మన్ననలు పొందుతారు. పదిమందిని ఆకర్షించగల్గుతారు. ఉన్నత ఆశయములకు కట్టుబడి ఉంటారు.



వృషభ రాశి ఫలితములు

(కృత్తిక : 2,3,4 పాదములు రోహిణి : 1,2,3,4 పాదములు మృగశిర : 1,2 పాదములు)

ఆదాయం	-	**11**	**వ్యయం**	-	**5**
రాజపూజ్యం	-	**1**	**అవమానం**	-	**3**

ఈ రాశివారికి సంవత్సరాది నుండి గురుడు 2018 అక్టోబరు 11 వరకు తులారాశిలో సువర్ణమూర్తిగనూ, 2018 అక్టోబరు 12వ తేదీ నుండి 2019 మార్చి 29 వరకు వృశ్చికరాశిలో తామ్రమూర్తిగనూ తదుపరి అతిచారముచే సంవత్సరాంత్యము వరకు

ధనూరాశిలోనూ సంచరించును. శని సంవత్సరాది నుండి సంవత్సరాంత్యము వరకు, ధనూరాశి యందు లోహమూర్తిగనూ సంచరించును. రాహువు సంవత్సరాది నుండి 2019 మార్చి 7 వరకు కర్కాటకములో రజితమూర్తిగను, తదుపరి సంవత్సరాంత్యము వరకు మిధునములో తామ్రమూర్తిగనూ సంచరించును. కేతువు సంవత్సరాది నుండి 2019 మార్చి 7 వరకు మకరములో రజితమూర్తి గనూ తదుపరి సంవత్సరాంత్యము వరకు ధనూరాశిలో తామ్రమూర్తిగనూ సంచరించును. సంవత్సరాది నుండి 2018 అక్టోబరు 11 వరకు గురుని షష్ఠరాశి (తులా) సంచారకాలంలో శతృ, ఋణబాధలు, రోగబాధలు, స్థానచలన సూచనలు, ధననష్టం, అక్టోబరు 11 నుండి 2019 మార్చి 29 వరకు వృశ్చికరాశి (సప్తమ) సంచారకాలం. సమస్త కార్యవిజయం, ఆరోగ్యం, ఐశ్వర్యం, వివాహాది శుభకార్యములు నెరవేరును. గురుడు ధనూరాశి సంచారకాలం 2019 మార్చి 29 నుండి సంవత్సరాంత్యము వరకు అష్టమరాశి సంచారకాలంలో స్థాన చలనం, ధననష్టం, అనారోగ్యం, శని ధనూరాశి (అష్టమస్థాన) సంచారకాలం అనారోగ్యం, ధననష్టం, స్థానచలనం, రాహువు సంవత్సరాది నుండి 2019 మార్చి 7 వరకు తృతీయ రాశి సంచారకాలం సౌఖ్యం, తదుపరి సంవత్సరాంత్యము వరకు కుటుంబస్థాన సంచారకాలం అనారోగ్యం, ధననష్టం. స్థానచలనం, కేతువు సంవత్సరాది నుండి భాగ్యస్థాన సంచారం (2019 మార్చి 7 వరకు) శుభములు కలుగును. తదుపరి సంవత్సరాంత్యము వరకు అష్టమరాశి సంచారకాలం. అనారోగ్యము, పీడలు. ఈ రాశివారికి సంవత్సర ప్రారంభములోను, సంవత్సరాంత్యమున గురుబలము లేదు. శనిబలము సంవత్సరమంతయు లేదు. రాహు, కేతు బలము సామాన్యము. విద్యార్థులు ఉత్తీర్ణులగుటకు శ్రమించవలయును. ఉపాధ్యాయులకు స్థానచలన, ధననష్టములు, వ్యవసాయదారులకు రెండు పంటలు సామాన్య ఫలితము, వ్యాపారస్తులు నష్టములు చవిచూడవలసి వచ్చును. రాజకీయ నాయకులకు ప్రజల నుండి నిరసనలు ఎదురగును. మత్స్యపరిశ్రమ, కోళ్ళపరిశ్రమ, డైరీ వ్యాపారులు, వృత్తి పనివారలు, ఫైనాన్స్ రంగము వారలు, కళాకారులకు తగిన ప్రోత్సాహముండదు. అన్ని రంగములవారు నష్టములను చవిచూడవలసివచ్చును. ఈ రాశివారు గురు దోష నివారణకు శివాభిషేకములు చేయించుట, శివ స్తోత్ర పారాయణలు, దత్తాత్రేయ, ఆంజనేయ స్తోత్ర పారాయణలు, గురువార వ్రతమాచరించుట చేయవలయును. శనిదోష నివారణకు మందపల్లిలో శివాభిషేకములు చేయించి తిలదానమిచ్చుట, శనివార నియమములు ఆచరించుట చేయవలయును. రాహు, కేతు దోష నివారణకు చండీపారాయణ, దుర్గాస్తోత్ర పారాయణలు, సుబ్రహ్మణ్యాభిషేకములు, మంగళ, శుక్రవార నియమములు ఆచరించవలయును. ఈ రాశివారికి అదృష్ట సంఖ్య 6. 3, 4, 5, 8 తేదీలు, సంఖ్యలు, బుధ, శుక్ర, శనివారములు కలసిన యోగించును.

నెలవారీ ఫలితములు

మార్చి : లగ్నాత్ సప్తమ, అష్టమ స్థానములలో కుజ సంచార ప్రభావము వలన ఋణములు చేయవలసివచ్చుట. దేశ దిమ్మరితనము, కళత్ర ఆరోగ్యము అంతంత మాత్రమే, చేతికి బాకీలు వసూలుగావు సరికదా క్రొత్త ఋణములు తీసుకోవలసివస్తుంది. సుబ్రహ్మణ్య ఆరాధన మంచిది. దైవసంబంధ కార్యాల్లో పాల్గొనడం ఉపశమనాన్నిస్తుంది. నెల రెండవభాగం నుండి బాగుంటుంది.

ఏప్రిల్ : అష్టమ కుజ, శనుల సంచారముచే ప్రాణాపాయము, సమస్త పనులు కలసిరాకపోవుట, ద్రవ్యనాశము, అకాల మృత్యుదోషము మొదలగు దోషములు తొలగుటకు ఈశ్వరాభిషేకము, ఆరాధనచే ఉపశమనము కలుగును. అధికారుల వలన ఇబ్బందులు, అగ్నిసంబంధ ప్రమాదములు, చోరుల వలన ఇబ్బందులు కలుగును. జూదములు వలన నష్టము వాటిల్లును. వ్యవసాయదారులకు పంటల వలన కలసివచ్చును. మాసారంభములో వ్యాపారులకు అధిక లాభములు కలుగును.

మే : మాసారంభములో భోగభాగ్యములు అనుభవించుట, హుషారు, ఉల్లాసము, వృత్తివ్యాపారములు కలసి వచ్చుట. ధన దాన్యలాభములు, భూలాభములు కల్గును. మాసాంతములో వ్యవహార ప్రతి బంధకములు, క్రోధము, రక్తపోటు సంభవించు అవకాశము గలదు. నేత్ర సంబంధ అనారోగ్యములు కలుగును. విధేయతతో నుందురు. కళారంగము వారికి గుర్తింపు ప్రశంసాపత్రంతో సన్మానములు జరుగును. ధైర్య సాహసములు ప్రదర్శించి ఇతరులకు ఆదర్శప్రాయంగా ఉందురు.

జూన్ : నేత్ర సంబంధ శస్త్రచికిత్సలు, అకాల భోజనము, త్రిప్పట, శారీరక శ్రమ, అధిక శ్రమచే కార్యముల నిర్వహణ, క్రింది వారిని చులకనగా చూచుట, అవమానించుట, వ్యవహార శైలిలో మార్పు అవసరము. భూమికొనుగోలు చేసే అవకాశములు గలవు. మాసాంతములో అనుకూలత కలుగును. బంధు మిత్రుల ఆదరణ కల్గును. క్రమేపి స్వస్థత చేకూరును.

జూలై : అన్ని విషయములలోను చొరవ, సమయస్ఫూర్తి ప్రదర్శించి కార్యసాఫల్యం పొందుతారు. ఆరోగ్యం బాగుంటుంది. శుభవార్తలు వింటారు. సమాజములో ఉన్నత వ్యక్తులు మిమ్ములను గుర్తిస్తారు. మేలు జరుగుతుంది. సామాజికంగా గుర్తింపు వస్తుంది. నూతన వృత్తి వ్యాపారములలో పెట్టుబడులు పెడతారు. ఆర్థికంగా ముందంజ, ధనలాభములు.

ఆగష్టు : గతములో తలెత్తిన వివాదములు పరిష్కరింపబడతాయి. అందరికి మార్గదర్శకంగా ఉంటారు. వృత్తివ్యాపారములలో అనుకూలత ఏర్పడుతుంది. సంగీత కళాకారులకు గుర్తింపు వస్తుంది. బహుమతులు గెలుచుకుంటారు. భోగభాగ్యములనుభవిస్తారు. నిలచిన లావాదేవీలు అనుకూలిస్తాయి. కార్యజయం కలుగుతుంది.

సెప్టెంబరు: మాతృవర్గములోని వారికి అస్వస్థత, చేయుపనులు మందగిస్తాయి. ఇంటా బయటా సామాన్యముగా ఉంటుంది. ఉమ్మడి వ్యాపారాలు అంతంత మాత్రంగానే ఉంటాయి. భాగస్వామ్య వ్యక్తుల మధ్య పొరపొచ్చాలు ఏర్పడే అవకాశం గలదు. సోదరుల సహాయ సహకారములు అంతంత మాత్రంగానే ఉంటాయి. అయినను అన్ని జయించుకుని ముందుకు సాగుతారు.

అక్టోబరు : సంతానం విషయంలో మెరుగైన వార్తలుంటాయి. వారి విజయములు మీకు ఆనందదాయకంగా ఉంటాయి. వారికి తగిన ప్రోత్సాహం అందిస్తారు. వారి విజయాలు మీకు మానసికంగా బలాన్నిస్తాయి. ధైర్యంగా అన్ని పనులు నిర్వర్తించగలుగుతారు. వృత్తి వ్యాపారములు, ఆర్థికంగా సామాన్యస్థితి ఉన్నను, హుషారుగా ఉంటారు.

నవంబరు : దూరప్రయాణాలు చేస్తారు. విలాస వస్తువులకు, గృహ అలంకరణ వస్తువులకు ధనం ఖర్చుచేస్తారు. ఆదాయమార్గాలు మెరుగ్గానే ఉంటాయి. కళత్ర అనారోగ్యం విషయంలో శ్రద్ధ వహించుట అవసరం చేయు వృత్తి వ్యాపారములలో డాంబికంగా ఉంటారు. పదిమందిపై పట్టుగా ఉంటారు. మీ ప్రత్యేకతను ప్రదర్శిస్తారు. ఆధునికతను ఆహ్వానిస్తారు. వ్యవసాయదారులకు పెట్టుబడులు, పంటలు ఫలిస్తాయి. ధనాదాయం మెరుగ్గా ఉంటుంది. మెట్టపంటలు బాగా అనుకూలిస్తాయి.

డిశెంబరు : వాహనముల విషయంలో జాగ్రత్త అవసరము. వృత్తివ్యాపారములో పనివత్తిడి పెరుగుతుంది. వ్యవహార ప్రతిబంధకములు అధిగమించి, ఉన్నతికై పాటుపడతారు. విందు వినోదములలో పాల్గొంటారు. మాసాంతములో అష్టమశని, రవి ప్రభావము శ్వాసకోశ, రక్తపోటు సంబంధ వ్యాధుల వలన ఆరోగ్యం అంతంత మాత్రంగానే ఉంటుంది. ఆర్థిక విషయములలో మెళకువలు అవసరం. నమ్మించి మోసగించే ప్రయత్నాలను త్రిప్పికొడతారు.

జనవరి : దూరప్రాంతాలలో భూమి కొనుగోలు చేయగల్గుతారు. రియల్ ఎస్టేటు వ్యాపారులకు ఆశించిన ఫలితాలుంటాయి. ధన సమృద్ధి కలుగుతుంది. గృహ వాతావరణము అనుకూలంగా ఉంటుంది. శుభకార్యయోచన, బంధుమిత్రుల సమాగమము కలుగుతుంది. విందు వినోదాల్లో పాల్గొని ధనము ఖర్చు చేస్తారు, ఆరోగ్యం బాగుంటుంది.

ఫిబ్రవరి : కళత్రపీడ, సౌఖ్యము తగ్గుట, మానసికంగా సామాన్యస్థితి, సమాజంలో గుర్తింపుకు లోటుండదు. వృత్తివ్యాపారములు అనుకూలము. ధనధాన్యలాభములు మెండుగా ఉంటాయి. రాజకీయంగా మెరుగ్గా ఉంటారు. గుర్తింపు వస్తుంది. దీర్ఘకాలిక ప్రయోజనముల దృష్ట్యా ఇతరులకు ధనాన్ని వెచ్చింపవలసి వస్తుంది.

మార్చి : ఆర్థిక పరిపుష్టి, అద్భుతమైన మానసిక వికాసము కల్గియుంటారు. సమస్త దోషములు పోయి సకలైశ్వర్యములు పొందుతారు. అనుకూలమైన గృహ వాతావరణము, ప్రశాంతత చేకూరును. ఇతరులు మీ సహాయమును కోరుతారు. మాసాంతములో శుభవార్తలు వింటారు. రాజకీయంగా గుర్తింపు, ఎదుగుదల కలుగుతుంది.



మిథున రాశి ఫలితములు

(మృగశిర : 3,4 పాదములు ఆరుద్ర: 1,2,3,4 పాదములు పునర్వసు : 1,2,3 పాదములు)

ఆదాయం	**- 14**	**వ్యయం**	**- 2**
రాజపూజ్యం	**- 4**	**అవమానం**	**- 3**

ఈ రాశివారికి సంవత్సరాది నుండి గురుడు లోహమూర్తి. 2018 అక్టోబరు 11 వరకు తులారాశి సంచారం. 2018 అక్టోబరు 11వ తేదీ రాత్రి నుండి 2019 మార్చి 29 వరకు 6ట వృశ్చికరాశిలో సువర్ణమూర్తిగా సంచారం. 2019 మార్చి 29 నుండి అతిచారముచే సంవత్సరాంత్యము వరకు ధనూరాశి సంచారం, శని ఈ సంవత్సరాది నుండి సంవత్సరాంత్యము వరకు 7ట తామ్రమూర్తిగా ధనూరాశి సంచారం. రాహువు సంవత్సరాది నుండి 2019 మార్చి 7 వరకు కర్కాటకరాశిలో సువర్ణమూర్తిగాను, తదుపరి సంవత్సరాంత్యము వరకు మిథునరాశిలో రజితమూర్తిగా సంచరించును. కేతువు సంవత్సరాది నుండి 2019 మార్చి7 వరకు మకరరాశిలో సువర్ణమూర్తిగానూ తదుపరి సంవత్సరాంత్యము వరకు ధనూరాశిలో రజితమూర్తిగాను సంచరించును. ఈ రాశివారికి సంవత్సరాది నుండి అక్టోబరు 11 వరకు తులారాశి (పంచమరాశి) సంచారముచే ధనలాభం. పుత్రమూలక సుఖం, తదుపరి అక్టోబరు 11వ తేదీ రాత్రి నుండి 2019 మార్చి వరకు వృశ్చికరాశి (షష్ఠ) సంచారం, దుఃఖము. అనారోగ్య సూచన, శత్రు సూచన, శత్రు, ఋణ, రోగబాధలు, 2019 మార్చి నుండి అతిచారముచే ధనూరాశి (సప్తమి రాశి) సంచారం ఆరోగ్యం, శుభములు, కార్యజయం, శని సంవత్సరాది నుండి సంవత్సరాంత్యము వరకు సప్తమరాశి సంచారం ధైర్యం. రాహువు సంవత్సరాది నుండి 2019 మార్చి 7 వరకు కర్కాటక రాశి (కుటుంబస్థాన) సంచారం, కుటుంబ కలహములు ధననష్టం, వాగ్వివాదములు, తదుపరి సంవత్సరాంత్యము వరకు జన్మరాశి సంచారం, మానసిక ఆందోళనలు,

అనారోగ్యం, స్థానచలనం, సంవత్సరాది నుండి కేతువు 2019 మార్చి 7 వరకు మకరరాశి (అష్టమరాశి) సంచారం. దోషం, శారీరక, మానసిక బాధలు. తదుపరి సంవత్సరాంత్యము వరకు ధనూరాశి సంచారం (సప్తమ) భయం, కళత్రమూలక క్లేశములు వుండును. గురుబలము అక్టోబరు 11 వరకు మరలా మార్చి 29 నుండి సంవత్సరాంతము వరకు కలదు. శని బలం సంవత్సరమంతా కలదు. రాహువు, కేతువు బలము లేవు. ఈ రాశివారికి గురు, శని బలముచే కష్టమైన కార్యములనైనను సాధించెదరు. విద్యార్థులు పరీక్షలయందు ఉత్తీర్ణులగుదురు. ఈ రాశి స్త్రీ, పురుషులకు వివాహము కావలసిన వారికి వివాహమగును. ఉపాధ్యాయులు అధికారుల ప్రశంసలు పొందెదరు. వ్యాపారస్తులు మిశ్రమ ఫలితములు పొందెదరు. డాక్టర్లు, ప్లీడర్లు, గాయకులు, నాటకులు, పౌల్ట్రీ, డైరీఫారంలు, వృత్తిపనివారలు, రాజకీయ నాయకులు, ఏ రంగములోని వారికైనను సంవత్సర ప్రారంభమున, సంవత్సరాంతమున శుభఫలములు ఆయా రంగములలో లాభములను పొందగలుగుదురు. వ్యవసాయదారులకు రెండు పంటలు లాభించును. గురుని షష్ఠరాశి సంచారదోషము తొలగుటకు శివాభిషేకము చేయించి శనగలను దానమొసంగవలెను. శివస్తోత్ర పారాయణ, శివ దర్శన చేయవలెను. రాహుదోష నివారణకు దుర్గా, చండీ స్తోత్ర పారాయణలు, శుక్రవార నియమములను పాటించుట, కేతు,దోష నివారణకును పై విధముగానే ఆచరించుటచే దోషనివారణయగును. ఈ రాశివారికి అదృష్ట సంఖ్య 5. 1,3,6,8 తేదీలు, ఆది, గురు, శుక్రవారములు కలసిన యోగప్రదములు.

నెలవారీ ఫలితములు

మార్చి : ఆరోగ్యం విషయంలో శ్రద్ధ అవసరం, సంతాన సమస్యలు తీరతాయి. పంతాలకు పట్టుదలకు ఇది సమయం కాదు. బహుమతులు గెలుచుకుంటారు. సంతానం అభివృద్ధిలోకి వస్తుంది. మాస ద్వితీయార్థంలో అన్ని అనుకూలమవుతాయి. దూరప్రాంతాల సందర్శన, గృహోపయోగ వస్తువులను కొనుగోలుచేసెదరు.

ఏప్రిల్ : మిథునరాశివారికి సంతానము వలన ఆనందము కలుగును. సంతానము విద్యావ్యాసంగాది విషయములలో ఉన్నతి సాధించెదరు. ఉన్నత విద్యలలో వారు రాణించెదరు. సంతానము విషయములో శుభ సూచనలు కలుగును. వృత్తి విద్యలవారికిన్నీ అధిక లాభములు కలుగును. ఉద్యోగస్తులకు పై అధికారుల మన్ననలు కలుగును. ఉద్యోగ ఉన్నతి కొరకు చేయు ప్రయత్నములు అనుకూలించును. కళత్ర విషయములో అనారోగ్య సూచనలుగలవు. సప్తమరాశి స్థిత కుజ, అష్టమరాశి స్థిత కేతు సంచార దోషములకు సుబ్రహ్మణ్య ఆరాధనలు చేయుటచే ఉపశమనము కలుగును.

మే : అధికార విస్తరణ కార్యజయం, బంధుమిత్ర సహాయ సహకారములు కలిగియుందురు. చేయుపనులు సఫలమవుతాయి. రాజకీయ విజయములు కల్గుతాయి. పదవులు మిమ్ములను ఆకర్షిస్తాయి. ఉన్నతస్థానము అలంకరిస్తారు. సామాజిక స్పృహను కలిగియుంటారు. అరుదైన అవకాశములు కలుగుతాయి. విజయం మిమ్ములను వరిస్తుంది.

జూన్ : యత్న బదిలీలు అనుకూలిస్తాయి. ఫైనాన్స్ సంబంధ ఉద్యోగ వ్యాపారులకు అనుకూల సమయం వృత్తివ్యాపారములలో అధిక ధనలాభములు కలుగును. దూర ప్రయాణములు చేయవలసి వస్తుంది. పనులను చాకచక్యంతో అద్భుతమైన మానసిక శక్తిని కల్గి సమయస్ఫూర్తితో అన్ని కార్యములు సాధించగలరు.

జులై : ఆదాయమునకు మించిన ఖర్చులను నియంత్రించ వలసి ఉంటుంది. వృత్తివ్యాపారములు సామాన్యము, మిశ్రమ ఫలితములుంటాయి. సంతానం విషయంలో అభివృద్ధి, వారి విజయాలు మీకు ఆనందాన్ని కలిగిస్తాయి. ఉన్నత విద్యలలో వారు రాణిస్తారు. ధనసమృద్ధి కలిగియుందురు. కుటుంబం యొక్క దీర్ఘకాలిక ప్రయోజనముల దృష్ట్యా ఖర్చు చేయవలసి వస్తుంది.

ఆగష్టు : అపరిష్కృత సమస్యలను సాధించగలరు. కుటుంబ వాతావరణము ప్రోత్సాహకరంగా ఉంటుంది. గృహనిర్మాణ విషయంలో శ్రద్ధ వహిస్తారు. కళ్యాణ, గృహప్రవేశాది శుభ కార్యనిర్వహణ చేస్తారు. ధైర్యం, సాహసం ప్రదర్శిస్తారు. కార్యజయం కలుగుతుంది. అందరి ఆదరాభిమానములకు పాత్రులవుతారు.

సెప్టెంబర్ : వాహన విషయములలో బహు శ్రద్ధ అవసరము. వృత్తివ్యాపారములు కలసివస్తాయి. సంగీత, సాహిత్య కళాకారులకు చేయూత, అభివృద్ధి, వీరికి సన్మానం, విశిష్ట గౌరవం పదవి లభిస్తుంది. పట్టుదలతో శ్రమించి కార్యసాధన చేస్తారు. పనులు మాత్రం జాప్యం అవుతాయి. హుందాగా, ధైర్యంగా, చాకచక్యంగా వ్యవహరిస్తారు. ఆర్థిక పరిపుష్టి ఉంటుంది.

అక్టోబర్ : దూరప్రయాణములు కలసివస్తాయి. ఇష్ట దేవతారాధన, సంప్రాప్తత, సోదరవర్గము వారికి మీ తోడ్పాటు, వారికీ మీ సహాయ సహకారములందిస్తారు. అష్టమకుజ సంచారముచే వృధా ఖర్చులు. మతిభ్రమణ, త్రిప్పట, శారీరక అశాంతి, అస్వస్థత, కుటుంబ వాతావరణము సామాన్యముగా ఉంటాయి. సుబ్రహ్మణ్య అభిషేక ఆరాధనచేయుటచే బుద్ధి స్థిరత్వము, మానసిక శాంతి కలుగును.

నవంబర్: అపరిష్కృత సమస్యలకు పరిష్కారము లభిస్తుంది. మిత్రలాభము, ఉన్నత వ్యక్తులతో పరిచయములు ఆర్థికంగా పరిపుష్టి, దైవారాధన, మనోధైర్యం, బంధుమిత్ర సహాయ సహకారములు, అభివృద్ధి, ఉన్నత అధికారం, ధనలాభము.

డిసెంబర్: కళత్రపీడ, శరీరమున గాయములు, నోటిదురుసు తనమునకు పరిహారము చెల్లించవలసి ఉంటుంది. మానసిక సమతుల్యత కోల్పోకుండా జాగ్రత్త అవసరము. అష్టమ కేతువు యోగభంగ నివారణకు సుబ్రహ్మణ్య ఆరాధన చేయుట మంచిది. సంతానము విషయంలో అభివృద్ధిని చూస్తారు. విద్యా వ్యాసాంగములలో రాణిస్తారు, క్రీడలలో విజయాలు.

జనవరి : జ్ఞాతి సామంతాది విరోధము, కళత్రమునకు ఆయాసము, అస్వస్తత, నూతన వస్తువుల కొనుగోలు, వస్త్రాభరణ, ధనలాభములు, గృహమున అలంకరణలు, ఉద్యోగులకు ఉన్నతులు, విందు వినోదములకు ధన వ్యయము.

ఫిబ్రవరి : వ్యవసాయ విషయములలో ఖర్చులు, పెట్టుబడులు అధికంగా చేయుట, శ్రమించి కార్యసాధన, నూతనంగా రచన వ్యాసాంగములు చేయుట, మనోనిబ్బరత, అద్భుతమైన మానసికశక్తిని ఉపయోగించి రచన, వ్యాసాంగములు, సినీరంగమునకు కృషిచేసే పేరు ప్రఖ్యాతులు గడిస్తారు.

మార్చి : ఈ మాసములో జన్మరాశిలో రాహు సంచారము. సప్తమరాశి కేతు సంచారము వలన మతిభ్రమణ, చర్మవ్యాధులకు గురి అగుట, అకాల భోజనములు, ప్రశాంతతకు భంగము, నివారించుటకు సుబ్రహ్మణ్య, విష్ణు ఆరాధనలు చేయవలసి ఉంటుంది. గొడవలు, పేచీలకు దూరంగా యుండుట మంచిది. విద్యార్థులు రాణిస్తారు.



కర్కాటక రాశి ఫలితములు

(పునర్వసు : 4వ పాదము పుష్యమి : 1,2,3,4 పాదములు ఆశ్లేష: 1,2,3,4 పాదములు)

ఆదాయం	-	**8**	**వ్యయం**	-	**2**
రాజపూజ్యం	-	**7**	**అవమానం**	-	**3**

ఈ రాశివారికి ఈ సంవత్సరం గురుడు సంవత్సరాది నుండి అక్టోబరు 11 వరకు సువర్ణమూర్తిగా తులారాశి యందును తదుపరి అక్టోబరు 11వ తేదీ రాత్రి నుండి 2019 మార్చి 29 వరకు రజితమూర్తిగనూ వృశ్చికరాశి యందును తదుపరి అతిచారముచే సంవత్సరాంత్యము వరకు ధనూరాశి యందును సంచరించును. రాహువు సంవత్సరాది నుండి 2019 మార్చి వరకు కర్కాటకములో తదుపరి సంవత్సరాంత్యము వరకు మిథునరాశిలోను సంచరించును. కేతువు సంవత్సరాది నుండి 2019 మార్చి 7 వరకు మకరరాశి యందు, తదుపరి సంవత్సరాంత్యము వరకు ధనూరాశియందును లోహమూర్తిగనూ సంచరించును. ఈ రాశివారలకు గురుని తులారాశి (అర్థాష్టమ) సంచారం సుఖలోపం, మాతృవర్గ క్లేశములు, బంధునష్టం, గురుని వృశ్చికరాశి (పంచమ) సంచారం పుత్రమూలక సుఖం, ధనలాభం, కార్యజయం, గురుని మిథునరాశి (షష్ఠ) సంచారం శతృ, ఋణ, రోగబాధలు, శని ధనూరాశి (షష్ఠ) రాశి సంచారం ధనలాభం, రాహువు కర్కాటకరాశి (జన్మ) సంచారకాలం, అనారోగ్యం, భయం, ధననష్టం, తదుపరి మిథునరాశి (వ్యయ) సంచారకాలం, స్థానచలనం, ధననష్టం, అనారోగ్యం, కేతువు మకరరాశి (సప్తమ) సంచారకాలం, కళత్రమూలక దుఃఖం, భయం, ధనూరాశి (షష్ఠ) సంచారకాలం మానసికానందం అక్టోబరు నుండి మార్చి 29 వరకు గురుబలము కలదు. రాహుబలము లేదు. కేతుబలము సంవత్సరాంత్యము కలదు. పరిశీలించగా విద్యార్థులు ఉత్తీర్ణతను సాధించెదరు. వ్యవసాయదారులకు రెండు పంటలు అనుకూలం. ఉపాధ్యాయులకు అధికారుల ప్రశంసలు లభించును. వైద్యులకు, న్యాయవాదులకు, నటులకు, గాయకులకు, పౌండరీలకు, వ్యాపారస్తులకు, డైరీఫారంలకు, వృత్తి పనివారలకు, రాజకీయ నాయకులకు, మత్స్య, పౌల్ట్రీ పరిశ్రమలకు సంవత్సర ప్రారంభములో కొంత ఒడిదుడుకులున్నను క్రమేణా మంచి ఫలితములు, ప్రోత్సాహము ఉండును. క్రీడాకారులు బహుమతులను సాధించెదరు. గురుని దోషనివారణకు, శివాభిషేకములు చేయించుట, శివ, దత్తాత్రేయ స్తోత్ర పారాయణలు సలుపుట, శివదర్శనము చేయుటచే దోష నివృత్తి యగును. రాహు దోష నివారణకు దుర్గా సప్తశత, చండీస్తోత్రపారాయణలు శుక్రవార నియమములు ఆచరించుటచే తొలగును. ఈ రాశివారికి అదృష్ట సంఖ్య 2. 4,6,8 తేదీలు, సంఖ్యలు, ఆది, సోమ, శుక్ర, శనివారములు కలసిన మరింత యోగదాయకము.

నెలవారీ ఫలితములు

మార్చి : దైవబలం కలిగి ఉంటారు. వ్యవసాయదారులకు అనుకూల సమయం. ముఖ్యంగా కొబ్బరి లాంటి వాణిజ్య పంటలు అనుకూలం, షేర్లు అధిక లాభాన్నిస్తాయి. స్పెక్యులేషన్ వర్తిస్తుంది. బంధువర్గం వారితో సంతోషంగా ఉంటారు. బంధువులు మీపై గౌరవంగా వ్యవహరిస్తారు. మీకు తృప్తి కలుగుతుంది. అనుకోకుండా ధనలాభం కలుగుతుంది. శుభకార్యనిర్వహణ చేస్తారు.

ఏప్రిల్ : షష్ఠరాశి స్థిత శని ప్రభావము ఈ రాశివారికి అనుకూలము. ధనధాన్యాలు వృద్ధి పొందుట, బంధువులకు సంతోషము కలిగించుట, స్త్రీ సౌఖ్యము, గృహ నిర్మాణాదులు కలసివచ్చుట మొదలగు ఫలితములుండును. అంగారకుడు ఈ మాసములో శుభ ఫలితములను ఒసగును. పుణ్య సంప్రాప్తము, ధనధాన్య వస్త్రలాభములు, మనసునకుల్లాసము, చేయుపనులు కలసివచ్చుట, సంఘములో గౌరవ ప్రతిష్ఠలధికమగుట మొదలగునవి సంప్రాప్తించును. అధికార హోదా పెరుగును.

మే : స్వతంత్ర వృత్తుల వార్కి విశేష ధనసౌఖ్యము కలుగుతుంది. అధిక ధన లాభము, ఓర్పు, నేర్పుతో కార్యసాధన చేస్తారు. ప్రతిభకు ప్రోత్సాహం లభిస్తుంది. సాంకేతికపరమగు అంశములలో రచనా వ్యాసాంగములుచేసి పలువురిని ఆకట్టుకుంటారు. జ్ఞానసముపార్జన చేయుటకు అవకాశములు మెండుగా కలవు. వ్యవసాయ దిగుబడులు అధికంగా ఉండి, లాభాలబాటలో నడుస్తారు. ఋణబాధలు తొలగుతాయి. బంగార ఆభరణ వ్యాపారులకు లాభసాటిగా ఉండుకాలం.

జూన్ : సంతానము విషయంలో వారి చదువులకై ఎక్కువ ధనం ఖర్చు చేస్తారు. గృహోపకరణ వస్తువులకై ధనం అధిక మొత్తంలో వెచ్చిస్తారు. గృహ నిర్మాణాలు కలసివస్తాయి. ఉద్యోగులకు అప్రయత్నంగా బదిలీలు కలసివస్తాయి. విద్యాసంస్థలవారు అధిక లాభాలను కూడబెడతారు. నూతన పరిశ్రమలు స్థాపించుటకు బంధుమిత్రుల సహాయకార్యాలు కలసివస్తాయి.

జులై : ధనవ్యయము, జన్మరాశిలో రవి సంచారకాలంలో అధిక వత్తిడి, క్రోధము వలన మనశ్శాంతి లేకపోవడం, ఉద్యోగ విషయంలో స్వస్థానమును విడిచి దూరప్రాంతములలో వసించుట, వస్తుభూషణముల సముపార్జనము, స్త్రీ సంభాషణము, భయాందోళనలకు గురయ్యే అవకాశములున్నవి. చేసిన చెడుపనులకు ఫలితంగా బంధనయోగము.

ఆగష్టు : స్థానచలనము, మాసారంభములో గ్రహస్థితి ప్రతికూలము. అనుకున్న విధంగా సొమ్ములు లభిస్తాయి. అధిక ధనం ఖర్చు చేయవలసి వస్తుంది. వృధా ప్రయాణములు, మానసిక అశాంతి. చర్మవ్యాధులు, కళత్ర సంబంధ దిగులు, నిద్రలేమి, అసౌఖ్యము గురువార నియమములు, ఈశ్వరారాధన అభిషేకములు చేసిన ఉపశమనము కలుగును.

సెప్టెంబర్ : ఈ మాసములో శుక్రుడు తృతీయ, చతుర్థస్థానములలో సంచరించుటచే కొంతవరకు ఉపశమనము, ఆర్థిక పరిపుష్టి, స్వావలంభన, ధనలాభము, సౌఖ్యములు కలుగును. నిద్రలేమిచే ఒత్తిడికి గురౌదురు. స్వస్థత ఉంటుంది. రహదారి మార్గావరోధములు కలుగును. ప్రయాణములచే బడలికలు కల్గును. దైవబలము కల్గియుందురు. నూతన వ్యక్తులతో పరిచయములు పెరుగును. మిత్రుల సహాయ సహకారములు ఆశించిన ఫలితములు నెరవేరును.

అక్టోబర్ : జన్మ రాహు, సప్తమరాశిలో కేతువు సంచారకాలము అనుకూలము గాదు, ఆశించిన ఫలితములుండవు. వ్యవహార ప్రతిబంధకములు హెచ్చును. శత్రునాశనము, ధనవ్యయము, సౌఖ్యము కలుగును. లక్ష్మీప్రదముగా యుండును. కళత్ర ఆరోగ్యము, సంతాన విషయంలో ముందంజ, వారు ప్రతిభావంతులుగా గుర్తింపబడుదురు. మిశ్రమ ఫలితములుండును.

నవంబర్ : సంతానలేమితో బాధపడుచున్నవారికి శుభసూచనలు లోటుతీరును. వృత్తివ్యాపారములు తగు మాత్రముగా సాగును. నష్టములేదు. అధిక ధనలాభములు కలుగవు. మానసిక అశాంతి, మిత్రులతో వాదోపవాదములు. ఉమ్మడి వ్యాపారస్తులు బహు జాగ్రత్త వహించవలెను. పోరా భాగస్వాముల మధ్య పొరపొచ్చములకు అవకాశము కలదు.

డిసెంబర్ : ఆర్థిక ఒత్తిడిలకు లోనగుట, బంధుమిత్రులతో సంబంధ బాంధవ్యములు అంతంత మాత్రముగా ఉండుట. ఆశించిన ఫలితములు ఆలస్యమగుట, చేయు వృత్తివ్యాపారములు లాభసాటిగా లేకపోవుట, పెట్టుబడులు కలసిరాకపోవుట. ఇతరుల నుంచి రావలసిన సొమ్ము చేతికి అందకపోవుటచే అస్తిమితము కల్గును. మాసాంతములో వ్యాపారులకు కొంత ఊరట కల్గను లాభములు వచ్చిపడును. రుద్రాభిషేకము, సుబ్రహ్మణ్య ఆరాధనలు చేయుట మంచిది.

జనవరి : రవి షష్ఠరాశి సంచారకాలము మిక్కిలి అనుకూలంగా ఉండును, మరియు శుభయోగములనిచ్చును. శతృజయము, సన్మిత్రలాభము కలుగును. పదిమందిలో గుర్తింపు కలుగును. వ్యవసాయదారులకు అధిక దిగుబడులచే ధనలాభములు, గృహమున మంగళకరమగు వాతావరణము కల్గును. మాస ద్వితీయార్థము శ్రమించి లాభములు పొందగలరు.

ఫిబ్రవరి : స్వస్థానప్రాప్తి, రుగ్మతలు లేకుండా ఆరోగ్యమును పొందుట, కీర్తి, అర్థలాభములు, సంతోషము, స్త్రీల సంభాషణము, పుణ్య ప్రాప్తిని పొందెదరు. లోక హితమునకు పుణ్య కార్యములు చేయుట, శుభపరంపరలు, వస్తుభూషణాదులు సంప్రాప్తమగుట సంభవించును.

మార్చి : శరీరారోగ్యము, యత్న కార్యసిద్ధి, ధనధాన్య, వస్త్రలాభములు, ధైర్యముతో కార్యములను నిర్వహించి విజయము సాధించుట, వ్యవహారజయము, ఉద్యోగస్తుల సామర్థ్యమును పై అధికారులు గుర్తించి, ప్రశంసించుట, రచన వ్యాసంగముల ద్వారా గుర్తింపు, సభలు సమావేశములు నిర్వహించి ఆర్థికపరమగు విశ్లేషణలు చేసి అందరి విశ్వాసమును చూరగొనెదరు.



సింహ రాశి ఫలితములు

(మఖ : 1,2,3,4 పాదములు పుబ్బ : 1,2,3,4 పాదములు ఉత్తర : 1 వ పాదము)

ఆదాయం	**- 11**	**వ్యయం**	**- 11**
రాజపూజ్యం	**- 3**	**అవమానం**	**- 6**

ఈ రాశివారికి గురుడు సంవత్సరాది నుండి 2018 అక్టోబరు 11 వరకు తామ్రమూర్తిగా తులారాశి యందును. తదుపరి అక్టోబరు 11వ తేదీ రాత్రి నుండి 2019 మార్చి 29 వరకు లోహమూర్తిగా వృశ్చికరాశి యందును. తదుపరి అతిచారముచే సంవత్సరాంతము వరకు ధనూరాశి యందును సంచరించును. శని సంవత్సరమంతయు ధనూరాశి యందు రజితమూర్తిగా సంచరించును. రాహువు సంవత్సరాది నుండి 2019 మార్చి 7 వరకు కర్కాటక మందు సువర్ణమూర్తిగానూ, తదుపరి సంవత్సరాంతము వరకు మిధునమందు తామ్రమూర్తిగానూ సంచరించును. కేతువు సంవత్సరాది నుండి 2019 మార్చి 7 వరకు మకరము నందు సువర్ణమూర్తిగానూ, తదుపరి సంవత్సరాంతము వరకు మిధునమందు తామ్రమూర్తిగాను సంచరించును. కేతువు సంవత్సరాది నుండి 2019 మార్చి 7 వరకు మకరము నందును, తదుపరి సంవత్సరాంత్యము వరకు ధనూరాశి యందును సంచరించును. గురుని తులారాశి (తృతీయరాశి) సంచారం ఆపదలు, సోదరమూలక క్లేశములు, తదుపరి వృశ్చికరాశి (అర్ధాష్టమ) సంచారం సుఖలోపం, మాతృవర్గ మూలక క్లేశములు, భూగృహ మార్పులను కలిగించును. తదుపరి ధనూరాశి (పంచమ) సంచారం సంపదలను కలిగించును. శని ధనూరాశి (పంచమ) సంచారం పుత్రమూలక క్లేశములు, సుతక్షయం. రాహువు కర్కాటకరాశి (వ్యయ) సంచారం స్థానచలనం, ధననష్టం, అనారోగ్యం, తదుపరి మిథునరాశి (లాభ) సంచారం ధనలాభం, కేతువు మకరరాశి సంచారం మానసికానందం, తదుపరి ధనూరాశి (పంచమ) సంచారం పుత్రమూలక క్లేశములు పరిశీలించగా సంవత్సరాంత్యములో గురుబలము, రాహుబలము కలదు. శని, కేతు బలములు లేవు, కావున విద్యార్థులు శ్రమపడినను ఉత్తీర్ణత సాధించుట కష్టము, ఉపాధ్యాయులు పై అధికారుల అనాధరణకు గురికావలసి వచ్చును. స్థానచలన సూచనలు. వైద్యులు, న్యాయవాదులు, కష్టపడినను ఫలితము సామాన్యము, గాయకులకు, నటులకు, క్రీడారంగమువారికి సామాన్యకాలము. వ్యాపారస్తులు, ఫైనాన్స్‌వారు మధ్య మధ్య నష్టములు చవిచూడవలసి వచ్చును. వృత్తి పనివారలకు, పౌల్ట్రీవారికి, మత్స్యపరిశ్రమ, పౌండరీలవారికి సామాన్య ఫలితము, రాజకీయ నాయకులకు సామాన్యకాలం. ఏ రంగములోని వారికైనను ఎంత శ్రమించినను శ్రమకు తగిన ఫలితమును పొందలేరు. గురుని తృతీయ అర్ధాష్టమ స్థాన సంచార దోషనివృత్తికి మాసశివరాత్రికి శివాభిషేకములను చేయించుట, గురువారము శనగలు దానమిచ్చుట, దత్తాత్రేయ, శివ, స్తోత్ర పారాయణలు చేయుటచే నివృత్తియగును. రాహుదోష నివృత్తికి దుర్గాస్తోత్ర పారాయణ, చండీ సప్తశత పారాయణలు ఆచరించవలెను. ఈ రాశివారికి అదృష్ట సంఖ్య 1. 3,4,5,9 తేదీలు, సంఖ్యలు, ఆది, మంగళ, బుధవారములు కలసిన మరింత మంచిది.

నెలవారీ ఫలితములు

మార్చి : దీర్ఘకాలికంగా స్తంభించిన పనులు సైతం పూర్తయ్యే అవకాశం ఎక్కువ, తెలివిగా వ్యవహరిస్తారు. భార్యాభర్తల మధ్య సంబంధం అంతంత మాత్రమే అయినా ఇబ్బంది లేదు. దూరప్రయాణాలు కలసివస్తాయి. ఆకలి మందగించడం స్వల్ప అనారోగ్యం మీ కృషికి తగిన పారితోషికం లభిస్తుంది. నైపుణ్యాన్ని ప్రదర్శిస్తారు.

ఏప్రిల్ : ఈ రాశివారికి రవి 8, 9 స్థానములలో సంచరించుట వలన నరముల నిస్సత్తువ, రక్తపోటు అధికమగుట, ఊపిరితిత్తులు శ్వాససంబంధ అనారోగ్యములకు ఔషధ సేవనము చేయవలసియుండును. సూర్యోపాసన, సూర్యనమస్కారములచే ఉపశమనము. చెడు మాటలవలన సంతాపము, రాకపోకలు సాగించుటవలన శత్రుకలహము మొదలగు ఫలితములుండును. ఉద్యోగ కార్యము చెడిపోవుట, శరీరమున సుఖము లేకపోవుట మొదలగు ఫలితము.

మే : వృత్తి వ్యాపారములు అనుకూలముగా సాగును. ధనధాన్య లాభములు కలసివచ్చును. రాజకీయ నాయకులకు మంచికాలము. అందరి మన్ననలను పొందెదరు. బంధుమిత్ర వర్గములవారు అనుకూలించెదరు. సమయానుకూలంగా చేసిన వ్యాపారములు మంచి లాభమును కలుగజేయును. సంతాన విషయంలో అభివృద్ధి. అధికార విస్తరణ, వృద్ధి జరుగును. సభాసమావేశములలో ప్రసంగించి నాయకత్వపు ప్రతిభ లక్షణములతో అందరి మన్ననలు పొందెదరు.

జూన్ : విద్యార్థులు ఉత్తీర్ణత సాధించుదురు. పోటీపరీక్షలలో రాణించేందుకు అవకాశము గలదు. వృత్తి వ్యాపారములలో అభివృద్ధి ధనధాన్య లాభములు, షేర్‌మార్కెట్ అనుకూలము. చేపలు, రొయ్యలు మొదలగు నీటి సాగులో అధిక లాభములు పొందెదరు. నూతన పరిశోధనలు జరిపి, విద్యా విషయములలో రాణించే అవకాశములు గలవు.

జులై : స్వతంత్ర వృత్తులవారికి అధిక ధన లాభములు, నూతన భాగస్వామ్య వ్యాపారములు కలసివచ్చుట. ద్రవ్యలాభములు, భూమి కొనుగోలు, పెట్టుబడులు అనుకూలించుట, మాసాంతములో సామాన్య ఫలితములు, సంతానము విషయంలో శ్రద్ధ అవసరము. నూతన పరిశ్రమ రూపకల్పనలో విశేషపాత్ర పోషించెదరు. ఆర్థిక విశ్లేషణలు చేయగల్గుతారు.

ఆగష్టు : శయ్యాభోగము, స్త్రీ సౌఖ్యము, ఆదాయమునకు మించిన ధనవ్యయము, వృత్తివ్యాపారములు కలసి వచ్చును. దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం లభించును. కోర్టు వ్యవహారములు ఒక కొలిక్కివచ్చును. వ్యవహారజయం కలుగును. సమస్యలను సామరస్యంగా పరిష్కరించే దిశగా కృషిచేసి విజయం సాధించగల్గుతారు.

సెప్టెంబర్ : స్థానచలనము, అకాల ప్రయాణములు, గ్రహస్థితి శుభాశుభ మిశ్రమము. మధ్యవర్తిత్వము వహించి కార్యభారము వహించుట. కార్యనష్టము. ఇతరుల పనులకై తిరగవలసివచ్చుట. మాసాంతములో ధన లాభములు, సుఖసౌఖ్యములు కలుగును. వృత్తి వ్యాపారాదులలో కలసివచ్చును.

అక్టోబర్ : ధనలాభము, వస్తువస్త్ర ఆభరణ అలంకరణాది వస్తువులు కొనుగోలుచేయుట వలన ధనవ్యయము. దేవతారాధన, పెద్దల, గురువుల దర్శనము వారి ఆశీస్సులు సంప్రాప్తము. ఉపాసనా బలము కల్గియుందురు. అవసరములకు ధనం చేకూరును, లోటురాదు.

నవంబర్ : స్త్రీ సౌఖ్యము, ధాతువృద్ధి, సంతోషము, బంగారు ఆభరణములను సంగ్రహించుట, విద్యా ప్రసంగము, పుత్రులవలన సౌఖ్యము, వ్యవసాయము, వర్తకములో కలసివచ్చి లాభములు. దేహపుష్టి, ప్రతిపనికి వ్యూహ రచనచేసి విజయం సాధించగలరు.

డిసెంబర్ : గృహ నిర్మాణములు చేపట్టుట, గృహ సముదాయములు నిర్మించి లాభసాటి వ్యాపారము చేయుదురు. సంతాన విషయంలో దిగులుచెందుట. ఉమ్మడి వ్యాపారస్తులకు కలసివస్తుంది. కాంట్రాక్టర్లకు ప్రభుత్వ అధికారుల జోక్యంతో ఎప్పటినుంచో రావాల్సిన బకాయిలు వసూలవుతాయి.

జనవరి : రాజకీయ వ్యూహాలతో మునిగి తేలుతూ ఉంటారు. ఇంటివద్ద ఎల్లప్పుడూ సంబరాలు, ధనవ్యయం, నమ్మి ఇతరులకు ధనం వెచ్చిస్తారు. భవిష్యత్ గురించి భయాందోళనలు పెరుగుతాయి. కుటుంబపరంగా దూరప్రాంతాలకు వెళ్ళే అవకాశం వస్తుంది.

ఫిబ్రవరి : ఉన్నతవిద్యలకై చేసే ప్రయత్నం ఫలిస్తుంది. ఇతర దేశాలకు వెళ్ళే అవకాశములు, అనుమతులు వస్తాయి. మోకాళ్ళ నొప్పులు ఉదర సంబంధ అనారోగ్యము, తరచు మిమ్ములను ఇబ్బంది పెట్టవచ్చును. గురువార నియమములు పాటించి ఈశ్వరాభిషేకము చేయుటవలన మానసిక అశాంతి తగ్గును.

మార్చి : విద్యార్థులు శ్రమకోర్చి విద్యా విషయములలో శ్రద్ధ వహిస్తారు. జ్ఞానసముపార్జన చేసి, క్రొత్త విషయములలో పరిశోధన చేసి రాణిస్తారు. ఉద్యోగ విజయములు సాధిస్తారు. అతిపెద్ద కంపెనీలు, ప్రభుత్వరంగ సంస్థలలో వ్యక్తులకు స్థానచలనము కలుగుతాయి. ప్రభుత్వ అధికారులు ప్రజా విషయాలపై శ్రద్ధ వహిస్తారు. స్నేహ సౌభాగ్యాలు పెరుగుతాయి.



కన్యా రాశి ఫలితములు

(ఉత్తర : 2,3,4వ పాదములు హస్త : 1,2,3,4 పాదములు చిత్త : 1, 2 పాదములు)

ఆదాయం	-	**4**	**వ్యయం**	-	**2**
రాజపూజ్యం	-	**6**	**అవమానం**	-	**6**

ఈ రాశివారికి గురుడు సంవత్సరాది నుండి 2018 అక్టోబరు 11 రాత్రి వరకు తులారాశిలో రజితమూర్తిగా సంచరించును. తదుపరి 2018 అక్టోబరు 11వ తేదీ రాత్రి నుండి 2019 మార్చి 29 వరకు వృశ్చికరాశిలో తామ్రమూర్తిగాను సంచరించును. తదుపరి అతిచారముచే సంవత్సరాంత్యము వరకు ధనూరాశిలో సంచరించును. శని సంవత్సరాంతమూ ధనురాశిలో లోహమూర్తిగా సంచరించును. రాహువు సంవత్సరాది నుండి 2019 మార్చి 7 వరకు కర్కాటకరాశిలో తామ్రమూర్తిగాను, తదుపరి సంవత్సరాంత్యము వరకు మిధునరాశిలో సువర్ణమూర్తిగాను సంచరించును.. కేతువు సంవత్సరాది నుండి 2019 మార్చి 7 వరకు మకరరాశిలో తామ్రమూర్తిగాను తదుపరి సంవత్సరాంత్యము వరకు ధనూరాశిలో సువర్ణమూర్తిగాను సంచరించును. ఈ రాశివారికి గురుని తులారాశి (ధనస్థాన) సంచారం ధనలాభం, గౌరవం, వృశ్చికరాశి (తృతీయ) సంచారం ఆపదలు, తదుపరి ధనూరాశి (అర్ధాష్టమ) సంచారం సుఖలోపం. స్థానచలనం, ధననష్టం. శని ధనూరాశి సంచారం (అర్ధాష్టమం) సుఖలోపం, ధననష్టం, స్థానచలనం, మాతృవర్గ మూలక క్లేశములు, రాహువు కర్కాటకరాశి (లాభ) సంచారం అపూర్వ ధనలాభం, తదుపరి (రాజ్యస్థాన) మిథునరాశి సంచారం కార్యహాని, గౌరవహాని,

అపవాదులు, కేతువు మకరరాశి సంచారం (పంచమం) పుత్రమూలక క్లేశములు, ధనవ్యయం, తదుపరి (అర్ధాష్టమ) ధనూరాశి సంచారం సుఖలోపం, ధన, మానహాని, పరిశీలించగా ఈ రాశివారికి సంవత్సర ప్రారంభము నుండి అక్టోబరు 11 వరకు గురుబలం కలదు. సంవత్సరాది నుండి 2019 మార్చి 7 వరకు రాహుబలము కలదు. సంవత్సరమంతయు శనిబలము లేదు, కేతుబలము లేదు. గురు, రాహు బలముచే విద్యార్థులు ఉత్తీర్ణతను సాధించెదరు. ఉపాధ్యాయులు సన్మానములను పొందెదరు. వ్యవసాయదారులకు రెండు పంటలు అనుకూల ఫలితములనొసంగును. న్యాయవాదులకు, వైద్యులకు చాలా అనుకూల కాలము. ఫైనాన్స్ వ్యాపారస్తులకు లాభము కలుగును. రాజకీయ నాయకులకు సంఘములో మిక్కిలి గౌరవము, గాయకులు, కళాకారులు, క్రీడారంగమువారు సన్మానములను పొందెదరు. వ్యవసాయము, పాడిపరిశ్రమ, పౌల్ట్రీల వారికి మిక్కిలి లాభదాయకము. ఏ రంగములోని వారికైనను వారి శ్రమకు తగిన ఫలితము లభించును. గురుని దోష నివారణకు శివాభిషేకములు సలిపి, గురువారం శనగలు దానమివ్వవలయును. అర్ధాష్టమ శనిదోష నివారణకు మందపల్లిలో ఈశ్వరాభిషేకములు సలిపి తిలదానమివ్వవలయును. రాహు, కేతు దోష నివారణకు దుర్గాస్తోత్ర, చండీ, సప్తశతీ పారాయణలు సలిపి శివపార్వతుల దర్శనం చేయవలయును. ఈ రాశివారికి అదృష్ట సంఖ్య 5. 1, 3, 6, 8 తేదీలు, సంఖ్యలు, ఆది, బుధ, గురు, శనివారములు కలిసిన మంచిది.

నెలవారీ ఫలితములు

మార్చి : కుటుంబ బాధ్యతలు సక్రమంగా నిర్వర్తిస్తారు. కల్యాణాది శుభకార్యములు కలసివస్తాయి. సమయానుకూలంగా ప్రవర్తించి అందరినీ మెప్పిస్తారు. దేవాలయములను సందర్శిస్తారు. ఉద్యోగ సంబంధ వ్రాత, మౌఖిక పరీక్షలలో విజయం సాధిస్తారు. ఉద్యోగ అవకాశాలు ఉపాధి మెరుగవుతుంది. మీకు అప్పగించిన బాధ్యతలు సదా సక్రమంగా నిర్వర్తిస్తారు.

ఏప్రిల్ : ఈ మాసములో 3, 4 స్థానములలో కుజ సంచారము వలన మిశ్రమ ఫలితములుండును. ప్రారంభములో సన్మిత్ర, ధనలాభములు, మంచి ఆరోగ్యము, సుఖము, ఇష్టప్రాప్తియు కల్గును. ధనాగమము, ధనమునకు లోటుండదు. గురుభక్తి సేవనము, మంత్రసిద్ధి శుభాశీస్సులు కలుగును. వీరుచేసే ప్రయత్నము ఫలించుట. కార్యసిద్ధి, రాబోవు కాలములో ఆశించే పనులకు ప్రణాళికలు తయారుచేసుకుని ఆచరించుట, ధనదాన్య లాభములు స్వచ్ఛమైన వాక్కులు పలుకుట, నాయకత్వ లక్షణములు పెంపొందించుకొని ముందుకుసాగుట మొదలగునవి సంప్రాప్తించును.

మే : మాసం మొదటలో అనారోగ్యసూచన, స్థానమార్పు, వృత్తివ్యాపారములు సామాన్యము, విశేషముగా లాభించవు. నష్టము లేదు. ఆదాయమునకు మించిన వ్యయము, స్థిర ఆస్తుల, క్రయ విక్రయముల చేయించేవారికి లాభము కలుగును. ప్రారంభంలో వృత్తి విషయములు సామాన్యమైనను తదుపరి లాభించును.

జూన్ : వ్యవసాయదారులకు అధిక దిగుబడి వలన రాబడి పెరుగును. నీటి సంబంధ సాగులు, రొయ్యలు, చేపలు సంబంధ వ్యాపారులకు లాభించును. ఇతర దేశప్రయాణములకు అనుమతులు మంజూరు అగును. స్త్రీ మూలక ధనలాభములు కలుగును. గతంలో జాప్యమైన పనులు శీఘ్రమే నెరవేరును. ధన నిల్వలు పెరుగును.

జులై : పెద్దలతో పరిచయములు పెరుగును. నూతన వ్యక్తుల వలన స్నేహము ద్వారా లాభము కలుగును. సమాజమున గుర్తింపు పెంపొందును. బంధుమిత్ర సమాగమము. మృష్టాన్న భోజనప్రాప్తి కలుగును. సంతానం విద్యావిషయములలో రాణిస్తారు. ఉద్యోగులకు ప్రమోషన్ల ఉన్నతి కలుగును. శుభకార్యజయము, ఆనందోత్సాహాలు మొదలగు ఫలితములుండును.

ఆగష్టు : వృధా ప్రయాణములు తప్పవు, అలసట, నిద్రలేమి వలన అస్థిమితము, చేయు వృత్తివ్యాపారములు అనుకూలించును. బంధువుల నుండి శుభవార్తలు వింటారు. ఎటువంటి కార్యమునైనను యుక్తితో, ప్రణాళికతో అలవోకగా సాధించెదరు. వస్తు, వాహనములను కొనుగోలు చేయుదురు. సర్వత్రా జయం కలుగును. నెలాఖరులో నీలాపనిందలు జాగ్రత్తపడుట మంచిది.

సెప్టెంబర్: ధన విషయమై ఎటువంటి లోటురాదు. గ్రహస్థితి శుభాశుభ మిశ్రమము. అయిననూ ఆదాయమునకు లోటులేదు. వ్యాపారములపై ఆర్థికపరమగు నియంత్రణలు, దాడులు, వృధావ్యయము చేయవలసివచ్చును. ఆందోళన, శ్రమ, శారీరక మానసిక శ్రమలు కలుగును. గతములో పెట్టిన పెట్టుబడులు లాభించును.

అక్టోబర్ : వృత్తి వ్యాపారములలో ఎదురైనా సమస్యలను అధిగమించి ముందుకు దూసుకుపోగలరు. కుటుంబ వాతావరణములు అనుకూలము, కుటుంబసౌఖ్యము, వృద్ధి కలుగును. సంతానము నుంచి మంచి విషయములు తెలుస్తాయి. వారి వృద్ధి మానసికంగా మంచి బలాన్నిస్తుంది. ఆదాయమార్గాలు పెరుగుతాయి. ఇతరులకు సహాయపడడంవలన పదిమందిలో గుర్తింపు వస్తుంది.

నవంబర్: నిరుద్యోగులు ఉద్యోగ విషయమై ముందంజవేస్తారు, వారికి చేయూత లభిస్తుంది, ఉద్యోగం వస్తుంది. పుణ్యక్షేత్ర సందర్శనములు, దూరప్రాంత ప్రయాణాలు అనుకూలిస్తాయి. దైవదర్శనం, పెద్దల దీవెనలు కలుగుతాయి. మోకాళ్ళ నెప్పులు మొదలగు స్వల్ప అనారోగ్యము ఉంటుంది, అధిగమించగలరు.

డిసెంబర్ : బంధుమిత్ర సమాగమము, నూతన వ్యక్తులతో పరిచయము చేయు వృత్తివ్యాపారములలో అనుకూలత, స్వల్ప లాభములైననూ మనశ్శాంతి, అన్నింటా జయము, శత్రుజయము, సోదరవర్గము అండదండలు లభించును, సమయమునకు కలసివచ్చుట, కార్యజయము కలుగును. విద్యార్థులు నూతన కోర్సులలో రాణించెదరు.

జనవరి : వృత్తి వ్యాపారములు అనుకూలించి లాభించును. ఆరోగ్యము ఉత్సాహము, బంధుమిత్ర సమాగమము గౌరవము, మిమ్ములను సహాయము అర్థించుట, వారికి తోడ్పడుట, గృహమున కళ్యాణశోభలు, ఆనందోత్సాహాలు వెల్లివిరుస్తాయి. బహుమతులు గెలుచుకొని అందరికి ఆదర్శప్రాయమగుట, ప్రభుత్వ పురస్కారములు లభించుట.

ఫిబ్రవరి : సంపాదించినది అన్యాక్రాంతమగుట. ధనము చోరులపాలగు అవకాశములు గలవు. దూర ప్రయాణములలో మార్గావరోధములు ఇబ్బందులు, ప్రాణభీతి లేదు. అయిననూ ధనలాభము కుటుంబవృద్ధి, శుభయోగములు జరుగును. ఆలయములను నిర్మించే ప్రయత్నమూ చేస్తారు. కవులకు పండితులకు సన్మాన సత్కారములు చేయుదురు.

మార్చి : అధికారకాంక్ష కలిగియుందురు. ఆ ప్రయత్నములో రాజకీయ నాయకులను ఆశ్రయించెదరు. గృహనిర్మాణ సంబంధ వ్యాపారులకు బ్రహ్మాండమైన లాభములు కలుగును. బంగారం వస్తువుల గిరాకీ పెరిగి ఆభరణముల వ్యాపారులకు లాభించును. సంతాన విషయమై శుభవార్తలు వినెదరు. నీటి సంబంధ రొయ్యలు మొదలగు వ్యాపారులకు, మందుల వ్యాపారులకు అధిక ధనలాభములు కలుగును. సర్వత్రా జయము కలుగును.



తులారాశి ఫలితములు

(చిత్త : 3,4 పాదములు స్వాతి : 1,2,3,4 పాదములు విశాఖ : 1,2,3 పాదములు)

ఆదాయం	-	**11**	**వ్యయం**	-	**5**
రాజపూజ్యం	-	**1**	**అవమానం**	-	**2**

ఈ రాశివారికి గురుడు 2018 అక్టోబరు 11వ తేదీ వరకు తులారాశియందు లోహమూర్తిగాను. తదుపరి వృశ్చికరాశియందు రజితమూర్తిగాను, తదుపరి 2019 మార్చి 29 నుండి అతిచారముచే ధనూరాశి యందు సంచరించును. శని సంవత్సరమంతా తామ్రమూర్తి, రాహుకేతువులు రజిత మూర్తులు. పరిశీలించగా సంవత్సరాది నుండి 2018 అక్టోబరు 11 వరకు గురుడు జన్మరాశియందు సంచారం, స్థానచలనం, శుభకార్యాచరణ, తీర్థయాత్రలు, పనుల ఒత్తిడిచే స్వల్ప అనారోగ్యం, 2018 అక్టోబరు 11వ తేదీ నుండి 2019 మార్చి 29 వరకు (ధనస్థాన) వృశ్చికరాశి సంచారం ధనలాభమును, కార్యవిజయమును, కుటుంబ సౌఖ్యమును కలిగించును. 2019 మార్చి 29 నుండి సంవత్సరాంత్యము వరకు అతిచారముచే (తృతీయరాశి) ధనూరాశి సంచారం, ఆపదలను, సోదరమూలక కలహములను కలిగించును. సంవత్సరమంతయు శని (తృతీయరాశి) ధనూరాశి సంచారం సంపదలను కలిగించును. సంవత్సరాది నుండి 2019 మార్చి 7 వరకు (రాజ్యస్థాన) కర్కాటకరాశి సంచారం వాగ్వివాదములు, కార్యహాని, గౌరవ భాగ్యములను కలిగించును. తదుపరి 2019 మార్చి 8 నుండి సంవత్సరాంత్యము వరకు (భాగ్యరాశి) మిథునరాశి సంచారం సంపదలను కలిగించును. కేతువు సంవత్సరాది నుండి 2019 మార్చి 7 వరకు (అర్ధాష్టమ) మకరరాశి సంచారం ఆపదలను, మాతృవర్గమూల కష్టములను కలిగించును. 2019 మార్చి 8 నుండి సంవత్సరాంత్యము వరకు (తృతీయ) ధనూరాశి సంచారం కష్టములను కలిగించును. ఈ రాశివారికి గురుబలము సంవత్సర మధ్యభాగములోను, శనిబలము సంవత్సరమంతయును, రాహుబలము సంవత్సరాంత్యములోను కలవు. కేతుబలము లేదు.

దీర్ఘకాలముగా నిలిచి ఉన్న వివాహ సంబంధ అపరిష్కృత సమస్యలకు పరిష్కారమార్గం దొరుకుతుంది. లావాదేవీలు అనుకూలిస్తాయి. విద్యార్థులు సామాన్య ఫలితములతో ఉత్తీర్ణులగుదురు. ఉపాధ్యాయులకు స్థానచలన సూచనలు, అధికారుల వలన ఆపదలు, వ్యవసాయదారులకు రెండు పంటలు సామాన్య ఫలితములు లభించును. రాజకీయ నాయకులకు మిక్కిలి గౌరవ మర్యాదలు లభ్యమగును. పాడిపరిశ్రమ, మత్స్య, పౌల్ట్రీ, ఫైనాన్స్, వ్యాపారస్తులకు సామాన్య లాభములు. కళాకారులు, సన్మానములను పొందెదరు. క్రీడాకారులు పతకములను సాధింతురు. వైద్యులు, న్యాయవాదులు, కీర్తి ప్రతిష్ఠలనార్జింతురు. వృత్తిపనివారలకు మధ్యమ ఫలితములు. ఈ రాశివారు ఏ రంగములోని వారైనను శుభాశుభ ఫలితములు సమానముగా నుండును. గురుదోష నివారణకు శివాభిషేకములను, శివ, దత్తాత్రేయ స్తోత్రములను పఠింపవలయును. రాహు, కేతు దోష నివారణకు దుర్గాస్తోత్ర పారాయణలు, సుబ్రహ్మణ్య స్తోత్రపారాయణలు, శివ, పార్వతుల దర్శనం చేయవలయును. ఈ రాశివారికి అదృష్టసంఖ్య **6**. 5, 7, 9 తేదీలు, సంఖ్యలు, బుధ, శుక్ర, శనివారములు కలసిన యోగము.

నెలవారీ ఫలితములు

మార్చి : ధనాదాయం పెరుగుతుంది. కాని వ్యవహార ప్రతిబంధకాలు ఏర్పడతాయి. న్యాయపరమయిన చర్యలకు గురికావచ్చును. కోర్టు వ్యవహారములు నిర్వహించవలసివచ్చును. పై అధికారుల ఆగ్రహమునకు గురికావచ్చును. కుటుంబ పరిస్థితులు సంతృప్తికరంగా ఉంటాయి.

ఏప్రిల్ : ముఖవర్చస్సు, శరీరసౌష్ఠవము, మంచిచెడుల మధ్య విచక్షణ కలిగియుంటారు. గృహనిర్మాణ విషయమై శ్రమపడవలసివస్తుంది. సోదరులు కలిసివస్తారు. వారికి మీ తోడ్పాటు ఉంటుంది, వారిని ఆదరిస్తారు. వారి సహకారం మీకు ఉంటుంది. సోదరబలం బాగుంటుంది. కళత్రసౌఖ్యము, మానసికస్థితి బాగుంటుంది. వృత్తి వ్యాపారాలలో అనూహ్యంగా రాణిస్తారు. అన్ని విషయాలలోనూ మీదే పైచేయి అవుతుంది. మంచిసుఖము ప్రయత్న కార్యసిద్ధి, నెలాఖరులో భార్యకు కొంత అనారోగ్య అవకాశములున్నవి.

మే : వృత్తి వ్యాపారములలో ఎదురగు చిక్కులను చక్కగా పరిష్కరించుకోగలరు. ధైర్యముతో కార్యజయము సాధించగలరు. కుటుంబ సమస్యలు పరిష్కారమగును. సోదరవర్గము అనుకూలము, అధికారవృద్ధి, నిరంతరమూ ధనసంపాదన కల్గును.

జూన్ : ఈ నెల వృతి విషయంలో సామాన్య ఫలితములుండును. ఉత్తరదేశ యాత్రలు చేయుట, దైవకార్యాచరణచే ఉపశమనము, నమ్మి ఇతరులకిచ్చిన ధనము, చేతికివచ్చుట ఆలస్యమగును. న్యాయవాదులకు అనుకూల సమయము.

జులై : ఈ నెలలో వ్యవసాయ పెట్టుబడులకై ధనము ఖర్చగుట, స్థానచలనము, ఇతరులకిచ్చిన మాటను నిలబెట్టుకొనుట. గతములో నిలిచి ఉన్న సమస్యలు పరిష్కారమగుట. ధన విషయములో లోటురాదు. బంధుమిత్రుల ఆనందోత్సాహము.

ఆగష్టు : గృహమున మంగళతోరణములు, అపరిష్కృత సమస్యలకు పరిష్కారం, ఇంట్లో పెళ్లిసందడి, చదువు విషయంలో శ్రద్ధ వహిస్తారు. మంచి ప్రణాళికను వేసుకుని ఆచరించి విజయం సాధిస్తారు. స్వతంత్ర వృత్తులవారికి అధిక ఆదాయము. అనుకూల సమయము.

సెప్టెంబర్: చేయుపనులలో అభివృద్ధి, అనుకూలత కలుగును. నూతన వస్త్రాభరణములు కొనుటకై ధనవ్యయము. స్వతంత్ర వృత్తులు చేయువారికి అధిక ధన లాభములు కల్గును. శారీరక శ్రమబడలికలు, మానసిక అశాంతి.

అక్టోబర్ : గృహమున మంగళతోరణములు దేవతారాధనలు, బంధుమిత్ర సమాగమము. అధిక ప్రయాణములచే ఒత్తిడి. ఉద్యోగ ఉన్నతి, సంతానం విషయంలో శ్రద్ధ, విద్యా వ్యాసాంగములలో బహుమతులు గెలుచుట, కుటుంబ సౌఖ్యము.

నవంబర్ : చేయుపని యందు శ్రద్ధ వహించి ధనలాభము సాధిస్తారు. అదృష్టము కలిసివచ్చును. బంధుమిత్ర సహాయ సహకారములు. మిత్రుల అండదండలతో అభివృద్ధి. కళాకారులకు గుర్తింపు, ప్రోత్సాహము, ఉమ్మడి వ్యాపార పెట్టుబడులు లాభసాటిగా యుండును.

డిసెంబర్ : అధికారస్థాయి వృద్ధి, ఉద్యోగ ఉన్నతి, పదిమందిలో పైచేయిగా నడచును. గృహమున ఆనందోత్సాహాలు, దూర ప్రయాణాలు కలిసివస్తాయి. కుటుంబమందు సంతుష్టి వాతావరణము, వ్యవసాయదారులకు పంటలనుకూలము. ధనధాన్య లాభము.

జనవరి : మోకాళ్ళు, పాదములు, ఎముకల సంబంధ అనారోగ్యములు, స్మశాన సందర్శనము చేయుట, వృత్తివ్యాపారములు అంతంత మాత్రముగా ఉండుట. నూతన వ్యాపారముల కొరకు వెదకుట, అధిక ధనవ్యయము.

ఫిబ్రవరి : ఋణములు చేయుటవలన అసంతృప్తి, కుటుంబ బాధ్యతను తీసుకుని ధైర్యముగా ముందుకు నడచుట, అపరిచిత వ్యక్తులకు ధనము ఇచ్చి మోసపోయే అవకాశము, నూతన వ్యాపారములకు ధనము పెట్టుబడులు పెట్టవలసి వచ్చుట.

మార్చి : వృత్తి వ్యాపారములనుకూలత, గతము కంటే అధిక లాభములు, విద్యార్థులకు ఉద్యోగ అవకాశములు కల్గును. పరీక్షలలో రాణిస్తారు. క్రమశిక్షణతో విజయం. వైజ్ఞానికపరంగా నూతన ఆవిష్కరణలు చేయగల్గుదురు. మృష్టాన్న భోజన సౌఖ్యము, గృహ వాతావరణము అనుకూలము.



వృశ్చికరాశి ఫలితములు

(విశాఖ : 4వ పాదము, అనూరాధ : 1,2,3,4 పాదములు జ్యేష్ఠ : 1,2,3,4 పాదములు)

ఆదాయం	**- 2**	**వ్యయం**	**- 14**
రాజపూజ్యం	**- 5**	**అవమానం**	**- 2**

ఈ రాశివారికి గురుడు సంవత్సరాది నుండి 2018 అక్టోబరు 11వ తేదీ రాత్రి వరకు తులారాశిలో తామ్రమూర్తిగాను, తదుపరి 2018 అక్టోబరు 11వ తేదీ రాత్రి నుండి 2019 మార్చి 29 వరకు వృశ్చికరాశిలో సువర్ణమూర్తిగాను, తదుపరి 2019 మార్చి 29 నుండి సంవత్సరాంత్యము వరకు ధనూరాశిలో అతిచారముచేతను సంచరించును. శని ఈ సంవత్సరమంతయు ధనూరాశిలో రజితమూర్తి, రాహువు సంవత్సరాది నుండి 2019 మార్చి 7 వరకు కర్కాటకమున లోహమూర్తి. తదుపరి 2019 మార్చి 8 నుండి సంవత్సరాంత్యము వరకు మిథునరాశిలోను లోహమూర్తిగా సంచరించును. కేతువు సంవత్సరాది నుండి 2019 మార్చి 7 వరకు మకరములోను తదుపరి 2019 మార్చి 8 నుండి సంవత్సరాంత్యము వరకు ధనూరాశిలోను లోహమూర్తిగా సంచరించును. పరిశీలించగా సంవత్సరాది నుండి 2018 అక్టోబరు 11 రాత్రి వరకు గురుని తులారాశి (వ్యయ) సంచారం దోషం. తదుపరి 2018 అక్టోబరు 12 నుండి 2019 మార్చి 29 వరకు వృశ్చిక (జన్మ) రాశి సంచారం దోషం, తదుపరి 2019 మార్చి 29 నుండి సంవత్సరాంత్యము వరకు అతిచారముచే ధనూరాశి (కుటుంబస్థాన) సంచారం సామాన్య లాభం, శని సంవత్సరమంతయు ధనూరాశి సంచారం (ద్వితీయస్థాన) దోషం, రాహువు సంవత్సరాది నుండి 2019 మార్చి 7 వరకు భాగ్యస్థాన సంచారం శుభం, తదుపరి 2019 మార్చి 8 సంవత్సరాంత్యము వరకు మిథునరాశి (అష్టమస్థాన) సంచారం దోషం, కేతువు సంవత్సరాది నుండి 2019 మార్చి 7 వరకు మకరరాశి (తృతీయ) రాశి సంచారం దుఃఖం, తదుపరి 2019 మార్చి 8 నుండి సంవత్సరాంత్యము వరకు ధనూరాశి (కుటుంబస్థాన) సంచార దోషం. ఈ రాశివారికి గురుబలం కేవలం సంవత్సరాంత్యములో కొద్దిరోజులు మాత్రము కలదు. ఏలినాటి శని బలము లేదు. సంవత్సర ప్రారంభము నుండి 2019 మార్చి 7 వరకు కేవలము రాహు బలము కలదు, కేతుబలము లేదు. పరిశీలించగా ఈ రాశి స్త్రీ, పురుషులకు శుభ, అశుభ మిశ్రమకాలము. అన్ని రంగముల వారికి గడ్డుకాలము. విద్యార్థులు వారు తలచిన విధముగా ఉత్తీర్ణతను సాధించలేరు. ఉపాధ్యాయులకు స్థానచలన సూచనలు, అధికారుల ఆగ్రహమునకు గురియగుదురు. వ్యాపారస్తులకు సామాన్య లాభములు, కళాకారులు సన్మానములను పొందలేరు. వైద్య, న్యాయవృత్తుల వారికి సామాన్య ఫలితము, రాజకీయ నాయకులకు గడ్డుకాలము, ఫైనాన్స్, పౌల్ట్రీ, మత్స్య, పాడిపరిశ్రమల వారికి అతికష్టముచే సామాన్య ఫలితము. క్రీడాకారులు పతకములను సాధించలేరు. ఈ రాశి స్త్రీ, పురుషాదులకు వివాహము కావలసిన వారికి వివాహమగును. ఈ రాశివారు గురుదోష నివారణకు శివాభిషేకములు జరుపుతూ నమక, చమక, శివస్తోత్ర పారాయణలు చేయుట, శివదర్శనము చేయుట చేయవలయును. ఏలినాటి శని దోష నివారణకు మందపల్లిలో శివాభిషేకములు జరిపి తిలదానమివ్వవలయును. రాహు, కేతు దోష నివారణకు, దుర్గాస్తోత్ర పారాయణ, చండీపారాయణ, సుబ్రహ్మణ్య ఆరాధనలు జరుపవలెను. శుక్ర, మంగళవార నియమములను ఆచరింపవలయును. ఈ రాశివారికి అదృష్ట సంఖ్య 9. 1, 2, 3, 4 తేదీలు, సంఖ్యలు ఆది, సోమ, మంగళ, గురువారములు కలసిన మంచిది.

<u>నెలవారీ ఫలితములు</u>

మార్చి : గృహమున సుఖసంతోషాలు, సాంఘిక కార్యక్రమములందు చొరవ చూపుట, నూతన వస్తు ఆభరణములు కొనుగోలు చేయుట. వృత్తి ఉద్యోగాలలో అభివృద్ధి, సంతానమునకు పదిమందిలో గుర్తింపు, చదువులలో సంతానము ఉత్తీర్ణులగుట, చేయు వృత్తులు అనుకూలమగుట, లాభములు కలుగుట జరుగును. అందరితో సత్సంబంధాలు నెరపుట.

ఏప్రిల్ : విద్యా విషయములో ప్రతిభ, రాణించుట, నూతన విద్యా ఉపాధి అవకాశములు గల్గును. వక్తృత్వపు పోటీలలో విజయం. గృహమున ఆనందాది శుభయోగములు, వ్యవసాయములో అధిక దిగుబడుల వలన కలసివచ్చుట. ఫైనాన్సు వ్యాపారులకు అనుకూల సమయము.

మే : గ్రహస్థితి మిక్కిలి చాలా అనుకూలము, చేయు పనులు మంచి ఫలితములిచ్చును. నిరుద్యోగులకు ఉద్యోగ సూచన. విద్యార్థులు పోటీ పరీక్షలలో రాణించే అవకాశములు ఎక్కువ. నీటి సంబంధ వ్యవసాయము వారికి అధిక లాభములు కలుగును.

జూన్ : శుభయోగములు కల్గను. గృహమున మంగళ తోరణములు పదిమందికి అన్న సంతర్పణలు చేస్తారు. ఆదాయమునకు మించిన వ్యయము. కార్యదీక్ష కలిగియుంటారు. గృహమున శుభ సూచనలు. మాటలను అదుపులో ఉంచుకోగలిగితే అన్నింటా మీదే పైచేయిగా ఉంటుంది.

జులై : వ్యవసాయ పెట్టుబడులు అధికం అవడం వలన ఆందోళన, దానం అధికంగా ఖర్చు చేయవలసిరావడం, ఉన్నత ఉద్యోగులకు ప్రతిభా పాటవములు ప్రదర్శించే కాలము. స్థిరాస్తుల క్రయ విక్రయములలో అధికంగా లాభపడుదురు.

ఆగష్టు : అవివాహితులకు కళ్యాణాది శుభయోగములు. పెద్దల ఆశీస్సులు. బంధుమిత్ర సమాగమము. ఆనందకరమగు వాతావరణము, ప్రేమ వ్యవహారములలో పట్టుగా ఉంటారు. సంఘములో ఉన్నత వ్యక్తులతో పరిచయం వలన ఆనందము.

సెప్టెంబర్ : పుణ్యతీర్థాది యాత్రలు దేవతారాధనము, దాన ధర్మములు. యజ్ఞయాగాది క్రతువులలో పాల్గొనుట, కాంట్రాక్టర్లకు, గృహ నిర్మాణ సంస్థలకు, రియల్ ఎస్టేటు వ్యాపారులకు అధిక ధన లాభములు. అవివాహితులకు కళ్యాణాది శుభపరంపరలు.

అక్టోబర్ : గ్రహస్థితి బహు అనుకూలము. నిల్వ ధాన్యము ధర పెరిగి అమ్మకము ద్వారా లాభము. హోల్‌సేల్ వ్యాపారులకు తగిన లాభములు, ఉద్యోగస్తులకు ఉన్నత అవకాశం ఉంది. విదేశీ దూర ప్రయాణములకు అనుమతులు మంజూరవుట, ఇంట ఆనందోత్సాహాలు.

నవంబర్ : చేయు పనులలో శ్రమ అధికమైననూ, తగినంత ధనాదాయము. ఇతర ఆదాయ మార్గములు సుగమమగుట. జన్మరాశిలో రవి సంచారకాలము కోపము, ఒత్తిడి, నిరాశ నిస్పృహలు, నీలాపనిందలు, అగ్ని సంబంధ కురుపులు, ఆరోగ్యము సామాన్యము.


డిసెంబర్ : అధైర్యము, పోషకాహార లోపము, సంతాన విషయమై దిగులు, గర్భస్రావము, పనుల ఒత్తిడికి లోనగుట, మానసిక ప్రశాంతత లోపించుట, నెలాఖరులో కొంత ఊరట కల్గను. విద్యార్థులకు ఉద్యోగ నియామకములలో అవకాశములు.

జనవరి : పనుల వత్తిడిని తట్టుకుని నిలబడుట, స్వస్థత, భోగ, భాగ్య శృంగార జీవనము, స్త్రీ సౌఖ్యములు. ఇష్ట స్త్రీ సంభాషణములు, గృహనిర్మాణము చేయు అవకాశములు గృహమును అందముగా అలంకరించుటకు వస్తు సామాగ్రి కొనుగోలు చేయుట మొదలగునవి.

ఫిబ్రవరి : కార్యోన్ముఖులగుట, కార్య సాధకులు, నూతన పరిశోధనలు జరిపి విషయ విశ్లేషణలు చేయుట నూతన యంత్ర సామాగ్రిని కనుగొనుట. తెలివితేటలు, తలతిక్కదనమునూ ప్రదర్శింతురు. ఫైనాన్స్ సంబంధ వ్యాపారములలో అధిక ధన లాభములు.

మార్చి : రచన వ్యాసాంగములలో తెలివి తేటలు ప్రదర్శించి బహుమతులు గెలుచుకొనుట, యజ్ఞయాగాది క్రతువుల యందు శ్రద్ధ వహించుట, విద్యార్థులు శ్రమించి పరీక్షలలో విజయం సాధించుట. స్థిరాస్తుల విషయంలో వ్యవహార ప్రతిబంధకములు, సంతానం విషయంలో కొంత వరకు మెరుగు.

* * * *



ధనూరాశి ఫలితములు

(మూల : 1,2,3,4 పాదములు పూర్వాషాఢ : 1,2,3,4 పాదములు ఉత్తరాషాఢ : 1 వ పాదము)

ఆదాయం	-	**5**	**వ్యయం**	-	**5**
రాజపూజ్యం	-	**1**	**అవమానం**	-	**5**

ఈ రాశివారికి గురుడు 2018 అక్టోబరు 11 వ తేదీ వరకు తులారాశిలో సువర్ణమూర్తి, తదుపరి వృశ్చికరాశిలో లోహమూర్తి. తదుపరి 2019 మార్చి 29 నుండి సంవత్సరాంత్యము వరకు అతిచారముచే ధనూరాశిలోను సంచరించును. శని సంవత్సరమంతయు ధనూరాశిలో సువర్ణమూర్తిగా సంచరించును. వత్సరాది నుండి 2019 మార్చి 7 వరకు రాహుకేతువులు వరుసగా కర్కాటక, మకర రాశులలోనూ తదుపరి మిథున, ధనూరాశులలోనూ తామ్రమూర్తులుగా సంచరింతురు. ఈ రాశివారికి గురుని తులారాశి (లాభం) లో సంచారము సంతోషమును, లాభమును కలిగించును. తదుపరి వృశ్చికరాశి (వ్యయం) లో సంచారం శుభమూలక ధనవ్యయం, స్థానచలనం, అనారోగ్యమును కలిగించును. తదుపరి సంవత్సరాంత్యము వరకు ధనూరాశి (జన్మం) లో సంచారం స్థానచలనమును,

ధనవ్యయమును, అనారోగ్యమును కలిగించును. శని ధనూరాశి సంచారం (జన్మం)లో ఆపదలను, ధననష్టమును కలిగించును. రాహువు కర్కాటకరాశి సంచారం (అష్టమరాశి) మనోవ్యాకులం, ధననష్టం, స్థానచలనమును కలిగించును. తదుపరి మిథునరాశి (సప్తమ) సంచారం భయమును, కళత్రమూలక అసౌఖ్యమును కలిగించును. కేతువు మకరరాశి (ధనస్థాన) సంచారం కలహములను, వాగ్వివాదములను, కుటుంబ మూలక అసౌఖ్యములను కలిగించును. తదుపరి ధనూరాశి (జన్మం)లో సంచారం భయమును, శారీరక కష్టములను కలిగించును. ఈ రాశివారికి సంవత్సరాది నుండి అక్టోబరు 11 వరకు మాత్రమే గురుబలము కలదు, శనిబలము లేదు. రాహుబలము లేదు. కేతు బలము లేదు. సంవత్సరాది నుండి అక్టోబరు 11 వరకు మాత్రమే గురుబలముండుటచే సంవత్సర ప్రారంభం నుండి అక్టోబరు 11 వరకు మాత్రమే ధనలాభం, గౌరవం, పలుకుబడి, కార్యవిజయం వుండును. ముఖ్యముగా ఈ రాశివారికి ఏలినాటి శని (జన్మరాశి) సంచారం మిక్కిలి దోషం కావున విద్యార్థులు ఎంత శ్రమపడినను పరీక్షలందు ఉత్తీర్ణులగుట కష్టము, ఉపాధ్యాయులకు స్థానచలన సూచనలు, అధికారుల ఆగ్రహమునకు గురియగుదురు. వ్యవసాయదారులకు రెండు పంటలలోను శ్రమ మాత్రమే మిగులును. వ్యాపారస్తులు ఎంత జాగ్రత్తగా వ్యవహరించినను నష్టములను చవిచూడవలసి వచ్చును. రాజకీయ నాయకులు సంవత్సర ప్రారంభములో బాగున్నను క్రమేపి ప్రజల విమర్శలకు గురియగుదురు. న్యాయవాద, వైద్య, వృత్తులవారికి కళాకారులకు, సినీ, ఫైనాన్స్, పాడిపరిశ్రమ, పౌల్ట్రీ, మత్స్య పరిశ్రమలవారికి, చేతివృత్తులవారికి బహుకష్టముగా నుండును. క్రీడాకారులకు ఎట్టిప్రోత్సాహము ఉండదు. ఈ రాశిలోని అన్ని రంగములవారికి ఈ సంవత్సరము నామమాత్ర శుభఫలితములు ప్రారంభములో మాత్రమే కలుగును. ఈ రాశివారు వ్యయ, జన్మ గురురాశి సంచార దోషములు తొలగుటకు శివాభిషేకములు సలుపుట, నమక, చమక, శివస్తోత్రపారాయణ, దత్తాత్రేయస్తోత్ర పారాయణలు, శివదర్శనములు చేయవలయును. శని జన్మరాశి సంచార దోషనివారణకై మందపల్లిలో శివాభిషేకములు, సలిపి నువ్వులు దానమివ్వవలయును. రాహు, కేతు దోష నివారణకు దుర్గా స్తోత్రపారాయణలు, చండీ సప్తశతీ పారాయణలు, సుబ్రహ్మణ్య అభిషేకములు జరుపవలెను. ఈ రాశివారికి అదృష్టసంఖ్య 3. 1, 2, 5, 9 తేదీలు, సంఖ్యలు, ఆది, బుధ, గురువారములు కలసిన యోగించును.

నెలవారీ ఫలితములు

మార్చి : మనస్సున ధైర్యము, శుభవార్తలు వినుట ద్వారా ఆనందము. కీర్తివృద్ధి, బలము, తేజస్సు, ఎల్లచోట్ల జయము, సుఖము, సభలలో జయము, మంత్రసిద్ధిచే శత్రునాశనము. పూర్వపు ఆస్తులు కలసివచ్చుట. ధన ధాన్యలాభములు. భూపుత్ర సౌఖ్యములు.

ఏప్రిల్ : విద్యార్థులు శ్రద్ధవహించి ఉత్తీర్ణులగుదురు. సంతానం విషయంలో వృద్ధి, ఫైనాన్స్ మేనేజ్‌మెంటు సంబంధ చదువులలో రాణించెదరు. చేయు వృత్తి వ్యాపారములలో అధిక లాభములు పైరు పంటలు లాభించును. సేవా దృక్పథముతో పనిచేసి అందరి మన్ననలు పొందెదరు.

మే : చేయుపనులు అనుకూలముగా యుండును. అక్కడక్కడ ఏలినాటి శని ప్రభావము కనపడును. అయినను ఇతర గ్రహముల అనుకూల స్థితివలన ప్రతికూల పరిస్థితులు ఉండవు. రుద్రాభిషేకములు చేయుట మంచిది. ధన ధాన్య లాభములు కలుగును.

జూన్ : తాకట్టు ఫైనాన్స్ వ్యాపారము వారికి సామాన్య పరిస్థితులు వ్యాపారము కట్టిపెట్టుట మంచిది. ఇచ్చిన ధనము వసూలు అవ్వక ఇబ్బందులు. ఆర్థిక సంక్షోభము, గ్రహస్థితి సామాన్యముగా యుండును. నెలాఖరుకి అనుకూల పరిస్థితులు.

జులై : ఉన్నత విద్యలకు ఇతర దేశములకు వెళ్ళే అవకాశములు గలవు. వృత్తివ్యాపారములు సామాన్యము. వ్యవసాయపు పెట్టుబడులధికమై ఋణము చేయవలసివచ్చుట. రహదారి ప్రమాదములు ప్రాణాపాయస్థితి నుండి బయటపడుట.

ఆగష్టు : కుటుంబ విషయములలో అన్యోన్యతలు తగ్గి, పేచీలు, గొడవలు, కోర్టుల నాశ్రయించుట వరకు దారితీయును. చేయు పనులు అంతంత మాత్రమే, ఋణభారము తొలగుటకు ఋణవిమోచన అంగారక స్తోత్రము పఠించుట వలన సమస్యలు కొంతవరకు దూరమగును.

సెప్టెంబర్ : గత మాసము కంటే ఆర్థిక స్థితి మెరుగైననూ ఆరోగ్య విషయము అంతంత మాత్రము గానీ యుండును. ఆస్తమా, ఊపిరితిత్తులు, కీళ్ళనొప్పులు, రక్త సంబంధ అనారోగ్యములకు వైద్య సలహాలు, వ్యాధి నిర్ధారణలు అవసరమగును.

అక్టోబర్ : గత మూడు మాసములుగా ఉన్న ఆర్థిక ప్రతికూల పరిస్థితుల నుండి గట్టెక్కి, చేయు వృత్తివ్యాపారములు సజావుగా నడచును. ఆత్మస్థైర్యము కలుగును. వాగ్వివాదముల నుండి బయటపడుటకు కృషి అవసరము.

నవంబర్ : వ్యవహార ప్రతిబంధకములు క్రమేపి తొలగును. ఆర్థిక పరిపుష్టి కలుగును. న్యాయ సంబంధ సలహాలు చేయవలసివచ్చును. చేయుపనులు కలసివచ్చును. ఇంటా బయటా అనుకూల పరిస్థితులు ఏర్పడును. ఆకస్మిక ధన లాభములు కలుగును.

డిసెంబర్ : ధైర్యముతో కార్యజయము సాధించి ముందుకు దూసుకుపోగలరు. సన్మిత్ర లాభము శత్రుజయము కలుగును. శారీరక ఆరోగ్యము కుదుటపడును. గృహ అలంకరణ వస్తువులకు అధిక ధనము ఖర్చు చేయవలసివచ్చును.

జనవరి : భోగ భాగ్యములనుభవించుట, శృంగార రసజీవనము. మధురఫలముల భక్షణ, గృహ నిర్మాణాది విషయములలో శ్రద్ధ వహించుట. ఆర్థికపరిపుష్టి, మేలైన జీవనము సుఖశాంతులు కలుగును. అనాథ శరణాలయములకు దానధర్మములు చేయుట.

ఫిబ్రవరి : గృహమున మంగళ తోరణములు, కళ్యాణాది శుభకార్యములు, శుభకార్య నిర్వహణ, ధనధాన్య సమృద్ధి, పెట్టుబడులు కలసి వచ్చుట. కొన్ని విషయములలో కోపోద్రేకమునకు లోనగుట, శారీరకశ్రమ అలసట ఎక్కువగుట.

మార్చి : గతము నుండి నిలిచిన అపరిష్కృత సమస్యలకు, స్తంభించిన పనులు, గృహ నిర్మాణాది విషయములలో అమ్మకములు వేగిరమయి ధనవృద్ధి పొందెదరు. ధనధాన్య వృద్ధి దాన ధర్మములు చేయు అవకాశములు గల్గును.



మకరరాశి ఫలితములు

(ఉత్తరాషాఢ : 2,3,4 పాదములు శ్రవణం : 1,2,3,4 పాదములు ధనిష్ఠ : 1,2 పాదములు)

ఆదాయం	-	**8**	**వ్యయం**	-	**14**
రాజపూజ్యం	-	**4**	**అవమానం**	-	**5**

ఈ రాశివారికి గురుడు సంవత్సరాది నుండి 2018 అక్టోబరు 11వ తేదీ రాత్రి వరకు తులారాశిలోను, తదుపరి 2018 అక్టోబరు 11వ తేదీ రాత్రి నుండి 2019 మార్చి 29వ తేదీ వరకు వృశ్చికరాశిలోను, 2019 మార్చి 29 నుండి సంవత్సరాంత్యము వరకు అతిచారముచే ధనూరాశిలోను సంచరించును. శని సంవత్సరాది నుండి సంవత్సరాంత్యము వరకు ధనూరాశిలో సంచరించును. రాహువు సంవత్సరాది నుండి 2019 మార్చి 7 వరకు కర్కాటకరాశిలోను, తదుపరి సంవత్సరాంత్యము వరకు మిథునరాశిలోను సంచరించును. కేతువు సంవత్సరాది నుండి 2019 మార్చి 7 వరకు మకరరాశి యందును, తదుపరి సంవత్సరాంత్యము వరకు ధనూరాశి యందును సంచరించును. ఈ రాశివారికి గురుని తులారాశి (రాజ్యస్థాన) సంచారం కార్యవిజయము, గౌరవమును కలిగించును. తదుపరి వృశ్చికరాశి సంచారము (లాభరాశి) ధనలాభమును, సమస్త శుభములను కలిగించును. గురుని ధనూరాశి (వ్యయ) సంచారం స్థానచలనం, ధనవ్యయం, అనారోగ్యములను కలిగించును. ఈ రాశివారికి ఏలినాటి శని, శని (వ్యయ) ధనూరాశి సంచారం స్థానచలనం, ధననష్టమును, అనారోగ్యమును, కలిగించును. రాహువు కర్కాటరాశి సంచారం, అష్టమరాశి సంచారం మనోవ్యాకులం, ధననష్టం. స్థానచలనం, కేతువు మకరరాశి (జన్మరాశి) సంచారం ధననష్టం, స్థానచలనమును కలిగించును. కేతువు ధనూరాశి (వ్యయ) సంచారం కష్టములను, ధననష్టమును, స్థానచలనమును కలుగజేయును. ఈ రాశివారికి ఈ సంవత్సరము ప్రారంభము నుండి గురుబలము మాత్రమే కలదు. శని, రాహు, కేతు బలములు లేవు. ఏలినాటి శని నడుచుచున్నను విద్యార్థులు ఘన విజయమును సాధించెదరు. ఉపాధ్యాయులు సన్మానములను పొందెదరు. వ్యాపారస్తులు అఖండ లాభములను నార్జించెదరు. వ్యవసాయదారులకు మొదటిపంట మిక్కిలి ఫలితముల నొసగును. రెండవపంట సామాన్యఫలం, ఫైనాన్స్, కోళ్ళపరిశ్రమ, మత్స్యపరిశ్రమ, యంత్ర పరిశ్రమల వారికి 2019 మార్చి 29 వరకు విపరీతమైన లాభములు, తదుపరి ధననష్టం. వైద్య, న్యాయ వృత్తులవారికి, కళాకారులకు, క్రీడాకారులకు అఖండ సన్మానములు లాభములు కలుగును. ఈ రాశి అన్నిరంగముల వారికి సంవత్సర ప్రారంభము నుండి 2019 మార్చి 29 వరకు ధనలాభం, కార్యవిజయము, తదుపరి ఆరోగ్యముపట్ల శ్రద్ధ వహించవలయును. గురుని వ్యయరాశి సంచార దోషమునకు శివాభిషేకములు సలుపుట, గురువారము రోజున శనగలు దానమిచ్చుట. శివదర్శనము, శివస్తోత్ర పారాయణలు, దత్తాత్రేయ స్తోత్ర పారాయణలు జరుపవలెను. ఏలినాటి శని (వ్యయరాశి) సంచార దోషము తొలగుటకు మందపల్లిలో శివాభిషేకము చేయించి, నువ్వులు దానమిచ్చుట శివదర్శనము చేయవలయును. రాహు, కేతు దోష నివారణకు, దుర్గా స్తోత్రపారాయణ, చండీ పారాయణ, సుబ్రహ్మణ్య అభిషేకములు జరుపవలయును. ఈ రాశివారికి అదృష్టసంఖ్య 8. 3,5,6,7,8 తేదీలు, సంఖ్యలు సోమ, మంగళ, శుక్రవారములు కలసిన యోగించును.

నెలవారీ ఫలితములు

మార్చి : అకాల భోజనం, నిద్రలేమి, ఇతరులతో అనవసరంగా వాగ్వాదము అప్పుడప్పుడు సంభవించవచ్చును. కలతకు కారణమవుతుంది. ఆర్థిక పరిస్థితులు మెరుగ్గానే ఉంటాయి. వృత్తి ఉద్యోగాలలో గుర్తింపు ఉంటుంది. శ్రమతో కార్యాన్ని సాధిస్తారు.

ఏప్రిల్ : యత్నకార్యసిద్ధి, ప్రథమార్థము గ్రహస్థితి సామాన్యము తదుపరి యోగించును. కళ్యాణాది శుభకార్యములకు హాజరగుట, బంధుమిత్ర కలహము, చేయుపనులు ఆలస్యమగుట, ఆదాయమునకు మించిన ఖర్చులు, నిద్రలేమి, కొంత అసౌకర్యము అసహనమునకు గురగుట మొదలగు ఫలితములు కల్గును.

మే : సంతాన విషయంలో చిక్కులు పరిష్కరించుకొనగలరు. గ్రహస్థితి శుభాశుభమిశ్రమము. మానసిక అశాంతి, ఎలర్జీ, చర్మ సంబంధ అనారోగ్యమునకు గురవుట. సుబ్రహ్మణ్య ఆరాధనచే సౌఖ్యము కలుగును, చేయు ఉద్యోగ వృత్తులనుకూలము.

జూన్ : చేయుపనులలో తొందరపాటు నిర్ణయముల వలన ధననష్టము. వ్యాపార విషయములు సామాన్యము. నిల్వ ఉంచిన ధాన్యము వలన లాభము. కుటుంబమున ఘర్షణలు అశాంతి, కలహములు, పిల్లల గురించి చింత, ఆలోచనలు కల్గును.

జులై : కుటుంబ పరిస్థితులు సామాన్యము కలహ కారణముగా యుండును. కళత్ర అనారోగ్యము, సదరు దోషమధికము. శరీరమున అగ్ని సంబంధ కురుపులు, వృత్తి వ్యాపారములనుకూలము. స్వల్పలాభములు అధికపెట్టుబడుల రూపములో ధనము ఖర్చు అగును.

ఆగష్టు : ఇంటా బయట కలహములతో మాసమంతయూ నడచును. మానసిక స్థిమితము లేకుండుట. సోదరవర్గముతోనూ ఘర్షణలు, నిరాశ, నిస్పృహలను వీడి ధైర్యముగా మానసిక ఆరోగ్యముతో బుద్ధి వికాసముతో ఉండుటకు సుబ్రహ్మణ్య ఆరాధన మంచిది.

సెప్టెంబర్ : రక్తపోటు, అస్వస్థత, శ్వాససంబంధ అనారోగ్యములు, చేయుపనులు అంతంత మాత్రమే, పాతబాకీలు వసూలగును. చేతికి ధనము సమయానికి అందును. వాహన విషయములలో శ్రద్ధ అవసరము. ఉద్యోగులకు ఉన్నతి, పని ఒత్తిడియూ కలుగును.

అక్టోబర్ : వృత్తి వ్యాపారములు క్రమక్రమముగా వృద్ధి నొందును. పాత బాకీలు వసూలగును. ధనము సమయానికి చేతికందును. కృషి ఫలించును. మాసం ద్వితీయార్థం అన్నింటా మెరుగవును. గృహ సౌఖ్యము, ఇంటా బయటా అశాంతి తగ్గును.

నవంబర్ : క్రమక్రమముగా గ్రహస్థితి అనుకూలించును, రాబడి పెరుగును. గృహమున మంగళ తోరణములు, సుఖ సంతోషములు వెల్లివిరియును. బంధుమిత్ర సమాగమము. స్త్రీమూలక ధనము, మృష్టాన్న భోజనము, ప్రియ సంభాషణలు జరుగును.

డిసెంబర్ : నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశములు, ఉద్యోగులకు బకాయిలు వచ్చుట, ఋణములు తీరుట, అవివాహితులకు వివాహాది శుభ ఘడియలు సమీపించుటకు మార్గము సుగమము అగుట, చేపలు రొయ్యలు మొదలగు నీటి సంబంధ వ్యవసాయదారులకు అధిక లాభములు. వరి వ్యవసాయదారులకు ఆశించిన ఫలితములు.

జనవరి : పెట్టుబడుల రూపములో, సంతానము విదేశీ ప్రయాణము కొరకు ధనవ్యయము, సంతానము విద్యావ్యాసంగాది విషయములలో రాణించుట, కుటుంబము పురోగమనములో యుండుట, మిత్రుల ద్వారా శుభవార్తలు, వారి అండదండలు ఉండును.

ఫిబ్రవరి : ధైర్యముతో, చాకచక్యముతో విధి నిర్వహణ చేయుదురు. రాజకీయముగా గుర్తింపు కలుగును. సత్ప్రవర్తన, సచ్ఛీలత అందరూ గుర్తించే అవకాశములు వచ్చును. అంతర్ముఖముగా సమాజసేవకు నిబద్ధులై యుందురు. కుటుంబ వాతావరణము అనుకూలము.

మార్చి : చిరాస్తుల మార్పు గోచరించుచున్నది. ఆస్తిపాస్థులు మార్పు, దూర ప్రాంతములలో భూమి కొనుగోలు చేయు అవకాశములు, దైవకార్యాచరణలు, నాయకత్వ లక్షణములు పెంచుకుని ముందుకు సాగుట, సభలు సమావేశములు నిర్వహించుట, ఇతరులను ప్రభావితం చేయుట మొదలగునవి జరుగును.

* * * *



కుంభరాశి ఫలితములు

(ధనిష్ఠ : 3, 4 పాదము శతభిషం : 1,2,3,4 పాదములు పూర్వాభాద్ర : 1,2,3 పాదములు)

ఆదాయం	-	**8**	**వ్యయం**	-	**14**
రాజపూజ్యం	-	**7**	**అవమానం**	-	**5**

ఈ రాశివారికి గురుడు 2018 అక్టోబరు 11 వరకు తులారాశి యందు లోహమూర్తి. తదుపరి 2019 మార్చి 29 వరకు వృశ్చికరాశి యందు తామ్రమూర్తి, తదుపరి అతిచారముచే ధనూరాశి యందును సంచరించును. శని సంవత్సరమంతా ధనూరాశి యందు సువర్ణమూర్తి. రాహుకేతువులు వరుసగా 2019 మార్చి 7 వరకు కర్కాటకరాశి, మకరరాశులలో రజితమూర్తులగనూ, తదుపరి సంవత్సరాంత్యము వరకు వరుసగా మిథున, ధనూరాశులలో సువర్ణమూర్తులు. ఈ రాశివారికి గురుని తులారాశి (భాగ్య) సంచారం ధనలాభమును, వృశ్చికరాశి (రాజ్యస్థాన) సంచారం కార్యవిజయమును, అఖండ గౌరవమును. అతిచారముచే ధనూరాశి సంచారం (లాభ) ధనలాభమును కలిగించును. శని ధనూరాశి (లాభ) సంచారం ధనలాభమును అభివృద్ధిని కలిగించును. రాహువు కర్కాటకరాశి

సంచారం (షష్ఠ) సుఖమును, శత్రునాశనమును, మిథునరాశి సంచారం (పంచమ) పుత్రమూలక కలహములు, ధనవ్యయమును కలిగించును. కేతువు మకరరాశి (వ్యయ) సంచారం మానసిక దుఃఖమును, స్థానచలనమును, ధననష్టమును, ఆరోగ్యభంగమును, ధనూరాశి (లాభ) సంచారం సుఖమును, ధనలాభమును కలిగించును. ఈ రాశివారికి గురుబలము, శనిబలము సంపూర్ణముగా కలవు. రాహుబలము 2019 మార్చి 7 వరకును, కేతుబలము 2019 మార్చి 7 నుండి సంవత్సరాంత్యము వరకును కలవు. విద్యార్థులు ఘనవిజయమును సాధించెదరు. ఉపాధ్యాయులు సన్మానములను పొందెదరు. వ్యవసాయదారులకు రెండు పంటలు లాభించును. వ్యాపారస్తులు ఇంతకు పూర్వములేని ధనలాభమును నార్జింతురు. వైద్య, న్యాయ వృత్తులవారు తమ వృత్తి యందు నైపుణ్యమును ప్రదర్శించి అఖండ గౌరవమును ఆర్జింతురు. పౌల్ట్రీ, మత్స్య, ఫైనాన్స్ రంగముల వారికి అపూర్వ ధనలాభము, క్రీడాకారులు పతకములనార్జించి అఖండ గౌరవమును పొందెదరు. చేతివృత్తుల వారికి లాభదాయకముగా నుండును. కళాకారులు సన్మానములను పొందెదరు. ఈ రాశికి సంబంధించి అన్ని రంగములవారు అఖండ ధనలాభమును, సన్మానములను పొందెదరు. రాహుకేతు దోష నివారణకు దుర్గా స్తోత్ర పారాయణలు, చండీ, సప్తశతి పారాయణలు ఆచరించుట, సుబ్రహ్మణ్య ఆరాధన, స్తోత్ర పారాయణలు ఆచరించుటవలన దోష నివృత్తియగును. ఈ రాశివారికి అదృష్ట సంఖ్య 8. 2, 3, 6, 9 తేదీలు, సంఖ్యలు, మంగళ, శుక్ర, సోమవారములు కలసిన మరింతమేలు కలుగును.

నెలవారీ ఫలితములు

మార్చి : ఆకస్మిక ధనలాభము, రాజకీయంగా బాగా ఎదుగుతారు. ఎదుటివారి ఎత్తులకు పై ఎత్తులు వేస్తారు. దూరప్రాంతాల్లో భూములు కొనుగోలుచేస్తారు. అధికారయోగం కలుగుతుంది. ఆశించకుండా పదవీయోగం, పంట పైరులు బాగుంటాయి. రాష్ట్రస్థాయిలో పేరు ప్రతిష్టలు కలుగుతాయి.

ఏప్రిల్ : ధాన్యం నిల్వ, హోల్‌సేల్ వ్యాపారులకు, పెట్టుబడులకు మంచి అనుకూల సమయము, ఆశించిన లాభములు ఈ మాసములో ఉంటాయి. నిరుద్యోగులకు ఉపశమనము కలిగించు వార్తలు వస్తాయి. విద్యార్థులు పరీక్షలలో రాణించెదరు. రాజకీయవాదులకు ఆశించిన ఫలితములుంటాయి. దీర్ఘకాలిక ప్రణాళికలు వేస్తారు.

మే : వృత్తి వ్యాపారములలో ఆశించిన ఫలితములుంటాయి. శరీర ఆరోగ్యము బాగుంటుంది. వైద్యులు నూతన పరిశోధనలలో రాణిస్తారు. కళాకారులకు స్వతంత్ర వృత్తులవారికి ప్రభుత్వ సహాయ సహకారములు లభిస్తాయి. మత్స్య సంబంధ దిగుబడులు, ధరలు అనుకూలముగా ఉంటాయి.

జూన్ : గ్రహస్థితి బాగుంది. వ్యాపారులు అధిక లాభములు పొందెదరు. ప్రత్తి, మిరప రైతులకు ఆశించిన ధరలు పలుకుతాయి. ప్రభుత్వ సహాయం ఉంటుంది. సభలు, సమావేశములు నిర్వహించి అందరి అభిమానమునకు పాత్రులవుతారు. విద్యార్థులు ముందంజవేస్తారు.

జులై : ప్రేమ వ్యవహారములలో జయము కలుగును. స్త్రీ మూలక ధనలాభములు, శరీరము మెరుగుగా యుండుట. ముఖవర్చస్సు, మంచి ఆరోగ్యము, అన్ని వృత్తుల వారికీ తగినంత రాబడి, నూతనముగా పెట్టుబడులు, షేర్లమార్కెట్ అనుకూలము.

ఆగష్టు : కళత్ర మూలక అనారోగ్యములు, నేత్ర అనారోగ్యములు, వైద్య సహాయ చికిత్సలకు ధనము వెచ్చించుట. వ్యాపారులకు ఆదాయ మార్గములు పెరుగుట. వస్త్ర, బంగారు ఆభరణములు వారికిన్ని గిరాకీ అగును. ఆకస్మిక ధన లాభములు.

సెప్టెంబర్ : జ్ఞాతులవలన సహాయము కలుగును. ఇతరదేశముల నుండి స్వదేశం వచ్చు బంధువుల వలన అధిక ధనసహాయం కలుగును. వస్తు ఆభరణములు వృద్ధి, పురుష సంతానమునకు వివాహాది శుభకార్య యోచనలు, సూచనలు మాత్రము జరుగును.

అక్టోబర్ : స్థిరచరాస్తుల అమ్మకం, కొనుగోలు మధ్యవర్తులకు విశేష లాభములు, రైతులకు కూడా ఆశించిన ఫలితములు, వృత్తి వ్యాపారములలో అభివృది, ముందంజ, స్వల్ప అనారోగ్యము, యజ్ఞయాగాది క్రతువులలో కుంకుమ పూజార్చనలలో పాల్గొని దైవబలం పెంపొందించుకుంటారు


నవంబర్ : వ్యాపారులకు అమ్మకములలో విశేష లాభములు, పుస్తక, సుగంధ ద్రవ్యాది విలాస వస్తువుల వ్యాపారులకు రెట్టింపు లాభం. విద్యార్థులకు ఉన్నతసంస్థలలో ఉద్యోగములు స్థిరమగుట, జ్ఞానసముపార్జనకు మంచి సమయం, పరీక్షలలో రాణించేందుకు కష్టపడతారు.

డిసెంబర్ : రాజకీయ నాయకులకు ఉన్నత పదవులు, స్వతంత్ర వృత్తుల వారికిన్నీ అధిక ధన లాభములు, కళాకారులకు, ఇతర ప్రభుత్వ ఉద్యోగులకు పురస్కారములు, క్రీడాకారులకు సన్మానములు, కోర్టు వ్యవహారములు ఒక కొలిక్కి వచ్చుట, ఆకస్మిక ధన లాభములు, దూర ప్రయాణములు కలిసివచ్చును.

జనవరి : ఉద్యోగములో ఉన్నతి, సంఘమందు గౌరవము, పదవీకాలము పెంచబడుట, ధనధాన్య వివర్ధనము, పుత్ర పౌత్ర వివర్ధనము, కుటుంబ వృద్ధి, మీ కీర్తి సభలలో తగినరీతిని కొనియాడబడుతుంది. ఆకస్మిక ధనలాభములు కలుగును. ఈ నెలలో గ్రహస్థితి అత్యంత అనుకూలము.

ఫిబ్రవరి : నూతన వ్యాపారములకు భాగస్వామ్య పెట్టుబడులు పెట్టుట, అభివృద్ధి, శయ్యాభోగము, క్రమశిక్షణతో ఇతరులకు మార్గ దర్శకులగుట, సమయపాలన సాగించుట, దైవకార్యక్రమములలో పాల్గొనుట. సాఫ్ట్‌వేర్ కంప్యూటర్ రంగంవారికి వృత్తి విషయంలో మార్పులు.

మార్చి : ధైర్యము వహించి కుటుంబమున శుభ కార్యనిర్వహణ చేయుదురు, అనుకూలించును. మాటతొందర వలన అనర్ధములు, పేచీలు, గృహ నిర్మాణరంగ విషయములలో ఆశించిన అభివృద్ధి లేకపోవుట, పనులు నత్తనడక నడచుట.



మీనరాశి ఫలితములు

(పూర్వాభాద్ర : 4వ పాదము ఉత్తరాభాద్ర : 1,2,3,4 పాదములు రేవతి : 1,2,3,4 పాదములు)

ఆదాయం	-	**5**	**వ్యయం**	-	**5**
రాజపూజ్యం	-	**3**	**అవమానం**	-	**1**

ఈ రాశివారికి గురుడు అక్టోబరు 11 వరకు తులారాశిలో తామ్రమూర్తి, తదుపరి 2019 మార్చి వరకు వృశ్చికరాశిలో రజితమూర్తి, తదుపరి అతిచారముచే సంవత్సరాంత్యము వరకు ధనూరాశిలోను సంచరించును. శని సంవత్సరమంతా ధనూరాశిలో తామ్రమూర్తి. రాహుకేతువులు వరుసగా 2019 మార్చి 7 వరకు కర్కాటక, మకరరాశులలోనూ తదుపరి మిథున, ధనూరాశులలో లోహమూర్తులు. ఈ రాశివారికి గురుని తులారాశి (అష్టమ) సంచారం ధననష్టము, స్థానచలనము, అనారోగ్యమును కలుగజేయును. తదుపరి వృశ్చికరాశి సంచారం (భాగ్యం) ధనలాభమును కలిగించును. తదుపరి అతిచారముచే ధనూరాశి (రాజ్యస్థాన) సంచారం కార్యవిజయమును, అఖండ గౌరవమును కలుగజేయును. శని ధనూరాశి (రాజ్యస్థాన) సంచారం, కార్యనాశనమును, అగౌరమును కలిగించును. రాహువు కర్కాటకరాశి (పంచమ) సంచారం ధనవ్యయమును, పుత్రక్లేశములను కలిగించును. తదుపరి మిథునరాశి (అర్ధాష్టమ) సంచారం అనారోగ్యమును కలిగించును. కేతువు మకరరాశి (లాభ) సంచారం సుఖమును, ధనలాభమును, కలిగించును. తదుపరి (రాజ్యస్థాన) ధనూరాశి సంచారం అపకీర్తిని, కార్యనాశనమును, కలహములను కలిగించును. ఈ రాశివారికి గురుబలము 2018 అక్టోబరు 11 నుండి సంవత్సరాంత్యము వరకు కలదు. శనిబలము లేదు. రాహుబలము లేదు. కేతుబలము సంవత్సరాది నుండి 2019 మార్చి 7 వరకు కలదు. ఈ రాశివారికి ప్రారంభములో ఒడిదుడుకులు, స్థానచలనములు, ధననష్టములు కలుగును. విద్యార్థులు పరీక్షలలో గురుబలముచే ఉత్తీర్ణులగుదురు. ఉపాధ్యాయులకు ప్రారంభములో స్థానచలనములు సంవత్సరాంత్యములో గౌరవము, అధికారుల మన్ననలు లభించును. వ్యవసాయదారులకు దాళ్వాపంట అనుకూలించును. వైద్యులకు, న్యాయవాదులకు, కళాకారులకు ఫైనాన్స్, మత్స్యపరిశ్రమ, పాడి పరిశ్రమ, పౌల్ట్రీ పరిశ్రమల వారికి, వ్యాపారస్తులకు, గాయకులకు, నటులకు, చలనచిత్ర పరిశ్రమవారికి ప్రారంభములో సామాన్యము సంవత్సరాంత్యము ధనలాభము, గౌరవము లభించును. గురుదోష నివారణకు శివాభిషేకములు చేయించుట. గురువారము శనగలు దానమిచ్చుట, శివస్తోత్ర, నమక, చమక పారాయణలు సలిపిన దోషనివృత్తి యగును. శని దోషమునకు మందపల్లిలో శివాభిషేకములు జరిపించి, తిలదానమొసంగుట. శివదర్శనములు చేసినచో దోషములు తొలగును. రాహుకేతు దోష నివారణకు సుబ్రహ్మణ్య ఆరాధన, చండీ సప్తశతీ, దుర్గాస్తోత్ర పారాయణలు ఆచరించవలెను. ఈ రాశివారికి అదృష్టసంఖ్య 3. 1, 2, 5, 9 తేదీలు, సంఖ్యలు ఆది, సోమ, గురువారములు కలసిన మేలు కలుగును.

నెలవారీ ఫలితములు

మార్చి : ఈ రాశివార్కి అన్ని విధములుగా వాతావరణము అనుకూలము. ప్రత్యర్థులను చిత్తుచేసే వ్యూహాలను అవలంభించి, మీరు చేసే వృత్తి విషయాలలో విజయం సాధిస్తారు. సమాజములో ఉన్నతవర్గము వారితో పరిచయములు, సభలలో వాగ్ధాటి అమోఘము.

ఏప్రిల్ : సంతానం విషయంలో శుభ వార్తాశ్రవణం, కుటుంబవృద్ధి, ఆదాయాన్ని పెంచుకుని సంతృప్తి జీవనం సాగించుట. ధన ధాన్యాభివృద్ధి, పురోగమనము, పంటపైరులు కలసివచ్చుట, కృషికి తగిన ఫలితము, వృత్తి వ్యాపారాలలో లాభము, ఆనందం.

మే : చేతి వృత్తి పనివారలకు అనుకూల సమయము, గ్రహస్థితి అనుకూలము, దూరప్రయాణ భారముచే అధిక ఒత్తిడి. మోకాళ్ళ నొప్పులు, అధిక ధనవ్యయము, రాబడికి లోటులేదు. సోదరవర్గమువారి సహాయ సహకారములు, గృహ నిర్మాణము శుభయోగములు.

జూన్ : వ్యవసాయదారులకు ముఖ్యంగా కూరగాయలు, పండ్ల వర్తక వ్యాపారులకు తగినంత ఆదాయము. ధనవృద్ధి కలుగును. సంతానము ప్రతిభాపాటవములు చూపి చదువులలో రాణించెదరు. గ్రహస్థితి అనుకూలము. నరముల నిస్సత్తువ, స్వల్ప ఆరోగ్యము మాత్రముండును.

జులై : వృత్తి విషయములు గత మాసంతో పోలిస్తే సామాన్యము. సమస్యల పరిష్కారానికి పట్టుదలతో సాధిస్తారు. సంతాన విషయంలో శుభవార్తలు వింటారు. వృత్తి ఉద్యోగాలలో ఉన్నతులు కలుగును. నెలాఖరుకి భూస్థిరాస్తుల సముపార్జన చేయుదురు. తగిన ప్రణాళిక, దిశానిర్దేశంతో ముందుకు సాగుతారు.

ఆగష్టు : నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశములు, గ్రహస్థితి అనుకూలము, సన్మిత్ర లాభము, శత్రుజయము, కుటుంబ సభ్యుల సహాయ సహకారములు అభివృద్ధికి తోడ్పడుతాయి. గృహమున ఆనందకరమగు వాతావరణము. అధికారవృద్ధి, సకలైశ్వర్యములు కలుగును.

సెప్టెంబర్ : శత్రుజయం, సన్మిత్రలాభము, భోజన సౌఖ్యము, దుఃఖనాశనము, సదా ఆనందముగా ఉండుట. గతములో తనకు శత్రువులైన వారు మనసు మార్చుకుని మిత్రత్వం చేయుట. శరీర ఆరోగ్యము, వ్యాధి లేకుండుట. వృత్తివ్యాపారములు అనుకూలతగా నుండుట మొదలగునవి.

అక్టోబర్ : కించిత్ అధైర్యము అయిననూ ఒక ప్రణాళికతో, వ్యూహముతో ముందుకు సాగుట. మీ అవసరాన్ని గుర్తించి మిమ్ములను గౌరవించుట, విద్యార్థులు శ్రమించి విద్యా విషయములో రాణించుట. ఆనందదాయకమగు శుభవార్తలు వినుట.

నవంబర్ : గురుబలము పరిపూర్ణము, ఎంతటి కార్యమునైననూ అలవోకగా సాధించి ఘనత వహించగలరు. సన్మానములు, వ్యవసాయ దారులకు పంటలు బాగా లాభాన్ని తెచ్చిపెడతాయి. కొత్తగా భూమిని కొనుగోలు చేస్తారు.

డిసెంబర్ : ఎప్పటి నుంచో చికాకు కలిగిస్తున్న కుటుంబ సమస్యలకు పరిష్కారము లభించును. దూరపు బంధువులు ఇంటికి వచ్చుట. గృహమున పండుగ వాతావరణము. పిల్లల ప్రవర్తనకు, లక్షణాలకు సిగ్గుపడవలసిరావడం, వారిని సక్రమమగు మార్గమందు నడిపించే ప్రయత్నం చేయుట.

జనవరి : శౌర్యము ప్రదర్శించి కార్యోన్ముఖత సాధింతురు, శరీరముపై మచ్చలు లేక కాలిన గాయములు, శరీర స్వస్థత చేకూరుట, ఉద్యోగులకు అదనపు బాధ్యతలు, అధికారము స్థాయి పెంపు. స్థాన చలనములు, స్థిరాస్తి వ్యాపారులకు అధిక ధన లాభములు.

ఫిబ్రవరి : వృత్తి వ్యాపారములలో అధిక ధనలాభము. గృహమున అలంకరణ శోభ, శుభకార్య నిర్వహణ, ఆర్థిక పరిపుష్టి, నిత్యకల్యాణము పచ్చతోరణము, సకల ఐశ్వర్యములు కలుగును సమస్త దోషములు పోయి, ఆనందకరమగు వాతావరణము ఏర్పడును.

మార్చి : ఈ మాసంలో ధనవ్యయము. శారీరక శ్రమచే కోపము. విసుగు అలసత్వములు కలుగును. వృధా ప్రయాసములు. అధిక ఖర్చులు, కార్యహాని త్రిప్పట మొదలగునవి సంభవించును. మాట దురుసుతనమునకు లోనయ్యే అవకాశములు గలవు. భూగృహ స్థిరాస్తులు కలసివచ్చే అవకాశముంది.

వివాహాది శుభముహూర్తములు

శ్లో॥ మీనచైత్రోధనుః పుష్యో మిధునాషాఢకోపిచ,
కన్యాభాద్రపదో మాసాః శూన్యమాసాః ప్రకీర్తితః

ఈ సంవత్సరము యథావిధిగా పరిశీలనకు యోగ్యమగు శుభ ముహూర్తములు వ్రాయడమైనది. ఈ సంవత్సరము మీన చైత్రము, ధనుర్మాసములు శుభకార్యములకు నిషిద్ధము. ప్రాంతీయ ఆచారములో దేశ వ్యవస్థలయందు ఆచరించుట, వ్రాయుట మాత్రము జరుగుచున్నది. చైత్ర, వైశాఖ మాసములు ఉపనయనమునకు శ్రేష్ఠమైననూ, ఉపనయన లగ్నములకు పాపగ్రహములు లగ్న కేంద్రములయందు ఉండుటచే ముహూర్తములు వ్రాయలేదు. అక్టోబరు 21 నుండి అక్టోబరు 31వ తేదీల మధ్య శుక్రమౌఢ్యము, తదుపరి **నవంబరు 12 నుండి డిసెంబరు 10 తేదీల మధ్య గురుమౌఢ్యముచే శుభ ముహూర్తములకు తావులేదు. లఘు మంగళములకు ఆక్షేపణ లేదు.** ఆషాఢ శుక్ల పూర్ణిమ శుక్రవారము జూలై 27వ తేదీ రాత్రి సంపూర్ణ చంద్రగ్రహణము సంభవించును. గ్రహచక్రములలో చూపబడిన గ్రహముల రాశి మార్పులను గ్రహప్రవేశ సమయములతో సరిచూసుకొని క్షీర నీర న్యాయముగా పరిశీలించుకుని విజ్ఞులు ఉపయోగించుకొనగలరని మనవి. – ఆస్థాన సిద్ధాంతి

శుభముహూర్తాని

చైత్రమాసము (18-3-2018 నుండి 16-4-2018 వరకు)

మార్చి 18. ఆది పాడ్యమి ఉ.భా. నవ వస్త్ర ధారణ, రాజదర్శన, నూతన దస్త్ర వాణిజ్యాదీనామ్ ఉ.గం.9–05

21. బుధ పంచమి భరణి డోలారోహణ క్రయవిక్రయములు సింహ ర. సా.5–17

23. శుక్ర సప్తమి రోహిణి డోలారోహణ, క్రయ విక్రయాలు, నూతన దస్త్ర, వాణిజ్యాదీనామ్ సింహ రాజ సా.5–10

23-3-2018 - రేవతి 2 బుధః వక్రారంభః
26-3-2018 - అశ్విని 1 మేషే శుక్రః ప.3-47
14-4-2018 - అశ్విని1 మేషే రవిః ఉ.10-05

ర చం బు శు			
	18-03-2018 ఆదివారం		రా
కే			
కు శ		గు	

24. శని అష్టమి ఆర్ద్ర విద్యారంభం, డోలారోహణ, క్రయ విక్రయములు సింహ మతాం ర. సా.5–06

25. ఆది నవమి ఆర్ద్ర విద్యారంభం, డోలారోహణ, క్రయవిక్రయములు మేషం మతాం ర. ఉ.8–38

29. గురు త్రయోదశి పుబ్బ విద్యారంభం, డోలారోహణ, క్రయవిక్రయములు మేష ర. ఉ.8–22

30. శుక్ర పూర్ణిమా ఉత్తర వివాహ, గృహప్రవేశం వృశ్చిక ర. శుక్ర రా.10–00 (6 శుక్రః), పూర్ణిమా ఉత్తర వివాహ, నూతన గృహారంభ గృహప్రవేశములు కుంభ ర. (8 చంద్రః) తె.5–03

ఏప్రిల్ 4. బుధ చతుర్థి అనూరాధ నూతన దస్త్ర వాణిజ్యాదీనామ్ సింహ ర. సా.4–22.

7. శని సప్తమి ఉత్తరాషాఢ నూతన గృహారంభ, గృహప్రవేశములు కుంభ ర. తె.4–11

8. ఆది సప్తమి ఉత్తరాషాఢ నూతన గృహారంభ, గృహప్రవేశములు కుంభ ర. తె.4–28

వైశాఖమాసము 17-4-2018 నుండి 15-5-2018 వరకు

ఏప్రిల్ 18. బుధ తదియ రోహిణి వివాహ గృహారంభ గృహప్రవేశములు కుంభ మతాం. ర తె.3–49

19. గురు పంచమి మృగశిర వివాహ, నూతన గృహారంభ, గృహప్రవేశములు కుంభ ర. తె.3–45

18-4-2018 - పూ.షా.1 శని వక్రారంభః
19-4-2018 - కృత్తిక 2, వృషభే స్వ శుక్రః రా.2-08
02-5-2018 - ఉ.షా. 2 మకరే కుజః సా.4-17
09-5-2018 - అశ్విని 1, మేషే బుధః సా.5-26

బు	ర చం శు		
	17-04-2018 మంగళవారం		రా
కే			
కు శ		గు	

20. శుక్ర పంచమి మృగశిర విద్యారంభం, నూతన దస్త్ర వాణిజ్యాదీనాం, కన్యా రాజ సా.4-54 గం॥, గర్భాదాన, గృహప్రవేశములు వృశ్చిక మతాం (7 చంద్రః, 7 శుక్రః) ర. రా.8-37
21. శని షష్ఠి ఆర్ద్ర విద్యారంభం సింహో (చోర) ప.3-16, షష్ఠి ఆర్ద్ర విద్యారంభం కన్య ర. సా.4-50
22. ఆది సప్తమి పునర్వసు విద్యారంభం సింహో రాజ ప.3-12, అష్టమి పునర్వసు గర్భాదాన, వృశ్చిక (చోర) రా.8-29, అష్టమి పుష్యమి గృహప్రవేశం కుంభ మతాం. ర తె.3-33
23. సోమ నవమి పుష్యమి విద్యారంభం కన్య ర. సా.4-42
24. మంగళ దశమి మఘ వివాహ, గృహప్రవేశములు కుంభ ర. (7 చంద్రః) తె.3-25
25. బుధ దశమి మఘ డోలారోహణ సింహో మతాం. ర. ప.3-02, ఏకాదశి పుబ్బ విద్యారంభం కన్య ర. సా.4-34
26. గురు ద్వాదశి ఉత్తర వివాహ, నూతన గృహారంభ, గృహప్రవేశం కుంభ ర. (8 చంద్రః) తె.3-17
27. శుక్ర త్రయోదశి హస్త గర్భాదాన, వివాహములు, వృశ్చిక రాజ (7 శుక్రః) రా.8-10, త్రయోదశి హస్త వివాహ, నూతన గృహారంభములు కుంభ మతాం ర. (8 చంద్రః) తె.3-13
28. శని చతుర్దశి చిత్ర నూతన దస్త్ర వాణిజ్యాదీనామ్ కన్య ర. సా.4-22, చతుర్దశి చిత్ర గర్భాదాన, వివాహ, గృహప్రవేశములు వృశ్చిక ర.(7 శుక్ర:) రా.8-06, చతుర్దశి చిత్ర వివాహ,నూతన గృహారంభ, గృహప్రవేశములు కుంభ రాజ రా.3-10
29. ఆది పూర్ణిమా స్వాతి నూతన గృహారంభ కుంభ ర. తె.3-06

మే 1. మంగళ అనూరాధ వివాహ, నూతన గృహారంభ, గృహప్రవేశములు కుంభ ర. రా.2-58
2. బుధ తదియ అనూరాధ నూతన దస్త్ర, వాణిజ్యాదీనామ్ సింహో మతాం ర. ప.2-32, తదియ అనూరాధా నూతన దస్త్ర వాణిజ్యాదీనామ్ కన్య ర. ప.4-07
3. గురు చవితి మూలా వివాహ వృశ్చిక ర. (7 శుక్ర:) రా.7-46
4. శుక్ర పంచమి మూల విద్యారంభం కన్యా ర. ప.4-03
5. శని షష్ఠి ఉత్తరాషాఢ వివాహ, నూతన గృహారంభ, గృహప్రవేశం కుంభ ర. రా.2-42
6. ఆది సప్తమి ఉ.షా. నూతన దస్త్ర వాణిజ్యాదీనామ్ సింహో ర. ప.2-17, సప్తమి ఉ.షా. గర్భాదాన, వివాహ గృహప్రవేశములు వృశ్చిక ర. (7 శుక్రః) రా.7-35
7. సోమ అష్టమి శ్రవణం గర్భాదానం వృశ్చికం (7 శుక్రః) రాజ రా.7-31
9. బుధ నవమి ధనిష్ఠ అన్నప్రాశన, నూతన గృహారంభ, గృహప్రవేశములు వృషభం (అగ్ని) ఉ.7-11, నవమి శతభిషం గర్భాదాన, వివాహ, గృహప్రవేశములు వృశ్చికం (7 శుక్రః) ర. రా.7-23, దశమి శతభిషం వివాహ, నూతన గృహారంభ, గృహప్రవేశములు కుంభం (1 చంద్రః) ర. రా.2-27, దశమి శతభిషం వివాహ, నూతన గృహారంభ, గృహప్రవేశములు మీనం మతాం ర. రా.3-10

16-5-2018 నుండి 13-6-2018 వరకు అధిక జ్యేష్ఠమాసముగాన ఉపయుక్తమగు ముహూర్తములు లేవు

నిజ జ్యేష్ఠ మాసము 14-6-2018 నుండి 13-7-2018 వరకు

జూన్ 16. శని తదియ పునర్వసు అన్నప్రాశన, అక్షర స్వీకార విద్యారంభం, నూతన వాణిజ్యాదీనామ్ సింహం మతాం ర. ప.11-36, తదియ పుష్యమి అన్నప్రాశన, అక్షర స్వీకార విద్యారంభం, నూతన వాణిజ్యాదీనామ్ తుల ర. ప.1-10, తదియ పుష్యమి విద్యారంభం, నూతన వాణిజ్యాదీనామ్ వృశ్చికం మతాం ర. సా.4-54

15-06-2018-మృగశిర 3
మిథునే రవిః సా.6.33
25-06-2018 - పునర్వసు 4
కర్కాటకే బుధః సా.6.08
04-07-2018- మఘ 1
సింహేః శ. శుక్ర: రా.2.25

		ర	బు చం
	14-06-2018 గురువారం		శు రా
కే కు			
శ		గు	

20. బుధ అష్టమి ఉత్తర గర్భాదాన, వివాహ, గృహప్రవేశములు కుంభం మతాం ర. రా.11-42, అష్టమి ఉత్తర వివాహ, నూతన గృహారంభ, గృహప్రవేశములు వృషభం ర. తె.4-26

21. గురు నవమి హస్త నూతన వాణిజ్యాదీనామ్ కన్య మతాం. ర. (1 చంద్రః) ప.12-52, నవమి హస్త విద్యారంభం, నూతన వాణిజ్యాదీనామ్ వృశ్చికం మతాం ర. సా.4-34, నవమి హస్త వివాహ, నూతన గృహారంభం మేషం (6 చంద్రః) మతాం ర. తె.2-53, నవమి హస్త వివాహ, నూతన గృహారంభ, గృహప్రవేశములు వృషభం ర. (6 చంద్రః 8 శనిః) తె.4-22

22. శుక్ర దశమి చిత్ర గర్భాదాన, వివాహ, గృహప్రవేశం కుంభం ర. (6 శుక్రః) రా.11-34, దశమి చిత్ర వివాహ, నూతన గృహారంభం మేషం ర. రా.2-49, దశమి చిత్ర వివాహ, నూతన గృహారంభ, గృహ ప్రవేశములు వృషభం (చోర) తె.4-18

23. శని ఏకాదశి స్వాతి డోలారోహణము తుల రాజ ప.3-30, ఏకాదశి స్వాతి విద్యారంభం, డోలారోహణము వృశ్చికం ర. సా.4-26, ఏకాదశి స్వాతి వివాహము కుంభం మతాం ర. రా.11-30, ఏకాదశి స్వాతి వివాహము మీనం ర. రా.12-14, ఏకాదశి స్వాతి వివాహ నూతన గృహారంభ మేషం (7 చంద్రః) ర. రా.2-45, ఏకాదశి స్వాతి వివాహము, నూతన గృహారంభములు వృషభం మతాం ర. (6 చంద్రః 8 శనిః) తె.4-14.

27. బుధ పూర్ణిమ మూల అన్నప్రాశన, వివాహ, డోలారోహణము, నూతన వాణిజ్యాదీనామ్ సింహం ర. ప.10-53, పూర్ణిమ మూల డోలారోహణము తుల ర. ప.3-15, పూర్ణిమ మూల వివాహము కుంభం (6 శుక్రః) మతాం ర. రా.11-14, పూర్ణిమ మూల వివాహము మీనం ర. రా.11-58, పూర్ణిమ మూల వివాహము మేషం ర. రా.2-29, పూర్ణిమ మూల వివాహము వృషభం మతాం (8 చంద్రః) ర. తె.3-58

29. శుక్ర విదియ ఉ.షా. వివాహ, నూతన గృహారంభం మేషం ర. రా.2-21, విదియ ఉ.షా. వివాహ, నూతన గృహారంభ, గృహప్రవేశములు వృషభం మతాం ర. తె.3-51

30. శని తదియ శ్రవణం వివాహ, నూతన గృహారంభం (సగ్రహ చంద్రః) మేషం ర. రా.2-17

జూలై 1. ఆది తదియ శ్రవణం అన్నప్రాశన, ఉపనయనం, నూతన గృహారంభం, వివాహ, అక్షర స్వీకార, విద్యారంభములు సింహం (6 చంద్రః) మతాం ర. ఉ.10-37, తదియ శ్రవణం విద్యారంభం, డోలారోహణం తుల ర ప.2-59, చవితి ధనిష్ఠ గర్భాదాన, వివాహ, గృహప్రవేశం కుంభం (1 చంద్రః) ర. రా.10-59, చవితి ధనిష్ఠ వివాహ, నూతన గృహారంభ, గృహప్రవేశములు వృషభం ర. తె.3-43

2. సోమ పంచమి శతభిషం గర్భాదాన, నూతన గృహారంభ, గృహప్రవేశములు కుంభం (చోర) రా.10-55

4. బుధ షష్ఠి పూ.భా. విద్యారంభం సింహం రాజ ప.10-26, షష్ఠి పూ.భా. విద్యారంభం తుల మతాం ర. ప.2-47, సప్తమి ఉ.భా. వివాహ, నూతన గృహారంభములు మేషం (12 చంద్రః) మతాం ర. రా.2-02, సప్తమి ఉ.భా. వివాహ, నూతన గృహారంభ, గృహప్రవేశములు వృషభం ర. తె.3-31

5. గురు అష్టమి ఉ.భా. గర్భాదాన, వివాహ, గృహప్రవేశములు కుంభం (7 శుక్రః) ర. రా.10-43, అష్టమి ఉ.భా. వివాహ, నూతన గృహారంభ మేషం రా.1-58, అష్టమి రేవతి వివాహ, నూతన గృహారంభ, గృహప్రవేశములు వృషభం మతాం ర. తె.3-27

6. శుక్ర నవమి రేవతి వివాహ, నూతన గృహారంభములు మేషం (12 చంద్రః) ర. రా.1-54

7. శని నవమి అశ్విని అన్నప్రాశన, అక్షర స్వీకార విద్యారంభం, నూతన గృహారంభ, నూతన వాణిజ్యాదీనామ్ కన్య ర. (8 చంద్రః) ఉ.11-48

ఆషాఢ మాసము 14-7-2018 నుండి 11-8-2018 వరకు

జూలై 14. శని విదియ పుష్యమి అన్నప్రాశన, విద్యారంభం, నూతన వాణిజ్యాదీనామ్ కన్య మతాం ర. ఉ.11-21

16. సోమ చవితి మఘ డోలారోహణము సింహం ర. ఉ.9-39, చవితి మఘ డోలారోహణము కన్య మతాం ర. ఉ.11-13

18. బుధ షష్ఠి ఉత్తర అన్నప్రాశన, నూతన వాణిజ్యాదీనామ్ సింహం ర. ఉ.9-27

19. గురు సప్తమి హస్త అన్నప్రాశన, విద్యారంభం, నూతన వాణిజ్యాదీనామ్ సింహం ర. ఉ.9-27

21. శని నవమి స్వాతి అన్నప్రాశన, విద్యారంభం, కన్య మతాం ర. ఉ.10-53

17-07-2018 - పునర్వసు 4
కర్కాటకే రవి ఉ.10-13
26-07-2018 - ఆశ్రేష 4
బుధ వక్రారంభ:
01-08-2018 -ఉత్తర 2
నీ. శుక్ర: కన్యాయాం ప.12-27

			ర
	14-7-2018		బు రా చం
కే కు	శనివారం		శు
శ		గు	

23. సోమ ఏకాదశి అనూరాధ అన్నప్రాశన, నూతన వాణిజ్యాదీనామ్ సింహం ర. ఉ.9-11

27. సంపూర్ణ చంద్ర గ్రహణము

ఆగష్టు 1. బుధ పంచమి ఉ.భా. అన్నప్రాశన నూతన వాణిజ్యాదీనామ్ కన్య ర. ఉ.10-10, పంచమి ఉ.భా. నూతన వాణిజ్యాదీనామ్ వృశ్చిక ర. ప.1-54

6. సోమ దశమి రోహిణి అన్నప్రాశన నూతన వాణిజ్యాదీనామ్ కన్య రాజ ఉ.9-50

శ్రావణ మాసము 12-8-2018 నుండి 9-9-2018 వరకు

ఆగష్టు 13. సోమ తదియ పుబ్బ విద్యారంభం, డోలా రోహణములు తుల ర. ప.12-10

15. బుధ పంచమి హస్త గర్భాదాన, వివాహ, గృహప్రవేశములు కుంభం (చోర) (8 చంద్రః) రా.8-02, పంచమి హస్త గర్భాదాన, వివాహ, గృహప్రవేశములు మీనం ర. (7 చంద్రః. 7 శుక్రః) రా.8-46

17-8-2018	**మఘ 1 సింహే రవి: రా.9-34**
19-8-2018	**ఆశ్రేష 1 బుధ వక్ర త్యాగ:**
01-9-2018	**చిత్ర 3 తులాయాం శుక్ర: రా.11-29**
02-9-2018	**మఘ 1 సింహే బుధ: రా.8-59**
06-9-2018	**మూల 3 శని వక్ర త్యాగ:1**

	12-8-2018		ర బు రా
కు కే	ఆదివారం		చం
శ		గు	శు

16. గురు సప్తమి చిత్ర అన్నప్రాశన విద్యారంభం వృశ్చిక ర. ప.12-54, సప్తమి చిత్ర వివాహ, గర్భాదాన, గృహప్రవేశం మీనం మతాం ర. (8 చంద్రః 7 శుక్రః) రా.8-42, సప్తమి స్వాతి వివాహ, గర్భాదాన వృషభ ర. రా.12-42

18. శని అష్టమి అనూరాధ వివాహ, గర్భాదానాది మేషం (చోర) (6 శుక్రః, 8 చంద్రః) రా.11-05, అష్టమి అనూరాధా వివాహ, గర్భాదాన, గృహప్రవేశములు వృషభం (7 చంద్రః) మతాం ర. రా.12-34

19. ఆది నవమి అనూరాధ అన్నప్రాశన, వివాహ గృహప్రవేశము నూతన వాణిజ్యాదీనామ్ కన్య మతాం ర. ఉ.8-59, నవమి అనూరాధ అన్నప్రాశన, వివాహ, గృహప్రవేశం, నూతన వాణిజ్యాదీనామ్ తుల ర. ప.11-46, నవమి అనూరాధ వివాహ, గర్భాదాన, గృహప్రవేశం మీనం ర. (7 శుక్రః) రా.8-30, నవమి అనూరాధ వివాహ, గర్భాదాన, మేషం మతాం ర. (6 శుక్రః) రా.10-42

25. శని చతుర్దశి ధనిష్ఠ వివాహ, అన్నప్రాశన, గృహప్రవేశములు, తుల (చోర) ఉ.11-23, చతుర్దశి ధనిష్ఠ అన్నప్రాశన, డోలారోహణములు వృశ్చిక ర. ప.12-19, పూర్ణిమ ధనిష్ఠ వివాహ, గర్భాదాన, గృహప్రవేశములు మీనం ర. (7 శుక్రః) రా.8-06

26. ఆది పూర్ణిమ ధనిష్ఠ వివాహ, అన్నప్రాశన, గృహప్రవేశములు కన్య ర. (6 చంద్రః) ఉ.8-31, పూర్ణిమ ధనిష్ఠ వివాహ, అన్నప్రాశన, గృహప్రవేశములు తుల మతాం ర. ఉ.11-19

29. బుధ తదియ ఉ.భా. అన్నప్రాశన వివాహ, గృహప్రవేశం, నూతన వాణిజ్యాదీనామ్ తుల మతాం ర. (6 చంద్రః) ఉ.11-07, చవితి రేవతి వివాహ, గర్భాదానము మేషం ర. (6 శుక్రః) రా.10-22, చవితి రేవతి వివాహ, గృహప్రవేశములు వృషభం మతాం ర. (8 శని:) రా.11-51

30. గురు పంచమి అశ్విని వివాహ, గర్భాదానం మీనం ర. (7 శుక్ర:) రా.7-46, పంచమి అశ్విని వివాహ, గర్భాదానం వృషభం (రాజ) రా.11-47

సెప్టెంబర్ 2. ఆది అష్టమి రోహిణి వివాహ, గర్భాదాన, గృహప్రవేశములు మీనం ర. రా.7-35, అష్టమి రోహిణి వివాహ, గర్భాదాన మేషం ర. (7 శుక్ర:) రా.10-06, అష్టమి రోహిణి వివాహ, గర్భాదాన, గృహప్రవేశములు వృషభం మతాం ర. (1 చంద్ర:, 6 శుక్రః) రా.11-35

3. సోమ నవమి మృగశిర గర్భాదాన, గృహప్రవేశం, మేషం మతాం (7 శుక్రః) ర. రా.10-02

6. గురు ఏకాదశి పునర్వసు అన్నప్రాశన, విద్యారంభం కన్య మతాం ర. ఉ.7-48

భాద్రపద మాసము 10-9-2018 నుండి 9-10-2018 వరకు

సెప్టెంబర్ 12. సోమ సప్తమి చిత్ర అన్నప్రాశన, డోలారోహణ, క్రయవిక్రయాదీనామ్ వృశ్చిక మతాం ర. ఉ.9-53

21. శుక్ర ద్వాదశి శ్రవణం అన్నప్రాశన, డోలారోహణ, క్రయవిక్రయాదీనామ్ తుల ఉ.9-37

23. ఆది చతుర్దశి శతభిష అన్నప్రాశన, డోలారోహణ, క్రయవిక్రయాదీనామ్ వృశ్చిక మతాం ర. ఉ.10-25

17-09-2018 ఉత్తర 2 కన్యాయాం రవి: రా.9-44
18-09-2018 ఉత్తర 2 కన్యాయాం బుధ: తె.4-15
06-10-2018 స్వాతి 4 శుక్ర వక్రారంభ:
06-10-2018 చిత్ర 3 తులాయాం బుధ: ప.12-43

	10-9-2018 సోమవారం		రా
కు కే			ర చం బు
శ		గు శు	

ఆశ్వయుజ మాసము 10-10-2018 నుండి 7-11-2018 వరకు

అక్టోబర్ 10. బుధ విదియ చిత్ర అన్నప్రాశన, వైశ్యోపనయన, విద్యారంభం, గృహప్రవేశం, నూతన వాణిజ్యాదీనామ్ వృశ్చికం మతాం ర. ఉ.9-18, విదియ స్వాతి విద్యారంభం కుంభం ర. సా.4-21, విదియ స్వాతి వివాహ, గర్భాదాన వృషభం ర. (6 శుక్రః, 6 చంద్రః) రా.9-05, విదియ స్వాతి వివాహము సింహం ర. తె.4-00

11-10-2018 విశాఖ 4 వృశ్చికే గురు: రా.7.18
18-10-2018 చిత్ర 3 తులాయాం రవి: ఉ.8.07
26-10-2018 విశాఖ 4 వృశ్చికే బుధ: రా.8.45
06-11-2018 ధనిష్ఠ 3 కుంభే కుజ: ఉ.8.22

	10-10-2018 బుధవారం		రా
కు కే			
శ		గు చం బు శు	ర

11. గురు తదియ స్వాతి వివాహ, అన్నప్రాశన, వైశ్యోపనయన, విద్యారంభం తుల ర. (1 సగ్రహ చంద్ర:) ఉ.8-18

14. ఆది షష్ఠి మూల వివాహము వృషభం మతాం ర. (8 చంద్ర:) రా.8-50

17. బుధ నవమి ఉ.షా. నూతన వాణిజ్యాదీనామ్ కుంభం ర. సా.3-54

18. గురు దశమి ధనిష్ఠ వివాహ, గృహప్రవేశములు సింహం ర. తె.3-29

19. శుక్ర ఏకాదశి ధనిష్ఠ వివాహ, గృహప్రవేశం వృషభం మతాం. ర. (6 శుక్రః) రా.8-31, ఏకాదశి శతభిషం వివాహ, గృహప్రవేశం కన్య ర. (6 చంద్ర:) తె.5-00

20. శని ఏకాదశి శతభిషం వివాహ, అన్నప్రాశన, గృహప్రవేశములు వృశ్చికం ర. ఉ.8-39, ఏకాదశి శతభిషం డోలారోహణ క్రయవిక్రయములు కుంభం మతాం. ర. (1 చంద్ర:) ప.3-43, ఏకాదశి శతభిషం డోలారోహణ క్రయవిక్రయములు మీనం ర. సా.4-26, ద్వాదశి శతభిషం వివాహ, గర్భాదాన, గృహప్రవేశములు వృషభం ర. (6 శుక్రః) రా.8-27, ద్వాదశి శతభిషం వివాహ, గృహప్రవేశములు కన్య (6 చంద్రః) ర. తె.4-56

24. బుధ పూర్ణిమ అశ్విని డోలారోహణ క్రయ విక్రయములు నూతన వాణిజ్యాదీనామ్ కుంభం మతాం ర. ప.3-27, పూర్ణిమ అశ్విని డోలారోహణ క్రయవిక్రయములు నూతన వాణిజ్యాదీనామ్ మీనం ర. (1 చంద్ర:) ప.4-11

27. శని తదియ రోహిణి డోలారోహణ క్రయవిక్రయములు నూతన వాణిజ్యాదీనామ్ కుంభం ర. ప.3-15, తదియ రోహిణి డోలారోహణ క్రయవిక్రయములు నూతన వాణిజ్యాదీనామ్ మీనం మతాం ర. ప.3-59

నవంబరు 1. గురు నవమి మఘ వివాహము కన్య ర. రా.4-08

కార్తిక మాసము 8-11-2018 నుండి 7-12-2018 వరకు

నవంబరు 8. గురు విదియ అనూరాధ వివాహ, నూతన గృహారంభ, గృహప్రవేశం కన్య ర. తె.3-40
9. శుక్ర విదియ అనూరాధ డోలారోహణ, క్రయవిక్రయములు, నూతన వాణిజ్యాదీనామ్ వృషభం ర. రా.7-07
10. శని చవితి మూల వివాహం కన్య ర. (సగ్రహ చంద్రః) తె.3-32

మార్గశిర మాసము 8-12-2018 నుండి 5-1-2019 వరకు

డిశెంబరు 15. శని అష్టమి పూ.భా. డోలారోహణ క్రయవిక్రయములు మీనం ర.ప.12-44 అష్టమి పూ.భా. డోలారోహణ క్రయ విక్రయములు మేషం ర. ప.3-16, అష్టమి ఉ.భా. వివాహ, నూతన గృహారంభ, గృహప్రవేశములు కన్య ర. (6 సగ్రహ చంద్రః) రా.1-14, నవమి ఉ.భా. వివాహ, నూతన గృహారంభ, గృహప్రవేశములు తుల ర. రా.4-01

10-12-2018 ప్రాగ్దుత గురు: ఉ.9.40 గురుమౌఢ్య త్యాగము
16-12-2018 మూల 1 ధనుషీ రవి: సా.5.19
23-12-2018 పూ.భా.4 మీనే కుజ: ప.12.57
1-1-2019 మూల 1 ధనుషీ బుధ: ఉ.9.49
1-1-2019 విశాఖ 4 వృశ్చికే శుక్ర: రా.8.41

కు	8-12-2018 శనివారం		రా
కే			
శ చం	గుర బు	శు	

17. సోమ దశమి రేవతి డోలారోహణ, క్రయవిక్రయములు వృషభం ర. (8 శని:) సా.4-37
20. గురు చతుర్దశి రోహిణి వివాహ, నూతన గృహారంభ, గృహప్రవేశములు తుల రాజ (8 చంద్ర:) రా.3-33, చతుర్దశి రోహిణి వివాహ, నూతన గృహారంభ, గృహప్రవేశములు, వృశ్చికం ర. (7 చంద్ర:) తె.4-37
21. శుక్ర చతుర్దశి రోహిణి డోలారోహణ, క్రయవిక్రయములు నూతన వాణిజ్యాదీనామ్ మేషం ర. (7 శుక్ర:) ప.2-52, చతుర్దశి రోహిణి వివాహ, గృహప్రవేశములు కన్య రాజ రా.12-50, పూర్ణిమ మృగశిర వివాహ, నూతన గృహారంభ, గృహప్రవేశములు తులా ర. (8 చంద్ర:) తె.3-37
22. శని పూర్ణిమ మృగశిర అన్నప్రాశన నూతన వాణిజ్యాదీనామ్ మీనం ర. ప.12-17, పూర్ణిమ మృగశిర డోలారోహణ, క్రయవిక్రయములు వృషభం మతాం ర. (1 చంద్ర:) సా.4-17, పాడ్యమి మృగశిర వివాహ, గృహప్రవేశములు కన్య మతాం ర. రా.12-46
23. ఆది విదియ పునర్వసు నూతన గృహారంభం తుల ర. తె.3-29, విదియ పునర్వసు నూతన గృహారంభం వృశ్చికం మతాం ర. (8 చంద్ర:) తె.4-25
24. సోమ విదియ పునర్వసు విద్యారంభం వృషభం మతాం ర. ప.4-09
26. బుధ పంచమి మఘ వివాహము తుల ర. (సగ్రహ చంద్ర:) తె.3-17, పంచమి మఘ వివాహము వృశ్చికం మతాం ర. తె.4-14
28. సప్తమి ఉత్తర వివాహ, నూతన గృహారంభములు తుల (చోర) తె.3-10, సప్తమి ఉత్తర వివాహ, నూతన గృహారంభ, గృహప్రవేశములు వృశ్చికం ర. రా.4-06
29. శని అష్టమి ఉత్తర అన్నప్రాశన వివాహ నూతన గృహారంభ, గృహప్రవేశం నూతన వాణిజ్యాదీనామ్ కుంభం మతాం ర. ఉ.11-05, అష్టమి హస్త వివాహ, నూతన గృహారంభం, గృహప్రవేశములు తుల మతాం ర. తె.3-06, అష్టమి హస్త వివాహ, నూతన గృహారంభ, గృహప్రవేశములు వృశ్చికం ర. తె.4-02
30. ఆది నవమి హస్త అన్నప్రాశన వివాహ విద్యారంభం నూతన గృహారంభ నూతన వాణిజ్యాదీనామ్ కుంభం ర. (8 చంద్రః) ప.11-01, నవమి చిత్ర విద్యారంభం, నూతన వాణిజ్యాదీనామ్ మేషం ర. ప.2-16, నవమి చిత్ర నూతన గృహారంభ గృహప్రవేశములు తుల ర. (లగ్న చంద్రః) తె.3-02, నవమి చిత్ర నూతన గృహారంభ, గృహప్రవేశములు వృశ్చికం మతాం ర. తె.3-58

పుష్యమాసము 6-1-2019 నుండి 4-2-2019 వరకు

జనవరి 2019 9. బుధ తదియ ధనిష్ఠ అన్నప్రాశన, డోలారోహణ, క్రయవిక్రయాదీనామ్ కుంభం ర. ఉ.10-30
13. ఆది సప్తమి రేవతి అన్నప్రాశన, డోలారోహణ, క్రయవిక్రయాదీనామ్ మకరం ర. ఉ.7-44, సప్తమి రేవతి అన్నప్రాశన డోలారోహణ కుంభం ర. ఉ.10-06

20. ఆది చతుర్దశి పునర్వసు అన్నప్రాశన డోలారోహణ క్రయవిక్రయాదీనామ్ కుంభం (చోర) ఉ.9-38
27. ఆది సప్తమి చిత్ర అన్నప్రాశన డోలారోహణ క్రయవిక్రయాదీనామ్ కుంభం (చోర) ఉ.9-10

14-1-2019 ఉ.షా. 2 మకరే శ. రవి: రా.1-11
20-1-2019 మకరే బుధ: రా.9.05
29-1-2019 మూల 1 ధనుషీ శుక్ర: రా.11-28

కు			
	6-1-2019	ఆదివారం	రా
కే			
ర చం బు శ	గు శు		

మాఘ మాసము 5-2-2019 నుండి 6-3-2019 వరకు

ఫిబ్రవరి 6. బుధ విదియ శతభిషం అన్నప్రాశన, ఉపనయన అక్షర స్వీకార విద్యారంభ వివాహ నూతన గృహారంభ, గృహప్రవేశములు మీనం (చోర) ఉ.9-14, విదియ శతభిషం వివాహ, గర్భాదాన, గృహప్రవేశములు వృశ్చికం మతాం ర. రా.1-27

5-2-2019 అశ్విని 1 మేషే స్వ కుజ: రా.11.48
7-2-2019 ధనిష్ఠ 3 కుంభే బుధ: ఉ.10.10
13-2-2019 ధనిష్ఠ 3 కుంభే రవి: ప.12.04
24-2-2019 ఉ.షా. మకరే శుక్ర: రా.10.45
25-2-2019 పూ.భా. 4 మీనే నీ. బుధ: ఉ.9.01
06-3-2019 ఉ.భా. 1 బుధ వక్రారంభ:

కు			
	5-2-2019	మంగళవారం	రా
ర బు చం కే			
శు శ	గు		

7. గురు తదియ శతభిషం అన్నప్రాశన ఉపనయన అక్షర స్వీకార విద్యారంభ వివాహ, నూతన గృహారంభ, గృహప్రవేశములు కుంభం ర. (1 చంద్రః) ఉ.8-26,
తదియ శతభిషం వివాహ, అన్నప్రాశన నూతన గృహారంభ గృహప్రవేశములు మీనం మతాం ర. (12చంద్రః) ఉ.9-10
8. శుక్ర చవితి ఉ.భా. వివాహ, గర్భాదాన, గృహప్రవేశములు సింహం ర. (8 చంద్రః) రా.8-01
9. శని పంచమి ఉ.భా. అన్నప్రాశన, డోలారోహణ క్రయవిక్రయములు, నూతన వాణిజ్యాదీనామ్ వృషభం రాజ ప.1-02,
పంచమి రేవతి వివాహ, గృహప్రవేశములు సింహం మతాం ర. (8 చంద్రః) రా.7-57,
పంచమి రేవతి వివాహ, గృహప్రవేశములు వృశ్చికం ర. రా.1-15
10. ఆది పంచమి రేవతి అన్నప్రాశన, ఉపనయన అక్షర స్వీకార వివాహ, నూతన గృహారంభ, గృహప్రవేశం నూతన వాణిజ్యాదీనామ్ మీనం ర. (1 చంద్రః) ఉ.8-58,
షష్ఠి అశ్విని వివాహ, గర్భాదాన సింహం రాజ రా.7-53

ఫిబ్రవరి 13. నవమి రోహిణి వివాహ, గర్భాదాన, గృహప్రవేశములు వృశ్చికం మతాం ర. (7 చంద్రః) రా.12-58
16. శని ద్వాదశి ఆర్ద్ర విద్యారంభం వృషభం ర. ప.12-34,
త్రయోదశి పునర్వసు ఉపనయనం మీనం (చోర) ఉ.8-34
17. ఆది చతుర్దశి పుష్యమి గృహప్రవేశం వృశ్చికం ర. రా.12-43
21. గురు విదియ ఉత్తర అన్నప్రాశన వివాహ నూతన గృహారంభం గృహప్రవేశం నూతన వాణిజ్యాదీనామ్ మీనం (7 చంద్రః) రాజ ఉ.8-14
23. శని పంచమి చిత్ర వివాహ గృహప్రవేశములు వృశ్చికం మతాం ర. రా.12-19
24. ఆది పంచమి స్వాతి అన్నప్రాశన ఉపనయన అక్షర స్వీకార విద్యారంభం వివాహ నూతన గృహారంభములు మీనం మతాం ర. (8 చంద్ర:) ఉ.8-02
28. గురు నవమి మూల అన్నప్రాశన ఉపనయన అక్షరస్వీకార విద్యారంభ వివాహములు మీనం ర. ఉ.7-46,
దశమి మూల వివాహము వృశ్చికం ర. రా.11-59

ఫాల్గుణ మాసము 7-3-2019 నుండి 6-4-2019 వరకు

07-3-2019	పునర్వసు 3 రాహు: ఉ.షా.1 కేతు: ఉ.7.46
11-3-2019	పూ.భా.4 వక్రీ బుధ: ప.12.44
15-3-2019	పూ.భా.4 మీ నే రవి: ఉ.7.47
15-3-2019	పూ.భా.3 వక్రీ బుధ: ఉ.8.58
21-3-2019	ధనిష్ఠ 3 కుంభే శుక్ర: తె.3.44
22-3-2019	కృత్తిక 2 వృషభే కుజ: ప.3.05

బు	కు		రా
ర చం	7-3-2019 గురువారం		
శు			
శ కే	గు		

మార్చి 7. గురు విదియ ఉ.భా. వివాహ, గర్భాదాన, గృహప్రవేశములు వృశ్చికం మతాం ర. రా.11-32

8. శుక్ర తదియ రేవతి వివాహ, గృహప్రవేశం వృశ్చికం ర. రా.11-28, తదియ రేవతి వివాహ, నూతన గృహారంభ, గృహప్రవేశం మకరం మతాం ర. తె.4-10

9. శని చవితి అశ్విని గర్భాదాన, వివాహములు వృశ్చికం ర. (6 చంద్రః) రా.11-24, చవితి అశ్విని వివాహ, నూతన గృహారంభములు మకరం మతాం ర. తె.4-06

10. ఆది చవితి అశ్విని అన్నప్రాశన విద్యారంభం, వివాహ, నూతన గృహారంభ, నూతన దస్త్ర వాణిజ్యాదీనామ్ మీనం ర. ఉ.7-07, చవితి అశ్విని అన్నప్రాశన, విద్యారంభం, వివాహ, నూతన గృహారంభ, నూతన దస్త్ర వాణిజ్యాదీనామ్ వృషభం మతాం ర. (12 చంద్రః) ఉ.11-08, చవితి అన్నప్రాశన, నూతన దస్త్ర వాణిజ్యాదీనామ్ కర్కాటకం మతాం ర. ప.2-54

13. బుధ సప్తమి రోహిణి అన్నప్రాశన ఉపనయన వివాహ, నూతన గృహారంభ గృహప్రవేశం నూతన దస్త్ర వాణిజ్యాదీనామ్ మీనం ర. ఉ.6-55, సప్తమి మృగశిర గర్భాదాన వివాహ, గృహప్రవేశములు వృశ్చికం మతాం ర. (8 చంద్రః) రా.11-08

14. గురు నవమి మృగశిర గర్భాదాన వివాహ గృహప్రవేశములు వృశ్చికం మతాం ర. (8 చంద్ర:) రా.11-04

15. శుక్ర దశమి పునర్వసు నూతన గృహారంభ మకరం ర.(6 చంద్రః) తె.3-42

16. శని ఏకాదశి పుష్యమి గృహప్రవేశం వృశ్చికం ర. రా.10-57, ఏకాదశి పుష్యమి గృహప్రవేశం కుంభ (రాజ) తె.6-00

17. ఆది ఏకాదశి పుష్యమి అన్నప్రాశన ఉపనయన అక్షర స్వీకార విద్యారంభం గృహప్రవేశం నూతన దస్త్ర వాణిజ్యాదీనామ్ వృషభం మతాం ర. ఉ.10-40, ద్వాదశి పుష్యమి విద్యారంభం నూతన దస్త్ర వాణిజ్యాదీనామ్ కర్కాటక ర.(1చంద్రః) ప.2-27

20. బుధ పూర్ణిమ ఉత్తర నూతన దస్త్ర వాణిజ్యాదీనామ్ సింహో ర. సా.5-23, పూర్ణిమ హస్త వివాహ, నూతన గృహారంభం, గృహప్రవేశం కుంభం ర. (8 చంద్రః) తె.5-44

21. గురు ప్రతిపత్ హస్త వివాహ, నూతన దస్త్ర వాణిజ్యాదీనామ్ సింహ (చోర) సా.5-19, విదియ హస్త వివాహ, నూతన గృహారంభ కుంభ ర. (8 చంద్రః) తె.5-41

22. శుక్ర విదియ చిత్ర విద్యారంభం, డోలారోహణ, క్రయవిక్రయములు కర్కాటక మతాం ర. ప.2-07, విదియ చిత్ర విద్యారంభం, డోలారోహణ క్రయవిక్రయములు సింహ ర. సా.5-15

23. శని త్రయోదశి తదియ స్వాతి విద్యారంభం, డోలారోహణ, క్రయవిక్రయములు సింహో ర. సా.5-11, చవితి స్వాతి వివాహ, నూతన గృహారంభ కుంభ మతాం ర. తె.5-33

27. బుధ సప్తమి మూల విద్యారంభం కర్కాటక ర. ప.1-47, అష్టమి మూల వివాహము కుంభ ర. తె.5-17

29. శుక్ర నవమి ఉ.షా. నూతన దస్త్ర వాణిజ్యాదీనామ్ సింహో ర. సా.4-48, దశమి ఉ.షా. వివాహ, నూతన గృహారంభ, గృహప్రవేశములు కుంభ రాజ తె.5-09

30. శని దశమి శ్రవణం విద్యారంభం నూతన దస్త్ర వాణిజ్యాదీనామ్ సింహ మతాం ర. సా.4-44, ఏకాదశి శ్రవణం వివాహ, నూతన గృహారంభ కుంభ ర. (12 చంద్రః) తె.5-05

శ్రీశ్రీశ్రీశ్రీ

తిరుపతి నుండి దేశాంతర కాలము

(ఈ క్రింది నగరములకు ఆయా నిమిషములను తిరుపతి నుండి సంస్కరించుకొనవలెను)

నగరము పేరు	సంస్కారం నిమిషములలో	నగరము పేరు	సంస్కారం నిమిషములలో	నగరము పేరు	సంస్కారం నిమిషములలో	నగరము పేరు	సంస్కారం నిమిషములలో
ఏలూరు	+ 7	బాపట్ల	+ 5	పొదిలి	+ 1	ఖమ్మం	+ 4
విజయవాడ	+ 5	జగ్గయ్యపేట	+ 9	ఒంగోలు	+ 3	చిత్తూరు	0
రాజమండ్రి	+ 10	నాగార్జునసాగర్	+ 9	నల్గొండ	+ 1	చెన్నై	+ 4
కాకినాడ	+ 12	శ్రీహరికోట	+ 4	ప్రొద్దుటూరు	- 3	ముంబాయి	- 23
గుడివాడ	+ 7	ఉయ్యూరు	+ 6	చీరాల	+ 5	భువనేశ్వర్	+ 26
మచిలీపట్నం	+ 8	కావలి	+ 3	కందుకూరు	+ 3	బరహంపూర్	+ 26
గుంటూరు	+ 5	కొత్తగూడెం	+ 5	వెంకటగిరి	+ 2	హౌరా	+ 36
మంగళగిరి	+ 6	గూడూరు	+ 3	సూర్యాపేట	+ 2	పూరి	+ 26
తెనాలి	+ 5	గుంతకల్లు	- 8	గంగాపతి	-10	వారణాసి	+ 14
విశాఖపట్నం	+ 16	శ్రీకాళహస్తి	+ 1	నెల్లూరు	+ 2	న్యూఢిల్లీ	- 9
విజయనగరం	+ 16	కదిరి	- 5	బళ్ళారి	-19	బెంగళూరు	- 3
పార్వతీపురం	+ 16	రేపల్లె	+ 6	ఆదోని	- 8	నాగపూర్	- 2
శ్రీకాకుళం	+ 17	సత్తెనపల్లి	+ 3	అనంతపురం	- 6	ఆగ్రా	- 4
బొబ్బిలి	+ 16	సింగరేణి	+ 4	కడప	- 2	లక్నో	- 3
భద్రాచలం	+ 7	సిర్పూరు	+ 2	హిందూపురం	- 7	రామేశ్వరం	- 2
అనకాపల్లి	+ 15	శ్రీశైలం	- 2	శృంగేరి	- 17	హైదరాబాద్	- 3
ఇచ్ఛాపురం	+ 21	కర్నూలు	- 5	ఆదిలాబాద్	- 3	సికింద్రాబాద్	- 3
సాలూరు	+ 15	మాచెర్ల	+ 5	కరీంనగర్	- 1	మైసూరు	- 12
టెక్కలి	+ 20	నందిగామ	+ 4	మెదక్	- 4	పూణే	- 21
శృంగవరపుకోట	+ 16	నంద్యాల	- 4	మెహబూబ్‌నగర్	- 6		

వివాహాది శుభ ముహూర్తములకు ఆయా పట్టణములకు గల దేశాంతర నిమిషములను సంస్కరించుకొనవలెను. ఉదాహరణకు తిరుపతికి మార్చి 29 బుధవారము వృషభ లగ్న పుష్కరాంశములో ముహూర్తము ఉ.9-49 నిమిషములకు, ఈ ముహూర్తమున ం విశాఖపట్టణమునకు చూపబడిన (+16) అనగా ఉ.9-33 నిమిషములకు శుభముహూర్త కాలము. హైదరాబాద్‌నకు (-3) అనగా ఉ.9-52 నిమిషములకు శుభముహూర్త కాలము అగును. (గుర్తులు + అనగా ముందు, - అనగా ఆలస్యముగా గ్రహించదగును)

శుభముహూర్తములకు యోగ్యమగు తిథి వార నక్షత్ర లగ్నములను తెలుపు చక్రము

(ఈ ముహూర్తములకు ఏకవింశతి మహాదోషములు లేక వుండవలెను - పాపగ్రహాక్రాన్త, వేధ, రాహిత్యము గూడా యుండవలెను)

ముహూర్తములు	తిథులు	వారములు	నక్షత్రములు	లగ్నములు	విశేషములు
నిషేకము	2-3-5-7-10	సో–బు–గు–శు	అ–రో–ఉ.ఫ. –హస్త–స్వా–అనూ–ఉ.షా. –శ్ర–శత–ఉ.భా.	వృ–మి–కట–కన్య–తు–ధ–మీ	లగ్నశుద్ధి మాఘాది పంచకము శుభము
గర్భాదానము	2-3-5-7-10-13	సో–బు–గు–శు	రో–మృ–పున–పుష్య–ఉ.ఫ. –హ–చి–స్వా–అనూ–ఉ.షా. –శ్ర–ధ–శ–ఉ.భా.	వృష–కట–కన్య–తు–ధ–మీ	1–8 శుద్ధి పంచపర్వములు కూడవు.
పుంసవనము సీమంతము	2-3-5-7 7-13 శు	సో–బు–గు–శు	అశ్వి–రో–మృ–పున–పుష్య–ఉ.ఫ. –హ–చి–స్వా–అనూ–మూ–ఉ.భా. శ్ర–ధ–శత–ఉ.భా. –రే	మే–వృశ్చి–సిం. లగ్నములు కాక ఇతర లగ్నములు శుభం	4–8 మాసములు
జాతకర్మనామకరణం	2-3-5-7 10-13 శు	సో–బు–గు–శు	అశ్వి–రో–మృ–పున–పు–ఉ.ఫ. –హ–స్వా–అనూ–ఉ.షా. –శ్ర–ధ–శత–ఉ.భా.	వృ–మి–కటక–కన్య–తుల–ధ–మీ	అష్టమశుద్ధి పక్షచ్ఛిద్రములు కూడదు
డోలారోహణం	2-3-5-7-10-13	సో–బు–గు–శు	అశ్వి–రో–మృ–పున–పుష్య–ఉ.ఫ. –హ–చి–అనూ–ఉ.షా. –ఉ.భా. –రే	వృ–మి–కట–కన్య–తు–ధ–మీ	1–3–5 మాసములు అష్టమశుద్ధి
అన్నప్రాశనం	2-3-5-7-10-13	సో–బు–గు–శు	అశ్వి–రో–మృ–పున–పు–ఉ.ఫ. –హ–చి–స్వా–అనూ–ఉ.షా. శ్రవ–ధ–శత–ఉ.భా. –రేవతి	వృ–మిధు–కన్య–కట–ధను–మీనం	10 శుద్ధి పురుషులకు సరిమాసం. స్త్రీలకు బేసిమాసం.
కర్ణవేధ	2-3-5-7-10-13	సో–బు–గు–శు	అశ్వి–మృ–పున–పుష్య–ఉ.ఫ. –హస్త–చి–అనూ–ఉ.షా. –శ్ర–ధ–ఉ.భా.రే	వృ–మి–కట–కన్య–ధ–మీనం	అష్టమ శుద్ధి 6–7–8 మాసములు
కేశఖండనము	2-3-5-7-10-13	సో–బు–గు–శు	అశ్వి–మృ–పున–పుష్య–హ–చి–స్వా–శ్ర–ధ–శత–రే	వృ–మి–క–కన్య–తు–ధ–మీనం	ఉత్తరాయణం పూర్వయామం
అక్షరాభ్యాసము	2-3-5-7-10	సో–బు–గు–శు	అశ్వి–పున–పుష్య–హ–చి–స్వా–అనూ–శ్ర–రే	మే–వృ–కట–తు–మకర	4,8 శుద్ధి ఉత్తరాయణం 5వ సం॥
విద్యాభ్యాసము	2-3-5-7-10	ఆ–సో–బు–గు–శు	అశ్వి–మృ–పున–పుష్య–ఆర్ద్ర–ఆశ్రే–హ–చి–స్వా–అనూ–మూ–శ్ర	కట–తుల–మక–మీన–మేషం	అష్టమ శుద్ధి అనధ్యాయరహితం
ఉపనయనము	2-3-5-7-10 2-3-5	బు–గు–శు	అశ్వి–రో–మృ–పున–పుష్య–ఉ.ఫ. –హ–చి–స్వా–అనూ ఉ.షా. –శ్ర–ధ–శ–ఉ.భా. –రే	వృష–మిథు–కటక–కన్య–ధను–మీనం	అష్టమ శుద్ధి అనధ్యయన కూడదు కేంద్రమున పాపులుండ కూడదు
వివాహం	2-3-5-7-10-13	బు–గు–శు	రో–మృ–మఘ–ఉ.ఫ. –హ–స్వా–అనూ–మూ–ఉ.షా. –ఉ.భా.రే	వృ–మి–కట–తు–కన్య–ధ–మీ	సప్తమ శుద్ధి
నూతనవస్త్రధారణం	2-3-5-7-10-13	బు–గు–శు	అశ్వి–రో–మృ–పున–పుష్య–ఉ.ఫ. –హ–చి–స్వా–అనూ–మూ ఉ.షా. –శ్ర–ధ–శత–ఉ.భా. –రే	వృష–మిధు–కట–కన్య తుల–ధను–మీనం	తృతీయ శుద్ధి
శంకుస్థాపనం	2-3-5-7-10-13	బు–గు–శు	అశ్వి–రో–మృ–పు–పుష్య–ఉ.ఫ. –హ–చిత్ర–స్వా–అనూ–ఉ.షా. –శ్ర–ధ–శ–ఉ.భా–రేవ	వృష–మిథు–కన్య–ధ–మీనం	చతుర్థ శుద్ధి, అష్టమ శుద్ధి
గృహప్రవేశం	2-3-5-7-10-13	బు–గు–శు	రో–మృ–ఉ.ఫ. –చి–అనూ–ఉ.షా. –ధ–శత–ఉ.భా. –రే	వృష–మిథు–కన్య–ధ–మీనం	వ్యయ, అష్టమశుద్ధి, వృషభకలశ చక్రశుద్ధి, స్థిరలగ్నము.
కూపారంభం	2-3-5-7-10-13	సో–గు–శు	రో–పుష్య–మృ–ఉ.ఫ. –హ–అనూ–ఉ.షా. –శ్ర–ఉ.భా.	కట–మక–మీనం	లగ్నమున చంద్రశుక్రులు ఉత్తరం తూర్పు ఈశాన్యం శుభం
ప్రయాణం	2-3-5-7-10-13	సో–బు–గు–శు	అశ్వి–మృ–పున–పుష్య–హ–అనూ–శ్ర–ధ–రే–మూల	మే–వృ–కట–కన్య–తు–ధ–మీ	వారశూలలు కూడదు. పంచమ శుద్ధి
బీజావాపనం	2-3-5-7-10-13	సో–బు–గు–శు	అశ్వి–రో–మృ–పుష్య–ఉ.ఫ. –హ–స్వా–అనూ–ఉ.షా. –శ్ర–ధ–ఉ.భా. –రేవతి	వృష–మిథు–కట–కన్య–ధను–మీనం	విత్తనముల రంగు ననుసరించిన వారములు మంచివి.
క్షౌరం	2-3-5-7-10	సో–గు–శు	అశ్వి–మృ–పున–పు–హ–చి–స్వా–శ్ర–ధ–శత	వృష–మిథు–కట–తు–ధను–మీనం	భోజనానన్తరం కూడదు. భార్య 5 మాసముల గర్భవతిగా ఉండకూడదు
వాణిజ్యం	2-3-5-7-10-13	సో–బు–గు–శు	అశ్వి–రో–మృ–పుష్య–హ–చి–అనూ–రేవ–ఉ.ఫ. –ఉ.షా. –ఉ.భా.	వృ–మిధు–కట–కన్య–తు–ధ–మీనం	లాభ స్థానమున శుభగ్రహము గాని, దృష్టిగాని శుభము.

అష్టసిద్ధాంతసార శుక్ర ఘడియలు - వాటి ఫలములు

ప్రతి దినము సూర్యోదయము నుండి 24 నిమిషములు చొప్పున ఫలితమును చూసుకొనవలెను. దీనికి తిథి నక్షత్రములతో పనిలేదు. దీని ననుసరించుట శ్రేయోదాయకమే. ఇచ్చట సూర్యోదయం 6 గంటలకు చూపడమైనది. అవే ఫలితములు తిరిగి సాయంత్రం నుండి మరునాడు ఉదయం వరకు కొనసాగును.

గం॥ని॥	గం॥ని॥	ఆదివారము	సోమవారము	మంగళవారము	బుధవారము	గురువారము	శుక్రవారము	శనివారము
6.00	6.24	ప్రయాణకార్యసిద్ధి	కార్యహాని	ధనలాభం	దుర్వార్తలు	ధనలాభం	కార్యసిద్ధి	కార్యహాని
6.24	6.48	విద్యాజయం	రాజపూజ్యత	ప్రయాణజయం	మనఃక్షోభం	మనోభీష్టసిద్ధి	కార్యనాశనము	సౌఖ్యము
6.48	7.12	ఉద్యోగకష్టం	వాహన ప్రాప్తి	దుఃఖము	ధనలాభం	అనారోగ్యం	ధనలాభము	వివాహసిద్ధి
7.12	7.36	శత్రువృద్ధి	స్త్రీ సౌఖ్యము	భూతభయము	యత్నకార్యసిద్ధి	వాహనప్రాప్తి	రాజానుగ్రహం	మిత్రత్వం
7.36	8.00	చోరభయం	భూలాభము	వాహనప్రాప్తి	కార్యభంగము	వివాహశుభం	అపజయం	ప్రయాణజయం
8.00	8.24	దుఃఖము	స్థానభ్రంశము	పరోపకారము	మహాభయము	సుఖనాశనం	కార్యజయం	వాహనలాభం
8.24	8.48	అభీష్టసిద్ధి	గుప్తధనలాభము	వస్త్ర ప్రాప్తి	మనశ్చాంచల్యం	ఉద్యోగజయం	దుఃఖం-భయం	కార్యజయం
8.48	9.12	సౌఖ్యం-లాభం	వ్యయహారజయం	ప్రయాణనష్టం	ఉపద్రవములు	స్వామిదర్శనం	ధైర్యం	రాజసన్మానం
9.12	9.36	వివాహాది శుభాని	ఉద్యోగము	వివాదహాని	జయప్రదము	ప్రయాణభంగం	కష్ట-నష్టములు	కార్యనష్టం
9.36	10.00	మిత్రవృద్ధి	ప్రియభోజనం	శత్రుబాధ	ప్రయాణభయము	కార్యసిద్ధి	సౌఖ్యము	ప్రయాణహాని
10.00	10.24	మృత్యుభయం	స్త్రీ లాభము	స్త్రీ లాభము	రాజసన్మానము	వ్యాపారజయం	అనుకూలము	వస్త్ర-స్త్రీలాభాలు
10.24	10.48	ఆరోగ్యం	రాజదర్శనం	కార్యనాశనము	ధనధాన్యవృద్ధి	శత్రునాశం	వస్తువాహనప్రాప్తి	మనశ్చాంచల్యం
10.48	11.12	శుభకార్యజయం	కార్యభంగం	కష్టము	ఉద్యోగజయం	వివాహజయం	క్షేమం - లాభం	మిత్రనష్టం
11.12	11.36	ప్రయత్నఫలం	రోగపీడ	జంతుభయం	లాభము	రోగనాశం	కార్యవిజయం	మిత్రప్రాప్తి
11.36	12.00	విషభయం	కార్యసిద్ధి	అగ్నిబాధ	ప్రయత్నజయం	కలహప్రదం	శస్త్రభయం	స్త్రీ లాభం
12.00	12.24	ఉద్యోగం	శత్రునాశము	రోగపీడ	వస్త్రలాభం	ఉద్యోగ నష్టం	శత్రునాశనం	ధనలాభము
12.24	12.48	జ్వరప్రాప్తి	గో లాభము	పుత్రలాభము	సంతోషం	కోపతీవ్రత	అతిభయము	ప్రయాణజయం
12.48	1.12	రాజసన్మానం	కార్యజయము	కార్యజయము	క్షేమం	కార్యజయం	విద్యాసిద్ధి	ప్రయాణ నష్టం
1.12	1.36	ప్రయాణలాభము	ఆరోగ్యము	చిక్కులు	స్వల్పలాభం	స్థాననాశం	రోగబాధలు	క్షోమం
1.36	2.00	వివాదము	మిత్రత్వము	రాజసన్మానము	కలహము	చోరభయం	దుఃఖము	వాహనయోగం
2.00	2.24	మిత్రత్వము	సౌఖ్యము	ఒమ్ము అగుట	ఇష్టసిద్ధి	వివాహకలహం	వాహనప్రాప్తి	జ్ఞానవృద్ధి
2.24	2.48	జ్వరభయము	కార్యభంగము	కార్యనష్టము	పుత్రలాభము	వివాదజయం	స్త్రీ లాభము	వినోదము
2.48	3.12	ధనలాభము	వివాహజయం	అపజయం	ఉద్యోగజయం	యాత్రాశుభం	స్ఫోటకపీడ	కలహము
3.12	3.36	బంధనం	కార్యప్రాప్తి	శత్రుజయం	ప్రయాణజయం	ధైర్యహాని	విషజంతుభయం	ఉద్యోగనష్టం
3.36	4.00	స్థానభ్రంశము	ధనలాభము	ఉద్యోగహాని	వ్యవహారజయం	కార్యభంగం	ప్రయాణకష్టం	ప్రయత్నజయం
4.00	4.24	విద్యాభంగము	విద్యాలాభము	జయప్రదము	వివాహశుభం	ప్రయాణక్షేమం	శత్రుభయం	మనస్తాపం
4.24	4.48	స్త్రీ భోగం	స్థిరకార్యనాశము	కార్యసిద్ధి	కార్యజయం	వివాహశుభం	కార్యనష్టం	శత్రునాశం
4.48	5.12	ప్రయాణ జయం	ఉద్యోగజయం	కార్యలాభం	మనఃక్లేశము	కలహప్రదం	ప్రయాణసౌఖ్యం	విరోధనాశనం
5.12	5.36	ప్రయాణ నాశము	యాత్రాప్రాప్తి	సుఖసౌఖ్యం	బంధుసమాగము	జ్వరశస్త్రబాధ	దుఃఖము	ప్రయాణలాభం
5.36	6.00	భూలాభము	రాజభయం	మిత్రత్వము	వాహనప్రమాదం	విద్యాభివృద్ధి	రాజసన్మానం	ప్రియవార్తలు

శ్రియై నమః

శ్రీ వేంకటేశాయ నమః

పంచాఙ్గ విషయ విజ్ఞానమార్గము

భారతదేశమున వేదాంగమగు జ్యోతిశ్శాస్త్రము ప్రతి మానవునకు అవసరమగు సాహాయ్యమును చేయుచున్నది. ఆ జ్యోతిశ్శాస్త్రము జాతకభాగము, ముహూర్తభాగము, సిద్ధాన్తభాగము అని మూడు విధములుగా ప్రచారములో నున్నది. ప్రతి మానవునకు 1.జాతకభాగము – భూత భవిష్యద్వర్తమాన రూపమగు త్రికాల విషయములను చెప్పుచు జీవయాత్రకు తోడ్పడుచున్నది. 2.ముహూర్తభాగము – కార్యసిద్ధిని శుభఫలములను సమకూర్చుచు సాహాయ్య మాచరించుచున్నది. 3. సిద్ధాంతభాగము-పంచాంగ రూపముగా నేర్పడి, దైనందినయాత్రలో సర్వవిధముల సాహాయ్య మాచరించుచున్నది.

ఈ భాగములన్నియు కాలమునకు సంబంధించి యున్నవిగా తెలియదగియున్నవి. సమయవేత్తలు, ఆ కాలమును వత్సరము, అయనము, ఋతువు, మాసము, పక్షము, దినము అని ఆరు విధములుగా విభజించి ధర్మాచరణమునకు శ్రేయఃప్రాప్తికి మార్గమును చూపియున్నారు.

1. వత్సరము - అయిదు విధములు

చాంద్రవత్సరము – సౌరవత్సరము – సావనవత్సరము – నాక్షత్రవత్సరము – బార్హస్పత్యవత్సరము

1. చాంద్రవత్సరము : అనగా శుక్లప్రతిపత్ మొదలు దర్శాన్తములగు చైత్రాదిమాసములు 12 కలదై 354 దినములు కలిగియుండును. ఈ చాంద్రవత్సరము ప్రభవాది అరువది నామములు కలదైయున్నది.

2. సౌరవత్సరము : అనగా మేషాది ద్వాదశరాశులయందు రవి సంక్రమణముచే ఏర్పడి 365 దినములు కలిగియుండును.

3. సావనవత్సరము : అనగా మాసమునకు ముప్పది దినముల చొప్పున 360 దినములు కలదైయుండును. ఇది యుగమన్వంతరాది విభాగక్రమమును తెలియజేయును.

4. నాక్షత్రవత్సరము : అనగా అశ్విని మొదలు 27 నక్షత్రముల యందు చంద్రసంచారముచేత యేర్పడిన 12 మాసములు కలదై 324 దినములు కలిగి యుండును.

5. బార్హస్పత్యవత్సరము : అనగా మేషాది రాశులయందు బృహస్పతి సంచారముచేత యేర్పడి 361 దినములు కలిగి యుండును.

2. అయనము - రెండు విధములు : ఉత్తరాయణము - దక్షిణాయనము

1. ఉత్తరాయణము : అనగా సూర్యుని యొక్క మకర సంక్రమణము మొదలు ఆరు రాశులయందు సంచారముచేత యేర్పడునది. అప్పుడు భూమధ్యరేఖకు ఉత్తరముగా సంచరించును. (మాఘమాసము మొదలు ఆషాఢమాసము వరకు).

2. దక్షిణాయనము : అనగా సూర్యుని యొక్క కటక సంక్రమణము మొదలు ఆరు రాశులయందు సంచారముచేత యేర్పడునది. అప్పుడు భూమధ్యరేఖకు దక్షిణముగా సంచరించును. (శ్రావణమాసము మొదలు పుష్యమాసము వరకు).

3. ఋతువు - రెండు విధములు : సౌరము - చాంద్రము

1. సౌరము : అనగా సూర్యుని యొక్క రాశిద్వయ సంచారముచే యేర్పడి వసంతాది ఆరు నామములు కలిగియున్నది.

2. చాంద్రము : అనగా చైత్రాదిమాస ద్వయ రూపమై వసంతాది ఆరు నామములు కలిగియున్నది.

1. వసంతర్తువు 2. గ్రీష్మర్తువు 3. వర్షర్తువు 4. శరదృతువు 5. హేమంతర్తువు 6. శిశిరర్తువు

4. మాసము - నాలుగు విధములు : చాంద్రము-సౌరము-సావనము-నాక్షత్రము

1. చాంద్రమాసము : అనగా శుక్ల ప్రతిపత్ మొదలు దర్శాన్తముగాని కృష్ణప్రతిపత్ మొదలు పూర్ణిమాన్తముగాని చాంద్రమాసము అని రెండు విధములుగా నున్నవి. అది చైత్రాదినామములు కలిగియున్నది.

దర్శాన్తమాసము : ముఖ్య పక్షము : పూర్ణిమాన్తమాసము – వింధ్యకు ఉత్తరదేశము నందు గ్రహింపదగి యున్నది.

2. సౌరమాసము : అనగా కొందరు సూర్యుని మీనరాశి సంక్రమణము ప్రారంభించియు, కొందరు మేషరాశి సంక్రమణము ప్రారంభించియు, చైత్రాదిమాసములని చెప్పుచున్నారు.

3. సావనమాసము : అనగా ముప్పది దినములు గలదై యుండును.

4. నాక్షత్రమాసము : అనగా చంద్రుడు అశ్విని మొదలు 27 నక్షత్రములయందు సంచరించుకాలము.

5. పక్షము - రెండు విధములు : శుక్లపక్షము - కృష్ణపక్షము

1. శుక్లపక్షము : అనగా శుక్లప్రతిపత్ మొదలు పూర్ణిమాన్త పక్షము (చంద్రునకు కళలు వృద్ధియగు దినములు).

2. కృష్ణపక్షము : అనగా బహుళ ప్రతిపత్ మొదలు దర్శాన్తపక్షము (చంద్రునకు కళలు తగ్గిపోవు దినములు).

6. దినము : అనగా అరువది ఘడియల కాలము. అది సూర్యోదయము మొదలు తిరిగి సూర్యోదయము వరకు గల కాలము. ఇటుల ఆరు విధములగు కాలమును తెలియజేయుటకు ప్రవర్తించునది పంచాంగము. ఇది మానవులకు కల్పవృక్షము వంటిది. అట్టి పంచాంగమును వివరణములతోను, విశేషములతోను తెలియుటకు మార్గమును చూడుము.

1. పంచాఙ్గము : అనగా అయిదు అంగములు కలది. 1. తిథి, 2. వారము, 3. నక్షత్రము, 4. యోగము, 5. కరణము.

తిథులు 15 : 1. పాడ్యమి 2. విదియ 3. తదియ 4. చవితి 5. పంచమి 6. షష్ఠి 7. సప్తమి 8. అష్టమి 9. నవమి 10. దశమి 11. ఏకాదశి 12. ద్వాదశి 13. త్రయోదశి 14. చతుర్దశి, 15. ○ పూర్ణిమ ● అమావాస్య.

వారములు 7 : 1. ఆదివారము 2. సోమవారము 3. మంగళవారము 4. బుధవారము 5. గురువారము 6. శుక్రవారము 7. శనివారము.

నక్షత్రములు 27 : 1. అశ్విని 2. భరణి 3. కృత్తిక 4. రోహిణి 5. మృగశిర 6. ఆర్ద్ర 7. పునర్వసు 8. పుష్యమి 9. ఆశ్లేష (ఆశ్రేష) 10. మఖ (మఘ) 11. పుబ్బ (పూర్వఫల్గుని) 12. ఉత్తర (ఉత్తరఫల్గుని) 13. హస్త 14. చిత్త (చిత్ర) 15. స్వాతి 16. విశాఖా 17. అనూరాధా 18. జ్యేష్ఠ 19. మూల 20. పూర్వాషాఢ 21. ఉత్తరాషాఢ (అభిజిత్) 22. శ్రవణం 23. ధనిష్ఠ 24. శతభిషం 25. పూర్వాభాద్రా 26. ఉత్తరాభాద్రా 27. రేవతి.

యోగములు 27 : 1. విష్కంభం 2. ప్రీతి 3. ఆయుష్మాన్ 4. సౌభాగ్యం 5. శోభనం 6. అతిగండం 7. సుకర్మ 8. ధృతి 9. శూలం 10. గండం 11. వృద్ధి 12. ధ్రువము 13. వ్యాఘాతము 14. హర్షణము 15. వజ్రము 16. సిద్ధి 17. వ్యతీపాత్ 18. వరియాన్ 19. పరిఘా 20. శివం 21. సిద్ధం 22. సాధ్యం 23. శుభం 24. శుక్లం 25. బ్రాహ్మం 26. ఐంద్రం 27. వైధృతి.

కరణములు 11 : 1. బవ 2. బాలువ 3. కౌలువ 4. తైతుల 5. గరజి 6. వణజి 7. భద్ర 8. శకుని 9. చతుష్పాత్ 10. నాగవం 11. కింస్తుఘ్నం.

సూచన : పైన పేర్కొన్న తిథి, వార, నక్షత్ర, యోగ, కరణముల యొక్క ప్రథమాక్షరములను చూచి తిథి, వార నక్షత్ర, యోగ, కరణములుగా చదువుకొనలవయును

2. ప్రతి సంవత్సరములందు ఆయా మాసముల వివరణము :

చాంద్ర	సౌర	ద్రావిడ	శాలి		ఇంగ్లీషు	
చైత్రము	మేషం	చిత్రి	చైత్ర	30	జనవరి	31
వైశాఖము	వృషభం	వైయ్యాశి	వైశాఖ	31	ఫిబ్రవరి	28
జ్యేష్ఠము	మిథునం	ఆని	జ్యేష్ఠ	31	మార్చి	31
ఆషాఢము	కర్కాటకం	ఆడి	ఆషాఢ	31	ఏప్రియల్	30
శ్రావణము	సింహం	ఆవణి	శ్రావణ	31	మే	31
భాద్రపదము	కన్య	పెరటాశి	భాద్రపద	31	జూన్	30
ఆశ్వయుజము	తుల	అల్పిశి	అశ్వన	30	జూలై	31
కార్తికము	వృశ్చికం	కార్తికి	కార్తికి	30	ఆగష్టు	31
మార్గశిరము	ధనుస్సు	మార్గళి	మార్గశీర్ష	30	సెప్టెంబరు	30
పుష్యము	మకరం	తై	పౌష	30	అక్టోబరు	31
మాఘము	కుంభం	మాసి	మాఖ	30	నవంబరు	30
ఫాల్గుణము	మీనం	పంగుని	ఫాల్గుణ	30	డిశంబరు	31

సూచన : శాలి, ఇంగ్లీషు నెలలలో ప్రక్కన గల సంఖ్యలు ఆ నెలలకు గల రోజులుగా తెలియవలెను.

3. చాంద్రమాసమున మాసనామ నిర్ణయము ఇట్లు యేర్పడెను

పూర్ణిమయందు	చిత్రా	నక్షత్రముకల మాసము	:	చైత్రమాసము
,,	విశాఖా	నక్షత్రముకల మాసము	:	వైశాఖమాసము
,,	జ్యేష్ఠ	నక్షత్రముకల మాసము	:	జ్యేష్ఠమాసము
,,	పూర్వాషాఢ,	ఉత్తరాషాఢ నక్షత్రముకల మాసము	:	అషాఢమాసము
,,	శ్రవణ	నక్షత్రముకల మాసము	:	శ్రావణమాసము
,,	పూర్వాభాద్ర,	ఉత్తరాభాద్ర నక్షత్రముకల మాసము	:	భాద్రపదమాసము
,,	అశ్విని	నక్షత్రముకల మాసము	:	ఆశ్వయుజమాసము
,,	కృత్తిక	నక్షత్రముకల మాసము	:	కార్తీకమాసము
,,	మృగశిర	నక్షత్రముకల మాసము	:	మార్గశిరమాసము
,,	పుష్యమి	నక్షత్రముకల మాసము	:	పుష్యమాసము
,,	మఖ	నక్షత్రముకల మాసము	:	మాఘమాసము
,,	పూర్వఫల్గుని,	ఉత్తరఫల్గుని నక్షత్రముకల మాసము	:	ఫాల్గుణమాసము

4. సౌరమాసమున మాసనామనిర్ణయము ఇట్లు యేర్పడెను

సూర్యుడు	మేష	లగ్నమున	ప్రవేశించింది మొదలు	:	**మేష**	**మాసము**
,,	వృషభ	లగ్నమున	,,	:	**వృషభ**	**మాసము**
,,	మిథున	లగ్నమున	,,	:	**మిథున**	**మాసము**
,,	కర్కాటక	లగ్నమున	,,	:	**కర్కాటక**	**మాసము**
,,	సింహ	లగ్నమున	,,	:	**సింహ**	**మాసము**
,,	కన్యా	లగ్నమున	,,	:	**కన్యా**	**మాసము**
,,	తులా	లగ్నమున	,,	:	**తులా**	**మాసము**
,,	వృశ్చిక	లగ్నమున	,,	:	**వృశ్చిక**	**మాసము**
,,	ధనుర్	లగ్నమున	,,	:	**ధనుర్**	**మాసము**
,,	మకర	లగ్నమున	,,	:	**మకర**	**మాసము**
,,	కుంభ	లగ్నమున	,,	:	**కుంభ**	**మాసము**
,,	మీన	లగ్నమున	,,	:	**మీన**	**మాసము**

5. ద్రావిడమాసములు, సౌరమాసముననుసరించి సూర్యుడు మేషము, వృషభము మొదలగు లగ్నములయందు ప్రవేశించిన దినములయందే చిత్రి, వైయ్యాశి, మొదలగు మాసములు ప్రారంభమగుచున్నవి. చాంద్రమాసచ్ఛాయ ననుసరించి సామాన్యముగా ఆ మాసముల నామములు యేర్పడుచున్నవిగా భావించవలెను.

6. శాలిశకమాసములు, సౌరమానము ననుసరించి సూర్యుని యొక్క మేషసంక్రమణమునకు ముందుగా మేషాయనము ప్రారంభమగుచున్నది. ఆ మేషాయన ప్రారంభదినమే శాలిశక చైత్రమాస ప్రారంభదినము, ఇటులనే సూర్యుని యొక్క వృషభాది సంక్రమణమునకు ముందుగా వృషభాద్యయనములు ప్రారంభమగుచున్నవి. ఆ వృషభాద్యయన ప్రారంభదినములే శాలిశక వైశాఖాదిమాస ప్రారంభదినములగుచున్నవి. ఇటుల శాలిశక మాసములు సౌరమానము ననుసరించి ప్రారంభమగుట, చాంద్రమానము ననుసరించి చైత్ర వైశాఖాది నామములు యేర్పడుట అని తెలియదగియున్నది. ముఖ్యాంశ మేమన సూర్యుని యొక్క మేషాదిలగ్న సంక్రమణముల ననుసరించి ద్రావిడమాసములు చిత్రి, వైయ్యాశి అను మొదలగు మాసనామములు ప్రారంభమగుచున్నవి. సూర్యుని యొక్క మేషాద్యయనముల ననుసరించి శాలిశక మాసములు చైత్ర, వైశాఖ మొదలగు మాసములు ప్రారంభమగుచున్నవిగా తెలియదగియున్నది. రెంటికీ మాసముల నామములు చాంద్రమానచ్ఛాయలోనే యేర్పడుచున్నవి గాని వేరుగాదు అని తెలియదగియున్నది.

7. 1. చైత్రశుద్ధ పాడ్యమి చాంద్రమాన సంవత్సర ప్రారంభమగును. 2. మేషమాసము 1వ తేది సూర్యుని మేషసంక్రమణ ప్రారంభమే సౌరమాన సంవత్సర ప్రారంభమగును. 3. చిత్రి నెల 1వ తేది ద్రావిడ సంవత్సర ప్రారంభమగును. 4. సూర్యుని మేషాయన ప్రారంభమే చైత్ర 1వ తేది శాలివాహనశక వత్సరారంభమగును. 5. జనవరి 1వ తేది హూణశకవత్సర ప్రారంభమగును. ఇటులనే భారతదేశమున పలువిధములగు సంవత్సరములు, తత్ప్రారంభములున్నూ కలిగియున్నవి.

8. విశేషములు: హూణ శక సంవత్సరములను నాలుగుచే భాగించిన శేషము సున్న వచ్చిన యెడల ఆ సంవత్సరమునకు లీప్ సంవత్సరమని పేరు. అట్లు లీప్ సంవత్సరములో ఫిబ్రవరి నెలకు 29 దినములు వచ్చును. శాలివాహనశక వత్సరములను నాలుగుచే భాగించిన శేషము రెండు వచ్చిన లీప్ సంవత్సరమనబడును. అట్లు లీప్ సంవత్సరములో చైత్ర 31 రోజులు – మామూలు సంవత్సరములో ఆచైత్ర 30 రోజులుకలదై యుండును. వైశాఖ, జ్యేష్ఠ, ఆషాఢ, శ్రావణ, భాద్రపద – ఈ ఐదు నెలలలో ఎల్లప్పుడు ప్రతినెలకు 31 రోజులు ఉండును. మిగతా అశ్వన, కార్తీక, మార్గశీర, పౌష, మాఖ, ఫాల్గుణ – ఈ ఆరు నెలలలో ఎల్లప్పుడు ప్రతినెలకు 30 రోజులుండును.

9. సంవత్సరములు 60 :

1.	ప్రభవ	16.	చిత్రభాను	31.	హేమలంబి	46.	పరీధావి
2.	విభవ	17.	సుభాను	**32.**	**వికంబి**	47.	ప్రమాదీ
3.	శుక్ల	18.	తారణ	33.	వికారి	48.	ఆనంద
4.	ప్రమోద	19.	పార్థివ	34.	శార్వరి	49.	రాక్షస
5.	ప్రజాపతి	20.	వ్యయ	35.	ప్లవ	50.	నల
6.	ఆంగీరస	21.	సర్వజిత్	36.	శుభకృత్	51.	పింగళ
7.	శ్రీముఖ	22.	సర్వధారి	37.	శోభకృత్	52.	కాళయుక్త
8.	భావ	23.	విరోధి	38.	క్రోధి	53.	సిద్ధార్థి
9.	యువ	24.	వికృతి	39.	విశ్వావసు	54.	రౌద్రి
10.	ధాత	25.	ఖర	40.	పరాభవ	55.	దుర్మతి
11.	ఈశ్వర	26.	నందన	41.	ప్లవంగ	56.	దుందుభి
12.	బహుధాన్య	27.	విజయ	42.	కీలక	57.	రుధిరోద్గారి
13.	ప్రమాథి	28.	జయ	43.	సౌమ్య	58.	రక్తాక్షి
14.	విక్రమ	29.	మన్మథ	44.	సాధారణ	59.	క్రోధన
15.	వృష	30.	దుర్మఖి	45.	విరోధకృత్	60.	క్షయ

ఇవి పురాణప్రసిద్ధములగు సంవత్సరములుగా తెలియవలయును. ఇంగ్లీషు సంవత్సరములలో మార్చి, ఏప్రియల్ నెలలలో ఈ సంవత్సరములు ప్రారంభమగును. ఇంగ్లీషు సంవత్సరములలో మార్చి 22 తేది శాలివాహనశక వత్సరము ప్రారంభమగును.

10. నవగ్రహములు 9: 1. సూర్యుడు 2. చంద్రుడు 3. కుజుడు 4. బుధుడు 5. గురువు 6. శుక్రుడు 7. శని 8. రాహువు 9. కేతువు.

11. ద్వాదశరాశులు 12 : 1. మేషము, 2. వృషభము, 3. మిథునము, 4. కర్కాటకము, 5. సింహము, 6. కన్య, 7. తుల, 8. వృశ్చికము, 9. ధనుస్సు, 10. మకరము, 11. కుంభము, 12. మీనము. ఈ రాశులను లగ్నములు అనియు, హోరలనియు వ్యవహరించు చున్నారు. ఈ ద్వాదశ రాశులలో 1,4,7,10 చరరాశులు, 2,5,8,11 స్థిరరాశులు, 3,6,9,12 ద్విస్వభావ రాశులుగా తెలియవలెను.

ఈ ద్వాదశరాశులకధిపతులు :

1. మేషమునకు	8. వృశ్చికమునకు	=	**కుజుడు**	5. సింహమునకు				=	**సూర్యుడు**
2. వృషభమునకు	7. తులకు	=	**శుక్రుడు**	9. ధనుస్సుకు		12. మీనమునకు		=	**గురువు**
3. మిథునమునకు	6. కన్యకు	=	**బుధుడు**	10. మకరమునకు		11. కుంభమునకు		=	**శని**
4. కర్కాటకమునకు		=	**చంద్రుడు**						

12. ఈ రాశులు నక్షత్రముల వలన యేర్పడుచున్నవి. ఎట్లు అనగా ఒక్కొక్క నక్షత్రమునకు నాలుగు పాదములు. అందుచే 27 X 4 = 108 పాదములు. ఈ పండెండ్రు రాశులకు 108 పాదములు చేర్చవలెను. 12 X 9 = 108 పాదములు గాన ఒక్కొక్క రాశికి 9 పాదములు చేరుచున్నవి. అనగా వివరణ మిట్లు:

1.	అశ్విని	4	భరణి	4	కృత్తిక	1	=	9	పాదములు	**మేషము**
2.	కృత్తిక	3	రోహిణి	4	మృగశిర	2	=	9	పాదములు	**వృషభము**
3.	మృగశిర	2	ఆర్ద్ర	4	పునర్వసు	3	=	9	పాదములు	**మిథునము**
4.	పునర్వసు	1	పుష్యమి	4	ఆశ్లేష	4	=	9	పాదములు	**కర్కాటకము**
5.	మఖ	4	పుబ్బ	4	ఉత్తర	1	=	9	పాదములు	**సింహము**
6.	ఉత్తర	3	హస్త	4	చిత్ర	2	=	9	పాదములు	**కన్య**
7.	చిత్ర	2	స్వాతి	4	విశాఖ	3	=	9	పాదములు	**తుల**
8.	విశాఖ	1	అనూరాధ	4	జ్యేష్ఠ	4	=	9	పాదములు	**వృశ్చికము**
9.	మూల	4	పూర్వాషాఢ	4	ఉత్తరాషాఢ	1	=	9	పాదములు	**ధనుస్సు**
10.	ఉత్తరాషాఢ	3	శ్రవణం	4	ధనిష్ఠ	2	=	9	పాదములు	**మకరం**
11.	ధనిష్ఠ	2	శతభిషం	4	పూర్వాభాద్ర	3	=	9	పాదములు	**కుంభము**
12.	పూర్వాభాద్ర	1	ఉత్తరాభాద్ర	4	రేవతి	4	=	9	పాదములు	**మీనము**

13. ఈ నక్షత్రముల వలన ఏర్పడు మహాదశలు వివరము :

కృత్తిక	ఉత్తర	ఉత్తరాషాఢ	=	ఈ 3 నక్షత్రములకు	**రవిమహాదశ**	**6**	సంవత్సరముల కాలము
రోహిణ	హస్త	శ్రవణము	=	ఈ 3 నక్షత్రములకు	**చంద్రమహాదశ**	**10**	సంవత్సరముల కాలము
మృగశిర	చిత్ర	ధనిష్ఠ	=	ఈ 3 నక్షత్రములకు	**కుజమహాదశ**	**7**	సంవత్సరముల కాలము
ఆర్ద్ర	స్వాతి	శతభిషం	=	ఈ 3 నక్షత్రములకు	**రాహుమహాదశ**	**18**	సంవత్సరముల కాలము
పునర్వసు	విశాఖ	పూర్వాభాద్ర	=	ఈ 3 నక్షత్రములకు	**గురుమహాదశ**	**16**	సంవత్సరముల కాలము
పుష్యమి	అనూరాధ	ఉత్తరాభాద్ర	=	ఈ 3 నక్షత్రములకు	**శనిమహాదశ**	**19**	సంవత్సరముల కాలము
ఆశ్లేష	జ్యేష్ఠ	రేవతి	=	ఈ 3 నక్షత్రములకు	**బుధమహాదశ**	**17**	సంవత్సరముల కాలము
మఖ	మూల	అశ్విని	=	ఈ 3 నక్షత్రములకు	**కేతుమహాదశ**	**7**	సంవత్సరముల కాలము
పుబ్బ	పూర్వాషాఢ	భరణి	=	ఈ 3 నక్షత్రములకు	**శుక్రమహాదశ**	**20**	సంవత్సరముల కాలము

మహాదశలు మొత్తము 120 సంవత్సరములుగా తెలియవలసి యున్నది. ఈపై తెలిపిన నక్షత్రములలో జాతకుడు ఏ నక్షత్రములో జన్మించెనో ఆ నక్షత్రము జన్మనక్షత్రము, ఆ నక్షత్రమునకు చెప్పిన దశ జననకాల మహాదశగా తెలియవలయును.

14. భగణము : ద్వాదశరాశ్యాత్మక కాలచక్రము. ఇది రాశి, భాగ, లిప్త, విలిప్త రూపములుగా గుణింపబడుచున్నది. అందు 60 విలిప్తలు 1 లిప్త, 60 లిప్తలు 1 భాగ, 30 భాగలు 1 రాశి, 12 రాశులు 1 భగణము. ఈ భగణము సప్తవింశతి నక్షత్రాత్మకమును అగుచున్నది చూడుము. భగణము = 12 రాశులు మరియు 27 నక్షత్రములు. నక్షత్రమునకు 4 పాదములు చొప్పున 108 పాదములు కలది అగుచున్నది.

దివా హోరాచక్రము

(ప్రతిహోరయు సూర్యోదయము మొదలు ఒక్కొక్క గంటకాలము చొప్పున తిరిగి సూర్యోదయము వరకు జరుగుచుండును.)

వారం	6 మొ7వ	7-8	8-9	9-10	10-11	11-12	12-1	1-2	2-3	3-4	4-5	5-6
ఆది	సూర్య	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	సూర్య	శుక్ర	బుధ	చంద్ర	శని
సోమ	చంద్ర	శని	గురు	కుజ	సూర్య	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	సూర్య
మంగళ	కుజ	సూర్య	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	సూర్య	శుక్ర	బుధ	చంద్ర
బుధ	బుధ	చంద్ర	శని	గురు	కుజ	సూర్య	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ
గురు	గురు	కుజ	సూర్య	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	సూర్య	శుక్ర	బుధ
శుక్ర	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	సూర్య	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు
శని	శని	గురు	కుజ	సూర్య	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	సూర్య	శుక్ర

రాత్రి హోరాచక్రము

వారం	6 మొ7వ	7-8	8-9	9-10	10-11	11-12	12-1	1-2	2-3	3-4	4-5	5-6
ఆది	గురు	కుజ	సూర్య	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	సూర్య	శుక్ర	బుధ
సోమ	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	సూర్య	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు
మంగళ	శని	గురు	కుజ	సూర్య	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	సూర్య	శుక్ర
బుధ	సూర్య	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	సూర్య	శుక్ర	బుధ	చంద్ర	శని
గురు	చంద్ర	శని	గురు	కుజ	సూర్య	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	సూర్య
శుక్ర	కుజ	సూర్య	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	సూర్య	శుక్ర	బుధ	చంద్ర
శని	బుధ	చంద్ర	శని	గురు	కుజ	సూర్య	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ

చంద్ర, గురు, శుక్రహోరలు శుభఫలమును, బుధ, కుజహోరలు మధ్యమఫలమును, సూర్య, శనిహోరలు అధమ ఫలమును ఇచ్చును. చంద్ర, గురు, శుక్ర హోరలయందు రాహుకాలముగా నుండినను కార్యానుకూలముగా నుండును. క్షీణ చంద్రుడు, పాపసహిత బుధుడు వీరుపాపులు అని తెలియవలసి యున్నది.

ఇటులనే తిథి, నక్షత్ర, యోగ, కరణములు కూడా సూర్య చంద్ర గమన, స్థితి, వైషమ్యముల చేతను, చంద్రస్థితి, గమనాదులచేతను, సూర్యచంద్రగతి స్థిత్యాదులచేతను, సూర్యచంద్రుల స్ఫుటరీతిచేతను యేర్పడుచున్నవి. ఇటుల పంచాంగము యేర్పడి యున్నది.

విశేషము : సూర్యుడు ద్వాదశరాశ్యాత్మక భచక్రమును పూర్ణముగా చుట్టివచ్చుటచేత 360 దినములు, 12 మాసములు గల ఒక సంవత్సరము యేర్పడుచున్నది. ఇట్టి సంవత్సరములు 4,32,000 సంవత్సరముల పరిమితి గల కాలము కలియుగము, 8,64,000 సంవత్సరముల పరిమితి గల కాలము ద్వాపరయుగము, 12,96,000 సంవత్సరముల పరిమితి కాలము త్రేతాయుగము, 17,28,000 సంవత్సరముల పరిమితి కాలము కృతయుగము, ఈ నాలుగు యుగముల పరిమాణకాలము మొత్తము 43,20,000 సంవత్సరములు. ఇట్టి పరిమాణము గల కాలమును మహాయుగము అని చెప్పుచున్నారు.

ఇట్టి మహాయుగములు 71 అయిన కాలమును ఒక మనువు పరిపాలించుచున్నాడు. దానిని మన్వన్తరము అనుచున్నారు. ఇట్టివి 14 మన్వంతరముల కాలము సృష్టికర్తయగు బ్రహ్మదేవునకు ఒక పగలు అగుచున్నది. ఇటుల బ్రహ్మ యొక్క పగటి కాలము వెయ్యి మహాయుగములు (అనగా 432,00,00,000 సంవత్సరములు). ఇది ఉదయకల్పము అనియు ఇంత పరిమాణము గల రాత్రి కాలమును క్షయకల్పమనియు వ్యవహరించుచున్నారు.

1. ఉదయకల్పము అనగా ప్రపంచ రచనాకాలము (పగటి కాలము) 2. క్షయకల్పము అనగా బ్రహ్మ నిద్రించుకాలము (రాత్రికాలము). ఈ రెండు కల్పముల యొక్క పరిమితి కాలము 864,00,00,000 సంవత్సరములు. ఇట్లు ఉదయ క్షయకల్పములు రెండును సృష్టికర్తయగు బ్రహ్మకు అహోరాత్రమగుచ్నుది. అనగా బ్రహ్మకు ఒకదినము. ఇట్టి 360 దినములు బ్రహ్మకు ఒక సంవత్సరమగుచున్నది.

ఇట్టి సంవత్సరములు నూరు (శత సంవత్సరములు) బ్రహ్మకు ఆయుర్భాగ్యము కలిగి యున్నది. అనాదియగు కాలమునందు ఒక సంకేతము ననుసరించి ఈ చతుర్ముఖ బ్రహ్మను 7వ బ్రహ్మగా చెప్పుచున్నారు. శ్రీ భారతమున శాన్తిపర్వమున వేదవ్యాసులవారు

వివరించినట్లు అఖిల హేయప్రత్యనీక కల్యాణ గుణాకరుండును, అఖిలవేదవేదాన్త వేద్యుండును, అఖిల చరాచర సృష్టిస్థితి లయకర్తయునగు శ్రీమన్నారాయణుని సంకల్పము వలన 1. మానవ జన్మ 2. చాక్షుష జన్మ 3. వాచిక జన్మ 4. శ్రావణ జన్మ 5. నాసిక జన్మ 6. అండజన్మ గల ఆరుగురు సృష్టికర్తలు బ్రహ్మలు అనాదికాలంలో ఒక సంకేతకాలం నుంచి ఇప్పటికి గతించినారు.

ఇప్పుడు సప్తమ జన్మయగు (పద్మభూః) నాభికమలమున జన్మించిన చతుర్ముఖుడు సృష్టి కర్తృత్వమును స్వీకరించియున్నాడు. ఈ బ్రహ్మకు ఆయుర్భాగ్యమగు నూరు సంవత్సరములలో యేబది సంవత్సరములు గడచినవి. (దీనిని పూర్వపరార్థము అనుచున్నారు). ఇప్పుడు ద్వితీయ పరార్థము ప్రారంభమైనది. అనగా 51వ సంవత్సరము ప్రారంభమైనది. ఆ ప్రథమ సంవత్సరములో ప్రథమమాసము, ప్రథమపక్షము, ప్రథమ దినము జరుగుచున్నది. ఆ ప్రథమదినములో పగటికాలములో (ద్వితీయయామమున తృతీయ ముహూర్తము నందు) 13 ఘడియల 42 విఘడియల కాలము గతించినది.

ఈ సమయములోపల 1.స్వాయంభువ 2.స్వారోచిష 3.ఉత్తమ 4.తామస 5.రైవత 6.చాక్షుష అను నామధేయములు గల 6 గురు మనువులు ఒక్కొక్కరు 71 మహాయుగముల కాలమును పరిపాలించి గతించినారు. ఇప్పుడు 7వ మనువు అగు వైవస్వత మనువు పరిపాలించుచున్నాడు. ఈ వైవస్వతమనువుకు ఆయుర్భాగ్యముగా నేర్పడియున్న 71 మహాయుగముల కాలములో 28వ మహాయుగములో కలియుగము నడచుచున్నది. 4,32,000 సంవత్సరముల పరిమాణముగల ఆ కలియుగములో వర్తమానమున ఈ సంవత్సరము ప్రారంభమగుచున్నది- అని కాలవిజ్ఞాన సంపన్నులగు మహాశయులు శాస్త్రైకదృక్కులై తెలుసుకొని యున్నారు. ప్రాచీనులగు మన పూర్వులు అంతర్ముఖులై నియమ నిష్ఠాగరిష్ఠులై పరమేశ్వరోపాసన మొనరించి సర్వజ్ఞులగుటయే గాక వారి విజ్ఞానమును శాస్త్రములయందు నిక్షేపించి అర్వాచీనులగు మన పూర్వుల ద్వారా మనకందజేయుటచే నీ విజ్ఞానమును బడయగలుగుచున్నామని మనము సంతోసించవలసి యున్నది.

అధికమాసాది విజ్ఞానము

చాంద్రమాసము నందు యే మాసములు సూర్యుని సంక్రమణము లేక యున్నవో అనగా సౌరమాసము ప్రారంభము కానేరదో, మాసము యొక్క శుక్లపాడ్యమి మొదలు అమావాస్య వరకు సూర్యుడున్న రాశికి చలనములేదో ఆ మాసము అధికమాసముగా తెలియనగును.

చాంద్రమాసము నందు యే మాసమునందు సూర్యుడు రెండురాశుల యందు ప్రవేశించునో, అనగా రెండు సంక్రమణములుండునో ఆ మాసము క్షయ మాసముగా తెలియదగినది. దానిని రెండు మాసములుగా వ్యవహరించుచున్నారు.

సంక్రాన్తి శూన్యమగు మాసము అధికమాసము.

సంక్రాన్తి ద్వయముతో కూడిన మాసము క్షయమాసము.

అధికమాసము: పూర్వ అధికమాసము మొదలు ముప్పది మాసములకు పైన 8వ మాసముగాని, 9వ మాసముగాని రాగలదు.

క్షయమాసము: 141 సంవత్సరములకుగాని 19 సంవత్సరములకు గాని రాగలదు. అధికమాసమువలె స్వల్పకాలమున రానేరదు. మరియు నా క్షయమాసము కార్తీకమాసముగాని, మార్గశిర మాసముగాని, పుష్యమాసముగాని కాగలదు. ఇతర మాసములు క్షయమాసములు కానేరవు.

యే సంవత్సరము నందు క్షయమాసము వచ్చుచున్నదో, ఆ క్షయమాసమునకు పూర్వము నందు ఒక అధికమాసమున్నూ పరమునందు ఒక అధికమాసమున్నూ తప్పక రాగలవు అని తెలియవలెను.

సంక్రమణ పుణ్యకాల విజ్ఞానము

1. మేషరాశి యందు సూర్యుడు ప్రవేశించిన సంక్రమణమునకు విషువమని పేరు. ఈ సంక్రమణమునకు పూర్వము 10 ఘడియలకాలము, పరమునందు 10 ఘడియల కాలము, విషువ పుణ్యకాలము. ఆ పుణ్యకాలమునందు స్నానదానములు చేయుట పుణ్యముగా భావించవలెను.

2. వృషభమునందు	సంక్రమణమునకు	విష్ణుపదమని పేరు	:	పూర్వము నందు 16 ఘడియలు పుణ్యకాలము
3. మిథునమందు	సంక్రమణమునకు	షడశీతియని పేరు	:	పరము 16 ఘడియలు

4.	కటకమునందు	సంక్రమణమునకు	అయనమని పేరు :	పూర్వము	30 ఘడియలు
5.	సింహమునందు	సంక్రమణమునకు	విష్ణుపదమని పేరు :	పూర్వము	16 ఘడియలు
6.	కన్యయందు	సంక్రమణమునకు	షడశీతి యని పేరు :	పరము	16 ఘడియలు
7.	తులయందు	సంక్రమణమునకు	విషువమని పేరు :	పూర్వము	15 ఘడియలు, పరము 15 ఘడియలు
8.	వృశ్చికమునందు	సంక్రమణమునకు	విష్ణుపదమని పేరు :	పూర్వము	16 ఘడియలు
9.	ధనుస్సుయందు	సంక్రమణమునకు	షడశీతి యని పేరు :	పరము	16 ఘడియలు
10.	మకరమునందు	సంక్రమణమునకు	అయనమని పేరు :	పరము	40 ఘడియలు
11.	కుంభమునందు	సంక్రమణమునకు	విష్ణుపదమని పేరు :	పూర్వము	16 ఘడియలు
12.	మీనమునందు	సంక్రమణమునకు	షడశీతి యని పేరు :	పరము	16 ఘడియలు

ఈ విష్ణుపద, షడశీతి, విషువ, అయన అను నామములుగల సూర్యసంక్రమణ పుణ్యకాలములలో ఉత్తరోత్తరము పుణ్యమధికముగా తెలియవలెను.

కృష్యారంభమునకు యుక్తకాలము

శ్లో॥ మైత్రార్కత్రయరోహిణీ వసుమఘా దస్రోత్తరాంత్యాసురే ష్వాద్యార్కజ్ఞకవేర్దినేషు శుభదోమధ్యస్తు చాంద్రేదినే ।
త్వక్త్వారిక్తదినాని దగ్ధదివసాన్దర్శావమావైధృతి వ్యాఘాతవ్యతిపాతవిష్టిదివసాన్ శేషాః కృషౌ శోభనాః ॥

– *(జ్యోతిషఫలాభిధర్శిని)*

తా॥ అనూరాధ, హస్త, చిత్ర, స్వాతి, రోహిణి, ధనిష్ఠ, మఖ, అశ్విని, ఉత్తరఫల్గుని, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర, రేవతి, మూల – ఈ నక్షత్రములును, భాను, భౌమ, బుధ, శుక్రవారములును, భూమి దున్నుట కారంభించుటచేత శుభము గలుగుననియును, సోమవారము మధ్యమమనియును, రిక్తతిథులును, దగ్ధతిథులును, పాడ్యమియును, అమావాస్యయును, అవమయును, వైధృతి, వ్యాఘాత, వ్యతీపాతయోగములును విష్టిని (భద్రవాకరణమును) అనువానిని విడిచిపెట్టి, మిగిలిన దినములయందు కృషిని చేయుటకు నూతనముగా ప్రవేశించుటచేత శుభములు గలుగును.

ఏరువాకకు యుక్తకాలము

శ్లో॥ శూర్పారేందుమఘాదితీ విధిహయశ్రీశత్రయత్ర్యుత్తరక్రవ్యాదాంత్యసమీరమిత్రగురుషు క్ష్మాజార్యతీక్ష్ణ త్విషామ్ ।
వారే స్యాద్ధలకర్మ గోంత్యయుగకన్యాచాపకీటే శుభం తౌలీనక్రఘటాజకర్కిహరిషు ప్రాణఘ్నసస్యక్షయౌ ॥
చోరత్రాపపశుఘ్న దాహభుజగత్రాసా భవేయుః క్రమాత్ ॥

తా॥ విశాఖ, హస్త, మృగశిర, మఖ, పునర్వసు, రోహిణి, అశ్విని, శ్రవణం, ధనిష్ఠ, శతభిషం, ఉత్తర, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర, మూల, రేవతి, స్వాతి, అనూరాధ, పుష్యమి – ఈ 18 నక్షత్రములయందును, కుజ, గురు, భానువారముల యందును, వృషభము, మీనము, మిథునము, కన్య, ధనుస్సు, వృశ్చికము ఈ లగ్నముల యందును కృషి కర్మ నారంభించుటచేత నానా విధములయిన శుభఫలములు గలుగును. తులాలగ్నము నందు కృషి కర్మ నారంభించిన ప్రాణహాని గలుగును. మకరమునందారంభించిన సస్యనాశనమును, కుంభమునందారంభించిన చోరభయమును, మేషము నందారంభించిన పశుహానియు, కర్కాటకము నందారంభించిన దహనమును, సింహమందారంభించిన యెడల సర్పముల వలన మనుష్యులకు భయమును గలుగునని తాత్పర్యము.

చెఱకు, అరటి, మామిడి చెట్లు వేయుటకు యుక్తకాలము

శ్లో॥ రేవత్యుత్తర రోహిణీ గురుకరాదిత్యేషు నక్తంచ రే వాయౌ వారుణ వాజినోశ్చ శశిజేంద్వార్యేషు వారేషు చేత్ ।
వృక్షస్థాపన బీజవాపనహల ప్రారంభకార్యే శుభం కన్యాకర్కియుగోక్షిమీనమకరే సంపూర్ణ ధాత్రీఫలమ్ ॥

తా॥ రేవతి, ఉత్తర, రోహిణి, పుష్యమి, హస్త, పునర్వసు, మూల, స్వాతి, శతభిషం, అశ్విని – ఈ పది నక్షత్రములును, గురు, బుధ, సోమవారములును, కన్యా, కర్కట, మిథున, వృషభ, మీన, మకర రాశులును అన్ని విత్తనములు నాటుటకు, కృషికర్మ నారంభించుటకు, విత్తనములు చల్లుటకు ప్రశస్తము లయినవి. పై చెప్పబడిన కార్యములను ముహూర్తములు చూచి ప్రారంభించిన సంపూర్ణముగా సకల సస్యములు ఫలించును.

ఉల్లితోట వేయుటకు యుక్తకాలము

శ్లో॥ రేవత్యశ్వినిమైత్రవాయువరుణాదిత్యేంద్రవిష్ణిజ్యమూ లార్కార్యేందుషు భానుసోమగురువారే ష్వేవ వృద్ధిప్రదమ్ ।
పూర్ణాయాం మృగమీనకర్కటధనుః కుంభేషు చార్కోదయే స్థాప్యం గృంజనముక్తమాహురితి వాసిష్ఠాత్రిగార్గ్యాదయః ॥

తా॥ రేవతి, అశ్విని, అనూరాధ, స్వాతి, శతభిషం, పునర్వసు, పుష్యమి, ఉత్తర, హస్త, జ్యేష్ఠ, శ్రవణము, మూల, మృగశీర్ష – ఈ పదమూడు నక్షత్రములును ఆది, గురు, సోమవారములును, పంచమీ, దశమి, పూర్ణిమా తిథులున్ను మకర, మీన, వృశ్చిక, ధనుః కుంభములు – ఈ లగ్నములును ఉల్లి విత్తనములు పాతి పెట్టుటకు మేలని వశిష్ఠాది మహామునులు చెప్పిరని తాత్పర్యము.

శెనగవిత్తనము మొదలగునవి చల్లుటకును, విత్తనములు కట్టకట్టుటకును యుక్తకాలము

శ్లో॥ మూలాత్ర్యుత్తర వైష్ణవేంద్వదితివస్వంత్యాజ మైత్రానిలే ష్వేవం కర్కిధనుర్ఘట స్థిరగృహేష్వాహుశ్చ వారే శుభే ।
బీజవాపనమన్వహం చణక గోధూమాఢకానాం శుభం మూలాత్ర్యుత్తర మైత్ర శూర్పమఘ విష్ణంత్యేజ్యభే బంధనమ్ ॥

తా॥ మూల, ఉత్తర, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర, శ్రవణము, మృగశిర, పునర్వసు, ధనిష్ఠ, రేవతి, రోహిణి, అనూరాధ, స్వాతి – ఈ 12 నక్షత్రములయందును, **కటకము, ధనుస్సు, తుల, వృషభము, సింహము, వృశ్చికము, కుంభము** ఈ లగ్నములయందును, **బుధ, గురు, శుక్రవారముల** యందును **శెనగ, గోధుమ, కందులు,** ఈ విత్తనములు చేలయందు చల్లుటచేత అధికముగా ఫలించునని యెరుంగవలయును. మరియు **మూల, ఉత్తర, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర, అనూరాధ, విశాఖ, మఖ, శ్రవణము, రేవతి, పుష్యమీ –** ఈ పది నక్షత్రములయందు నానాజాతి విత్తనములను మూటలు కట్టిపెట్టుటచే నానా విధములగు శుభములు గలుగునని తాత్పర్యము.

మౌఢ్యమందు జేయతగని కార్యములు

గురు, శుక్రులలో నెవరయినను అస్తంగతుఁడగుచుండగా బావి, కొలను, చెరువు త్రవ్వుట, యాగము గమనము, క్షురకర్మ, దేవతా ప్రతిష్ఠ, వివాహోపనయనములు, విద్యారంభము, నూతన గృహారంభము, కర్ణవేధ, మహాదానములు, వనములు స్థాపించుట, పుణ్యతీర్థములు సేవించుట, నూతన మంత్రానుష్ఠానము చేయుట, పట్టాభిషేకములు మొదలయిన సమస్త శుభకర్మములు చేయుట వర్జింపవలయును. వివాహాది శుభకార్యములు క్షయమాసాధిక మాసములయందు కూడా చేయగూడదు.

మౌఢ్యమందు జేయతగిన కార్యములు

ఆశ్లేషా, జ్యేష్ఠా, మూలాది గండనక్షత్రముల శాంతులకును, రోగసంబంధమైన జపహోమాది శాంతులకును, గ్రహశాంతికిని, అభిషేకము, సమస్తవ్రతములు, ఉత్పాతదోషములు మొదలగువాని శాంతులకును మాస ప్రయుక్తములగు పుంసవనాది కార్యములకును గురు శుక్రమౌఢ్యములు దోషములు కానేరవు.

వాస్తు కర్తరీ విజ్ఞానము

సూర్యుడు భరణీ నక్షత్రము యొక్క మూడు, నాలుగు పాదములయందు సంచరించుచుండగాను, **కృత్తికా** నక్షత్రము 1,2,3,4 పాదములయందు సంచరించుచుండగాను, **రోహిణీ** నక్షత్రము యొక్క మొదటి పాదమునందు సంచరించుచుండగాను, ఆ కాలము కర్తరీ యను పేరుతో వ్యవహరింపబడుచున్నది.

కర్తరియందు జేయతగని కార్యములు

కర్తరియందు చెట్లు నఱకుట, నారతీయుట, కృష్యారంభము చేయుట, విత్తనములు వేయుట, భూమిని త్రవ్వుట, క్రొత్త గ్రామమును కట్టుట, గృహమును కట్టుట, క్షౌరము చేసికొనుట, తోటలు వేయుట, చెరువులు, బావులు త్రవ్వుట క్రొత్తబండి నెక్కుట ఇట్టి కార్యములు చేయఁగూడదు.

కర్తరియందు జేయతగిన కార్యములు

శ్లో ॥ మౌంజీబంధే వివాహే చ ప్రవేశే యజ్ఞకర్మణి ।
భరణీ కృత్తికా చైవ న దోషో మంటపాదిషు ॥

తా॥ కర్తరియందు ఉపనయనము, వివాహము, గృహప్రవేశము, యజ్ఞము, మంటపాదులు గట్టుట ఇట్టి కార్యములు చేయవచ్చును అని కొందరి అభిప్రాయము.

ఆయా మాసములయందు శుభకార్యములకు వర్జించదగు తేదీలు

చిత్రి ౬-౧౫, వైయ్యాశి ౭-౧౬-౧౭, ఆని ౧-౬, ఆడి ౨-౧౦-౨౦, ఆవణి ౨-౯-౨౮, పెరటాశి ౧౬-౨౯, అల్పిశి ౬-౨౦, కార్తికి ౧-౧౦-౧౭, మార్గళి ౬-౯-౧౧, తై ౧-౨-౩-౧౧-౧౭, మాసి ౧౫-౧౬-౧౭, పంగుని ౬-౧౫-౧౭. ఈ తేదులలో పగలు శుభకార్యములు వర్జింపతగినవి. ఇది ద్రావిడాచారము.

జన్మనక్షత్రమందు చేయతగిన కార్యములు

నిషేకము, యాగము, చౌలము, అన్నప్రాశనము, వ్యవసాయము, ఉపనయనము, పట్టాభిషేకము, భూసంపాదనము, అక్షరాభ్యాసము – ఇట్టి కార్యములు చేయవచ్చును.

జన్మనక్షత్రమందు చేయతగని కార్యములు

పుంసవనము, యుద్ధము, సీమంతము, గర్భాధానము, శ్రాద్ధము, క్షౌరము, ఔషదసేవ, ప్రయాణము, వివాహము ఇవి చేయగూడదు. మఱియును స్త్రీలకు వివాహ విషయమందు జన్మనక్షత్రము శ్రేష్ఠమని గ్రంథాంతరమందు జెప్పియుండుట వలన ఈ వివాహ నిషేధము పురుషుని విషయమని తెలియదగినది.

లగ్నముల యందు వదల తగిన కాలము

మేష, వృషభ, ధనుః, కన్యాలగ్నముల ఆదియందు భుజంగమను పేరుతోను, మీన, మకర, కర్కట, వృశ్చికముల కడపట రాహువను పేరుతోను, మిథున, కుంభ, తులా, సింహముల మధ్య భాగమందు గృధ్రమను పేరుతోను లగ్నత్యాజ్యము కలదు. కనుక త్యాజ్యకాలము అరఘడియ దానిని విడువవలయును. మరియు కాలవిధానమందు.

శ్లో ॥ లగ్నస్యాదౌ విషం త్యక్త్వా పశ్చాత్కర్మాణి కారయేత్ ।
తల్లగ్నం వర్జయేద్ధీమాన్ లగ్నస్యాన్తే విషం యది ॥

లగ్నమునకు ఆదియందు విషఘడియలు వచ్చినచో ఆ ఘడియలను మాత్రము త్రోసి శుభకర్మలు చేయవచ్చును. కడపట విషఘడియలు తగిలిన లగ్నమునే విడువవలయును.

నక్షత్ర లక్షణములు

అధోముఖ నక్షత్రములు : భరణి, కృత్తిక, మఘ, విశాఖ, పూర్వాత్రయము. ఆశ్రేష, మూల, వాపీ కూపతటాకాదులకు శుభము.

తిర్యముఖ నక్షత్రములు : అశ్విని, పునర్వసు, హస్త, చిత్ర, స్వాతి, అనూరాధ, జ్యేష్ఠ, రేవతులు – స్తంభ ప్రతిష్ఠాదులకు శుభము.

ఊర్ధ్వముఖ నక్షత్రములు : రోహిణి, మృగశిర, ఆర్ద్ర, పుష్యమి, ఉత్తరాత్రయం, శ్రవణం, ధనిష్ఠ, శతతారలు వృక్ష లతా స్థాపనాదులకు శుభము.

వార, తిథి, నక్షత్ర శూలలు	
తూర్పునకు	**మంగళవారం శుభము.** శని, సోమవారములు పనికిరావు. 23 ఘడియలపై శూల దోషము లేదు. 1,9 తిథులు, జ్యేష్ఠ, ధనిష్ట నక్షత్రములు, తులా, కుంభ లగ్నములు కూడవు.
పడమర	**బుధ, గురువారములు శుభము.** ఆదిత్య, శుక్రవారములు దోషములు. ఈ శూలదోషము 22 ఘడియల తరువాత లేదు. 6,14 తిథులు, పుష్య, రోహిణీ నక్షత్రములు, ధనుస్సు, సింహము లగ్నములు కూడవు.
ఉత్తరము	**ఆది, శుక్రవారములు శుభము.** మంగళ, బుధవారములు దోషము. ఈ దోషము 25 ఘడియలు తరువాత లేదు. 2,10 తిథులు, హస్త, పుబ్బ నక్షత్రములు, వృషభ, కన్యా లగ్నములు కూడవు.
దక్షిణము	**శని, సోమవారములు శుభము.** గురువారము దోషము. ఈ శూల దోషము 22 ఘడియలు తరువాత లేదు. 5,13 తిథులు, శ్రవణం, అశ్వినీ నక్షత్రములు పనికిరావు, మీన, వృశ్చిక లగ్నములు కూడవు.

వధూవర గుణమేళన చక్రము - (వరనక్షత్రము)

వధూ నక్షత్రం	అశ్వి	భ	కృ	కృ	రో	మృ	మృ	ఆర్ద్ర	పున	పున	పుష్య	ఆశ్లే	మ	పు	ఉ.ఫ.	ఉ.ఫ.	హ	చి	చి	స్వా	వి	వి	అనూ	జ్యే	మూల	పూ	ఉషా.	ఉ.షా.	శ్ర	ధ	ధ	శ	పూ.భా.	పూ.భా.	ఉ.భా.	రే
			1	3		2	2		3	1					1	3		2	2		3	1					1	3		2	2		3	1		
అశ్విని	28	33	28	18	21	22	26	17	18	22	31	27	21	26	17	11	9	13	22	26	22	19	26	15	13	27	24	26	24	21	21	15	16	14	24	26
భరణి	34	28	29	19	22	15	18	26	26	30	23	24	21	19	28	21	19	6	14	29	22	19	17	19	20	20	27	28	26	10	10	20	24	22	16	28
కృత్తిక 1	27	27	28	17	9	15	19	20	21	25	26	23	17	21	22	15	15	18	27	15	19	16	20	26	24	19	14	15	10	25	25	27	19	17	19	11
కృత్తిక 3	18	18	19	28	19	25	16	17	18	22	23	20	19	23	24	21	21	23	22	10	14	21	25	31	20	13	9	14	10	23	29	31	23	20	22	14
రోహిణి	23	23	10	19	28	36	27	23	23	27	26	13	12	26	28	25	26	20	19	15	9	16	30	24	14	20	11	17	18	20	26	24	30	27	26	19
మృగశిర 2	22	13	15	27	34	28	20	25	23	26	19	22	21	17	25	23	27	13	10	25	17	23	22	25	15	11	18	21	24	13	19	27	29	26	17	27
మృగశిర 2	27	18	21	18	25	20	28	33	31	19	10	15	24	20	28	30	34	21	14	27	19	14	11	13	23	18	24	20	25	12	13	21	23	27	17	27
ఆర్ద్ర	19	27	21	18	24	26	34	28	25	13	20	13	23	29	22	24	24	27	20	27	20	13	17	4	16	27	27	22	22	17	18	11	13	19	27	27
పునర్వసు 3	19	26	22	19	23	24	32	24	28	16	23	16	22	27	21	23	24	25	18	27	21	13	20	5	13	26	27	27	23	17	18	11	17	19	27	28
పునర్వసు 1	21	28	23	20	24	25	19	10	14	28	35	28	15	20	14	18	18	20	20	27	20	19	26	10	8	20	21	28	27	21	12	7	11	17	25	25
పుష్యమి	30	21	26	23	24	17	10	18	21	35	28	30	18	14	23	26	27	12	11	26	21	20	19	22	17	11	22	26	25	13	4	14	18	24	18	27
ఆశ్లేష	25	23	22	19	12	21	13	12	15	28	28	28	15	15	17	20	20	26	25	11	16	15	20	26	22	16	8	12	13	27	18	18	12	18	20	12
మఖ	21	21	17	18	11	19	22	22	21	16	18	16	28	30	26	16	16	22	25	11	17	24	26	34	24	21	11	5	4	18	24	25	18	17	18	12
పుబ్బ	27	19	21	22	25	17	20	28	27	22	16	16	30	28	34	24	22	8	11	25	19	26	24	24	19	19	27	21	18	4	11	19	24	23	16	24
ఉ.ఫల్గుని 1	18	27	22	23	27	25	28	21	21	16	25	18	26	34	28	18	16	14	17	26	17	24	32	19	10	27	28	22	20	11	18	12	16	15	26	24
ఉ.ఫల్గుని 3	13	21	16	21	25	23	30	23	23	19	28	21	17	25	19	28	25	24	16	25	16	18	27	13	15	28	29	26	25	16	16	10	14	18	29	27
హస్త	11	20	16	21	26	26	33	23	23	19	28	21	17	22	17	26	28	27	19	26	17	19	26	12	14	26	27	23	24	19	19	7	14	19	27	27
చిత్త 2	13	6	19	25	20	12	19	26	24	20	12	26	23	9	15	24	27	28	20	19	26	28	11	25	28	13	21	17	19	18	18	24	18	22	11	21
చిత్త 2	22	15	28	23	20	12	13	20	18	20	12	26	25	10	17	17	20	21	28	27	34	24	7	21	28	13	21	25	27	26	20	26	20	15	4	13
స్వాతి	27	29	17	12	16	27	27	26	26	28	28	15	13	25	25	25	27	21	28	28	20	10	23	18	23	26	18	22	23	27	21	20	25	19	20	13
విశాఖ 3	22	22	20	15	10	8	19	21	21	22	21	19	17	19	18	17	18	27	34	18	28	18	17	21	28	21	13	17	17	32	26	26	22	16	13	5
విశాఖ 1	16	16	14	19	14	22	13	14	14	19	18	15	21	23	21	18	19	28	23	8	17	28	27	31	23	17	9	12	12	27	27	26	22	21	18	9
అనూరాధ	24	14	19	24	27	20	11	16	21	26	18	21	24	20	29	26	27	12	7	22	17	28	28	31	16	14	22	25	26	12	12	22	24	24	18	27
జ్యేష్ఠ	12	18	24	29	22	22	13	3	6	10	20	26	31	23	16	13	12	25	20	17	20	31	30	28	15	17	17	20	20	25	25	18	11	9	21	21
మూల	12	20	24	19	13	14	21	15	12	8	17	24	25	19	9	13	13	27	27	21	27	24	26	16	28	27	25	15	15	21	25	21	11	17	25	27
పూ.షా.	27	20	19	13	20	12	18	26	26	23	13	17	21	19	27	27	26	11	11	26	19	18	18	19	27	28	34	24	23	8	15	22	29	32	23	32
ఉ.షా. 1	25	27	14	8	11	18	24	26	26	23	24	9	11	27	28	28	27	20	20	19	12	11	25	19	25	34	28	18	15	15	22	22	28	31	32	23
ఉ.షా. 3	28	29	16	14	17	22	20	22	22	27	28	13	6	22	23	26	25	17	24	23	16	14	28	22	16	25	19	28	25	25	17	17	23	30	32	23
శ్రవణం	27	26	13	10	17	26	23	21	23	28	26	15	17	18	20	23	25	18	25	23	16	14	28	23	17	25	15	24	28	30	20	18	23	32	31	24
ధనిష్ఠ 2	20	10	26	23	20	12	8	17	17	22	13	28	18	5	12	16	18	16	24	26	30	28	14	28	21	9	16	25	21	28	18	23	21	26	15	22
ధనిష్ఠ 2	20	11	26	30	27	19	10	19	19	14	5	20	25	11	19	17	21	18	19	22	25	28	12	26	29	16	13	18	21	20	28	33	28	18	7	14
శతభిషం	15	21	28	32	25	25	18	10	10	7	15	20	26	20	13	11	8	26	26	19	26	26	21	19	22	23	23	18	18	25	33	28	19	9	17	16
పూ.భా. 3	18	25	20	24	31	31	24	17	17	13	20	14	19	25	17	15	17	18	19	28	21	21	27	12	15	30	29	24	25	20	27	19	28	18	23	20
పూ.భా. 1	14	21	16	19	26	26	25	18	18	18	25	18	16	22	14	16	18	19	12	20	14	21	27	11	15	31	30	28	30	25	17	7	16	28	33	30
ఉ.భా.	24	15	18	21	25	17	16	25	27	26	19	20	17	15	25	27	26	9	3	19	12	19	20	22	24	22	31	29	29	14	6	16	21	33	28	34
రేవతి	25	24	11	14	17	26	25	24	25	24	27	13	12	22	22	24	26	20	13	11	5	12	27	22	27	30	21	19	22	22	14	16	18	29	33	28

బ్రాహ్మణులకు గ్రహమైత్రియును, క్షత్రియులకు గణకూటమును, వైశ్యులకు రాశికూటము లేక స్త్రీ దీర్ఘ కూటము, శూద్రులకు యోనిపొంతనము శుభముగా నుండి 18 గుణములపైన వచ్చినచో వివాహమునకు అధిక శుభం. ఏకగణం శుభం. దేవ మనుష్యగణములు మధ్యమం-దేవ రాక్షస గణములు వైరం - రాక్షస మనుష్యగణములు మరణము "మనుష్య రాక్షసయోః వివాహః నకార్యః".

వధూవరుల పొంతనములు

నామాద్యక్షరములు				నక్షత్రము	పాదము	రాశులు	రాశ్యాధి పతులు	౧ గణము	౨ జంతువులు	౩ నాడి	౪ రజ్జు
చూ	చే	చో	ల	అశ్విని	4	మేషం	కుజ	దేవ	గుఱ్ఱం	ఆది	పాద
లీ	లూ	లే	లో	భరణి	4	మేషం	కుజ	మను	ఏనుగు	మధ్య	కటి
అ	ఈ	ఉ	ఏ	కృత్తిక	1-3	మే-వృష	కు-శు	రాక్షస	మేక	అంత్య	ఉదర
ఓ	వా	వీ	వూ	రోహిణి	4	వృషభం	శుక్ర	మను	పాము	అంత్య	కంఠ
వే	వో	కా	కి	మృగశిర	2-2	వృష-మిథు	శు-బు	దేవ	పాము	మధ్య	శిరస్సు
కూ	ఖ	జ	ఛ	ఆర్ద్ర	4	మిథునం	బుధ	మను	కుక్క	ఆది	కంఠ
కే	కో	హా	హీ	పునర్వసు	3-1	మిథు-కట	బు-చం	దేవ	పిల్లి	ఆది	ఉదర
హూ	హే	హో	డా	పుష్యమి	4	కటకం	చంద్ర	దేవ	మేక	మధ్య	కటి
డి	డూ	డే	డో	ఆశ్లేష	4	కటకం	చంద్ర	రాక్షస	పిల్లి	అంత్య	పాద
మా	మీ	మూ	మే	మఖ	4	సింహం	రవి	రాక్షస	ఎలుక	అంత్య	పాద
మో	టా	టీ	టూ	పుబ్బ	4	సింహం	రవి	మను	ఎలుక	మధ్య	కటి
టే	టో	పా	పీ	ఉత్తర	1-3	సింహం-కన్య	రవి-బు	మను	గోవు	ఆది	ఉదర
పూ	ష	ణ	ఠ	హస్త	4	కన్య	బుధ	దేవ	ఎనుము	ఆది	కంఠ
పే	పో	రా	రీ	చిత్ర	2-2	కన్య-తుల	బు-శు	రాక్షస	పులి	మధ్య	శిరస్సు
రూ	రే	రో	త	స్వాతి	4	తుల	శుక్ర	దేవ	దున్న	అంత్య	కంఠ
తి	తూ	తే	తో	విశాఖ	3-1	తుల-వృశ్చి	శు-కు	రాక్షస	పులి	అంత్య	ఉదర
నా	నీ	నూ	నే	అనూరాధ	4	వృశ్చికం	కుజ	దేవ	జింక	మధ్య	కటి
నో	యా	యి	యూ	జ్యేష్ఠ	4	వృశ్చికం	కుజ	రాక్షస	జింక	ఆది	పాద
యే	యో	బా	బీ	మూల	4	ధనుస్సు	గురు	రాక్షస	కుక్క	ఆది	పాద
బూ	ధా	భా	ఢా	పూ.షా.	4	ధనుస్సు	గురు	మను	కోతి	మధ్య	కటి
బే	బో	జా	జీ	ఉ.షా.	1-3	ధను-మక	గు-శని	మను	ముంగిస	అంత్య	ఉదర
జూ	జే	జో	ఖా	అభిజిత్		మకరం	శని	0	ముంగిస	0	0
ఖీ	ఖూ	ఖే	ఖో	శ్రవణం	4	మకరం	శని	దేవ	కోతి	అంత్య	కంఠ
గా	గీ	గూ	గే	ధనిష్ఠ	2-2	మక-కుంభ	శని-శని	రాక్షస	సింహం	మధ్య	శిరస్సు
గో	సా	సీ	సూ	శతభిషం	4	కుంభం	శని	రాక్షస	గుఱ్ఱం	ఆది	కంఠ
సే	సో	దా	దీ	పూ.భా.	3-1	కుంభ-మీన	శ-గురు	మను	సింహం	ఆది	ఉదర
దు	శం	ఛా	థా	ఉ.భా.	4	మీనం	గురు	మను	గోవు	మధ్య	కటి
దే	దో	చా	చీ	రేవతి	4	మీనం	గురు	దేవ	ఏనుగు	అంత్య	పాద

కృష్ణ - మృగ 3, హృష్ణ-స్వాతి ౧, శ్రీధరః-చిత్త ౪, క్షేత్రపాల-హస్త ౨, జ్ఞాన-ఆర్ద్రా ౩, భీమ-మూల ౩, భైరవ-పూ.షా. ౩, బ్రహ్మ-చిత్ర ౩-౪, ద్రోణ-స్వాతి ౧, ప్రభాకర-చిత్ర ౩-౪, ప్రహ్లాద-చిత్ర ౩-౪, ప్రాణ-ఉత్తర ౩, ద్రౌపది-స్వాతి ౩ - ఇవి నామ నక్షత్రములు

ఈ వధూవరుల పొంతనములు జన్మనక్షత్రముల ననుసరించి చూచుట యుక్తముగా భావించవలెను. జన్మ నక్షత్రములు లభించనప్పుడు నామ నక్షత్రములను ఉపయోగించవచ్చును. 30 సంవత్సరములకు పైన నామనక్షత్రములు ఫలదాయకములు అని శాస్త్రములు పక్షాంతరముగ చెప్పుచున్నవి. గాన వధూవరులను గూర్చి జన్మనక్షత్రములే పూర్తిఫలము లిచ్చును. నామనక్షత్రములైనను మానవుల అదృష్టానుసారముగా నామములేర్పడి నందువలన నక్షత్రము లేర్పడుచున్నవిగాని, వేరుకాదు అని విచారించి పెద్దలు ఆ నామనక్షత్రములకు ఉపయోగమును చెప్పిరి.



వివాహ ప్రకరణము

వివాహానంతరము చేయతగని కార్యములు

శ్లో॥ కర్ణవేధన మౌంజ్యాది తీర్థయాత్రాది వేశ్మని । వ్రతోద్యాపనకర్మాణి నిందితాని మహర్షిభిః ॥

కుటుంబమునందొకరికి వివాహము జరిగిన ఆరు మాసములలోగా చెవులు కుట్టుట, ఉపనయనము, తీర్థయాత్ర, వ్రతములు, ఉద్యాపనము మొదలైన కార్యములు పనికిరావు.

వివాహ చక్రము - ఫలములు

ఈశాన్యం సకల సంపదలు	తూర్పు శుభము	ఆగ్నేయం వంశహాని
ఉత్తరం ధనము ధాన్యము	మధ్య దంపతులకు మరణం	దక్షిణం వైధవ్యం
వాయవ్యం స్త్రీ వ్యభిచారిణి	పశ్చిమం ఋణం, వ్యాధి	నైఋతి కులవృద్ధి

రేఖాస్తూర్ధ్వముఖాశ్చతస్ర ఉదితా, స్తద్వచ్ఛతిర్యఙ్ముఖాః
చక్రం స్యాన్నవకోష్ఠకం పరిణయేసూర్యాద్విధోర్భాంతకమ్ ।
మధ్యేప్రాగనలాది దిక్షువిలి ఖేత్రీణి క్రమాత్రీణి వై
తన్మధ్య స్థితికోష్ఠగ త్రయగతం హంత్యాశు తౌదంపతీ ॥
ప్రాగాద్యష్ట సుతత్రమాదతి శుభం తద్వంశ హానింతతో
వైధవ్యంకులవర్ధనం బహురుణవ్యాధి స్త్రియం జారిణీమ్ ॥
ధాన్యార్థేఽఖిల సంపదశ్చ కురుతేవైవాహికం చాంద్రభం
దైవం చక్రకదంబ మద్రిపతినా శ్రీనందినే భాషితమ్ ॥



తా॥ నిడువుగా నాలుగు రేఖలును, అడ్డముగా నాలుగు రేఖలును లిఖింపగా తొమ్మిది గడులుగల వివాహ చక్రమేర్పడును. ఆ చక్రమునందు సూర్యుడున్న నక్షత్రము మొదలుకొని, మధ్యం, ప్రాక్, ఆగ్నేయాది క్రమముగా గడికి మూడు నక్షత్రముల చొప్పున 9 గడులకు (9X3=27) నక్షత్రములు లిఖించవలయును. అప్పుడు చంద్రుడున్న నక్షత్రము అనగా వివాహ ముహూర్త కాలికి చంద్ర నక్షత్రము, యే దిక్కున గడిలో నున్నదో తెలుసుకొనవలయును. ఆ దిక్కున ఏ ఫలము ఈ ఫల చక్రమున చూపబడినదో చూడుము. అది శుభఫలమేని, ఆ నక్షత్రమున వివాహము శుభప్రదము. ఈ చక్రమును, ఫలములను శివుడు నందికేశ్వరునకు చెప్పినాడు అని కాళిదాసు చెప్పుచున్నాడు.

ఏకనాడీ దోషములేని నక్షత్రములు

శ్లో ॥ అహిర్బుధ్న్య ద్వయేచైవ ప్రాజాపత్యత్రయే తథా ।
కృత్తి పుష్య విశాఖాసు నాడీదోషాన విద్యతే ॥

ఉత్తరాభాద్ర, రేవతి, రోహిణీ, మృగశిర, ఆర్ద్ర, శ్రవణ, పుష్యమి, విశాఖా – ఈ నక్షత్రముల కేకనాడీ దోషములేదు. స్త్రీ పురుషులు కేకనాడీ కూడదు. రాక్షస వధువునకును, మానుష వరునకు వివాహము చేయవచ్చునను ప్రమాణములు.

శ్లో ॥ యదిరక్షోగణో కన్యావరశ్చేన్నృగణోభవేత్, తదోద్వాహో గుణాధిక్యే కార్యస్త్వావశ్యకేసతి।
ద్విద్వాదశేవా నవపంచమేవా షష్ఠాష్టక రాక్షసకన్యకాయాః,
ఏకాధిపత్యే పృథయోస్సుహృత్యే పాణిగ్రహో మంగళమాతనోతి॥

వధూవరులకొకే నక్షత్రమైననూ వివాహము చేయదగిన నక్షత్రములు

రోహిణీ, ఆర్ద్ర, మఘ, విశాఖ, పుష్య, శ్రవణం, రేవతి, ఉత్తరాభాద్ర – ఈ నక్షత్రములు వధూవరులకొకే నక్షత్రమైననూ వివాహము చేయవచ్చును.

అశ్వినీ, భరణి, ఆశ్లేష, పుబ్బ, స్వాతి, అనూరాధ, శతభిషం, మూల – ఇవి మధ్యమములు, మిగిలిన నక్షత్రములొక్కటి యైనచో జాయాపతికి నాశనము కలుగును.

వింశతి (కూట) వర్గములు

దైవజ్ఞులు వివాహప్రకరణమున వధూవరుల పొంతనములను గూర్చి కొందరు వింశతి వర్గములనియు, కొందరు ద్వాదశ వర్గములనియు, కొందరు దశవర్గములనియు, కొందరు అష్టవర్గములనియు, కొందరు షడ్వర్గములు ప్రధానమనియు, కొందరు చతుర్వర్గములు ప్రధానమనియు చెప్పుచున్నారు.

శాస్త్రముల అభిప్రాయము ననుసరించి ఇరువది వర్గములు ఈ క్రింద వివరించబడుచున్నవి. చూడుడు.

వింశతివర్గ నామములు

1. గ్రహమైత్రవర్గము	6. రాశివర్గము	11. దినవర్గము	16. యోగినీవర్గము
2. గణవర్గము	7. మహేంద్రవర్గము	12. జాతివర్గము	17. లింగవర్గము
3. స్త్రీ దీర్ఘ వర్గము	8. గణితగతాయుష్యవర్గము	13. వేదావర్గము	18. భూతవర్గము
4. యోనివర్గము	9. ఆయవర్గము	14. పక్షివర్గము	19. చంద్రయోగవర్గము
5. నాడీవర్గము	10. వశ్యవర్గము	15. రజ్జువర్గము	20. గోత్రవర్గము

1. గ్రహమైత్రవర్గః వివరణము

గ్రహములు	రవికి	చంద్రునకు	కుజునకు	బుధునకు	గురునకు	శుక్రునకు	శనికి
మిత్రులు	చం-కు-గు	ర-బు	ర-చం-గు	ర-శు	ర-చం-కు	బు-శ	బు-శు
సములు	బు	కు-గు-శు-శ	శు-శ	కు-గు-శ	శ	కు-గు	గు
శత్రువులు	శు-శ	లేరు	బు	చం	బు-శు	ర-చం	ర-చం-కు

ఈ చక్రము నైసర్గికమగు (స్వభావసిద్ధమగు) శత్రుత్వమును, మిత్రత్వమును, సమత్వమును తెలియ చేయుచున్నది.

విశేషములు

రాశిచక్రమునందు గ్రహమునకు 2-3-4-10-11-12 స్థానములయందుగల గ్రహములు తాత్కాలిక మిత్రులగుచున్నారు.

1-5-6-7-8-9 స్థానములయందు గల గ్రహములు తాత్కాలిక శత్రువులగుచున్నారు.

నైసర్గిక మిత్రులు తాత్కాలిక మిత్రులయిన, అధి మిత్రులగుచున్నారు.

నైసర్గిక శత్రువులు తాత్కాలిక శత్రువులైన అధి శత్రువులగుచున్నారు.

నైసర్గిక మిత్రులు తాత్కాలిక శత్రువులైనను, నైసర్గిక శత్రువులు తాత్కాలిక మిత్రులైనను సములు అగుచున్నారు.

నైసర్గిక సములు తాత్కాలిక శత్రువులైన, శత్రువులుగానే అగుచున్నారు.

తాత్కాలిక మిత్రులైన మిత్రులుగానే అగుచున్నారు అని తెలియదగియున్నది.

వధూవరులయొక్క జన్మరాశ్యాధిపతులు మిత్రులైనను, ఏకరాశ్యాధిపత్యము కలిగియున్నను శుభప్రదము, శత్రువులైన వధూవరులు పరస్పరము కలహము కలవారగుదురు.

2. గణవర్గః॥

పునర్వసు, పుష్యమి, స్వాతి, హస్త, శ్రవణం, రేవతి, అనూరాధ, మృగశిర, అశ్విని
ఈ తొమ్మిది నక్షత్రములు దేవగణ నక్షత్రములు.

రోహిణి, పుబ్బ, పూర్వాషాఢ, పూర్వాభాద్ర, భరణి, ఆర్ద్ర, ఉత్తర, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర
ఈ తొమ్మిది నక్షత్రములు మనుష్యగణ నక్షత్రములు.

కృత్తిక, ఆశ్లేష, మఖ, చిత్ర, విశాఖ, జ్యేష్ఠ, మూల, ధనిష్ఠ, శతభిషం
ఈ తొమ్మిది నక్షత్రములు రాక్షసగణ నక్షత్రములు.

వధూవరుల నక్షత్రములు ఏకగణమైన ఉత్తమం, దేవ, మనుష్యగణములలో చేరిన మధ్యమం, దేవ, రాక్షసగణములో చేరిన అశుభం, మనుష్య, రాక్షస గణములలో చేరిన మరణం అని తెలియదగినది.

3. స్త్రీ దీర్ఘవర్గః॥ వధూ నక్షత్రమారభ్య వరభంచోర్ధ్వ సంస్థితమ్ । వరభం శుభదం ప్రోక్తమితిదైవవిదాంవరైః ॥

ఫలం తా॥ వధూ నక్షత్రము మొదలు వరనక్షత్రము వరకు లెక్కింపగా ప్రథమ నవకములో చేరియున్న అశుభం, సదాకలహప్రదము అనియు, రెండవనవకములో చేరియున్న మధ్యమఫలము అనియు, మూడవ నవకములో చేరియున్న శుభదాయకము, సుఖదాయకము అనియు దైవజ్ఞులలో కొందరు చెప్పుచున్నారు. మరికొందరు అట్లు లెక్కించుటలో వరనక్షత్రము వధూనక్షత్రము నుంచి 13 నక్షత్రములకు పైనయున్న అత్యంత శుభదాయకమని చెప్పుచున్నారు. మరికొందరు వర నక్షత్రము వధూనక్షత్రమునకు పై సంఖ్యలో నున్న శుభకరమేననియు చెప్పుచున్నారు.

4. యోనివర్గః॥ అశ్విని–శతభిషం: గుఱ్ఱములు, భరణి–రేవతి: యేనుగులు, కృత్తిక–పుష్యమి: మేకలు, రోహిణి–మృగశిర: సర్పములు, ఆర్ద్ర–మూల: కుక్కలు, పున–ఆశ్లేష: పిల్లులు, మఖ–పుబ్బ: ఎలుకలు, హస్త–స్వాతి: ఎనుములు, చిత్త–విశాఖ: పులులు, అనూ.–జ్యేష్ఠ: జింకలు, ఉ.ఫ.–ఉ.భా.: ఆవులు, అభి–ఉ.షా.: ముంగిసలు, పూ.భా.–ధని: సింహములు, పూ.షా.–శ్రవకోతులు. ఈ నక్షత్రముల జంటలలో మొదటి నక్షత్రము పురుష నక్షత్రము గాను రెండవ నక్షత్రము స్రీ నక్షత్రముగాను తెలియదగియున్నది.

ఫలం తా॥ స్రీ పురుషులు ఏక యోనివర్గములో చేరియున్న సంపద కలుగును. వేరు వేరు యోనివర్గములలో నున్న మధ్యమఫలము. శత్రుత్వముగల యోనివర్గములలో చేరిన అశుభప్రదము మరియు స్త్రీ తారలకు స్త్రీ తారల తోటి సంబంధము కలుగకూడదు. అట్లు జరిగెనేని మధ్యమ ఫలము, పురుషతారలకు పురుషతారలతోటి సంబంధము కలిగిన దాంపత్యము, సర్వకాల సర్వావస్థలయందును కలహములు కలదై అశుభమును పొందుచున్నది.

నైసర్గిక విరోధములు కల జంటలు వివరము

1. గో–వ్యాఘ్రములు 2. గజ–సింహములు 3. అశ్వ–మహిషములు 4. శునక–హరిణములు
5. నకుల–సర్పములు 6. వానర–మేషములు 7. మార్జాల–మూషకములు.

ఇటుల యే నక్షత్రములకు పరస్పర విరోధము స్వతస్సిద్ధమో అట్టి విరుద్ధ నక్షత్రముల సంబంధము కలిగిన వధూవరులు సదా వైరములు కలవారై యుందురు అని తెలియదగియున్నది.

5. నాడీవర్గః॥ (18) చతుష్పాన్నక్షత్రములు – ఈ నక్షత్రముల యందు బుట్టిన స్త్రీకి అశ్వ్యాదిగ మూడు వ్రేళ్ళయందును, (6) త్రిపాన్నక్షత్రములు – ఈ నక్షత్రముల యందు బుట్టిన స్త్రీకి కృత్తిక మొదలుగా నాలుగు వ్రేళ్ళయందును, (3) ద్విపాన్నక్షత్రములు – ఈ నక్షత్రముల యందు బుట్టిన స్త్రీకి మృగశిర మొదలుగా అయిదు వ్రేళ్ళయందును లెక్కించగా కన్యాజన్మ నక్షత్రము వరుని జన్మనక్షత్రమున్న వ్రేలియందు కాక మరియొక వ్రేలియందున్న శుభకరమున్నూ సౌభాగ్య ప్రదాయకమున్నూ అగుచున్నది అని తెలియవలెను.

6. రాశివర్గః॥
ఫలం॥

స్త్రీరాశికి	–	పురుష రాశి	12 అయిన	దీర్ఘాయుష్యం
పురుషరాకి	–	స్త్రీ రాశి	2 అయిన	
వ్యుత్క్రమముగా				
స్త్రీరాశికి	–	పురుష రాశి	2 అయిన	మృత్యువు
పురుషరాశికి	–	స్త్రీరాశి	12 అయిన	

ఇటులనే పై భాగములను తెలియదగి యున్నది.

అనగా స్త్రీ రాశికి పురుషరాశి 12–11–10–9–8 అయిన క్రమముగా దీర్ఘాయుష్యం, సౌఖ్యం ధనసమృద్ధి, శుభము, పుత్రసంపదలు గలుగును. శుభకరములు, అని తెలియవలయును.

స్త్రీ రాశికి పురుషరాశి 2–3–4–5–6 అయిన క్రమముగా మరణము, దుఃఖము, దారిద్ర్యము, అశుభము, పుత్రనాశనము కలుగును గాన అశుభకరమని తెలియదగియున్నది.

స్త్రీ రాశి పురుషరాశి ఒక్కటియైనను సమసప్తక రాశులైనను అత్యుత్తమము. అనగా పుత్రలాభము, అన్యోన్యానురాగము, మాంగల్యము, సర్వసంపదలు లభించును. శుభదాయకము అని తెలియదగియున్నది.

7. మహేంద్రవర్గః॥ఫలం: వధూ నక్షత్రం మొదలు వరనక్షత్రం వరకు గణనముచేయగా 4-7-10-13-16-19-22-25 ఈ యెనిమిది వర్గములు మహేంద్రవర్గములు. ఈ సంఖ్యలు వచ్చెనేని దంపతులకు సుపుత్ర ప్రదములు. ఇతర వర్గములు (అనగా 1-2-3-5-6-8-9-11-12-14-15-17-18-20-21-23-24-26-27) ఈ సంఖ్యలు వచ్చెనేని దంపతులకు కలహ ప్రదములు అని తెలియవలెను.

8. గణితాంగతయుష్య వర్గః॥ వధూవరుల జన్మనక్షత్రములలో వధూనక్షత్రము మొదలు వరనక్షత్రము వరకు (అభిజిత్తుతో లెక్కించవలెను) లెక్కించి ఆ సంఖ్యను 7చే గుణించి 28చే భాగించగా మిగిలిన శేషము వధూశేషము. తిరిగి ఇటులనే వరనక్షత్రము మొదలు వధూనక్షత్రము వరకు (అభిజిత్తుతో లెక్కించవలెను) లెక్కించి ఆ సంఖ్యను 7చే పెంచి 28చే భాగించగా మిగిలిన శేషము వరశేషము.

ఫలం॥ ఈ వరశేషము వధూశేషము కంటే తక్కువ అగునెడల దంపతులలో ముందు పురుషునకు మరణంకలుగును. వరశేషమధికమాయెనేని ముందు స్త్రీకి మరణం కలుగును అని తెలియవలెను.

9. ఆయవర్గః ॥

తూర్పు	-	ధ్వజ	అశ్విని	ఆశ్లేష	అనూరాధ	పూర్వాభాద్ర
ఆగ్నేయం	-	ధూమ	భరణి	మఖ	జ్యేష్ఠ	ఉత్తరాభాద్ర
దక్షిణం	-	సింహ	కృత్తిక	పుబ్బ	మూల	రేవతి
నైఋతి	-	శునక	రోహిణి	ఉత్తర	పూర్వాషాఢ	
పడమర	-	వృషభ	మృగశిర	హస్త	ఉత్తరాషాఢ	
వాయవ్యం	-	ఖర	ఆర్ద్ర	చిత్త	శ్రవణం	
ఉత్తరం	-	గజ	పునర్వసు	స్వాతి	ధనిష్ఠ	
ఈశాన్యం	-	కాక	పుష్యమి	విశాఖ	శతభిషం	

ఫలం॥ వధూవరుల జన్మనక్షత్రములలో పురుష జన్మనక్షత్రము ఏ ఆయముగల నక్షత్రములలో నున్నదో తెలుసుకొని ఆ ఆయమునకు అయిదవ ఆయమునగల నక్షత్రముల యందు స్త్రీ జన్మనక్షత్రముండెనేని నిత్యము వధూవరులు కలహములు కలిగియుందురు.

10. వశ్యవర్గః॥

మేషరాశికి	సింహ-వృశ్చికరాశులు	వశ్యములు	తులారాశికి	మకర-కన్యారాశులు	వశ్యములు
వృషభరాశికి	కటక-తులారాశులు	వశ్యములు	వృశ్చికరాశికి	కటకరాశి	వశ్యము
మిథునరాశికి	కన్యారాశి	వశ్యము	ధనూరాశికి	మీనరాశి	వశ్యము
కటకరాశికి	వృశ్చిక-ధనూరాశులు	వశ్యము	మకరరాశికి	మేష-కుంభరాశులు	వశ్యములు
సింహరాశికి	తులారాశి	వశ్యము	కుంభరాశికి	మేషరాశి	వశ్యము
కన్యారాశికి	మీన-మిథున రాశులు	వశ్యము	మీనరాశికి	మకరరాశి	వశ్యము

శ్లో ॥ "వశ్యయోగాచ్ఛుభం ప్రోక్తం స్త్రీరాశేః పురుషస్య చ"

ఫలం. తా॥ స్త్రీ రాశికి పురుషరాశికి వశ్యయోగము కలుగుట వలన శుభమని తెలియదగినది.

11. దినవర్గః **శ్లో॥ కన్యాదివరబుక్షాన్తం గణయేన్నవభాజితమ్। శిష్టం సమమంయది శుభం విషమంచేదరిష్టదమ్॥**

ఫలం. తా॥ వధూనక్షత్రం మొదలుకొని వరనక్షత్రం వరకు లెక్కించి 9చే భాగించగా శేషం 1 మృత్యువు, 2 ప్రేమ, 3 ఆపద, 4 సుఖం, 5 పీడ, 6 పశులాభం, 7 రోగప్రాప్తి, 8 ప్రజావృద్ధి, 9 శత్రువృద్ధి గాన సరిసంఖ్య శుభదాయకమనియు విషమ సంఖ్య అశుభదాయకము అనియు తెలియవలెను.

12. జాతివర్గః॥

కటకరాశి	మీనరాశి	వృశ్చికరాశి	–	**బ్రాహ్మణజాతి**
సింహరాశి	ధనూరాశి	మేషరాశి	–	**క్షత్రియజాతి**
తులారాశి	మిథునరాశి	కుంభరాశి	–	**వైశ్యజాతి**
వృషభరాశి	కన్యారాశి	మకరరాశి	–	**శూద్రజాతి**

శ్లో॥ న దద్యాద్వర్ణహీ నస్య వర్ణశ్రేష్ఠాం తు కన్యకామ్॥

ఫలం. తా॥ వధూవరుల రాశులొకవర్గము కలవైయున్న శుభకరం, వరరాశికంటె వధూరాశి అధికవర్గము కలదైయున్న అశుభకరం, హీనరాశియైయున్న మధ్యమఫలము అని తెలియదగి యున్నది.

13. వేధావర్గః॥ అశ్విని–జ్యేష్ఠ, భరణి–అనూరాధ, కృత్తిక–విశాఖ, రోహిణి–స్వాతి, ఆర్ద్ర–శ్రవణం, పునర్వసు–ఉత్తరాషాఢ, పుష్యమి–పూర్వాషాఢ, ఆశ్లేష–మూల, మఖ–రేవతి, పుబ్బ–ఉత్తరాభాద్ర, ఉత్తర–పూర్వాభాద్రా, హస్త–శతభిషం.

ఫలం॥ ఈ జంట నక్షత్రములు పరస్పర విరోధములు కలవి. చిత్త, మృగశిర, ధనిష్ఠ ఈ ద్విపాన్నక్షత్రములు మూడు అన్యోన్య విరోధములు కలవి కాన ఈ నక్షత్రముల జంటలలో నొకజంట దంపతుల జన్మనక్షత్రద్వయమై యుండెనేని దంపతులకు సదా విరోధము సిద్ధమై యుండును.

14. పక్షివర్గః॥ 1. గరుడ పక్షి, 2. పింగళపక్షి, 3. కాకి, 4. కోడి, 5. నెమలి – ఇవి అయిదు పక్షులు.

అశ్విని	భరణి	కృత్తిక	రోహిణి	మృగశిరకు		–	**గరుడపక్షి**	**అధిపతి**
ఆర్ద్ర	పునర్వసు	పుష్యమి	ఆశ్లేష	మఖ	పుబ్బకు	–	**పింగళపక్షి**	**అధిపతి**
ఉత్తర	హస్త	చిత్త	స్వాతి	విశాఖ	అనూరాధకు	–	**కాకి**	**అధిపతి**
జ్యేష్ఠ	మూల	పూర్వాషాఢ	ఉత్తరాషాఢ	శ్రవణం		–	**కోడి**	**అధిపతి**
ధనిష్ఠ	శతభిషం	పూర్వాభాద్ర	ఉత్తరాభాద్ర	రేవతి		–	**నెమలి**	**అధిపతి**

ఫలం॥ వధూవరుల జన్మనక్షత్రములు, ఒక పక్షి ఆధిపత్యములో యున్న అన్యోన్యము, ప్రీతికలవారై యుందురు. ఆ నక్షత్రములు వేరువేరు పక్షుల ఆధిపత్యములలో యున్న నిత్యము కలహముకలవారై యుందురు.

15. రజ్జువర్గః॥

అశ్విని, ఆశ్లేష, మఖ, జ్యేష్ఠ, మూల, రేవతి	–	ఈ ఆరు పాదరజ్జు నక్షత్రములు
భరణి, పుష్యమి, పుబ్బ, అనూరాధ, పూ.షా. ఉ.భా.	–	ఈ ఆరు కటిరజ్జు నక్షత్రములు
కృత్తిక, పునర్వసు, ఉత్తర, విశాఖ, ఉ.షా. పూ.భా.	–	ఈ ఆరు ఉదరరజ్జు నక్షత్రములు
రోహిణి, ఆర్ద్ర, హస్త, స్వాతి, శ్రవణం, శతభిషం	–	ఈ ఆరు కంఠరజ్జు నక్షత్రములు
మృగశిర, చిత్ర, ధనిష్ఠ	–	ఈ మూడు శిరోరజ్జు నక్షత్రములు

శ్లో॥ ఏకరజ్జుర్మృత్యుకరీ భిన్నరజ్జుశ్శుభావహ॥

ఫలం. తా॥ స్త్రీ పురుష నక్షత్రములు, శిరోరజ్జువు యందున్న భర్తను, కంఠరజ్జువుయందున్న భార్యను, ఉదరరజ్జువు యందున్న కుమారులను నశింపచేయును. కటిరజ్జువుయందున్న దారిద్ర్యమును, పాదరజ్జువుయందున్న వ్యభిచారమును కలుగచేయును అని తాత్పర్యము.

16. యోగినీవర్గః॥ బ్రాహ్మణి, 2. కౌమారీ, 3. వారాహీ, 4. సిద్ధా, 5. వైష్ణవీ, 6. మాహేంద్రీ, 7. చాముండీ, 8. మాహేశ్వరీ అను యెనిమిది దిక్శక్తులు కలవు.

బ్రాహ్మణీ	:	తూర్పు	–	అశ్విని	ఆశ్లేష	అనూరాధ	పూర్వాభాద్ర
కౌమారీ	:	ఆగ్నేయం	–	భరణి	మఖ	జ్యేష్ఠ	ఉత్తరాభాద్ర
వారాహీ	:	దక్షిణం	–	కృత్తిక	పుబ్బ	మూల	రేవతి
సిద్ధా	:	నైఋతి	–	రోహిణి	ఉత్తర	పూర్వాషాఢ	

వైష్ణవీ	:	పడమర	–	మృగశిర	హస్త	ఉత్తరాషాఢ
మాహేంద్రీ	:	వాయవ్యం	–	ఆర్ద్ర	చిత్ర	శ్రవణం
చాముండీ	:	ఉత్తరం	–	పునర్వసు	స్వాతి	ధనిష్ఠ
మాహేశ్వరీ	:	ఈశాన్యం	–	పుష్యమి	విశాఖ	శతభిషం

ఫలం ॥ వధూవరుల జన్మనక్షత్రములు ఒకే శక్తి నక్షత్రములలో యున్న యెడల అన్యోన్య ప్రేమ కలవారై యుందురు. భిన్న శక్తుల నక్షత్రములలో యున్న యెడల పరస్పరము కలహము కలవారై యుందురు.

17. లింగవర్గః॥ భరణి, ఆర్ద్ర, ఆశ్లేష, మఖ, పుబ్బ, ఉత్తర, చిత్ర, స్వాతి, విశాఖ, జ్యేష్ఠ, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ, ధనిష్ఠ, రేవతి – ఈ 14 నక్షత్రములు స్త్రీ లింగములు.

మృగశిర, మూల, శతభిషం – ఈ 3 నక్షత్రములు నపుంసకలింగములు.

అశ్విని, కృత్తిక, రోహిణి, పునర్వసు, పుష్యమి, హస్త, అనూరాధ, శ్రవణం, పూర్వాభాద్ర, ఉత్తరాభాద్ర ఈ పది నక్షత్రములు పుంలింగములు.

ఫలం ॥ వధూవరుల జన్మనక్షత్రములు ఏకలింగము కలవైయున్న పరస్పరము ప్రేమకలవారై యుందురు. భిన్న లింగము కలవైయున్న పరస్పరము కలహము కలవారై యుందురు.

18. భూతవర్గః॥

పృథివీ	–	అశ్విని	భరణి	కృత్తిక	రోహిణి	మృగశిర	
జలం	–	ఆర్ద్ర	పునర్వసు	పుష్యమి	ఆశ్లేష	మఖ	పుబ్బ
అగ్ని	–	ఉత్తర	హస్త	చిత్ర	స్వాతి	విశాఖ	అనూరాధ
వాయువు	–	జ్యేష్ఠ	మూల	పూర్వాషాఢ	ఉత్తరాషాఢ	శ్రవణం	
ఆకాశం	–	ధనిష్ఠ	శతభిషం	పూర్వాభాద్ర	ఉత్తరాభాద్ర	రేవతి	

ఫలం ॥ వధూవరుల జన్మనక్షత్రములలో నొకటి జలవర్గములోను, మరియొకటి అగ్నివర్గములోను చేరిన వధూవరులకు మరణము సంభవించును. మిగిలిన నక్షత్రములు శుభకరంబులగును.

19. చంద్రయోగ వర్గః॥

తూర్పు – **ఇంద్రుడు**	పాడ్యమి	–	నవమి	అశ్విని	ఆశ్లేష	అనూరాధ	పూర్వాభాద్ర	సూర్యః
ఆగ్నేయం – **అగ్ని**	విదియ	–	దశమి	భరణి	మఖ	జ్యేష్ఠ	ఉత్తరాభాద్ర	చంద్రః
దక్షిణము – **యముడు**	తదియ	–	ఏకాదశి	కృత్తిక	పుబ్బ	మూల	రేవతి	కుజః
నైఋతి – **నిర్‌ఋతి**	చవితి	–	ద్వాదశి	రోహిణి	ఉత్తర	పూర్వాషాఢ		బుధః
పశ్చిమం – **వరుణుడు**	పంచమి	–	త్రయోదశి	మృగశిర	హస్త	ఉత్తరాషాఢ		గురుః
వాయవ్యం – **వాయువు**	షష్ఠి	–	చతుర్దశి	ఆర్ద్ర	చిత్ర	శ్రవణం		శుక్రః
ఉత్తరం – **కుబేరుడు**	సప్తమి	–	పూర్ణిమ	పునర్వసు	స్వాతి	ధనిష్ఠ		శనిః
ఈశాన్యం – **ఈశానుడు**	అష్టమి	–	అమావాస్య	పుష్యమి	విశాఖ	శతభిషం		రాహుః

ఫలం॥ వధూవరుల జన్మనక్షత్రములలో పురుషుని జన్మనక్షత్రము ఏ దిక్కున యున్నదో ఆ దిక్కున గల దినాధిపతిని, నక్షత్రాధిపతిని, గ్రహాధిపతిని, దిక్పతిని తెలుసుకొని వారికినీ, స్త్రీ జన్మనక్షత్రమే దిక్కున యున్నదో, ఆ దిక్కునగల దినాధిపతిని, నక్షత్రాధిపతిని, గ్రహాధిపతిని, దిక్పతిని తెలుసుకొని వీరికిని, మిత్రత్వమున్న దంపతులకు మిత్రత్వమును, శత్రుత్వమున్న దంపతులకు శత్రుత్వమును, సమత్వమున్న దంపతులకు సమత్వమును ఉండునని తెలియవలెను.

20. గోత్రవర్గః॥

	మరీచిః	అశ్విని	భరణి	కృత్తిక	రోహిణి
	అత్రిః	మృగశిర	ఆర్ద్ర	పునర్వసు	పుష్యమి
	వశిష్ఠః	ఆశ్లేష	మఖ	పుబ్బ	ఉత్తర
	అంగిరాః	హస్త	చిత్ర	స్వాతి	విశాఖ
	పౌలస్త్యః	అనూరాధ	జ్యేష్ఠ	మూల	పూర్వాషాఢ
	పులహః	ఉత్తరాషాఢ	అభిజిత్	శ్రవణం	ధనిష్ఠ
	క్రతుః	శతభిషం	పూర్వాభాద్ర	ఉత్తరాభాద్ర	రేవతి

అశ్విన్యాది నాలుగు నక్షత్రములు మరీచి గోత్రమునకు చెందియున్నది. మృగశీర్షాది నాలుగు నక్షత్రములు అత్రిగోత్రమునకు చెందియున్నవి. ఇటులనే పై నక్షత్రముల గోత్రములను కూడా తెలియవలెను.

ఫలం ॥ **వధూవరుల జన్మనక్షత్రములు ఒక గోత్రమునకు చెందియున్న యెడల వధూవరులు నిత్యము కలహము కలవారై యుందురు. భిన్నగోత్రములకు చెందియున్న యెడల శుభప్రదము.**

ఈ పైన వివరింపబడిన వింశతి వర్గములు వధూవరుల పొంతనములను గూర్చి ముఖ్యములైనవి. ఈ ఇరువది వర్గములయందు అనుకూల్యమును చూచి స్త్రీ పురుషులకు దాంపత్యమును సమకూర్చుట ఉత్తమోత్తమము అయియున్నది. ఇది దుర్లభము. అదృష్టాయత్తము కూడ అయియున్నది. మొదటి ఆరువర్గములు వివాహ సమయమున ముఖ్యతరములనియు, మిగిలిన 14 వర్గములు అముఖ్యులైనను అభ్యుచ్చయములుగా కాలజ్ఞులు చెప్పుచున్నారు. గాన ఆ ఆరు వర్గములయందు అనుకూల్యమును చూచి దాంపత్యమును నిర్ణయించుట ఉత్తమము.

శ్లో॥ గ్రహమైత్రం ద్విజాతీనాం క్షత్రియాణాం గణస్తథా ।
కన్యాదూరం తు వైశ్యానాం శూద్రాణాం యోనిరేవ చ ॥ ఇత్యాది

తా॥ ప్రమాణముచే బ్రాహ్మణులు గ్రహమైత్రవర్గమును, క్షత్రియులు గణవర్గమును, వైశ్యులు స్త్రీ దీర్ఘ వర్గమును, శూద్రులు యోనివర్గమును నియతముగా విచారించి స్త్రీ పురుషులకు దాంపత్యమును నిర్ణయించవలెను. ఇతర వర్గములు అప్రధానములు, అభ్యుచ్చయ సాధనములుగా భావించవలెను. ఇతర వర్గములు దేశభేదముచే ప్రత్యేకముగా ప్రాధాన్యము నొందుచూ సాఫల్యమును గడించుచునే యున్నవి. వైఫల్యమే మాత్రమును లేదు అని సమయశాస్త్ర పారదృశ్యులు చెప్పుచున్నారు.

పంచక రహితమును చేయుట

పంచకము ॥ ప్రతిపదాతి తిథులు, భానువారాది వారములు, అశ్విన్యాది నక్షత్రములు, మేషాది లగ్నములను జేర్చి ఆ సంఖ్యను తొమ్మిదితో భాగించగా మిగిలిన సంఖ్య 1 మృత్యు, 2 అగ్ని, 4 రాజ, 6 చోర, 8 రోగపంచకములు అనబడును. ఇవి అశుభములు. చోర రోగములు రాత్రియందును, రోగాగ్నులు పగటియందును, మృత్యువు దివారాత్రములయందును పనికిరానేరవు. అవసరమై ఆచరించ వలసి వచ్చినప్పుడు 1-2-4-6-8 పంచకములకు క్రమముగా రత్నములు, చందనము, నిమ్మపండ్లు, దీపము, దాన్యము దానముచేసిన దోషపరిహారమగును అని కొందరిమతము.

పంచకరహితములో విశేషములు

1. పక్షాదిగా పంచకరహితం 2. మాసాదిగా పంచకరహితము 3. మార్తాండరీత్యా పంచకరహితము 4. ధ్రువకరీత్యా పంచకరహితము.

సుముహూర్త నిర్ణయమునందు తిథి, వార, నక్షత్రలగ్నములు కాక ధ్రువకమును కూడా చేర్చిన పంచకమగును. అప్పుడు పంచకరాహితమును చేయవలెను అని కొందరి మతము.

ధ్రువకమనగా- శ్రుతిః బాణః ఋతుః పంచ వేద త్రీణి ద్వి చంద్రమాః ।
గగనేందు ద్వయం త్రీణి ధ్రువకంచే త్యనుక్రమాత్ ॥ ఇతి

తా॥ ధ్రువక సంఖ్య మేషమునకు 4, వృషభమునకు 5, మిధునమునకు 6, కటకమునకు 5, సింహమునకు 4, కన్యకు 3, తులకు 2, వృశ్చికమునకు 1, ధనుస్సుకు 0, మకరమునకు 1, కుంభమునకు 2, మీనం 3 గా తెలియవలెను. పై నాలుగు సంఖ్యలతో ధ్రువకసంఖ్యను కూడా చేర్చి పంచకరాహిత్యము చేయవలెను.

వసు శైల పురారంధ్ర గజ వేదార్కశైలయోః, నాగాబ్ది వసునేత్రాణాం మేషాద్యాః ధ్రువకం క్రమాత్.

8-7-3-8-8-4-12-7-8-4-8-2 అని మేషాదిగా సంఖ్యను చేర్చి పంచకరహితము చేయుచున్నారు.

గమనే కృషి వాణిజ్యే తటాకే ధననిక్షిపే శివలింగ ప్రతిష్ఠాయాం రహితం ధృవకాన్వితం.

తారాబలమును చూచుట

శ్లో॥ జన్మనక్షత్రమారభ్య నిత్యభాంతం చ గణ్యతే । నవసంఖ్యాహృతంభాగం నవతారాః ప్రకీర్తితాః ।
జన్మభం దేహనాశాయ సంపత్సంపద ఏవ చ । విపచ్ఛ కార్యనాశాయ క్షేమం క్షేమకృతోభవేత్ ।
ప్రత్యక్చ కార్యనాశాయ సాధనం కార్యసాధనే । నైధనం నిధనే-పిస్యాన్మిత్రం చ సుఖసంపది ॥
పరమమైత్రం సుఖే విద్యాత్తారాబలమితి క్రమాత్ ॥

తారాబలము॥ జన్మనక్షత్రము (లేక నామనక్షత్రము) మొదలు దిననక్షత్రము వరకు లెక్కించి ఆ సంఖ్యను తొమ్మిదిచే భాగించగా మిగిలిన సంఖ్య 1. జన్మతార 2. సంపత్తార 3. విపత్తార 4. క్షేమతార 5. ప్రత్యక్తార 6. సాధనతార 7. నైధనతార 8. మిత్రతార 9. పరమమైత్రతార.

పై చెప్పబడిన తొమ్మిది తారలలో జన్మతారవలన దేహనాశమును, సంపత్తారవలన సంపదయును, విపత్తారవలన కార్యనాశమును, క్షేమతారవలన క్షేమమును, ప్రత్యక్తార వలన కార్యహానియు, సాధనతార వలన కార్యసాధనమును, నైధనతార వలన మరణమును, మిత్రతారవలన సుఖసంపద్వృద్ధియు, పరమమైత్రతార వలన దేహ సౌఖ్యమును కలుగును.

శుభతారలు : సంపత్ - క్షేమ - సాధన - మిత్ర - పరమమైత్రములు

అశుభతారలకు దానములు : జన్మతారకు శాకము, విపత్తారకు గుడము, ప్రత్యక్తారకు లవణము, నైధనతారకు తిలసహిత కాంచనము. అశుభతారలయందు మిక్కిలి క్రూరకాలము - జన్మతారయందు 3 పాదము, విపత్తారయందు 1 పాదము, ప్రత్యక్తారయందు 4 పాదము, నైధనతారయందు 2 పాదము.

శ్లో॥ ప్రధమే ప్రధమం త్యాజ్యం ద్వితీయేతు తృతీయకం ।
తృతీయే పంచమం త్యాజ్యం నైధనం త్రిషువర్జయేత్ ॥

తా॥ పరిగణనమున 1వ పర్యాయము జన్మతారయు, 2వ పర్యాయము విపత్తారయు, 3వ పర్యాయము ప్రత్యక్తారయు, మూడు పర్యాయములయందు నైధనతారయు పనికిరానేరావు.

చంద్రబలమును చూచుట

చంద్రబలము॥ జన్మరాశి (లేక నామరాశి) మొదలు 1-3-6-10-11 రాశులయందు చంద్రుడు శుభుడు. 2-4-5-8-12 రాశులయందు అశుభుడు. శుక్లపక్షమున 2-5-9 రాశులయందును, కృష్ణపక్షమున 4-8-12 రాశులయందును శుభుడు.



కుజదోషము - అపవాదములు - పరిహారము

శ్లో॥ ధనేవ్యయేచ పాతాళే జామిత్రే చాష్టమే కుజే। స్త్రీణాం భర్తృవినాశాయ పుంసాం భార్యా వినాశనమ్ ॥
ఆరోఽగ్ని, క్రూరదృగ్వక్రీకుజః పాపఫలప్రదః। స్వాధిష్టితం స్వదృష్టంచ భావం నాశయతి ధృవం ॥

శ్లో॥ ద్వితీయే భౌమదోషస్తు యుగ్మకన్యకయోర్వినా। ద్వాదశే భౌమదోషస్తు వృషతౌళికయోర్వినా ।
చతుర్థే భౌమదోషస్తు మేష వృశ్చికయోర్వినా। సప్తమే భౌమదోషస్తు నక్ర కర్కటయోర్వినా ।
అష్టమేభౌమ దోషస్తు ధనుర్మీనద్వయోర్వినా। కుంభే సింహే న దోషస్స్యాత్ప్రత్యక్షం దేవకేరళే ॥

కటక సింహరాశులలోను, మకరరాశియందును, కుజునికి మిత్రక్షేత్రములందును జన్మించినవారలకు ఈ కుజదోషము లేదు

తా॥ కుజుడు రెండవస్థానమునందుండెడి కుజదోషము మిథున కన్యలలో నుండునప్పుడు లేదు. అటులనే పం(డెండవ స్థానము వృషభతులలైనను, నాల్గవస్థానము మేషవృశ్చికములైనను, ఏడవ స్థానము మకర కర్కాటకములైనను, అష్టమస్థానము ధనుర్మీనములైనను కుజదోషము లేదు. కుంభసింహములందున్న కుజదోషము లేదు. కుజుడు బృహస్పతితో చేరినపుడును, చంద్రునితో చేరినప్పుడును కుజదోషము లేదు.

వధూవరులకు పైన చెప్పినట్లు 2–4–7–8–12. ఈ స్థానములలో ఉభయులకు కుజుడుండిన యెడల దోషము లేదు. దీర్ఘకాలము దాంపత్య సుఖమనుభవించి పుత్రపౌత్రాది ధన క్షేత్రాదులతో సుఖింతురు. ఒకరి జాతకమందే యుండిన యెడల కష్టనష్టములు కల్గును. ఇట్లని దేవ కేరళమందు చెప్పబడినది.

పురుషులకు 2, 12 యందును స్త్రీలకు 4,7 యందును ఉభయులకు అష్టమమందును కుజుడుండెనేని కుజదోషము తప్పదని పెద్దల అభిప్రాయము.

వధూవరులకు కుజదోషము : వధూవరులు ఇద్దరి జాతకమందును లగ్నము నుండియు, చంద్రుని నుండియు, శుక్రుని నుండియు 1–2–4–7–8–12 స్థానములలో అంగారకుడు వున్నచో – ఆ దంపతులు దీర్ఘకాలము సుఖించెదరు. సంతాన సంపత్తి కల్గి యుందురు. కావున – కుజ దోషముగల వరునకు కుజదోషము గల కన్యనిచ్చి పెండ్లి చేసినచో శుభమగును. అట్లుగాక, ఒక జాతకమున కుజదోషముండి మరియొకరి జాతకము కుజదోషములేనిదైనచో ఆ దాంపత్యము వర్ధిల్లదు. పుత్రనాశనము, మరణభయము కల్గును. వధూవరు లిరువురకు కుజదోషమున్న శుభమే గాని – వివాహముహూర్తమునకు మాత్రము కుజుడు అష్టమమందుండరాదు. ఆ ముహూర్తం నిషిద్ధం.

1. వధూవరులకు చూడవలసిన నాడీకూటమి, వయస్సు : అశ్విని మొదలు మూడు వ్రేళ్ళయందు మూడేసి చొప్పున లెక్కించగా వధూవరుల నక్షత్రములు ఒకే వ్రేలిపైకి రారాదు. వచ్చినచో అశుభమందురు. పురుషునకు 21వ సంవత్సరము నుండి తదుపరి బేసి సంవత్సరములు, కన్యకు 18వ సంవత్సరము నుండి సరి సంవత్సరములందు వివాహమునకు యుక్తవయస్సుగా చెప్పబడినది.

2. త్రిజ్యేష్ఠ : వివాహమున వధూవరులకు త్రిజ్యేష్ఠ శబ్దము రాకూడదు. అనగా వధూవరులిరువురు జ్యేష్ఠ సంతానములై జ్యేష్ఠ మాసముగాని, జ్యేష్ఠా నక్షత్రముగాని కారాదు. అట్లే ఇరువురకు జ్యేష్ఠ జన్మనక్షత్రమై – ఒకరు జ్యేష్ఠులైనచో త్రిజ్యేష్ఠ యగును. ఒకరి జన్మతార జ్యేష్ఠయై, ఇరువురును జ్యేష్ఠ జన్ములైన అదియు త్రిజ్యేష్ఠయే. అట్లే ఒక జన్మతార జ్యేష్ఠయై, మరొకరు జ్యేష్ఠులై, జ్యేష్ఠమాసమైననూ త్రిజ్యేష్ఠయే. ఈ విధముగా చూచుకొని త్రిజ్యేష్ఠను తప్పనిసరిగా వదలివేయవలెను. జ్యేష్ఠులనగా స్త్రీపురుష సంతానములలో తొలివారిగా లెక్కించవలెను. వీరికన్న ముందరివారు ఎవరైనను మృతులైనచో బ్రతికినవారిలో జ్యేష్ఠులుగా లెక్కించరాదు.

3. సగ్రహచంద్ర దోషము : చంద్రుడితర గ్రహములు వేనితోనూ కల్సియుండరాదు. ఏలననగా – ముహూర్త సమయమునకు చంద్రుడు రవితో కలిసినచో దరిద్రము, కుజుని కూడిన మృత్యుభీతి, బుధ సంబంధీకుడైన సంతానహీన కష్టములు, గురుసంయోగమున ధననష్టాదులు, శుక్రసంపర్కంవల్ల భార్యా విరోధము – ఎడబాటు, శనితో కలయికవలన దరిద్రము కలుగును. అందుచే చంద్రుడు ఏ గ్రహముతోటీ కలవకుండునట్లు చూడవలెను.

4. జామిత్రస్థానం : ముహూర్త లగ్నమునకు సప్తమస్థానము శుద్ధిగా ఉండవలెను. వివాహ ముహూర్తమునకిది అత్యంత ప్రధానం.

5. పాప షడ్వర్గు : లగ్న, హోర, ద్రేక్కాణ, నవాంశ, ద్వాదశాంశ, త్రింశాంశాధిపతులు – శుభగ్రహయుతులైగాని – శుభస్థానములందుగాని యుండవలెను. పాపస్పర్శ మహాదోషము.

6. రిఃఫ చంద్ర దోషం : వివాహముహూర్త లగ్నమునకు 1–6–8–12 స్థానములలో చంద్రుడున్నచో అది చెరపు చేయును.

7. శుభతిథులు : ఉభయపక్షములందలి 2,3,5,7,10 తిథులను, శుక్ల 11,12,13,15 బహుళ పాడ్యమి తిథులును శ్రేష్ఠములు – ఉభయపక్షములలోని 4,6 తిథులు – శుక్ల 8,9 తిథులు రెండవ మతము.

8. శుభవారములు : బుధ, గురు, శుక్రవారములు శ్రేష్ఠము. తప్పనిసరియైనప్పుడు శని, ఆదివారములు కూడా అంగీకరింపబడు చున్నవి. మంగళవారము నిషిద్ధము. దూష్యము. సోమవారము పునర్వివాహప్రదము. కావున సోమ, మంగళ వారములలో పెండ్లి తలపెట్టరాదు.

9. శుభతారలు : రోహిణి, మృగ, మఖ, ఉత్తర, హస్త, స్వాతి, అనూరాధ, మూల, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర, రేవతి, ఈ పదకొండు తారలూ శ్రేష్ఠమైనవి. వీటికి పాపగ్రహ సంబంధము లేకుండ చూసుకొని ముహూర్తము నిర్ణయించుకొనవలెను. జన్మతారకు పదియవతార కర్మతార అనబడును. ఆ తారలో పెండ్లి జరుపరాదు. పై నక్షత్రములలో – ఏవైనా వధూవరులకు కర్మతారలైనచో ఆ నక్షత్రములు ఎంత గొప్పవైనను పనికిరానివని తెలియవలెను.

10. నిషిద్ధములు : పుట్టినతిథికి 30వ తిథినాడును, జన్మమాసమునకు ఎనిమిదవ మాసమందును, జన్మరాశికి 8వ రాశి యందును, జనన లగ్న రాశికి 8వ రాశి యందును వివాహము చేయరాదు. సూర్యుడు మీనమందున్న చైత్ర మాసములోను, మిథునమందున్న ఆషాఢములోను, కన్యయందున్న భాద్రపదములోను, ధనుస్సునందున్న పుష్యమాసమందును, పెండ్లి చేయరాదు.

ఒక వరునకు లేక యిరువురు అన్నదమ్ములకు అక్కచెల్లెండ్ర నీయకూడదని, ఒకే లగ్నమందు భిన్నోదరవరులకైనను కన్యకాద్వయము నియ్యకూడదనీయు, పుత్రికా పుత్రులకు వివాహము చేయకూడదనియు, ఒకనికి ఉపనయనము ఒకనికి వివాహము ఒకే గృహములో ఒకే లగ్నమందు చేయరాదనియు, భిన్నోదరులకైనను ఒక లగ్నవేదికయందు చేయకూడదని, శాస్త్రములో చెప్పిరి. ఆపత్కాల విషయమై మనువు మొదలైన కొందరు మాసాంతరమందు చేయవచ్చునని, కొందరు పుత్రికా వివాహానంతరమున పుత్రవివాహము చేయవచ్చుననియు చెప్పిరి.

ఏకకాలములో పుత్ర పుత్రికా వివాహము చేయవలసివచ్చినచో, ముందు పుత్రికావివాహముచేసి, అనంతరము పుత్రవివాహము చేయవలెను. పుత్ర వివాహానంతరము, పుత్రికా వివాహమైనను పుత్రోపనయనమైనను చేయకూడదు. పుత్రునికి వివాహము చేసిన తదుపరి ఆరు నెలలు పర్యంతము ఏకోదరున కుపనయనాదులు శుభకరము. మరియు వివాహాది కార్యములలో ఆ సంవత్సరములో ఆరు నెలలు చేయకూడదనియు చెప్పబడినను సంవత్సర భేదమైనచో చెప్పబడిన పరిమితి లేకయో వివాహాదులు చేయవచ్చును. అనగా ఫాల్గుణములో వివాహము చేసి చైత్రమాసమందు మరల వివాహ శుభకార్యములు చేయవచ్చును.

మాసాధిపతులు - దైవనామాలు

సం॥	మాసము	మగ శిశువు	ఆడ శిశువు
1.	చైత్రము	కృష్ణ	భూదేవి
2.	వైశాఖము	అనంత	కల్యాణి
3.	జ్యేష్ఠము	అచ్యుత	సత్యభామ
4.	ఆషాఢము	చక్రీ	పుణ్యవతి
5.	శ్రావణము	వైకుంఠ	రూపవతి
6.	భాద్రపదము	జనార్దన	ఇందుమతి
7.	ఆశ్వయుజము	ఉపేంద్ర	ఇంద్రావతి
8.	కార్తీకము	యజ్ఞేశ్వర	లక్ష్మి
9.	మార్గశిరము	వాసుదేవ	వాగ్దేవి
10.	పుష్యము	హరనాథ	పద్మావతి
11.	మాఘము	గోవింద	శ్రీదేవి
12.	ఫాల్గుణము	పుండరీకాక్ష	సావిత్రి



శిశు జననము - నక్షత్రపాద దోషములు

నక్షత్రములు	1వ పాదము	2వ పాదము	3వ పాదము	4వ పాదము
అశ్విని	తండ్రికి	మంచిది	మంచిది	మంచిది
భరణి	మంచిది	మంచిది	మంచిది	శిశువునకు
కృత్తిక	మంచిది	మంచిది	మంచిది	తల్లికి
రోహిణి	పిత్రు, మేనమామ	పిత్రు, మేనమామ	పిత్రు, మేనమామ	పిత్రు, మేనమామ
మృగశిర	మంచిది	మంచిది	మంచిది	మంచిది
ఆర్ద్ర	మంచిది	మంచిది	మంచిది	తల్లికి
పునర్వసు	మంచిది	మంచిది	మంచిది	మంచిది
పుష్యమి	మంచిది	పిత్రు, మాత్రు	పిత్రు, మాత్రు	మంచిది
ఆశ్లేష	మంచిది	శిశువునకు	తల్లికి	తండ్రికి
మఘ	తండ్రికి	తండ్రికి	మంచిది	మంచిది
పుబ్బ	మంచిది	మంచిది	మంచిది	తల్లికి
ఉత్తర	పిత్రు, మాత్రు	మంచిది	మంచిది	మంచిది
హస్త	మంచిది	మంచిది	పిత్రు, మాత్రు	మంచిది
చిత్త (చిత్ర)	తల్లికి	తండ్రికి	మంచిది	మంచిది
స్వాతి	మంచిది	మంచిది	మంచిది	మంచిది
విశాఖ	మంచిది	మంచిది	మంచిది	తల్లికి
అనూరాధ	మంచిది	మంచిది	మంచిది	మంచిది
జ్యేష్ఠ	తల్లికి	సోదరులు, మేనమామ	శిశువునకు	తండ్రికి
మూల	తండ్రికి	తల్లికి	ధనమునకు	మంచిది
పూ.షా.	మంచిది	మంచిది	తండ్రికి	మంచిది
ఉ.షా.	మంచిది	మంచిది	మంచిది	మంచిది
శ్రవణం	మంచిది	మంచిది	మంచిది	మంచిది
ధనిష్ఠ	మంచిది	మంచిది	మంచిది	మంచిది
శతభిషం	మంచిది	మంచిది	మంచిది	మంచిది
పూర్వాభాద్ర	మంచిది	మంచిది	మంచిది	శిశువునకు
ఉత్తరాభాద్ర	మంచిది	మంచిది	మంచిది	మంచిది
రేవతి	మంచిది	మంచిది	మంచిది	తండ్రికి



తల్లిదండ్రులు లేదా అన్నలు లేదా అక్కల జన్మ నక్షత్రమందు శిశు జననమయిననూ, వర్జ్యము, దుర్ముహూర్తము, రాహుకాలము, లేక గ్రహణములందుగాని, అమావాస్యనాడు గానీ జన్మించిననూ, ప్రేగులు మెడకు చుట్టుకుని పుట్టిననూ నక్షత్ర జపము, నవగ్రహశాంతి దానములు, హోమశాంతి, రుద్రాభిషేకము, సువర్ణదానము జరిపించినచో దోషము తొలగి ఆయురారోగ్య సుఖశాంతులతో వర్ధిల్లెదరు.

జనన ప్రకరణము

బాలారిష్ట దోషములు

జననకాల లగ్నమునకు చంద్రుడు 8టను, కుజుడు 7టను, రాహువు 9టను, శని 1టను, గురుడు 3టను, సూర్యుడు 5టను, శుక్రుడు 6టను కేతువు 4టను ఉన్నపక్షమున బాలారిష్టదోషములు సంభవించును.

శిశువు జన్మించిన లగ్నమునకు 1-5-6-7-8-12 రాశులయందు పాపగ్రహము లుండినను లేక పాపగ్రహములచే జూడబడినను, మరియు క్షీణచంద్రుడు 12వ రాశి యందుండినను బాలారిష్టదోషములు సంభవించును.

జన్మకాలమున అష్టమాధిపతి దశవచ్చిన బాలారిష్టము. లగ్నమందు శనియు, సప్తమమందు రవియు, అష్టమమందు కుజుడును ఉండి చంద్రుడు పాపగ్రహములచే చూడబడిన బాలారిష్టము.

కుజుడు లగ్నమందును శని షష్టమమందుగాని అష్టమమందుగాని ఉన్నయెడల బాలారిష్టము.

చంద్రుడు శనిరాహువులతో కలసి లగ్నమందుండి అంగారకుడష్టమ మందున్న యెడల బాలారిష్టము.

బాలారిష్ట దోష భంగములు

శిశు జన్మలగ్నమునకు పై రాశులందు ఆయా గ్రహములుండినను, ఆయా రాశులను బలమగు శుభగ్రహములు చూచినను, కేంద్రములందు ఒక శుభగ్రహముండినను దోషము లేదు.

లగ్నాధిపతి బలవంతుడై శుభగ్రహ వీక్షణము కలిగియున్న బాలారిష్టము లేదు.

పూర్ణచంద్రుడు శుభాంశయం దుండి శుక్రునిచే చూడబడిన బాలారిష్టము లేదు.

గురు శుక్రులు కేంద్రముల యందున్న బాలారిష్టము లేదు.

శుక్ల పక్షమున రాత్రియందైనను, కృష్ణపక్షమున పగటియందైనను జన్మించిన బాలారిష్టము లేదు.

జననమందు దుష్టకాల ఫల నిర్ణయము

తిథులు : కృష్ణచతుర్దశి, అమావాస్య, అశుభకరములు

సాదృష్టేందు స్సినీవాలీ సానష్టేందు కలాకుహూ

వివరణము : అమావాస్యా అనునది సినీవాలీ, కుహూ, దర్శ అని మూడు విధములుగా నున్నది. ఈ అమావాస్య యొక్క 8 ఝాముల కాలములో (1) మొదటి ఝాము సినీవాలీ, చివర 7-8 ఝాములు రెండు కుహూ, మధ్యగల 5 ఝాములు దర్శ అని కొందరు అభిప్రాయపడుచున్నారు.

అమావాస్య యొక్క వృద్ధి యందు మధ్య దినమందు గల 60 ఘడియల కాలము దర్శ - కృష్ణచతుర్దశీతో కూడిన అమావాస్య పూర్వకాలము సినీవాలి - ప్రతిపత్తుతో కూడిన అమావాస్యా ఉత్తర కాలము కుహూ అనియు అమావాస్యా క్షయ సమయమున అంతయు దర్శ అనియు మయూఖమునందు తెలియవచ్చుచున్నది.

శిశుజననము : దర్శయందైన తల్లితండ్రులకు దారిద్ర్యము, సనీవాలీయందైన మహాదోషము. అనగా అకాలమునందు తన ఇంటగల ఆవు, ఎనుము, దాసి, కుక్క, పక్షి మొదలగునవి యేవి ప్రసవించిన తనకు ఇంద్రైశ్వర్యమున్నను నశింపచేయును. కుహు యందైన సర్వదోషములు కలుగును గాన, గ్రహశాన్తి గోముఖ ప్రసవశాన్తి వెంటనే చేయవలయును.

ఆశ్లేషాన్తం మఘాత్పూర్వం, జ్యేష్ఠాన్తం మూల పూర్వకం, రేవత్యశ్వనయోర్మధ్యే శాంతింకుర్యాద్యదావిధి, ఉత్తరే ప్రథమపాదే పుష్యేచైవ తృతీయకే, పూర్వాషాఢా త్రిపాదే చ, చిత్రార్థం పూర్వమేవచ. ఏషుజాతకుమారస్యపితా హాన్తి న సంశయః.

నక్షత్రములు : చిత్ర 1-2 పాదములు, పుష్యమి 2-3, పూర్వాషాఢ 3, ఉత్తర 1, మఖ 1, రేవతి 2-3-4, అశ్విని 2-3 పాదములు అశుభప్రదములు.
ఆశ్లేష 1వ పాదము శుభము 2 ధనహాని 3 మాతృహాని 4 పితృహాని
స్త్రీ పురుష శిశువులు ఎవరైనను అత్తగారికి హాని కలుగజేయుదురు.

జ్యేష్ఠా పురుషుడైన అన్నగారికి, స్త్రీ అయిన భర్త అన్నగారికి హానిని కలుగజేయును.

జ్యేష్ఠా నక్షత్ర కాలమును పదిభాగములు చేసిన 1 భాగమున జననము మాతామహికి, 2 మాతా మహునకు, 3 మేనమామకు, 4 తల్లికి, 5 తనకు, 6 గోత్రస్తులకు, 7 ఉభయకులములకు, 8 తన అన్నగారికి, 9 తన మామకు, 10 సర్వమునకు హానిని కలుగజేయును.

మూల 1వ పాదమునందు తండ్రికి, 2 తల్లికి, 3 ధనమునకు, 4 కులమునకు హానిని కలుగజేయును.

స్త్రీ జననము : మూలయందు మామగారికిని, ఆశ్లేషయందు అత్తగారికిని, జ్యేష్ఠయందు భర్త అన్నగారికిని, విశాఖయందు భర్త తమ్మునకు హానిని కలుగజేయును. ఈ నక్షత్రముల యందు యథాశాస్త్రముగా శాన్తి చేయవలయును.

మూలా నక్షత్ర కాలమును 15 భాగములు చేయగా 1 తండ్రికి, 2 పినతండ్రికి, 3 సోదరులకు, 4 పితామహికి, 5 తల్లికి, 6 పినతల్లికి, 7 మేనమామకు, 8 పెద్దమామకు, 9 మామకు, 10 పశువులకు, 11 దాసీజనమునకు, 12 శిశువునకు, 13 సోదరులకు, 14 తోబుట్టువులకు, 15 జననీజనమునకు సర్వధా దోషకరము గాన శాన్తిని వెంటనే చేయవలయును.

గండాన్త దోషములు మూడు విధములుగా నున్నవి. 1 లగ్నగండాన్తము 2. తిథిగండాన్తము 3. నక్షత్ర గండాన్తము

1. లగ్నగండాన్తము: 12–1 లగ్నముల యొక్క 4–5 యొక్కయు, 8–9 యొక్కయు సంధికాలముల యందు (½+½) ఒక గడియకాలము అశుభదాయకము.

2. తిథిగండాన్తము: 5–6 తిథులయొక్కయు, 10–11 యొక్కయు 15–1 తిథుల యొక్కయు సంధి కాలము (4+4) 8 ఘడియల కాలము అశుభదాయకము.

3. నక్షత్ర గండాన్తము : రేవతి అశ్వినుల యొక్కయు, ఆశ్లేష మఖల యొక్కయు, జ్యేష్ఠ మూలల యొక్కయు, సంధికాలము (2+2) 4 ఘడియల కాలము అశుభదాయకము.

ఈ జ్యేష్ఠా మూలల యొక్క సంధి కాలమును అబుక్తమూలము అని శాస్త్రములు చెప్పుచున్నవి. ఈ సంధికాల పరిమాణము (½+½) 1 ఘడియ అని బృహస్పతి, (1+1) 2 ఘడియలు అని వశిష్ఠుడు, (2+2) 4 ఘడియలు అని నారదుడు, (4+4) 8 ఘడియల కాలము అని కాలామృతకారుడు చెప్పుచున్నారు.

యోగములు : విష్కంభము, వ్యతీపాత్, శూలం, వజ్రం, అతిగండం, వ్యాఘాతం, పరిఘా పూర్వార్థం, వైధృతి ఈ యోగములు అశుభదాయకములు.

కరణములు : భద్ర – శుభదాయకము, విష్టి – అశుభదాయకము.

విశేషములు : నాళవేష్టనము, సంక్రమణము, గ్రహణము, విషఘడియలు, రాహుకాలము, యమగండము, అవమాత్రిద్యుస్పృక్, వై–ప్ర, వ్య–ప్ర, వేధ, క్రాన్తి మొదలగు దుష్ట కాలములందు జన్మించిన అశుభదాయకము మరియు యమల జననము, త్రికప్రసవము, ప్రసవ వైకృతి, సదంత జననము నాళవేష్టనము మొదలగు వికృత ప్రసవములు అశుభదాయకములు. ఇవి సామాన్య దోషములు.

ఏకనక్షత్ర జననదోషము : తండ్రి, తల్లి, అన్న వీరల నక్షత్రమందు శిశుజననము అశుభదాయకము గాన యథాశాస్త్రముగా శాన్తి జేయవలెను.

"శాన్తిర్వాపుష్కలాస్యాచ్చేత్తర్హి దోషో న విద్యతే" అని శాస్త్రములు చెప్పుచున్నవి. గాన శాన్తి అవసరము.

ఆశ్లేష, జ్యేష్ఠ, మూలాది నక్షత్రముల యందు కొన్ని పాదములయందు దోషము లేదన్నను ఉగ్రనక్షత్రములగుట చేత తప్పక నవగ్రహ శాన్తిని చేయుట యుక్తముగా భావించవలెను.

విశేషం : ఉత్తర నక్షత్రమందు జన్మించిన రెండు మాసములును, పుష్యమి నక్షత్రమున జన్మించిన మూడు మాసములును, చిత్రా నక్షత్రమందు జన్మించిన ఆరు మాసములును, పూర్వాషాఢ నక్షత్రమందు జన్మించిన యెనిమిది మాసములును, ఆశ్లేషా నక్షత్రమునందు జన్మించిన తొమ్మిది మాసములును, జ్యేష్ఠా నక్షత్రమందు జన్మించిన పదునైదు మాసములును, మూలా నక్షత్రమందు జన్మించిన 8 సంవత్సరములును తండ్రి పుత్ర దర్శనము మానివేయవలయును అని కూడా శాస్త్రములు చెప్పుచున్నవి. అందుచే శాస్త్రోక్తముగా నవగ్రహశాన్తి సర్వధా చేయతగియున్నది.

నిత్యకృత్యములలో ఆచరింపదగినవి

1. వెండి, బంగారు పాత్రలు వాడుటకు : బుధ, గురు, శుక్రవారములు – అశ్వి, రో, మృగ, పున, పుష్య, ఉత్తరాత్రయం, హ,చి,స్వా, అనూ, శ్ర, శత, రేవతీ తారలుండగా – అమృతయోగ ఘడియలలో భుజించుట ఆరంభించవలెను.

2. యజ్ఞోపవీతధారణ: శ్రావణ పౌర్ణమి, గ్రహణమోక్షం, జాతామృతాశౌచానంతరం, నూతన యజ్ఞోపవీతములు నాలుగు మాసములకొకసారి ధరించాలి.

3. ఉద్యోగంలో చేరుటకు : బుధ, గురు, శుక్రవారాలు – అశ్వి, హ, పుష్య, మృగ, చి, అనూ, రేవతి తారలు – రవి కుజులు 10, 11 స్థానాలలో వున్న మంచి లగ్నాలలో చేరవలెను.

4. యజమాని, సేవకుల అచ్చుబాటు : యజమాని నామ నక్షత్రము మొదలు, సేవకుని నామనక్షత్రము వరకు లెక్కించి, 4చే గుణించి, దానిని 7చే భాగించగా మిగిలిన సంఖ్య ధనమగును. సేవకుని నామ నక్షత్రము నుండి, యజమాని నామ నక్షత్రము వరకు లెక్కించి 4చే గుణించి 7చే భాగించగా మిగిలిన సంఖ్య ఋణమగును. ధనము ఎక్కువైన మేలు. ఋణము హెచ్చయిన లాభము.

5. క్రొత్త వాహనములు వాడుట ప్రారంభించుటకు : 2,3,5,7,10,11,13 శు. తిధులును, సోమ, బుధ, గురు, శుక్రవారాలు – రో, పున, పుష్య, ఉత్తరాత్రయం, హ, చి, స్వా, అనూ, శ్ర, రేవతి తారలు – అష్టమ శుద్ధిగల వృష, మిధు, కట, కన్యా, తులా, ధనుర్మీన లగ్నాలు మంచివి.

6. మంచములు, కుర్చీలు వగైరా ఫర్నీచర్ వాడుటకు : 1,2,3,5,7,10 తిధులు – బుధ, గురు, శుక్రవారాలు అశ్వి, రో, మృగ, పున, పుష్య, ఉత్తరాత్రయం, హ,చి, అనూ, శ్ర, రేవతి తారలు శ్రేష్ఠము.

7. ఋణవిషయం : హస్తాయుక్త ఆదివారం, సంక్రమణం నాడు, మంగళవారం నాడు అప్పు ఇవ్వకూడదు. పుచ్చుకోకూడదు. అశ్వి, పున, పుష్య, స్వా, వి, శ్ర, ధ, శతభిషా తారలుండి అష్టమశుద్ధి కలిగి 5,9 స్థానాల్లో శుభులున్న చరలగ్నమైతేనే ఋణమీయవలెను. ఇవన్నీ కలిసొచ్చినా సరే – బుధవారంగాని, బుధహోరలోగాని అప్పీయకూడదు.

8. తలంటు, నేత, నూతన వస్త్రధారణలకు వారఫలములు :

వారము	తలంటు	మంచంనేత	వస్త్రధారణ
ఆదివారము	కళాహీనం	పీడ	చిరుగుట
సోమవారము	శాంతి	సౌఖ్యం	చింతన
మంగళవారము	అల్పాయువు	దుఃఖం	శుభహాని
బుధవారము	ధనలాభం	ధనలాభం	ధనప్రాప్తి
గురువారము	ధననష్టం	సౌఖ్యం	జ్ఞానవృద్ధి
శుక్రవారము	సౌఖ్యం	రాజ్యలాభం	మిత్రప్రాప్తి
శనివారము	సర్వలాభం	నాశనం	మాలిన్యత

9. క్రొత్తస్టీలు పాత్రలు, కంచములు వాడుటకు : శుభతిధులు సోమ, బుధ, గురు, శుక్రవారాలు అశ్వి, భరణి, రో, మృ, పున, పుష్య, ఉత్తర, హ, చి, స్వాతి, అనూరాధా, రేవతి నక్షత్రములు – శుభలగ్నములు మంచివి.

10. క్రొత్తబట్టలు తడుపుటకు : శ్రాద్ధదినములు – పంచపర్వములు పనికిరావు. శుభతిధులలో బుధ, గురు, శుక్రవారములు – అశ్వి, పున, పుష్య, హ, చి, స్వా, అనూ, ధనిష్ఠా తారలందును క్షేమము.

11. గ్యాస్‌స్టౌ, ఫ్రిజ్, మిక్సీలవంటి ఆధునిక పరికరాలవాడకం మొదలు పెట్టుటకు : 2,3,5,7,10,11,13 తిధులూ బుధ, గురు, శుక్రవారములు వర్జ్య, దుర్ముహూర్తాలు లేని కుజహోరలో మంచివి.

12. పరామర్శకు : ద్విపాద త్రిపాద తారలు, ధనిష్ఠా పంచకం పనికిరావు. సంఘటించినదాది సంవత్సరం లోపల ఏదో ఒక బేసి నెల మంచిది. మంగళ, శుక్రవారాలు కూడవు.

కరిదినములు

1. కనుమలు : మరణం, శవదహనం, సపిండీకరణం, జాతర, సంక్రమణం, గ్రహణం – ఇవి జరిగిన మరుసటి రోజును 'కనుమ' అంటారు.

2. కరిదినములు : 1. హోళి పండుగ, 2. గ్రహణ దినము, 3. భావుక దినము, 4. అయన దినములు, 5. ప్రేత దాహ దినములు పైన తెల్పిననాటి మరుదినములు కరిదినములు సకల శుభకర్మలకు పై దినములు నిషిద్ధములు.

3. నిషిద్ధనవమీత్రయం : ఏదైనా ఒక ప్రయాణం చేసిన 9వ రోజునగాని, ఆ తిథికి 9వ తిథినిగాని, ప్రవేశము చేయరాదు. ప్రవేశించిననాటి 9వ నాడుగాని, 9వ తిథిని గాని – అటునుండి బయలుదేరరాదు. వీటినే ప్రయాణనవమి, ప్రవేశనవమి, ప్రత్యక్షనవమి అంటారు. ఈ మూడు నవములు నిషిద్ధములు.

4. సిద్ధియోగములు : శుక్రవారం 1,6,11 తిధులు – బుధవారం 2,7,12 తిధులు – మంగళవారం 3,8,13 తిధులు – శనివారం 4,9,14 తిధులు – గురువారం 5,10,15 తిధులు – వీటిని సిద్ధియోగము లంటారు. కార్యానుకూలత – విశేష ఫలప్రదాయకత వీటి లక్షణం.

5. పక్షఛ్చిద్ర తిధులు : 4,6,8,12,14 – తిధులు.

6. త్రిస్రోష్టకం : మార్గశిర, పుష్య, మాఘ, ఫాల్గుణము 4 మాసముల్లోనూ –కృష్ణపక్షాన వచ్చే 7,8,9 తిధులతో కూడిన దినములను త్రిస్రోష్టకము లందురు. ఇవి అనాధ్యాయములు.

7. విసర్జించవలసిన వేళలు : గ్రహణాది 7 రోజులు, లగ్నాంత ½ ఘడియ, నక్షత్రాంత 2½ ఘ॥లు మాసాంత 3 రోజులు, సంవత్సర ప్రారంభమున 15 రోజులు సంవత్సరాంతమున 15 రోజులు వర్జనీయాలు. శుభకార్యములు చేయరాదు.

శుభ శకునములు

సువాసినీ, వేశ్య, ఇద్దరు బ్రాహ్మణులు, దండధరుడగు శూద్రుడు, మంగళవాద్యము, ఫలములు, పుష్పములు, ఛత్రము, చామరము, అశ్వము, ఏనుగు, వృషభము, పూర్ణ జలకుంభము, చెఱకు, అన్నము, పాలు, పెరుగు, మాంసము, కల్లుకుండ, పొగలేని అగ్ని, తేనె, చలువ వస్త్రములు, అక్షతలు, వీణ, మద్దెల, శంఖము, వధూవరులు, ఘంటానాదము, జయశబ్దము మంగళ వస్తువులు, అభిముఖముగా వచ్చిన మృదుశీతలవాతము, అనుకూలమగు పశ్చాద్వాతము మొదలగునవి శుభశకునములు శుభ ఫలములను ఇచ్చును.

అశుభ శకునములు

ఒంటి బ్రాహ్మణుడు, విధవ, కాషాయ వస్త్రధారి, కట్టెలు మోపు, పాము, కొత్తకుండ, నూనె కుండ, బిచ్చగాడు, కుంటికుక్క, ముక్కులేనివాడు, రోగి, అంధుడు, కుంటివాడు, రజస్వల, ఒంటితుమ్ము, సకిలించుట, వస్త్రాధికము జారిపడుట, దురుక్తులు వినుట, భుజించి పొమ్మనుట, నేను కూడా వచ్చెదననుట, ఈ పూట వద్దనుట, ప్రధాన వస్తువులు మరచుట, వెతికిన దొరకక పోవుట, ఎదురుదెబ్బ తగులుట మొదలగునవి అశుభశకునములు అశుభ ఫలములను ఇచ్చును.

సుస్వప్నములు

మేడలు, పర్వతములు, ఫల వృక్షములు, రథము, గుర్రము, ఏనుగులను చూచుట, ఎక్కుట, ప్రభువు, బంగారము, ఎద్దు, ఆవు, పండ్లు, పూలు, గోక్షీరము, గోఘృతము, కన్య, వేశ్య, రత్నములు, ముత్యములు, శంఖము, దేవతా విగ్రహములు, చందనము, పుణ్య స్థలములను చూచుట, పాలు, పెరుగు, నెయ్యి, తేనె, భక్ష్యములను భక్షించుట, పీతాంబరమును ధరించుట, ఆభరణములు ధరించుట, జయములను పొందుట ఈ మొదలగు స్వప్నములు శుభస్వప్నములు శుభఫలములనిచ్చును.

దుస్స్వప్నములు

సర్పము, దున్నపోతు, నూనె, ఆముదము, బురదలో దిగుట, సముద్రములో దిగుట, బండినుంచి పడుట, మృతవార్త వినుట, ప్రలాపము చేయుట, ఖైదుపడుట, వైద్యుని చూచుట, విధవను చూచుట, క్షౌరము చేయించుకొనుట, ముండ్ల పొదలోపడుట, తన గొంతుకు ఉరివేయుట, తన చేతిలోని ఫలములను ఇతరులు లాగికొనుట, తనను కొట్టుట, గాడిదను ఎక్కుట, దున్నపోతును ఎక్కుట, కాకిని చూచుట మొదలగు స్వప్నములు దుస్వప్నములు దుష్ఫలములనిచ్చును.

రాత్రి 1వ ఝామములో వచ్చిన కల 1 సం॥నకు, 2వ ఝామములో కల 6 నెలలకు, 3వ ఝామములో కల 1 నెలలోను, 4వ ఝాములో కల శీఘ్రముగను ఫలించును. పగలు నిద్రించునపుడు వచ్చు స్వప్నములకును, పైత్యము, అజీర్ణము, వాత దోషములవలన వచ్చు స్వప్నఫలములకు ఫలితములుండవు. దుస్వప్నములు వచ్చినచో లేచి శిరఃస్నానము చేసి శివుని ఎదుట దీపముంచి ప్రార్థించవలెను. మంచి కల వచ్చినప్పుడు మెలకువ వచ్చినయెడల తిరిగి నిదురించరాదు.

వింశోత్తరీ దశాన్తర్దశా చక్రము

భుక్తులు	సూర్య మహాదశా సం॥ 6			భుక్తులు	చన్ద్రమహాదశా సం॥ 10			భుక్తులు	కుజమహాదశా సం॥ 7		
	సం.	మా.	ది.		సం.	మా.	ది.		సం.	మా.	ది.
రవి	0	3	18	చన్ద్ర	0	10	0	కుజ	0	4	27
చన్ద్ర	0	6	0	కుజ	0	7	0	రాహు	1	0	18
కుజ	0	4	6	రాహు	1	6	0	గురు	0	11	6
రాహు	0	10	24	గురు	1	4	0	శని	1	1	9
గురు	0	9	18	శని	1	7	0	బుధ	0	11	27
శని	0	11	12	బుధ	1	5	0	కేతు	0	4	27
బుధ	0	10	6	కేతు	0	7	0	శుక్ర	1	2	0
కేతు	0	4	6	శుక్ర	1	8	0	రవి	0	4	6
శుక్ర	1	0	0	రవి	0	6	0	చన్ద్ర	0	7	0
భుక్తులు	రాహు మహాదశా సం॥ 18			భుక్తులు	గురు మహాదశా సం॥ 16			భుక్తులు	శని మహాదశా సం॥ 19		
రాహు	2	8	12	గురు	2	1	18	శని	3	0	3
గురు	2	4	24	శని	2	6	12	బుధ	2	8	9
శని	2	10	6	బుధ	2	3	6	కేతు	1	1	9
బుధ	2	6	18	కేతు	0	11	6	శుక్ర	3	2	0
కేతు	1	0	18	శుక్ర	2	8	0	రవి	0	11	12
శుక్ర	3	0	0	రవి	0	9	18	చన్ద్ర	1	7	0
రవి	0	10	24	చన్ద్ర	1	4	0	కుజ	1	1	9
చన్ద్ర	1	6	0	కుజ	0	11	6	రాహు	2	10	6
కుజ	1	0	18	రాహు	2	4	24	గురు	2	6	12
భుక్తులు	బుధ మహాదశా సం॥ 17			భుక్తులు	కేతు మహాదశా సం॥ 7			భుక్తులు	శుక్రమహాదశా సం॥ 20		
బుధ	2	4	27	కేతు	0	4	27	శుక్ర	3	4	0
కేతు	0	11	27	శుక్ర	1	2	0	రవి	1	0	0
శుక్ర	2	10	0	రవి	0	4	6	చన్ద్ర	1	8	0
రవి	0	10	6	చన్ద్ర	0	7	0	కుజ	1	2	0
చన్ద్ర	1	5	0	కుజ	0	4	27	రాహు	3	0	0
కుజ	0	11	27	రాహు	1	0	18	గురు	2	8	0
రాహు	2	6	18	గురు	0	11	6	శని	3	2	0
గురు	2	3	6	శని	1	1	9	బుధ	2	10	0
శని	2	8	9	బుధ	0	11	27	కేతు	1	2	0

ప్రశ్న ప్రకరణము

1. **ప్రశ్న విషయము:** ప్రశ్నించిన వేళకు లగ్నము మేషమైనచో మానవ విషయము, వృషభమైన పశు విషయము, మిధునమైన ధన పరము, కటకమైన వ్యవహారము, సింహమైన రాజకీయము, కన్యయైన వధూ ప్రసక్తి, తులయైన లోహ విషయం, వృశ్చికమైన వ్యాధి, ధనుస్సయిన ధనపరము, మకరము మనోచింత, కుంభం గృహ విషయము, మీనమైన ప్రయాణ విషయము అని తెలుపవలెను.

2. **పనియగునా? కాదా?:** ప్రశ్నించినవేళకు లగ్నము మీన మిధున కన్యలైన శీఘ్రముగా పని యగును. తులా, కుంభ, వృషభములైన కార్యసాఫల్యము. మేష ధనుస్సింహము లందు కార్యాలస్యము, మకర, వృశ్చిక, కటకము లందు కార్య నాశనమని ఎరుగవలెను.

3. **పుట్టబోవునది స్త్రీ శిశువా? పురుష శిశువా?:** ప్రశ్న లగ్నం నుండి 9-5-7-3 స్థానములందు రవి, కుజ, గురులున్నచో పుత్రుడని, 2-4-6 స్థానములలో చంద్ర, శుక్రులున్నచో పుత్రికయని, 2-4-6-8 స్థానములలో శని, బుధులున్నచో నపుంసకులని చెప్పవలెను. లగ్నాత్తు చతుర్థమున ఎన్ని గ్రహము లుండిన అందరు సంతానమని అనగా 2 వున్న కవలలని, 3 వున్న ముగ్గురని చెప్పుటకూడా కలదు.

4. **మరియొక పద్ధతి:** గర్భిణీ స్త్రీ యొక్క నామాక్షరముల సంఖ్యను 7చే గుణించి దానికి ఆనాటి తిథి సంఖ్యను కలిపి, 9చే, బాగించవలెను. వచ్చిన శేషము సరి సంఖ్యయైన స్త్రీ శిశువని, బేసియైన పురుష శిశువని తెలియవలెను.

5. **ప్రయాణ లాభాలాభములు:** తన నీడ వల్ల కలిగిన పాదచ్ఛాయల సంఖ్యను 3చే గుణించి 13 కలిపి 8చే భాగించగా శేషం 1 అయిన ధనలాభం, 2 ధన నాశనం, 3-4-7 లయిన ప్రమాదం, 5-6 లయిన శుభం, 8 అయిన ప్రాణాపాయ మని చెప్పవలెను.

6. **దేశాంతర మేగినవారు ఎప్పుడు వత్తురు?:** ప్రశ్న లగ్నమున బుధ, చంద్ర, కేతువులున్నచో తిరుగు మార్గమందున్నాడని, గురు, శుక్రులున్న చేరువకు చేరినాడు, ఒకటి రెండు నాళ్ళలో రాగలడని, కుజ, రవులున్నచో ఇంకా అక్కడనే ఉన్నాడని, శని, రాహువులున్నచో అనారోగ్యము వలన రాలేకపోయినాడని తెలియవలెను.

మరియొక్క పద్ధతి : ప్రశ్నించిన వానిని 27 అంకె లోపల ఒక అంకె చెప్పమని అది అశ్విన్యాది నక్షత్రములలో ఏ నక్షత్రమగునో చూచి, ఆరుద్ర మొదలు ఆ నక్షత్రము వరకు లెక్కించి దానిని 7చే భాగించగా శేషం 1 అయిన శీఘ్రముగా వచ్చునని, 2 అయిన అక్కడనే వున్నాడనీ, 3 అయిన యింటికి వచ్చుచున్నాడని, 4 సమీపమునకు చేరుకున్నాడని, 5 మార్గ మధ్యమందున్నాడని, 6 జబ్బుపడి యున్నాడని, 7 మృత్యుగతమని తెలియవలెను.

7. **నష్టద్రవ్య ప్రశ్న:** కేంద్ర, త్రికోణ, అష్టమ, ధన (4,7,10,11,9,8,2) స్థానములందు శుభ గ్రహసంబంధము లేనివీ, పాపగ్రహ సంబంధముతో యున్న పాపులున్న యెడల పోయిన సొమ్ము దొరకదనియు, ఆ ప్రయత్నమందు మరికొంత ద్రవ్యము ఖర్చు అగునేగాని ప్రయోజన ముండదని తెలుపవలెను. మరియు 1,5,9,2,3,10,11 స్థానములలో శుభ గ్రహములు బలవంతులై యుండగా 1,5,9,4,7,10,8,11 స్థానములలో పాప గ్రహములు లేని యెడల పోయిన సొమ్ము తిరిగి దొరుకునని చెప్పవలెను.

8. **నక్షత్రమును బట్టి చోర ప్రశ్న:** 1. రోహిణి, పుష్యమి, ఉత్తర, విశాఖ, పూర్వాషాఢ, ధనిష్ఠ, రేవతి అను ఈ 7ను అంధక నక్షత్రము లనబడును. ఈ తారల యందు దొంగిలింపబడిన వస్తువులు తిరిగి లభించునని చెప్పబడినది. 2. మృగశిర, ఆశ్లేష, హస్త, అనూరాధ, ఉత్తరాషాఢ, శతభిషం, అశ్విని - ఇవి 7ను మందాక్షములన బడును. ఈ తారలలో పోయిన సొమ్ము కొంచెము ప్రయత్నముపై లభించును. 3. ఆర్ద్ర, మఖ, చిత్ర, జ్యేష్ఠ, అభిజిత్, పూర్వాషాఢ, భరణి ఈ 7ను మధ్యమములు. ఈ తారలందు పోయినవి తిరిగి లభించుట కష్టం. మిక్కిలి ప్రయాసము పై లభించిన లభించవచ్చును. 4. పునర్వసు, పుబ్బ, స్వాతి, మూల, శ్రవణం, ఉత్తరాభాద్ర, కృత్తిక - ఈ 7ను సులోచనము లనబడును. ఈ తారలలో పోయిన వస్తువులు తిరిగి దొరుకుట అరుదు అని రత్నమాలావచనము.

9. **ఉద్యోగ ప్రశ్న:** ప్రశ్న లగ్నమునకు 7,10 స్థానములలో శుభ గ్రహములున్నను లేదా శుభగ్రహ వీక్షణమున్నను త్వరలో ఉద్యోగము లభించునని చెప్పవలెను. రాహువు 7,10 స్థానములలో వున్న ఉద్యోగ భంగముండవచ్చునని చెప్పవలెను.

10. **పెండ్లి ఎప్పుడు జరుగును:** ప్రశ్న లగ్నము మేషము లగాయితు సమరాశు లందుండి, శుక్రుడు సమరాశులలో యున్నచో త్వరలోనే పెండ్లి జరుగునని చెప్పవలెను. గురు వీక్షణమున్న, గురుడు కేంద్రమందున్న త్వరలో సూచించును.

ప్రథమార్తవమున దుష్టమాసాది నిర్ణయము

1. **మాసములు:** చైత్రము, జ్యేష్ఠము, ఆషాఢము, భాద్రపదము, కార్తీకము, పుష్యము – ఈ ఆరుమాసములు స్త్రీ ప్రథమ రజస్వలయైన అశుభదాయకము.

2. **తిథులు :** ప్రతిపత్, చవితి, షష్ఠి, అష్టమి, నవమి, ద్వాదశి, చతుర్ధశి, పూర్ణిమ, అమావాస్య, అవమాత్రిద్యస్పృక్ – ఈ తిథులు అశుభప్రధములు

3. **నక్షత్రములు:** భరణి, కృత్తిక, పునర్వసు, ఆశ్లేష, మఖ, పూ.ఫ., పూర్వాషాఢ, పూర్వాబాద్ర, విశాఖ, జ్యేష్ఠ – ఈ నక్షత్రములు అశుభప్రదములు. మరియు భర్తృనక్షత్రము తనకు నైదనతార, భర్తకు అష్టమ చంద్రుడు అశుభప్రదములు.

4. **వారములు:** ఆదివారము, మంగళవారము, శనివారము అశుభప్రదములు.

5. **యోగములు:** విష్కంభము, గండము, అతిగండము, శూలము, వ్యాఘాతము, పరిఘ పూర్వార్థము, వ్యతీపాత్, వైధృతి – ఈ యోగములు అశుభప్రదములు.

6. **కరణములు:** (విష్టి) అశుభప్రదము, భద్ర మంగళప్రదము.

7. **లగ్నములు:** మేషము, సింహము, వృశ్చికము, మకరము, కుంభము – ఈ లగ్నములు అశుభప్రదములు.

8. **విశేషములు:** సంక్రమణము, గ్రహణకాలము, సూర్యోదయము, సూర్యాస్తమయము, అపరాహ్ణము, అర్ధరాత్రి, అపరరాత్రి, వర్జ్యకాలము, రాహు కాలము, యమగండము, నిద్రాసమయము, ఆర్తి సమయము వ్య.ప్ర.వై.ప్ర. వేధలు, క్రాన్తలు మొదలగు కాలములు అశుభప్రదములు.

9. **వస్త్రములు:** నీల వస్త్రము, రక్తవస్త్రము, చిత్రావస్త్రము, జీర్ణవస్త్రము, దిగంబరత్వము అశుభదాయకములు.

10. **స్థానములు:** పరగృహము, గ్రామాన్తరము, మార్గమధ్యము, అపవిత్రార్ధములు అశుభప్రదములు.

11. **సంనివేశము:** సంమార్జనీ, కాష్టము, తృణము, అగ్ని, చేట, కత్తి హస్తములో ధరించియున్న అశుభప్రదములు.

12. **బిందుఫలము:** వస్త్రమునందు ఒకటి రెండు బిందువులు శుభప్రదము, అనేక బిందువులు అశుభప్రదములు, కొందరు బేసి బిందువులు శుభప్రదములు, పుత్ర ప్రదములు, సరిబిందువులు రోగ ప్రదములు పుత్రికా ప్రదములు అనియు చెప్పుచున్నారు.

13. **ప్రథమార్తవ శుభకాలపు నిర్ణయము:** అశ్విని, రోహిణి, మృగశిర, పుష్యమి, ఉత్తర, హస్త, చిత్ర, స్వాతి, విశాఖ, అనూరాధ, మూల, ఉత్తరాషాఢ, శ్రవణం, ధనిష్ఠ, శతభిషం, ఉత్తరాభాద్ర, రేవతి ఈ 17 నక్షత్రముల యందును, సోమ, బుధ, గురు, శుక్రవారము లయందును, ఈ గ్రహముల యొక్క లగ్నముల యందును, ఆర్తవ లగ్నమునకు శుభ గ్రహములు 2,4,5,7,9,10,11 ఈ స్థానముల యందుండగాను పాప గ్రహములు 3,6,11 స్థానముల యందుండగాను, చంద్రహోరయందును ప్రథమార్తవము జరిగెనేని సౌఖ్యము, సౌభాగ్యము, సంతానము, సంపద, ఆయుష్యము, అర్థలాభము, ఆరోగ్యము, ఆనందము, ప్రియవాల్లభ్యము, యశస్సు మొదలగు శుభఫలములు లభించును.

రాహుకాలము			యమకంటక కాలము			గుళిక కాలము		
వారములు	ఘంటలు మొదలు	ఘంటలు వరకు	వారములు	ఘంటలు మొదలు	ఘంటలు వరకు	వారములు	ఘంటలు మొదలు	ఘంటలు వరకు
ఆది	4½	6	ఆది	12	1½	ఆది	3	4½
సోమ	7½	9	సోమ	10½	12	సోమ	1½	3
మంగళ	3	4½	మంగళ	9	10½	మంగళ	12	1½
బుధ	12	1½	బుధ	7½	9	బుధ	10½	12
గురు	1½	3	గురు	6	7½	గురు	9	10½
శుక్ర	10½	12	శుక్ర	3	4½	శుక్ర	7½	9
శని	9	10½	శని	1½	3	శని	6	7½

సోమోశనిర్భృగుశ్చై వ,
సౌమ్యోజీవః కుజోరవిః ।
ఆదిలోపశ్చతుర్నాద్యః
రాహుకాలః ప్రకీర్తితః ॥

గురుస్సౌమ్యః కుజస్సోమః,
భానుర్మందశ్చ భార్గవః ।
అన్త్యలోపః చతుర్నాద్యః
కాలోఽయం యమకంటకః ॥

శనిశ్శుక్రో గురుస్సౌమ్యః
కుజస్సోమోదివాకరః ।
అన్త్యలోప శ్చతుర్నాద్యః
కాలోయం గుళికస్స్మృతః ॥

ఉదయం 6 గంటల మొదలు కాలం 1 కి 1½ గంట వంతున సాయంకాలం 6 గంటల వరకు 8 కాలములు ప్రతిదినము ఆ వారాధిపతి మొదలు రవి కుజ గురు బుధ శుక్ర శని చంద్ర రాహువులు క్రమంగా 8 కాలములకు అధిపతులు. పాపగ్రహాధిపత్య కాలములు, రాహువునకు నిర్ణయించబడిన కాలము రాహుకాలమనియు శుభకార్యములకు మిక్కిలి వర్జింపతగినవి అందురు. ఉదయాస్తమానముల వృద్ధి క్షయములను బట్టి కాలముల నిర్ణయింపదగి యున్నవి.

అశౌచ నిరూపణమ్

ధర్మశాస్త్రములు

కూటస్థుని దగ్గరనుంచి యేడుగురు పురుషుల వరకు సపిండులు, తరువాత యేడుగురు పురుషుల వరకు (14) సమానోదకులు, తరువాత యేడుగురు పురుషుల వరకు (21) సగోత్రులు అనియు చెప్పుచున్నవి. మరియు సాపిండ్యము పురుష జనన విషయములో సప్తపూరుషము – స్త్రీ జనన విషయములో త్రిపూరుషమనియు చెప్పుచున్నవి. ఈ సాపింద్యాదులను సరించియే అశౌచము ప్రవర్తించుచున్నది. ఈ అశౌచము, 1 జాతా శౌచము, 2 మృతాశౌచము అని రెండు విధములుగా నున్నది.

జాతాశౌచము

జననమందు: జ్ఞాతులందరకు పది దినములు జాతా శౌచము, గర్భస్రావము 4వ మాసమున జరిగిన తండ్రికి మాత్రము స్నానము. 5,6 మాసములయందు జరిగిన తండ్రికి జ్ఞాతులకు స్నానము, 7,8,9 మాసములయందు జరిగిన అందరకు 10 దినముల అశౌచము.

తల్లికి పురుష ప్రసవమునందు 30 దినములు – స్త్రీ ప్రసవమునందు 40 దినములు అశౌచమ అనంతరము శుద్ధియగును. దీనిని నెలపురుడు అందురు.

10 దినముల వరకు – అనిరీక్ష్యత్వాది (చూడకుండుట) రూపమగు అశౌచము.

అనంతరము – అస్పృశ్యత్వ (తాకకుండుట), కర్మానర్హత్వ (కర్మలకు పనికిరాకుండుట) రూపమగు అశౌచము.

కుమార్తె ప్రసవించిన మొదట పుత్రజననమైతే ఆ కుమార్తె యొక్క తల్లిదండ్రులకు (3) మూడు దినములు జాతాశౌచము.

మృతాశౌచము

జననము మొదలు 10 దినములలోగా శిశువు మరణించిన తండ్రికి జ్ఞాతులకు అందరకు జాతాశౌచ శేషముతో శుద్ధియగును – మృతాశౌచము లేదు.

పది దినములకు పైన 6 మాసములకు లోగా శిశువు మరణించిన జ్ఞాతులకు స్నానమాత్రము. 6 మాసములకు పైన 3 సంవత్సరములకు లోగా శిశువు మరణించిన తల్లిదండ్రులకు, జ్ఞాతులకు బాల మరణమున 1 దినమును, బాలికా మరణమున సద్యశ్శౌచము.

3 సంవత్సరములకు పైన ఉపనయనమగు వరకు జ్ఞాతులకు త్రిరాత్రము అశౌచము.

ఉపనయనానంతరము వటువు మరణించిన తల్లిదండ్రులకు, భ్రాతలకు, అందరు జ్ఞాతులకు దశరాత్రము అశౌచము.

3 సం॥లకు పైన, వివాహములోపల బాలికా మరణమునందు, తల్లిదండ్రులకు భ్రాతలకు దశరాత్రాశౌచము. జ్ఞాతులకు దినము అశౌచము.

దశరాత్రాశౌచము

జ్ఞాతి (సపిండుని) మరణమునందు జ్ఞాతులకు దశరాత్రాశౌచము.

త్రిరాత్రాశౌచము

శిశు జననమందును, ఉపనీతుని మరణమందును సమానోదకులకు మూడు దినములు అశౌచము, సగోత్రులకు అహస్సు అశౌచము, అనుపనీతుని మరణమునందు స్నానమాత్రము.

సపిండుడు, సమానోదకుడు, సగోత్రుడు మొదట వివరించబడియున్నారు. అశౌచ విషయములో ప్రమాణము.

దశాహే న స పిండానాం శుద్ధి స్యాత్తు త్రిరాత్రతః సమానోదక జాతానాం, గోత్రజానా మహస్స్మృత్యం ॥

భగినీపుత్ర (తోబుట్టువు కుమారుని) మరణమందు తల్లితో బుట్టువులకు, తల్లిసోదరులకు త్రిరాత్రం అపరోక్షమున పక్షిణీ – అనుపనీత మరణమునందు స్నానమాత్రము.

పినతల్లి అనాధ అయిన మేనమామ అనుపనీతుడైన స్నానమాత్రము.

మాతామహి మాతామహుల యొక్క మరణమునందు దౌహిత్రునకు త్రిరాత్రము పక్షిణి.

అత్త, మామల మరణమునందు – అల్లునకు తన భార్యా జీవించియున్న త్రిరాత్రము.

పక్షిణ్యాశౌచము

వివాహితయగు స్త్రీకి : 1. తల్లితండ్రి, 2. తల్లితల్లి, 3. మేనమామ, 4. ఆయన కొడుకు, 5. కూతురు, 6. తల్లితోబుట్టువు, 7. ఆమె కొడుకు, 8. కూతురు, 9. తనతోబుట్టువు, 10. ఆమె కొడుకు, 11. కూతురు, 12. తనతోబుట్టినవాడు, 13, ఆయన కొడుకు, 14. కూతురు, 15. తండ్రితోబుట్టువు, 16. ఆమె కొడుకు, 17. కూతురు, 18. తండ్రితోబుట్టినవాడు, 19. ఆయన కొడుకు, 20. కూతురు, 21. కొడుకు, కూతురు, 22. కూతురి కూతురు, 23. తండ్రి తండ్రి, 24. తండ్రి, తల్లి.

ఈ పై తెల్పిన 24 మంది యొక్క మరణమునందు వివాహిత యగు స్త్రీకి పక్షిణీ అశౌచము సంభవించును.

పురుషునకు: 1. మేనమామ కొడుకు 2. కూతురు 3. తల్లితోబుట్టువు కొడుకు 4. కూతురు 5. తండ్రితోబుట్టువు కొడుకు 6. కూతురు 7. తనతోబుట్టువు 8. ఆమె కొడుకు 9. కూతురు 10. తన సోదరుని కూతురు 11. తండ్రి సోదరుని కూతురు 12. కుమారుని కూతురు 13. కూతురి కూతురు.

ఈపై తెల్పిన 13 మంది మరణమునందు పురుషునకు పక్షిణీ అశౌచము సంభవించును. ఈ పక్షిణీ అశౌచము వివాహితలగు స్త్రీల యొక్కయు, ఉపనీతులగు పురుషుల యొక్కయు మరణమునందే సంభవించును. అంతకు పూర్వమైన స్నానముచేతనే శుద్ధియగును. పక్షిణి అనగా అశౌచము విన్న పగలుభాగము, ఆ రాత్రి భాగము మరుదినము పగలుభాగము, 3 భాగములు కలసిన పక్షిణి అనబడును. రాత్రి విన్నను ఇటులనే రాత్రి పగలు రాత్రి మూడు భాగములు పక్షిణీ అనబడును.

ఏకదినాశౌచము

సవతి కూతురు యొక్క మరణమునందు సవతి తల్లికి, సవతి తల్లియొక్క మరణమునందు సవతి కూతురునకు, ఏకదినము. భిన్నోదరమాతుల మరణమునందు ఒక దినము రాజుయొక్క మరణమునందు సన్నిధానమున ఒక దినము.

అతిక్రాంతాశౌచము

జనన విషయములో అతిక్రాన్తాశౌచము లేదు అని చెప్పబడినది.

మరణ విషయములో దశాహాశౌచము కలవారికి 10 దినములు అతిక్రమించిన తరువాత స్నానమాత్రము.

త్రిరాత్రా శౌచము అతిక్రమించిన యెడల ఒక దినము అశౌచము.

ఏకదినాశౌచము అతిక్రమించిన యెడల స్నానమాత్రం.

పక్షిణ్యాశౌచము అతిక్రమించిన యెడల దశహ మధ్యమందైన ఏక కాలము, అనగా పగలు విన్న పగలు రాత్రి విన్న రాత్రి అశౌచము, దశాహానంతరమందైన స్నానమాత్రము.

ఆశౌచసాంకర్యమునందు

జాతాశౌచకాలములో సమాన పరిమాణము గల మరియొక జాతాశౌచము వచ్చిన అదిపూర్వాశౌచ శేషము తోడనే శుద్ధియగును.

మృతాశౌచకాలములో సమపరిమాణము గల మృతాశౌచముకాని జాతాశౌచముగాని వచ్చిన యెడల రెండును పూర్వాశౌచము శేషముతోడనే శుద్ధియగును.

సూతకాదుల ప్రారంభ నిర్ణయము: జాతాశౌచ, మృతాశౌచ, రజస్వలాదులందు అవిరాత్రి జరిగినచో రాత్రిఘడియలు 3 భాగములు చేసి తొలి రెండు భాగములందైన పూర్వదినముగనూ, తుదిభాగమందైన పరదినముగాను గణింపవలెను. తల్లిదండ్రులు

1 సంవత్సరము సూతకము. తానే కర్తయైన సవతితల్లి మృతి విషయములో 6 నెలలు సూతకము. స్వభార్యమృతికి 3 నెలలు ఇతరులు యందు సూతక ప్రసక్తిలేదు.

తర్పణక్రమం: ముందుగా తల్లిదండ్రులకు, సవతి తల్లి, మాతామహ, పితామహ, ప్రపితామహాదులు, తన భార్య, కుమారులు, పినతండ్రి. పెదతండ్రులు, మేనమామ, కూతురు, బావలు, మరదులు, అత్తమామలు, ఆచార్యుడు, గురువు, ప్రభువు, స్నేహితుడు ఈ క్రమమందే తర్పణాలీయవలెను. మాతామహ్యాదులకు పితృపితామహ్యాదులలో కలపకుండగా వేరుగా తర్పణములిచ్చుట, భార్యలు పోయినవారికి సభార్యానాం అనియు, బిడ్డలు పోయినవారికి ససంత తేయనియు, భర్తలు పోయినవారికి సభర్తృణం అనియు గోత్రపూర్వకముగా తర్పణ మిచ్చుట. ఇందలి గొప్ప విశేషము. సవతి తల్లికి వలెనే సాపత్న్య సోదరులకు కూడా తర్పణమీయవలెను.

మృత విషయమై గృహవర్జన

1-2-3-6-9-12-14-30 తిథులు, ఆది, మంగళ, శుక్రవారములు దోషములు, చిత్ర, మృగశిరానక్షత్రము లందలి మృతి విషయమై 3 నెలలు, కృత్తిక, ఉత్తర, ఉత్తరాషాధ, విశాఖా పునర్వసులందైనచో 4 నెలలు, రోహిణి, మఖ, ధనిష్ఠ, శతభిషము, పూర్వాబాధ్ర, ఉత్తరాభాధ్ర, రేవతులందైనచో 6 నెలలు, భరణీ నక్షత్రమైన 1 నెల, ఆ గృహమును విసర్జించవలెను. చెడు తిథి, చెడువారము అయి-నక్షత్రము బాగున్నచో అర్థ దోషమగును. తిథి వారములతో నక్షత్రము కలిసినచో పూర్ణదోషము. తిథికంటే వారదోషము ఎక్కువ. శుక్రవారముకంటే మంగళవారము కీడు కల్గించును. ఈ వారములతో ద్వి-త్రిపాద-ధనిష్ఠా పంచక నక్షత్రములు కల్సినచో ఒక మరణముతో మరొక మరణము సూచ్యము. కాన గృహమును విసర్జించుట మంచిది.

నక్షత్రశూలలు

శ్లో॥ పూర్వే జ్యేష్ఠాధనిష్ఠే చ శ్రోణాశ్విన్యౌ చ దక్షిణే ।
పశ్చిమేపుష్య రోహిణ్యాపుత్తరేహస్త ఫల్గుని ఏత
న్నక్షత్ర శూలాసు యాత్రా న పునరాగమః ॥

తా॥ జ్యేష్ఠ ధనిష్ఠ తూర్పు దిక్కునకును, శ్రవణాశ్వినులు దక్షిణ దిక్కునకును, పుష్యమీ రోహిణులు పశ్చిమ దిక్కునకును, హస్త పుబ్బ ఉత్తరలు ఉత్తర దిక్కునకును శూల సంజ్ఞలు గలవి. కనుక ఈ నక్షత్ర శూలలలో ప్రయాణము చేసిన వారు తిరిగి రారు అని తాత్పర్యము. వీనికి శాంతులు.

శ్లో॥ నక్షత్ర శూలాశాంత్యర్థం దధితైలం గుడం తథా ।
పాయసం చ ప్రదాతవ్యం దిక్షుప్రాగాదిషు క్రమాత్ ॥

తా॥ తూర్పుదిక్కునందు శూలలుగల నక్షత్రములకు పెరుగును, దక్షిణ దిక్కునందు శూలలుగల నక్షత్రములకు తైలమును, పశ్చిమ దిక్కునందు శూలలుగల నక్షత్రములకు బెల్లమును, ఉత్తర దిక్కునందు శూలలుగల నక్షత్రములకు క్షీరాన్నమును దానము చేయవలెను.

తిథి సమీక్ష

శ్లో॥ ద్వితీయా చతృతీయా చ పంచమీ సప్తమీ తథా ।
దశమ్యేకాదశీ చైవ యాత్రాసిద్ధిం త్రయోదశీ ॥
కృష్ణే వా యదివా శుక్లే వర్జనీయా చతుర్దశీ ।
పౌర్ణమాస్యామమాయాంచ న గంతవ్యం కదాచన ॥

తా॥ కృష్ణ పక్షమునందును, శుక్ల పక్షమునందును విదియ, తదియ, పంచమీ, సప్తమీ, దశమీ, ఏకాదశీ, త్రయోదశీ, అను యీ తిథులు కార్యసిద్ధిని గలిగించును. శుక్ల, కృష్ణ పక్షములయందు చతుర్దశిని విడువవలయును. పూర్ణిమ, అమావాస్యా తిథులలో ఎప్పుడును ప్రయాణము చేయరాదు.

అమృతాదియోగములు

నక్షత్రములు	ఆ	సో	మం	బు	గు	శు	శ
అశ్విని	సి	సి	సి	మృ	అ	అ	సి
భరణి	ప్ర	సి	సి	సి	సి	సి	సి
కృత్తిక	సి	మృ	సి	అ	మృ	సి	అ
రోహిణి	సి	అ	అ	సి	మృ	మృ	అ
మృగశిర	సి	అ	సి	సి	మృ	సి	సి
ఆర్ద్రా	సి	సి	మృ	సి	మృ	సి	సి
పునర్వసు	సి	అ	సి	సి	అ	సి	సి
పుష్యమి	సి	సి	సి	సి	అ	మృ	సి
ఆశ్లేష	సి	సి	సి	సి	సి	మృ	మృ
మఖ	మృ	మృ	సి	సి	అ	మృ	అ
పూ.ఫ.	సి	సి	సి	అ	సి	సి	సి
ఉ.ఫ.	అ	సి	అ	అ	మృ	సి	మృ
హస్త	అ	సి	సి	మృ	సి	అ	మృ
చిత్త	సి	ప్ర	సి	సి	సి	సి	మృ
స్వాతి	సి	అ	సి	సి	అ	సి	అ
విశాఖ	మృ	మృ	మృ	సి	సి	సి	సి
అనూరాధ	మృ	సి	సి	సి	సి	సి	సి
జ్యేష్ఠ	మృ	సి	సి	సి	ప్ర	మృ	సి
మూల	అ	సి	అ	మృ	సి	అ	సి
పూ.షా.	సి	ప్ర	సి	అ	సి	ప్ర	సి
ఉ.షా.	అ	మృ	ప్ర	అ	సి	సి	సి
శ్రవణం	అ	అ	సి	సి	సి	మృ	సి
ధనిష్ఠ	మృ	సి	సి	ప్ర	సి	సి	సి
శతభిషం	సి	సి	మృ	సి	మృ	సి	అ
పూ.భా.	సి	మృ	మృ	అ	సి	సి	మృ
ఉ.భా.	అ	సి	అ	సి	సి	సి	సి
రేవతి	అ	సి	సి	మృ	సి	అ	ప్ర

అ. - అమృతయోగము
సి. - సిద్ధయోగము
ప్ర. - ప్రబలారిష్టయోగము
మృ. - మృత్యుయోగము

కాల సమీక్ష

ఉషః కాలము ప్రయాణమునకు శుభదాయకము.

ఉషః కాలము అనగా సూర్యోదయమునకు పూర్వ ముహూర్తము, శన్యుషః కాలము ప్రయాణమునకు ముఖ్యతమము అని గర్గమహర్షి మతము.

ప్రయాణము చేయువారు శకునమును చూచి కార్యసిద్ధిని నిర్ణయించుకుని ప్రయాణము చేయవలయును గాన శుభశకున కాలమే ప్రయాణకాలము అని బృహస్పతి మతము.

"జగామలంకాం మనసా మనస్వీ" అను హనుమధ్యాన న్యాయముచే కార్యసిద్ధి త్వరాభినివేశములుగల మానసిక వేగము కల కాలమే ప్రయాణ కాలము అని మాండవ్యమతము.

నమోస్తురామాయ స లక్ష్మణాయ
దేవ్యైచ తస్యై జనకాత్మజాయై ।
నమోస్తు రుద్రేంద్రయమానిలేభ్యః
నమోస్తు చంద్రార్కమరుద్గణేభ్యః ॥

అని కార్యసిద్ధి సాధక దేవతాధ్యాన కాలమే ప్రయాణ శుభకాలము అని సంప్రదాయవేత్తలు చెప్పుచున్నారు.

ఏల్నాటి శని ప్రభావము

జన్మరాశికి – 12,1,2 రాశులలో శని సంచరించుటనే ఏల్నాటి శని యందురు. ఒక్కొక్క రాశిలో 2½ సం॥లు చొప్పున మొత్తం 7½ సం॥లు దోషమగును. 12వ రాశిలోనికి రాగానే ధనవ్యయముపై దెబ్బతీయును. దరిద్రము, ఇంటిపోరు, కష్టములు, మానహాని, వ్యవహార చిక్కులు కలుగును. జన్మ (1) రాశిలోనికి రాగానే గతంలో మిగిలిన దేమైనా వుంటే అదికూడా ఖర్చు చేయించి శరీరమును బాధించును. బంధు అరిష్టము, కళత్రపీడ, గుర్తించలేని వ్యాధులు, మతిభ్రమణం, కళాకాంతులు లేకపోవుట కలిగించును. 2వ రాశికి రాగానే –ఎనలేని ఆశలు కల్పించును. కాని నిందలుపడుట, నిత్యదుఃఖము కలుగును. మానసికముగా క్రుంగదీయును. 3వ రాశిలోనికి ప్రవేశించగానే సర్వ శుభములూ కలిగించును. 12,1,2 రాశులలో శని సంచారమిట్లుండును.



	సం॥	నె.	రో.
1.	0	3	10
2.	1	1	00
3.	1	8	10
4.	1	4	20
5.	1	1	10
6.	0	10	00
7.	0	6	20
8.	0	6	20
	7	6	00

ముఖమునందు – హాని, పీడ
దక్షిణభుజము – జయం, లాభం
పాదములు – త్రిప్పుట, బెంగ, అశాంతి
హృదయస్థానం – ధనప్రాప్తి, గౌరవం
వామభుజం – రోగము, దుఃఖము
శిరోభాగం – సంతోషం, లాభం
కన్నులు – మర్యాద, మన్నన, సంతోషం
గుదము – గొప్ప దుఃఖం, మానహాని

మొత్తం మీద శని సంచారవేళ – 'గురుబలం' కొంత ఉపయుక్తమౌతుంది. ఏది యేమైనా ఈ 7½ సం॥లు శనిస్తోత్రం, జపం, దాన, ధ్యాన – శాంత్యాదులు మృత్యుంజయ మంత్ర జపం చేయాలి.

శని పీడా పరిహారార్థమై శ్రీ శనీశ్వరస్వామివారికి తైలాభిషేకము, హోమాదులు జరుపుట శ్రేయస్కరం మరీ చిక్కులుపడేవారు తంత్రశాస్త్రం ప్రకారం కాలిమట్టి, పాతమేకు, గ్రహించి నల్లగుడ్డలో శనీశ్వరయంత్రం లిఖించి కాల్వలో వర్జించవలెను. నువ్వులు, నూనె, బెల్లము, నవధాన్యాలు మున్నైన పదార్థాలు అభిషేకమునకు వినియోగించదగును.

ఈ సంవత్సరములలో కొద్దిమందికి విశేష అష్టైశ్వర్యములు, స్థిరాస్తులు ఈ శని కల్గించును.

నవరత్నముల ఉంగరము

సర్వగ్రహానుగ్రహములకు, పీడాపరిహారమునకును, చాలామంది ధరించదగినది నవరత్నముల ఉంగరము. ఇందులో ఏఏ రత్నము ఎచ్చట నుండవలెనో ఈ దిగువ చిత్రమునందు చూపబడినది.

ఈశాన్యం		తూర్పు		ఆగ్నేయం
	బుధ పచ్చ	శుక్ర వజ్రం	చంద్ర ముత్యం	
ఉత్తరం	గురు పుష్యరాగం	సూర్య కెంపు	కుజ పగడం	దక్షిణం
	కేతు వైఢూర్యం	శని నీలం	రాహు గోమేధికం	
వాయువ్యం		పశ్చిమం		నైఋతి

ఇట్టి ఉంగరము ధరించుటచే దీర్ఘరోగములు, శతృత్వములు, ఋణపీడలు తొలగిపోవును. ఆదాయము వృద్ధియగును, వ్యసనములు నశించును. సత్సాంగత్యము కల్గును. కుటుంబ సౌఖ్యం, సత్సంతానం, దైవభక్తి, సర్వ సంపద్వృద్ధి కలుగును. చంద్రబలాదులును చూచుకొని ఇష్ట దైవము వద్ద వుంచి పూజించి అనంతరము ధరించవలెను.

ఇది కొద్ది మందికి మాత్రము యోగ్యముకాదు.
జ్యోతిష్యులను సంప్రదించి ధరించండి

ప్రయాణమునకు ఆనందాది యోగములు

వారము/ యోగములు	ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని	ఫలములు
ఆనందయోగము	అ	మృ	ఆశ్లేష	హ	అనూ	ఉ.షా.	శ	ద్రవ్యలాభము
కాలదండయోగము	భ	ఆర్ద్ర	మ	చి	జ్యే	అభి	పూ.భా.	విఘ్నము
ధూమ్రయోగము	కృ	పున	పూ.ఫ.	స్వా	మూ	శ్ర	ఉ.భా.	హాని
ధాతృయోగము	రో	పు	ఉ.ఫ.	వి	పూ.షా.	ధ	రే	కార్యసిద్ధి
సౌమ్యయోగము	మృ	ఆ	హ	అనూ	ఉ.షా.	శ	అ	సుఖము
ధ్వాంక్షయోగము	ఆర్ద్ర	మ	చి	జ్యే	అభి	పూ.భా.	భ	విఘ్నము
ధ్వజయోగము	పున	పూ.ఫ.	స్వా	మూ	శ్ర	ఉ.భా.	కృ	రాజ్యలాభము
శ్రీవత్సయోగము	పు	ఉ.ఫ.	వి	పూ.షా.	ధ	రే	రో	లక్ష్మీప్రదము
వజ్రయోగము	ఆ	హ	అనూ	ఉ.షా.	శ	అ	మృ	కలహము
ముద్గరయోగము	మ	చి	జ్యే	అభి	పూ.భా.	భ	ఆర్ద్ర	మరణము
ఛత్రయోగము	పూ.ఫ.	స్వా	మూ	శ్ర	ఉ.భా.	కృ	పున	రాజ్యలాభము
మిత్రయోగము	ఉ.ఫ.	వి	పూ.షా.	ధ	రే	రో	పు	కార్యసిద్ధి
మానసయోగము	హ	అనూ	ఉ.షా.	శ	అ	మృ	ఆ	స్త్రీలాభము
పద్మయోగము	చి	జ్యే	అభి	పూ.భా.	భ	ఆర్ద్ర	మ	ఐశ్వర్యము
లంబయోగము	స్వా	మూ	శ్ర	ఉ.భా.	కృ	పున	పూ.ఫ.	కార్యహాని
ఉత్పాతయోగము	వి	పూ.షా.	ధ	రే	రో	పు	ఉ.ఫ.	ద్రవ్యనాశనము
మృత్యుయోగము	అనూ	ఉ.షా.	శ	అ	మృ	ఆ	హ	హాని
కాలయోగము	జ్యే	అభి	పూ.భా.	భ	ఆర్ద్ర	మ	చి	కార్యహాని
సిద్ధయోగము	మూ	శ్ర	ఉ.భా.	కృ	పున	పూ.ఫ.	స్వా	కార్యసిద్ధి
శుభయోగము	పూ.షా.	ధ	రే	రో	పు	ఉ.ఫ.	వి	శుభకార్యసిద్ధి
అమృతయోగము	ఉ.షా.	శ	అ	మృ	ఆ	హ	అనూ	స్త్రీ సంతోషము
ముసలయోగము	అభి	పూ.భా.	భ	ఆర్ద్ర	మ	చి	జ్యే	భోజనహాని
గదాయోగము	శ్ర	ఉ.భా.	కృ	పున	పూ.ఫ.	స్వా	మూ	అశుభము
మాతంగయోగము	ధ	రే	రో	పు	ఉ.ఫ.	వి	పూ.షా.	స్వర్ణలాభము
రాక్షసయోగము	శ	అ	మృ	ఆ	హ	అనూ	ఉ.షా.	క్లేశము
చరయోగము	పూ.భా.	భ	ఆర్ద్ర	మ	చి	జ్యే	అభి	దుర్వార్తాశ్రవణము
స్థిరయోగము	ఉ.భా.	కృ	పున	పూ.ఫ.	స్వా	మూ	శ్ర	కార్యసిద్ధి
వర్ధమానయోగము	రే	రో	పు	ఉ.ఫ.	వి	పూ.షా.	ధ	అధికలాభము
విషయోగము *	**కృ** ౫	**చి** ౨	**రో** ౧౫	**భ** ౩	**అనూ** ౧౩	**శ్ర** ౬	**రే** ౭	

* **కృత్తికాది నక్షత్రములకు ఆయా తిథులతో యోగమేర్పడిన విషయోగము**

గౌళిపతన (బల్లిపాటు) ఫలములు

స్థానములు	ఫలములు	స్థానములు	ఫలములు
చెవిమీద	**దుర్వార్తవినుట**	పాదమందు	**కల్యాణము**
కనుబొమ్మలమీద	**ధనలాభము**	నడుము వెనుక	**వస్త్రలాభము**
కనుబొమ్మలమధ్య	**కలహసూచకము, దైవికభయము**	పిరుదున	**శయ్యాలాభము**
కుడికన్నున	**పరాజయము**	తొడవెనుక	**విషభయము**
ఎడమకన్నున	**అవమానము**	ముందొడమీద	**సుఖము**
ముక్కుమీద	**కార్యహాని**	స్త్రీకి తొడమీద	**వ్యభిచారము**
ముక్కుకొనయందు	**పరాజయము**	తొడ మొదట	**బలహీనము**
ముక్కు ప్రక్కన	**మిత్రలాభము**	శిశ్నమందు	**సంతానము**
మీసముమీద	**అధికారలాభము**	శిశ్నాగ్రమున	**దాంపత్యభంగము**
పై పెదవిమీద	**భూలాభము**	శిశ్నరోమములందు	**దేశభ్రమణము**
కింది పెదవిమీద	**సుభోజనము**	వృషణములయందును	
నాలుకయందు	**విద్యాలాభము**	దానికి దిగువను	**చోరత్వము**
గడ్డము మీద	**అపమృత్యువు**	గుదమందు	**ఆయుధ భయము**
గండస్థలము మీద	**భూమినష్టము**	మోకాలియందు	**వాహనలాభము**
గడ్డము వెంట్రుకల మీద	**కారాగృహప్రాప్తి**	మోకాలి సందియందు	**వాహనభ్రంశము**
వెనుక మెడయందు	**మరణభయము**	మోకాలిక్రింద	**వాతరోగము**
ముందువైపు కంఠమందు	**బుద్ధినాశనము, ఆత్మహత్య, భయము**	మోకాలి క్రింద నరముల యందు	**రోగమూలాద్ధనవ్యయము**
గొంతుయెముకమీద	**ఉభయసంకటములు**	పిక్కలయందు	**కార్యానుకూలము**
రొమ్మున	**జయము**	మోకాలి క్రింది యెముకమీద	**వ్యాపారలాభము**
గుండెలోన	**అధైర్యము**	పాదముల యెముకమీద	**కార్యహాని**
పైకడుపున	**పుత్రలాభము**	పాదసంధియందు	**రోగము**
బొడ్డున	**భయము**	పాదములవెనుక	**కారాగృహప్రవేశము**
బొడ్డునకు దిగువున	**రోగము**	పాదమున	**ప్రయాణము**
కడుపు ప్రక్కన	**ఆరోగ్యము**	వ్రేళ్ళయందు	**రోగము**
భుజములయందు	**సహాయము**	అరికాలియందు	**రాజ్యలాభము**
రెట్టలయందు	**యత్నకార్యభంగము**	తలమీద బ్రహ్మరంధ్రమునకు వెనుక బల్లిపడిన	**లక్ష్మీకరము**
అరచేతియందు	**ద్రవ్యలాభము**		
మోచేతియందు	**సహాయనాశము**	నడినెత్తిమీద	**రోగము**
మణిబంధమున	**గర్వభంగము**	కుడినెత్తి మీద	**సోదరునికి భయము**
గోళ్లయందు	**జంతుభయము**	నెత్తివెనుక	**తమ్మునికరిష్టము**
చంకలో	**ప్రేతభయము**	బ్రహ్మరంధ్రమునకు ముందు	**మేనమామకు చేటు**
వెన్నున	**శత్రుభయము**	బ్రహ్మరంధ్రమున	**మృత్యుభయము**
వెన్ను ఎముకయందు	**పిశాచభయము**	ముఖమునకు యెగువ	**ధనలాభము**
ముంగురుల మీద	**హాని**	గండస్థలమందు పురుషులకు	**బంధువులు వత్తురు**
కేశాంతమందు	**అనాయాస మరణము**	గండస్థలమందు స్త్రీలకు	**అశుభము**
జుట్టుమీద	**కష్టము**	స్త్రీలకు చెవిదగ్గర చెంపమీద	**శుభము**
జడమీద	**పతికి మృత్యువు**	తలముసుగుల మీద	**కీడుసంభవించును**
ముచ్చిలిగుంటలో	**భారముమోయుట**	తలముసుగు స్త్రీ కైతే	**వైధవ్యసూచకం**

గౌరీ పంచాంగము

			ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
పగటి ముహూర్తములు	ఒక్కొక్కటి 1½ గం॥ ప్రమాణం	1	ఉద్యోగం	అమృతం	రోగం	విషం	ఉద్యోగం	రోగం	విషం
		2	లాభం	విషం	ఉద్యోగం	అమృతం	విషం	జ్వరం	అమృతం
		3	విషం	ఉద్యోగం	జ్వరం	శుభం	జ్వరం	అమృతం	జ్వరం
		4	అమృతం	లాభం	లాభం	ఉద్యోగం	లాభం	కలహం	ఉద్యోగం
		5	శుభం	జ్వరం	అమృతం	రోగం	అమృతం	లాభం	శుభం
		6	ధనం	అమృతం	ఉద్యోగం	శుభం	విషం	సుఖం	లాభం
		7	అమృతం	లాభం	విషం	ధనం	కలహం	ధనం	ధనం
		8	విషం	ధనం	లాభం	అమృతం	జ్వరం	అమృతం	లాభం
			ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
రాత్రి ముహూర్తములు	ఒక్కొక్కటి 1½ గం॥ ప్రమాణం	1	శుభం	రోగం	జ్వరం	లాభం	శుభం	అమృతం	విషం
		2	అమృతం	లాభం	ఉద్యోగం	రోగం	రోగం	జ్వరం	ఉద్యోగం
		3	జ్వరం	ఉద్యోగం	కలహం	విషం	కలహం	కలహం	శుభం
		4	రోగం	ధనం	లాభం	ఉద్యోగం	లాభం	లాభం	అమృతం
		5	కలహం	రోగం	రోగం	శుభం	ఉద్యోగం	శుభం	కలహం
		6	లాభం	అమృతం	లాభం	లాభం	జ్వరం	ధనం	రోగం
		7	ఉద్యోగం	విషం	ఉద్యోగం	ధనం	లాభం	అమృతం	అమృతం
		8	జ్వరం	జ్వరం	ధనం	లాభం	ఉద్యోగం	విషం	లాభం

శ్లో ॥ న తిథిర్న చ నక్షత్రం న యోగం కరణం తథా।
న హోరా యోగినీచక్రం న లగ్నం స తమోగుణః॥
వ్యతీపాతే చ సఙ్క్రాన్తౌ భద్రాయామశుభే దినే।
దేవదేవార్చనం కృత్వా సర్వత్ర విజయీభవేత్॥

పురశ్శుక్ర దోషములు

గర్భిణీ స్త్రీ, శిశుసహిత స్త్రీ, నూతనవధువు, వీరలు శుక్రుడు తూర్పు దిక్కున నున్నప్పుడు పశ్చిమదిక్కు నుండి వాయవ్య దిక్కునకు, ఉత్తరమునకు, ఈశాన్యమునకు, తూర్పు దిక్కునకు ప్రయాణము చేయకూడదు. పశ్చిమదిక్కున శుక్రుడున్నప్పుడు తూర్పు దిక్కునుండి ఆగ్నేయము, దక్షిణము, నైఋతి, పశ్చిమములకు ప్రయాణము చేయకూడదు. ఏక గ్రామమందు ఈ దోషము లేదు. దుర్భిక్ష, రాజవిద్వర, వివాహ తీర్థయాత్రలలో ఈ దోషము వర్తింపదు.

వాస్తుపురుషస్థితి

భాద్రపద, ఆశ్వయుజ, కార్తీక మాసములందు తూర్పు శిరస్సు గలిగి ఎడమప్రక్కను శయనించును. గాన ఈ మాసములందు పశ్చిమ సింహద్వారము, దక్షిణ సింహద్వారము గల గృహములకు శంకుస్థాపన చేయవలెను. మార్గశిర, పుష్య, మాఘ మాసములందు దక్షిణ శిరస్సుగ శయనించును. ఈ మాసములందు పడమర సింహద్వారము, ఉత్తర సింహద్వారము గల గృహములకు శంకుస్థాపన చేయవలెను. ఫాల్గుణ, చైత్ర, వైశాఖ మాసములందు పశ్చిమ శిరస్సుగ శయనించును. ఇందు తూర్పు సింహద్వారము, ఉత్తర సింహ ద్వారము గల గృహములకు శంకుస్థాపన చేయవలెను. జ్యేష్ఠ, ఆషాఢ, శ్రావణ మాసములందు ఉత్తర శిరస్సుగ శయనించును. ఇందు దక్షిణ సింహద్వారము, తూర్పు సింహద్వారము గల వాటికి శంకుస్థాపన చేయవలెను. వాస్తుపురుషునికి గల దృష్టికి అభిముఖ సింహ ద్వార గృహములను పాదములకు అభిముఖ సింహద్వార గృహములకు ఆ యా మాసములందు శంకుస్థాపన చేయరాదు. ఇదియే బహుదేశాచార సిద్ధమున్నూ, వశిష్ఠ, నారద సంహితాది మూలగ్రంథ ప్రమాణ సిద్ధమున్ను అయియున్నది. ఇది త్రైమాసిక వాస్తు పురుష స్థితి పద్ధతి.

క్షణిక వాస్తు నిర్ణయము

వాస్తు పురుషుడు ప్రతి దినము నందును పగలు మొదటి జామునను, రాత్రి మొదటి జామునను ఉత్తర శిరస్సు తూర్పునకు దృష్టియు గలిగి శయనించును. గావున 1 జామున తూర్పునకు సింహద్వారము దక్షిణమునకు సింహద్వారము గల వాటికి శంకుస్థాపన చేయవలెను. 2 జామున తూర్పు శిరస్సు దక్షిణ దృష్టి గలిగియుండును. 2 జామున దక్షిన సింహద్వారము పశ్చిమ సింహద్వారము గల గృహములకు శంకుస్థాపన చేయవలెను. 3 జామున దక్షిణ శిరస్సు పడమర దృష్టి గలిగియుండును. 3 జామున పడమర సింహద్వారము, ఉత్తర సింహద్వారము గల వాటికి శంకుస్థాపన చేయవలెను. 4 జామున పడమర శిరస్సు, ఉత్తరమునకు దృష్టియు గలిగియుండును. గావున 4 జామున తూర్పు సింహద్వారము, ఉత్తర సింహద్వారము గల వాటికిని శంకుస్థాపన చేయవలెను. పైన చెప్పబడిన త్రైమాసిక వాస్తు పురుష స్థితిని బట్టి గృహమునకు శంకుస్థాపన చేయుకాలము లభించని సమయమున ఈ క్షణిక (యామ) వాస్తు నిర్ణయమును అనుసరించి గృహములను నిర్మించుటయు ఆచార సిద్ధము అయివున్నది. మరియు నాల్గువైపులకు సింహద్వారములు గల (చతుశ్శాల) మండువా లోగిలికి శంకుస్థాపనము అన్ని మాసములందును చేయవచ్చును. మరి ఒక విశేషము సూర్యుడు స్థిరరాశులగు వృషభ, సింహ, వృశ్చిక, కుంభరాశులలో సంచరించు కాలమున ఏకశాలా (వంటి గర్భము) సర్వముఖ గృహములకును శంకుస్థాపన చేయవచ్చును. 1వ పద్ధతిచే శంకుస్థాపన కాలమును నిర్ణయించుటకు అవకాశము లేనప్పుడు 2,3 పద్ధతుల బట్టియు ఆచరించుట అత్యవసర పరిస్థితిని బట్టి ఆచారసిద్ధమయి వున్నది.

దేవాలయారంభము

ఉత్తరాయణము – చైత్ర, వైశాఖ, జ్యేష్ఠ, ఫాల్గుణ మాసములు ఉత్తరము, శ్రావణ, కార్తీక మాసములు మధ్యమము, శుక్ల పక్షము ఉత్తమము, అన్యపంచకమును వదలిన కృష్ణపక్షము మంచిది. సోమ, బుధ, గురు, శుక్రవారములు ప్రశస్తము – రోహిణి, పునర్వసు, ఉత్తర, హస్త, స్వాతి, అనూరాధ, శ్రవణము, శతభిషము ఈ నక్షత్రములు ఉత్తమములు, స్థిరలగ్నము ముఖ్యము – పాపులు 3–6–11 రాశుల యందును శుభులు కేంద్ర త్రికోణముల యందును ఉండగా స్థిరలగ్నమున ప్రారంభించుట ఉత్తమోత్తమము.

దేవాలయ ప్రతిష్ఠ

ఉత్తరాయణము – చైత్రము, వైశాఖము, జ్యేష్ఠము, ఫాల్గుణ మాసములు ఉత్తమము – శ్రావన, ఆశ్వయుజ, కార్తీక మాసములు మధ్యమము, మార్గశీర్ష మాఘమాసములు పనికిరానివి. అశ్విని, రోహిణి, పునర్వసు, పుష్యమి, ఉత్తర, హస్త, చిత్త, స్వాతి, అనూరాధ, శ్రవణము ఈ పది నక్షత్రములు – శుక్లపక్షము, సోమ, బుధ, గురు, శుక్రవారములు ప్రశస్తములు, స్థిరలగ్నము ఉత్తమము. చరలగ్నము పనికిరాదు – శుభులు కేంద్ర త్రికోణముల యందును పాపులు త్రిషడాయముల యందును ఉండగా స్థిరలగ్నమున దేవాలయము నందు పరమేశ్వర అర్చా రూపమును ప్రతిష్ఠించుట ఉత్తమోత్తమము.

విశేషము : శ్లో ॥ మాతృభైరవ వారాహ నారసింహ త్రివిక్రమాః,
మహిషాసురహంత్రీ చ స్థాప్యా వై దక్షిణాయనే.

గృహారంభము

ఉత్తరాయణము – చైత్రము, వైశాఖము, కార్తీకము, మాఘము ఈ మాసములు, శుక్ల పక్షమున 2,3,5,7,10,13 తిథులు ప్రశస్తము. కృష్ణ పక్షమున చివర పంచక తిథులు పనికిరావు. మిగతా 1,2,3,5 తిథులు పనికివచ్చును. అవమా, త్రిద్యుస్పృక్ మొదలగు దుష్ట తిథులు మంచివికావు. రోహిణి, మృగశిర, ఉత్తర, హస్త, చిత్త, మూల, ఉత్తరాషాఢ, శ్రవణం – ఈ నక్షత్రములు ప్రశస్తములు. అశ్విని, పుష్యమి, స్వాతి, అనూరాధ, శతభిషం, ఉత్తరాభాద్ర, రేవతి – ఈ ఏడు నక్షత్రములు మధ్యమములు, ఇతర నక్షత్రములు మంచివి కానేరవు. బుధ, గురు, శుక్రవారములు పూర్ణేందువారము ప్రశస్తము. పరిఘ, వైధృతి, వ్యతీపాత్, గండం, అతిగండం, వ్యాఘాతం – ఈ యోగములు మంచివికావు. భద్రకరణము మంచిదికాదు. స్థిరలగ్నము, ద్విస్వభావ లగ్నములు మంచివి.

వృషభలగ్నము ప్రశస్తమైనది - అష్టమశుద్ధి ఉండవలెను, కేంద్ర, త్రికోణముల యందు పాపులు ఉండకూడదు

శుభగ్రహములు కేంద్ర త్రికోణముల యందున్నను పాపులు 3,6,11 రాశులయందున్నను శుభప్రదము. గురు, శుక్రులయొక్క మౌఢ్యము, బాల్యము, వార్ధక్యము, చాతుర్మాస్యకాలము, శూన్యమాసము మంచివికావు.

గృహప్రవేశము

ఉత్తరాయణము – మాఘ, పాల్గుణ, వైశాఖ, జ్యేష్ఠమాసములు ప్రశస్తము. కుంభమాసము మంచిదికాదు. శుక్లపక్షము 2,3,5,7,10,13 తిథులు కృష్ణపక్షమున చివర పంచకముగాక 1-2-3-5 తిథులు మంచివి. అవమాత్రిద్యుస్పృక్ మొదలగు దుష్టతిథులు పనికిరావు. బుధ, గురు, శుక్రవారములు పూర్ణేందువారము మంచివి. రోహిణి, మృగశిర, ఉత్తర, చిత్త, అనూరాధ, ఉత్తరాషాఢ, శతభిషం, ఉత్తరాభాద్ర, రేవతి – ఈ నక్షత్రములు ప్రశస్తములు. అశ్విని, పునర్వసు, హస్త, స్వాతి, శ్రవణం – ఈ నక్షత్రములయందు గృహమున ప్రవేశించిన గృహము కొలది కాలములోనే అన్యాక్రాంతమగును. శేషించిన నక్షత్రములు మంచివి కానేరవు. పరిఘాది యోగములు భద్రకరణము మంచివికావు. కర్తరియందు గృహమునకు శంఖుస్థాపన మొనరించినను గృహనిర్మాణ మొనరించినను అగ్నిహోత్ర ప్రీతికరములగునని కాలామృతము, కృష్ణవాస్తు మొదలగు గ్రంథములు చెప్పుచున్నవి. ప్రవేశము చేయవచ్చునని కొందరి అభిప్రాయము. జన్మరాశియందు గృహప్రవేశము శుభప్రదము. గురు శుక్రులయొక్క మౌఢ్యము, బాల్యము, వార్ధక్యము, చాతుర్మాస్యకాలము, శూన్యమాసము మంచివికావు. స్థిరలగ్నములు, ద్విస్వభావ లగ్నములు మంచివి, వృషభ లగ్నము ప్రశస్తమైనది. ద్వాదశశుద్ధి ఉండవలెను. కేంద్ర త్రికోణములయందు పాపులు వుండకూడదు. శుభులు కేంద్ర కోణములయందున్నను పాపులు 3,6,11 రాశులయందున్నను ప్రశస్తమైనది. చంద్రబలము గృహ ప్రవేశమునకు ముఖ్యముగా చూడతగినది. కలశ వృషభచక్రముల ఫలములను గూడా చూచుట యుక్తము.

గృహనిర్మాణమునకు మాసములు

చైత్రమున శుభము, వైశాఖము సంపద, జ్యేష్ఠము మృత్యుప్రదము, ఆషాఢమున సిరిసంపదలు నశించును. శ్రావణమున శుభము, భాద్రపదమున రోగభయము, ఆశ్వయుజమున కలహములు, కార్తీకమున ధనయోగము, మార్గశిరమున ధాన్యము, మహాభయము, పుష్యము చోర, అగ్ని ప్రమాదముల భయం, మాఘం వంశాభివృద్ధి, ఫాల్గుణం ధనలాభం.

కుటుంబములో వివాహము జరిగిన సం॥లోపలను, భార్య గర్భవతిగ యున్నప్పుడు ఆరుమాసముల లోపల గృహ నిర్మాణము చేయరాదు. దేవుని పూజా మందిరము ఈశాన్యములో తూర్పు గోడకుచేర్చి యుంచవలయును. అనగా పూజ చేయుటకు కూర్చుండువారి ముఖము తూర్పు దిక్కుగ ఉండవలయును. వంట ఆగ్నేయములో తూర్పు గోడకు చేర్చి వంటచేయువారి ముఖము తూర్పును చూచునట్లుండవలయును. మరుగుదొడ్లు నైరుతి, వాయవ్యములలో వీలునుబట్టి యేర్పరచుకొనవలెను. వీటి టాంకులు వ్యాయవ్యం లేక ఆగ్నేయ దిశలయందు మాత్రమే వుంచవలెను.

ధాన్యపుగాదులు ఉత్తరదిక్కున ఉండవలయును. వాటి ప్రవేశ ద్వారములు దక్షిణమును చూచునట్లుండవలయును. ఈశాన్యములో మరుగుదొడ్లు పెట్టరాదు. ఏ స్థలమునకైనను ఉత్తర, ఈశాన్య, తూర్పుల నుండి నీరు బయటకు పోవునట్లు తూములు పెట్టుకొనుట మంచిది. ఆ విధముగ వీలులేనప్పుడు, ఆగ్నేయ వాయవ్యమూలల నుండి నీరు బయటకు పోవునట్లు పెట్టుకొనుట మంచిది.

గృహము నిర్మించు స్థలము చతురస్రముగ గాని, దీర్ఘచతురస్రముగ గాని యుండవలయును. చతురస్రములో నాలుగు దిక్కుల కొలతలు సమానముగా యుండవలెను. దీర్ఘచతురస్రములో ఎదుటి భుజములు మాత్రమే సమానమైన కొలతలు కలిగియుండవలెను.

నైరుతి మూల నుండి నీరు బయటకు పోవునట్లు తూముల పెట్టరాదు. నీటివాటములు స్థలములకు మాత్రమే చెప్పబడినవి. ఇండ్లలో యీ విధులు పాటించనవసరము లేదు. యింటిలో యుండు గదులను బట్టి నీటివాటములు యేర్పరచుకొనవచ్చును.

సింహద్వారమునకు రెండువైపుల కిటికీలు ఉండవలయును. ఇంటిద్వారములు మూయునప్పుడు తెరచునప్పుడు ధ్వని కలుగరాదు. ఎత్తు తక్కువ యిల్లు కుబ్జ గృహమనబడును. అందు నివసించరాదు.

గృహమునకు కట్టదలచిన స్థలము తూర్పు, ఉత్తరములలో ఎత్తుగయుండి పశ్చిమ, దక్షిణములు పల్లముగ యున్నచో "ఉచ్చవేధ" వచ్చును. ఇది శుభప్రదముకాదు. దక్షిన, పశ్చిమములు అనగా ఇంటి బయట ఆవరణముల యందు మాత్రమే ఎత్తుగా యుండుట మంచిది. కిటికీలు లేని గృహము 'అంధకవేధ' కలదియగును. కొబ్బరి, అరటి, దానిమ్మచెట్లు ఉన్న గృహము సర్వదావృద్ధి పొందుచుండును.

పశ్చిమ, ఉత్తర దిక్కులకు శిరస్సు పెట్టి నిద్రించరాదు. దిగంబరుడుగ శయనించరాదు. దిగంబరుడుగా స్త్రీ సంభోగము చేయరాదు. తడికాళ్ళతో శయనించరాదు.

అన్నదమ్ములు ఒక గృహమును పంచుకొని, అందు నివసించునప్పుడు పెద్దవారు దక్షిణ, పశ్చిమ దిశలలోను, చిన్నవారు తూర్పు, ఉత్తర భాగములలోను యుండుట శుభము.

భోజనము : తూర్పు లేక ఉత్తర దిశలను చూచుచు కూర్చుండి భోజనము చేయుట శుభప్రదము

వసారాలు కట్టదలచినచో దక్షిణపు గోడమీద ఎత్తు ఉంచి చూరు ఉత్తర దిశకు దిగునట్లు కట్టవలయును. పడమరదిశలో వసారా వేయునప్పుడు, తూర్పునకు వాలు పెట్టి కట్టవలయును.

తన గృహమునకు చేర్చి తూర్పు, ఉత్తర, ఈశాన్యములలో యున్న స్థలములను కలుపుకొనవచ్చును. దక్షిణ దిశయందుండు స్థలములను కొని, తన స్థలమునకు కలుపుకొనరాదు. తన గృహమునకు ఈశాన్యములో మట్టి దిబ్బలు, గుట్టలు, పేడకుప్పలు, మరుగుదొడ్లు ఉండరాదు. అట్లున్నచో కష్ట నష్టములు కలుగుచుండును. గృహముచుట్టూ అన్ని దిక్కులయందు ఇంటి బేస్‌మెంట్ కంటే వెలుపలి స్థలం పల్లముగా వుంచుతూ నీటివాటము దక్షిణము నుండి తూర్పు ఈశాన్యం, పశ్చిమం నుండి ఉత్తరఈశాన్యానికి పారుదలగా వుంచవలెను. ఇంటి బేస్‌మెంట్ ఎల్లప్పుడు ఎత్తుగానే వుంచుతు నీటివాటం ఈశాన్యదిక్కుగా ప్రవహించునట్టు ఏర్పరచుకోవలెను. ఇట్టి గృహములందు ప్రశాంతము, ఆరోగ్యము, ధనము, అభివృద్ధికి ఎప్పుడూ లోటు రాదు. ప్రధానముగా సింహద్వారములు మధ్యభాగములో గాని కేవలము బుధ గురు శుక్ర స్థానములయందు మాత్రమే వుంచుతూ ఇరువైపులా కిటికీలు (నేత్రములు) వుంచవలెను. విదిక్కులుయందు సింహద్వారములు, నడక కూడదు.

వాస్తు పురుషునకు సింహద్వారము ముఖము అగును. సింహద్వారమును బట్టి, ఆ యిల్లు తూర్పు యిల్లు, దక్షిణపు యిల్లు, పడమర యిల్లు, ఉత్తరము యిల్లు అని చెప్పబడును.

1. తూర్పు ఇళ్లు	పడమర ద్వారము పెట్టి, ముఖము తూర్పుగ పెట్టి లోనికి ప్రవేశించునది. ఇది తూర్పు యిల్లు అగును. కార్తీక, మాఘమాసములలో కట్టుకొనవలయును. శ-అ-క వర్గుల వారికి అర్వణము.
2. దక్షిణపు ఇళ్లు	ఉత్తరమున సింహద్వారము పెట్టి, దక్షిణముగ ముఖము పెట్టి లోనికి ప్రవేశించుచున్నచో, అది దక్షిణపు యిల్లు అనబడును. చ-ట-త-ప వర్గుల వారికి అర్వణము. మాఘ, ఫాల్గుణ, వైశాఖములలో కట్టవలయును.
3. పడమర ఇళ్లు	తూర్పున సింహద్వారము పెట్టి, పడమర దిశగ ముఖము పెట్టి లోనికి ప్రవేశించునది పడమర యిల్లు. ఫాల్గుణ, వైశాఖ, శ్రావణ మాసములలో నిర్మించుట శుభప్రదము. ట-త-ప వర్గుల వారికి శ్రేష్ఠము.
4. ఉత్తరపు ఇళ్లు	దక్షిణమున సింహద్వారము పెట్టి, ఉత్తర ముఖము లోనికి ప్రవేశించునది ఉత్తరపు యిల్లు. శ్రావణ, కార్తీక మాసములలో కట్టవలయును. ప-య-శ వర్గుల వారికి అర్వణము.

గృహము కట్టువారి పేరులో మొదటి అక్షరము అ,క,చ,ట,త,ప,య,శ అను ఎనిమిది వర్గులలో ఏ వర్గునకు చెందినదో ఆ వర్గు స్వస్థానమగును. దానికి 5వ వర్గు శతృస్థానమగును. ఆ శతృస్థానములో గృహ నిర్మాణముచేయరాదు. అర్వణము కాని వర్గులకు సంబంధించిన స్థలములలో గృహ నిర్మాణము చేసి, అందు నివసించినచో సదా కష్ట నష్టములు కలుగుచుండును.

వంటకు ప్రతి గృహమునకు ఆగ్నేయ గదిలో తూర్పుగ ఆగ్నేయము మూల వంట చేయవలెను. తూర్పు ముఖముగ మనము ఉండాలి. లేని యెడల ఆగ్నేయము కుదరనిచో నైఋతి గదిలో ఆగ్నేయము మూల మంచిది.

స్థలములు పెరిగిన దిశల ఫలములు

దిశ	పెరిగినచో ఫలము	తరిగినచో ఫలము
ఈశాన్యం	ఉత్తర దిశకు పెరిగిన ధనవృద్ధి, తూర్పునకు పెరిగిన ధనంతో బాటు ధర్మబుద్ధి, ప్రతిష్ఠ, ఎటు పెరిగినా సిరిసంపద	పురుష సంతానం లేకుండుట ఆయుశ్శంక, సంపాదనకు మించిన ఖర్చులు, చిక్కులు, చికాకులు
తూర్పు	ధనవృద్ధి, ఆయుర్వృద్ధి ప్రయోజకులైన పురుష సంతతి.	పురుష సంతతిలోపం, వేధ, అంగవైకల్యం, కీర్తినష్టము
ఆగ్నేయం	తూర్పుకు నిర్వంశత, ఆగ్నేయం కలహాలు, వృధా కీడు.	శుభం, ఒక పరిమితిలో సన్మానం, స్నేహం, ధైర్యం.
దక్షిణం	ఆర్థిక నష్టం, స్త్రీ హాని, తగువులు.	స్త్రీలకు శుభం, ఈ దిశ ప్రభావం స్త్రీలపై ఎక్కువ.
నైఋతి	శతృ, రోగ, ఋణబాధలు, దక్షిణపు వైపు పెరిగితే స్త్రీలకు, పశ్చిమం లోనైతే పురుషులకు అకాల మరణ ప్రమాదం.	సంతాన వృద్ధి, సుఖశాంతులు.
పశ్చిమం	పెరగకపోవడమే శ్రేయం. పెరిగితే చెట్లు పెంచడం మంచిది. ఈ దిక్కు ప్రభావము మగ సంతతిపై ఎక్కువ.	ఈ దిశ సమానంగా వుండాలి. అది గృహ స్థలాన్ని బట్టి జాగ్రత్తగా చూచుకోవాలి.
వాయవ్యం	అశాంతి, ఋణబాధలు, అధిక ఖర్చులు, సంతాన నష్టం.	ధన గౌరవములు, మనశ్శాంతి సుఖ సంతోషములు.
ఉత్తరం	అష్టైశ్వర్యములు, సర్వశుభములు, ఉత్తరం తూర్పు ఖాళీ స్థలం ఎక్కువ కలిగి వీటిపై ప్రహరీగోడ అలాగే పశ్చిమ సింహ ద్వారం ఉంచి, ఆగ్నేయం వంట గది ఏర్పర్చిన (దక్షిణం ఎక్కువైతే మంచిది) న్యాయశీలురు, భాగ్యవంతులు, మేధావంతులు అవుతారు.	గృహం పరులపాలవును, కీడు, చిక్కులు, కలహాలు, ఉత్తర ముఖద్వారం గల ఇంటి తూర్పున ఖాళీ స్థలం తక్కువై అలాగే దక్షిణ దిశ ఖాళీ స్థలం ఈ రెంటికన్న ఎక్కువ వున్నచో ఆ ఇల్లు శీఘ్రమే పరాధీనమగును.

ఎనిమిది దిక్కులా ఎత్తు పల్లముల వలన ఫలములు

దిశ	ఎత్తుగా వున్న ఫలములు	పల్లముగా నున్న ఫలములు
తూర్పు	సంతానమునకు తీవ్రహాని.	ఆయుర్వృద్ధి, సిరిసంపదలు మంచి కీర్తి
ఆగ్నేయం	వాయవ్య ఈశాన్యముల కంటే ఎత్తుగా నున్నచో ధనలాభము, నైఋతి కన్న ఎత్తయినచో అశుభము.	వాయవ్య ఈశాన్యముల కన్న పల్లమైనచో దుష్ట ప్రవృత్తి అగ్ని శతృభయము, పుత్ర సంతానారిష్టము.
దక్షిణం	పుష్టి, తుష్టి, ఆరోగ్యం, ఆర్థికంగా ఆధిక్యత	దరిద్రము - వ్యాధులు.
నైఋతి	పరువు ప్రతిష్టలు, ధనవృద్ధి, సర్వదాజయం	దీర్ఘవ్యాధులు, దుర్మరణములు, దుర్వ్యసనములు.
పడమర	సంతానవృద్ధి, ప్రతిష్ఠ - పలుకుబడి పెరుగుట	ధన నష్టం, సంతాన నష్టం.
వాయవ్యం	ఈశాన్యం కన్న ఎత్తయిన ధనప్రాప్తి, వ్యవహార జయము, నైఋతి, ఆగ్నేయముల కన్న ఎత్తైన అశుభం.	ఈశాన్యము కన్న పల్లమైన వ్యాధులు, బాధలు, కలహాలు, నైఋతి, ఆగ్నేయములకన్న పల్లమైన శుభం
ఉత్తరం	కష్టపరంపర, అరిష్టములు, మిక్కిలి అశుభము.	సర్వత్రా విశేష శుభప్రదం
ఈశాన్యం	అష్టకష్టములు - అతి దరిద్రములు, పెంటకుప్పలు, దిబ్బలు, గుట్టలు, పందిళ్లు, పాకలు, పాయిఖానా, దొడ్లు, వంటగదులు, గుండ్రని ప్రహరీగోడలతో స్థలం ఆక్రమించినా, ఎత్తైనా అష్ట కష్టములు, దరిద్రములు, ప్రమాద శూచకం, చీడ, పీడ.	నిత్య సుఖ సంతోషములు-అష్టైశ్వర్యప్రాప్తి, ఈశాన్యపు తూర్పు వాలు మగవారికి, ఉత్తరముగా వసారాలు వాలిన స్త్రీలకు సమస్త సత్ఫలితాలు కలిగిస్తాయి. నూతులు, కాలువలు, గోతులు, స్థల వైశాల్యము గృహములలో స్థల వ్యాప్తి, వాడకపు నీరు పారుట వలన ఆర్థికపుష్టి, సర్వ సౌభాగ్యదాయకము

వృషభచక్రము యొక్క ఫలము (నూతన గృహారంభ ప్రవేశములకు)

వృషభ చక్రమును లిఖించి సూర్యుదున్న నక్షత్రము మొదలు అభిజిత్తుతో సహా 28 నక్షత్రములుగా నిర్ణయించి వృషభావయవముల యందు వ్రాసి వృషభచక్రము లిఖించి అప్పుడు సుముహూర్త కాలికమగు చంద్రుడున్న నక్షత్ర మెచ్చట నున్నదో కనుగొని లెక్కించి ఆ అవయవముల ననుసరించి ఫలము చెప్పబడుచున్నది. దాని పరమార్థము ఈ క్రింద వివరింపబడుచున్నది.

రవియున్న నక్షత్రము మొదటిదిగా వ్రాయదగియున్నది. చంద్రుడున్న నక్షత్రమును తెలుసుకొని ఫలమును గుర్తింపుము.

1.	**1, 2, 3 నక్షత్రము**	=	**మృత్యువు**	**5.**	**15, 16, 17, 18 నక్షత్రములు**	=	**ధనము**
2.	**4, 5, 6, 7 నక్షత్రములు**	=	**దురవస్థ**	**6.**	**19, 20, 21, 22 నక్షత్రములు**	=	**ధాన్యము**
3.	**8, 9, 10, 11 నక్షత్రములు**	=	**చిరకాల స్థైర్యము**	**7.**	**23, 24, 25 నక్షత్రములు**	=	**సంపద**
4.	**12, 13, 14 నక్షత్రములు**	=	**దేశభ్రమణము**	**8.**	**26, 27, 28 నక్షత్రములు**	=	**పశువృద్ధి**

కలశచక్రము యొక్క ఫలము (నూతన గృహప్రవేశములకు)

కలశచక్రమును లిఖించి రవియున్న నక్షత్రము మొదలు 27 నక్షత్రములు కలశము యొక్క పార్శ్వాది భాగములయందు వ్రాసి చంద్రుడున్న సుముహూర్త కాలిక నక్షత్రము యెచ్చటనున్నదో తెలుసుకొని లెక్కించి ఫలము చెప్పబడుచున్నది.

దాని పరమార్థము ఈ క్రింద వివరింపబడుచున్నది. రవియున్న నక్షత్రము మొదటిదిగా వ్రాయదగి యున్నది. చంద్రుడున్న నక్షత్రమును తెలుసుకొని ఫలమును గుర్తింపుము.

1.	**1. నక్షత్రము**	=	**శిరశ్ఛేదము**	**5.**	**14, 15, 16, 17 నక్షత్రములు**	=	**నిర్ధనం**
2.	**2, 3, 4, 5 నక్షత్రములు**	=	**పరదేశగమనము**	**6.**	**18, 19, 20, 21 నక్షత్రములు**	=	**గర్భస్రావం**
3.	**6, 7, 8, 9 నక్షత్రములు**	=	**నిర్భయము**	**7.**	**22, 23, 24 నక్షత్రములు**	=	**సంపద**
4.	**10, 11, 12, 13 నక్షత్రములు**	=	**ధాన్యము**	**8.**	**25, 26, 27 నక్షత్రములు**	=	**పూర్ణాయువు**

గృహములు కట్టరాని ప్రదేశములు

శక్తికి పార్శ్వమునను, రుద్రునకు దృష్టి ప్రదేశమునను, విష్ణువునకు పృష్ఠ భాగమునను ఇండ్లు కట్టరాదు. రాజవీధి మధ్య అడ్డముగా నున్నను కట్టవచ్చును అని కొందరి మతము. గోవులు మంద మేయు స్థలము, శ్మశానభూమి, మరుభూమి, మలత్యాగము చేయుస్థలము, చెరువులు, బావులు పూడ్చిన స్థలము లందును ఇండ్లు కట్టరాదు. క్రమముగా వంశమునకు లోపములు తటస్థించును. దాయాదుల గృహముల గర్భ, వెనుపోటీలు కూడదని బహు శాస్త్రములందు గలదు.

గృహములో తేనెపట్టు పెట్టినందులకు ఫలమ్

ఇంటిలో తేనెపట్టు మధ్యభాగమున పెట్టిన యజమానునకు మరణము. తూర్పున ధనలాభము. ఆగ్నేయమున అగ్నిభయము, దక్షిణమున మరణము, నైరుతి భాగమున ధాన్యలాభము, పశ్చిమమున మనోవ్యథ, వాయవ్యమున ధననష్టము, ఉత్తరమున పుత్రలాభము, ఈశాన్యమున బంధు మిత్రదర్శనము. అశుభ స్థానములయందు పెట్టిన యెడల శాంతిని చేయవలయును.

గృహములో పుట్ట పెట్టినందులకు ఫలమ్

ఇంటి మధ్యలో పుట్ట పెట్టిన కళత్రమునకు హాని, తూర్పున యజమానున కుకీడు, ఆగ్నేయమున అగ్నిభయము, దక్షిణమున మరణము, నైరుతి భాగమున ధనహాని, పడమర రాజపూజ్యత, వాయవ్యమున మిత్ర దర్శనము. ఉత్తరమున పశునాశనము, ఈశాన్యమున ధనలాభము. అశుభ స్థానములయందు పెట్టిన యధావిధిగా శాంతి చేయవలయును.

గృహములో మొండి చేయి మొలచినందులకు ఫలమ్

తూర్పున యజమానునకు హాని, ఆగ్నేయమున అగ్నిభయము, దక్షిణమున మరణము, నైరుతి భాగమున శత్రువులకు కీడు, పడమర మరణము, వాయవ్యమున పశువులకు హాని, ఉత్తరమున, ఈశాన్యమున కళత్రహాని. ఈ మొండిచేయి రామహస్తమనియు, రావణ హస్తమనియు రెండు విధములుగా నుండును. రామహస్తం సుగంధంతో కూడియుండును అందులకు శాన్తి అవసరము లేదు. రావణ హస్తము దుర్గంధముతోను ఎర్రని కౌసునీళ్ళతోను కుళ్ళు కలిగియుండును. ఇది యజమానునకు అశుభదాయకము గాన గృహమును ఆరు మాసములు వదలి తరువాత యధాశాస్త్రముగా శాన్తిచేసి ప్రవేశించవలయును. దిక్కులయందు విదిక్కులయందు దోషము కాన యధావిధిగా శాన్తి చేయవలయును. ఆయా శాంతిని చేసినచో గృహమును వదలి పెట్టనవసరము లేదు.

గృహములో గుడ్లగూబ ప్రవేశించినందులకు ఫలమ్

కాపురము చేయుచున్న ఇంటిలో గుడ్లగూబ ముఖద్వారముగా వచ్చి ప్రవేశించిన పురుషునకు హాని. ఆరు మాసములు ఆ గృహమును వదలి శాన్తిని చేసి ప్రవేశించవలెను. పశ్చాద్వారముగా ప్రవేశించిన స్త్రీకి హాని మూడు మాసములు ఆ గృహమును వదలి శాన్తిని చేసి ప్రవేశించవలెను.

గృహమునకు పెరటిలో అరటిచెట్టు గెలవేసినందులకు ఫలమ్

తూర్పున శుభము, ఆగ్నేయమున శతృవృద్ధి, దక్షిణమున బంధుమిత్ర నాశనము, నైఋతి పుత్ర సంతాన లాభము, పడమర విపత్తు, వాయవ్యమున అనారోగ్యము, ఉత్తరమున ధనలాభము, ఈశాన్యమున కీర్తి లాభము ఇటులనే నారికేళక్రముక ఖర్జూరాది వృక్షములకు కూడా తెలియవలెను.

గృహమునందు పిడుగు పడినందులకు ఫలమ్

గృహమునందు పిడుగు పడుటవలన యజమానునకు హాని, ఆవరణమందు పడుట వలన అనుచరులకు హాని గాన యధావిధిగా శాన్తిని చేయవలయును. దేవాలయములందు పిడుగు పడిన గ్రామమునకు క్షేమము లేదు. ధర్మకర్తకు, పూజకులకు గూడా నష్టము సంభవించును గాన యథోక్తముగా శాన్తిని చేయవలెను.

గర్భిణీ స్త్రీ పురుషాది వివేక ప్రశ్న

శ్లో॥ లగ్నాద్భాగ్యకళత్ర పుత్ర సహ జేష్వర్కార జీవాః స్థితాః చేత్పుత్రం ధనమాతృరంధ్ర రిపుగౌచేచ్చంద్రశుక్రౌ వధూమ్ ।
తేష్వర్కేందుసుతౌ నపుంసకమితి ద్విర్భావలగ్నే యది పృచ్ఛేత్తజ్జననీగృహే ఖగయుగం చేద్యుగ్మగర్భం వదేత్ ॥

తా॥ ప్రశ్నకాలీన లగ్నమునకు 9,7,5,3 స్థానముల యందు రవ్యంగారక గురువులున్న యెడల పురుష శిశువు గలుగుననియు, ఆ ప్రశ్న లగ్నమునకు 2,4,6,8 స్థానములయందు శుక్రచంద్రులుండిరేని స్త్రీ శిశువు గలుగుననియు ఈ స్థానములయందే శని, బుధులున్న

యెడల నపుంసకుడనియు, ప్రశ్నలగ్నము ద్విస్వభావ లగ్నమై ఆ లగ్నమునకు నాల్గవ స్థానమునందు రెండు గ్రహము లున్నయెడల కవలబిడ్డలు పుట్టుదురనియు తాత్పర్యము.

గోచార ఫలము

జన్మకాల చంద్రలగ్నము (లేక నామరాశి) మొదలు ద్వాదశరాశుల యందు చారవశంబున రవ్వాది గ్రహములు యిచ్చెడి ఫలములు.

రాశులు	రవి	చంద్రుడు	కుజుడు	బుధుడు	గురుడు	శుక్రుడు	శని	రాహు-కేతు
1.	స్థానభ్రంశం	సుఖభోజనం	ఖేదః	బంధనం	దేశభ్రంశః	ఆరోగ్యం	విపత్	భయం
2.	భయం	ధనక్షయః	భాగ్యహానిః	స్వర్ణలాభః	లాభః	భోగః	హానిః	కలహః
3.	సంపత్	ధనలాభః	భాగ్యం	పీడా	కార్యహానిః	లాభః	సంపత్	సౌభాగ్యం
4.	మానభంగం	రోగః	శత్రుపీడా	శత్రుక్షయః	వ్యయః	అధికసుఖం	కుక్షిరోగః	మానహానిః
5.	పీడా	కార్యహానిః	శత్రుక్షయః	దారిద్ర్యం	సంపత్	సుతోదయః	పుత్రక్షయః	వ్యయం
6.	శత్రునాశః	ధనం	అర్థసిద్ధిః	భూమిలాభః	క్లేశం	మానహానిః	లక్ష్మీకరం	సుఖం
7.	వృధా	ధనలాభః	అర్థనాశః	ఖేధః	ఆరోగ్యం	రోగః	దైన్యం	రిపుక్షయః
8.	వ్యాధిః	మృత్యుప్రదం	శస్త్రభయం	సంతోషః	వ్యయః	శస్త్రలాభః	మృత్యుప్రదం	శోషణం
9.	క్రోధః	రాజక్రోధం	వ్యయః	వ్యయః	లాభః	ఆభరణం	దేహ పీడా	శత్రువృద్ధిః
10.	కార్యసిద్ధిః	సుఖం	మనోదుఃఖం	సుఖం	పీడా	చింతా	పీడా	వ్యయః
11.	ధనలాభం	లాభః	ధనం	ఆనందః	సుఖం	లాభః	లాభః	శుభం
12.	వ్యయః	స్త్రీహానిః	క్రూరం	హానిః	వ్యయః	హానిః	నష్టం	మృత్యుప్రదం

రవ్యాది నవగ్రహములు ప్రతి రాశియందుండు, కాల ప్రమాణము : చంద్రుడు – 2½ దినములు, సూర్య, బుధ, శుక్రులు ప్రతియొకరు ఒకనెల, అంగారకుడు 1½ నెల, గురువు 1 సంవత్సరం, రాహుకేతువులు 1½ సంవత్సరం (అపసవ్యముగ), శని 2½ సంవత్సరం ఒక్కొక్క రాశియందు రమారమి సంచరించెదరు.

నవగ్రహశాంతి

సూర్యగ్రహము : యధావిధిగా పూజించి, సూర్య నమస్కారములు చేసినను, ఎఱ్ఱపువ్వులచే పూజించినను, ఎఱ్ఱగుడ్డ, మాణిక్యము ధరించినను, ఎఱ్ర ఆవు లేక గోధుమలు దానము చేసినను దోషనివృత్తి.

చంద్రగ్రహము : యధావిధిగా పూజించి, శ్వేత పుష్పములచే పూజించినను, శ్వేతవస్త్రము, ముత్యములు వీటిని ధరించినను, శంఖము లేక బియ్యము వీటిని దానము చేసినను దోషనివృత్తి.

కుజగ్రహము : యధావిధిగా పూజించి రక్తవస్త్రము, పగడములు ధరించినను, ఎఱ్ఱయెద్దు లేక కందులు వీటిని దానము చేసినను దోష నివృత్తి.

బుధగ్రహము : యధావిధిగా పూజించి, పీతాంబరము, మరకతము వీటిని ధరించినను, సువర్ణము లేక పెసలు వీటిని దానము చేసినను దోషనివృత్తి.

గురుగ్రహము : యధావిధిగా పూజించి, పుష్యరాగము, పసుపు వస్త్రము ధరించినను, శెనగలు దానము చేసినను దోషనివృత్తి.

శుక్రగ్రహము : యదావిధిగా పూజించి, శ్వేతవస్త్రము, వజ్రము ధరించినను, వెండి, తెల్లటి గుఱ్ఱము, అనుములు వీటిని దానము చేసినను దోషనివృత్తి.

శనిగ్రహము : యధావిధిగా పూజించి, నల్లని వస్త్రము, ఇంద్రనీలము ధరించినను, నల్ల ఆవు లేక నువ్వులు వీటిని దానము చేసినను దోషనివృత్తి.

రాహుగ్రహము : యధావిధిగా పూజించి, గోమేధికమును ధరించినను, కత్తి, ఇనుము, ఉద్దులు (మినుములు) వీటిని దానము చేసినను దోషనివృత్తి.

కేతుగ్రహము : యధావిధిగా పూజించి, వైఢూర్యము ధరించినను, దానము చేసినను, ఉలవలు దానము చేసినను దోషనివృత్తి.

నవగ్రహ మఖపట్టికా

గ్రహములు	వర్ణములు	అధిదేవతలు	స్థానములు	పీఠములు	అగ్ని కుణ్డములు	పుష్పములు	ఓదనములు	సమిధలు	గ్రహ మంత్రము	అధిదేవతా మంత్రములు	దానములు	ప్రత్యామ్నా	ప్రత్యధి దేవతలు	ప్రత్యధిదేవతా మంత్రములు
1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14	15
ఆదిత్యః	రక్తః	ఆవలః	మధ్య	చతురశ్రం	సభ్యము	కరవీరం	శుద్ధోదన	అర్క	అసత్యేన	అగ్నిందూతం	రక్తధేనుః	గోధుమలు	పశుపతి	ఏషామీశే
చంద్రః	సితః	అప్పతిః	ఆగ్నేయ	వృత్తం	ఆహవనీయ	శంఖపుష్పం	పాయస	ఫలాశ	సోమోధేనుగ్ం	ఏతేశతం	శంఖం	బియ్యము	గౌరి	గౌరీమిమాయ
అంగారకః	అతిరిక్తః	గుహః	దక్షిణ	తుట్యా	అన్వాహార్య	ఉత్పలం	గుడోదన	ఖదిర	అగ్నిర్మూర్ధా	సుబ్రహ్మణ్యో	తామ్రం	కందులు	క్షేత్రపతి	క్షేత్రస్యపతినా
బుధః	శ్యామః	హరిః	ఈశాన్య	త్రికోణం	అవసక్థ్య వర్తం	నంద్యా	దధ్యోదన	అపామార్గ	ఉద్బుధ్యస్వ	ఇదంవిష్ణుః	హిరణ్యం	పెసలు	విష్ణుః	విష్ణోరరాటమసి
బృహస్పతిః	పీతః	ఇంద్రః	ఉత్తర	అష్టాశ్రం	అవసక్థ్య	చంపకం	గౌడిక	అశ్వత్థ	బృహస్పతే ప్రణయన్తం	ఇంద్రం	శుక్లంవాసః	శనగలు	బ్రహ్మ జజ్ఞానం	బ్రహ్మ
శుక్రః	సితః	శచీ	పూర్వ	అర్ధచన్ద్రా	ఆహవనీయ	మల్లికా	చిత్రోదన	ఉదుమ్బర	శుక్రంతే	గంధద్వారాం	హయం	అలచందలు	శుక్రః నోవిశ్వతః	ఇంద్ర
శనైశ్చరః	అసితః	ప్రజాపతిః	పశ్చిమ	వజ్రాకారం	గార్హపత్య	గిరికర్ణికా	కృసర	శమీ	శంనోదేవీ	బ్రహ్మజ్ఞానం	కృష్ణంగాం	తిలలు	యమః	ఇమం
రాహుః	కృష్ణః	శేషః	నైరుతి	దండాకారం	అన్వాహార్య	కల్హారం	మాషోదన	దూర్వా నశ్చిత్ర	కయా	శన్నోనిధత్తాం	ఛాగః	మినుములు	నిరృతికాళీ	యత్తేదేవీ
కేతుః	ధూమ్రః	యమః	వాయవ్య	ధ్వజాకారం	గార్హపత్య	తాఫించం	కణౌదన	కుశ కృణ్వన్	కేతుం దాధార	యమో దణ్డః	ఆయస	ఉలవలు	చిత్రగుప్తః	సచిత్రచిత్రం

విశేషములు: **1.** గ్రహములకు జపము చేయవలెను. **2.** జపదశాంశము తర్పణము చేయవలెను. **3.** తర్పణదశాంశము హోమము చేయవలెను. **4.** (త్రిమధునా – క్తాభిస్సమిద్భిర్హోమః) పాలు, పంచదార, తేనె త్రిమధువులు. **5.** కొన్ని శాఖలవారు ప్రత్యధిదేవతలను కూడా పూజించుచున్నారు. **6.** కొందరు కుజస్య–గుహః, రాహోః – కళింగః, ప్రత్యధిదేవతలుగా పూజించుచున్నారు. **7.** అధిదేవతా ప్రత్యధిదేవతలను గ్రహములకు దక్షిణోత్తర పార్శ్వములయందు తదాకృతి పీఠములమీదగాని చతురశ్ర పీఠములమీదగాని పూజించవలెను. **8.** అన్ని గ్రహములయొక్కదానములకు ప్రతినిధి సువర్ణముగాను యుండవచ్చును. **9.** గ్రహములను అధిదేవతలను, ప్రత్యధిదేవతలను, సువర్ణ ప్రతిమలయందుగాని, కూర్చలయందుగాని ఆవాహనము

శ్లో ॥ గ్రహాయత్తానరేంద్రాణా ముచ్ఛ్రయాః పతనానిచ
గ్రహో గావో నరేంద్రాశ్చ బ్రాహ్మణాశ్చ విశేషతః
పూజితాః పూజయన్త్యేవం నిర్దహన్త్యవమానితాః ఇతి.

ఇట్టి ప్రమాణములచే మహారాజుల యొక్క ఔన్నత్యములు, పతనములు నవగ్రహాధీనము లైయున్నవి. నవగ్రహములు మహారాజులు మొదలగువారు తమను పూజించిన వారిని అనుగ్రహించెదరు. అవమానించిన వారిని బాధించెదరు. గాన మానవుల యొక్క లోకయాత్ర నవగ్రహాయత్తమగుటచే సంకటములు సంభవించిన సమయమునందైనను నవగ్రహములను యథావిధిగా మనోవాక్కాయములచే పూజించుట ముఖ్య కర్తవ్యము.

సుముహూర్తములు

దైవజ్ఞులు శుభకార్యములయందు శాస్త్రానుసారముగా తిథి, వార, నక్షత్ర, యోగ, కరణ, శుద్ధులను సమయశుద్ధిని లగ్నశుద్ధిని పంచక రాహిత్యమును తారాబల చంద్రబల సంపదలను లగ్నగుణములను సంపాదించి స్వల్పదోషములను మహా దోషములను తొలగించి శుభ లగ్నమును ఏర్పరచి ఆ లగ్నములో 2 లేక 3 నిమిషముల పరిమితి గల పుష్కర కాలమును సుముహూర్తముగా నిశ్చయించుచున్నారు. ఇదియే సుముహూర్తము.

లగ్నగుణములు

లగ్నమునకు గురు శుక్రాదులలో నొకరు కేంద్రకోణ ఉచ్చస్థాన మిత్ర క్షేత్రములలో నున్న గుణము రవి శని కుజాదులు 3-6-11 స్థానములయందున్నను గుణము. ఇటులనే గుణములను తెలియదగినది. శుభముహూర్తములకు ఏ కేంద్రస్థానములందు పాపగ్రహములుండరాదు. లగ్న సప్తమ స్థానములందు ఎల్లప్పుడూ రాహు కేతువులుండరాదు.

స్వల్ప దోషములు - పరిహారములు

దుశ్శకునములు, దుస్వప్నములు, ఇంద్రధనుస్సు, ధూమకేతువు, దుష్టవస్తుదర్శనము, దుర్వాక్యశ్రవణము గురుశుక్రుల సమసప్తకము యమకంటకం గుళికదోషం ఖచరయోగం శుభగ్రహవేధ శూన్య తిథులు మొదలగునవి. వీనికి పరిహారములు పై చెప్పిన లగ్నగుణములు, 'హన్త్యేనదోషార్బుదం' అనుటచే శుభులు అర్బుద స్వల్పదోషములను 'హన్త్యాశుదోషాయుతం' అనుటచే పాపులు అయుత స్వల్పదోషములను తొలగించుచున్నారు. అవి శాస్త్రములు చెప్పుచున్నవి.

ఏకవింశతి మహాదోషములు

1.	పంచాంగశుద్ధిరాహిత్య దోషం	8.	అష్టమలగ్నదోషము	15.	ఉత్పాతభదోషము
2.	సంక్రాన్తిదోషము	9.	అష్టమ చంద్రదోషము	16.	క్రూరయుగ్భదోషము
3.	పాపిషడ్వర్గదోషము	10.	షడష్టరిప్ఫచంద్రదోషము	17.	అశుభవిద్ధభదోషము
4.	కునవాంశదోషము	11.	సగ్రహ చంద్రదోషము	18.	విషయుగ్లగ్నదోషము
5.	కుజాష్టమదోషము	12.	దుర్ముహూర్తదోషము	19.	లగ్నాన్తదోషము
6.	భృగుషట్కదోషము	13.	ఖర్జూరిస్ధసమాంఘ్రిభదోషము	20.	గండాన్తదోషము
7.	కర్తరీదోషము	14.	గ్రహణభదోషము	21.	వ్యతీపాతవైధృతి మహాదోషము

ఈ దోషముల యొక్క స్వరూపమును శాస్త్రముల వల్ల తెలుసుకొనుట యుక్తముగాన వ్రాయబడలేదు.

లగ్నపుష్కరకాలములు

ఏకవింశో మనుశ్చైవ జినాశ్చమునయః క్రమాత్ । మేషాది మీనపర్యన్తం పుష్కరాంశాః ప్రకీర్తితాః ॥

గోధూళిలగ్నము

సూర్యోదయ లగ్నమునకు సప్తమలగ్నము గోధూళి లగ్నము. ఇది సర్వ శుభకార్యముల యందు శుభప్రదము. ఈ లగ్నము పశ్చిమ దేశీయులచేత కళింగ దేశీయులచేతను ముఖ్యముగా ఉపయోగించబడుచున్నది.

అభిజిల్లగ్నము

సూర్యుడుదయించుచున్న లగ్నమునకు నాల్గవలగ్నము అభిజిల్లగ్నము. ఇది సర్వదోషములను నశింప చేయును. సర్వ దేశముల యందును, సర్వవర్ణముల వారికి ఉపనయనాతిరిక్తములగు సర్వ శుభకర్మల యందును సర్వ కార్యముల యందును

ప్రశస్తమైనది అని మహర్షులు చెప్పుచున్నారు. దైవజ్ఞులు నిశ్చయించెడి సుముహూర్తములకు లగ్నబల సంపదచే స్వల్పదోషములు నశించినను మహాదోషములు తొలగుటను గూర్చి చెప్పుట లేదు. ఈ అభిజిల్లగ్నమును గూర్చి శాస్త్రము "అశేష దోషాపహారం" అని దోష విభేదము లేకనే సర్వదోషములను నశింపచేయును అని చెప్పుచున్నది. గాన దైవజ్ఞ భారము వహించలేనివారు ఈ అభిజిల్లగ్నమును సర్వ కార్యములయందును ఆశ్రయించుట మంచిది. ఈ లగ్నము మన పూర్వులంగీకరించినదే గాన అభిజిల్లగ్నము శుభప్రదం.

శుద్ధి విశేషములు

ప్రవేశే ద్వాదశే శుద్ధిః యుద్ధేచైకాదశే తథా ప్రాశనే దశమేశుద్ధిః నవమేచౌలకర్మణి
ఉపనాయేఽష్టమే శుద్ధిః వివాహే సప్తమే తథా నవవస్త్రేచ షట్శుద్ధిః ప్రయాణేపంచమే తథా
విద్యారంభే చతుశ్శుద్ధిః ఔషధే చ తృతీయకే ద్విశుద్ధిర్నామకరణే లగ్నశుద్ధిస్తు సంగమే.

వివాహ లగ్న విశేషములు : వివాహలగ్నమునకు పై చెప్పిన సప్తమ శుద్ధిలేని యెడల జామిత్ర దోషము కలుగును. అనగా ఆ స్థానమునందు రవి. చంద్ర, కుజ, బుధ, గురు, శుక్రులలో నొక్కరున్న క్రమంగా వైధవ్యమును, సాపత్న్యమును, (సవతిని) మరణమును, పుత్రహానిని, నాశమును, రోగమును, స్త్రీకి కలుగజేయుదురు. శని, రాహు, కేతువులున్న క్రమముగా దంపతులకు మరణము, బంధనం ఆపదలు కలుగచేయుదురు అని కొందరు సమయవేత్తలు చెప్పుచున్నారు. కొందరు శుభగ్రహములున్న దోషము లేదని చెప్పుచున్నారు.

ఉపనయన లగ్న విశేషములు : లగ్నమునకు 1-4-7-10 స్థానముల యందు క్రూరగ్రహములు 1 రవి, 2 కుజుడు, 3 శని, 4 రాహువు, 5 కేతువు ఉండకూడదు. రవి యున్న స్ఫుజిత దోషము వటువును తండ్రిని హరించును. కుజుడున్న కూజితదోషము తల్లిని హరించును. శనియున్న రుధిరదోషము ఉపనీతుని కులమును హరించును. రాహువున్న ఉగ్రదోషము వటువును హరించును. కేతువున్న రంధ్రదోషము తండ్రిని హరించును. గాన ఇట్టి దోషములు లేక లగ్నగుణ సంపద కలిగి మహాదోష శూన్యమగు ముహూర్తమును నిశ్చయించుట దైవజ్ఞుని పూర్ణవిజ్ఞాన సాధ్యము చిరకాల సాధ్యముగా తెలియవలెను.

శాస్త్ర ప్రబోధము

'ఉద్వాహాదిషు చైకవింశతి మహాదోషాన్ విసృజ్యేతరాన్ స్వల్పాన్ దోషగణాన్ గుణాంశ్చగణితాన్ నిశ్చిత్యశాస్త్రాత్స్ఫుటం లగ్నం యత్ర గణాధికం చ సకలైర్గ్రాహ్యం న దోషాధికం బ్రహ్మా వాపరిహర్తుమత్ర సకలాన్ దోషాన్ సమర్థో న హి'.

తా॥ వివాహాది శుభలగ్నముల యందు ఏకవింశతి మహాదోషతి రిక్తములగు స్వల్పదోషములను లగ్న గుణములను శాస్త్రముచే నిర్ణయించి దోషాధిక్యము లేక గుణాధిక్యము గల లగ్నమును గ్రహించవలెను. లగ్నమందు సర్వదోషములు నివృత్తి చేయుటకు సృష్టికర్తయే సమర్థుడు కానేరడు. అందుచే దోషశూన్యమగు లగ్నము మృగ్యమని భావము.

ఉపసంహారము

యావత్స్పందతిలోచనం శుభకరం తత్కోటిభాగో భవేత్ తల్లగ్నేశుభకాల ఏవ సతతం బ్రహ్మోనజానాతితం ।
అన్యేకింపునరేవ కర్తురథ తత్కాలశ్శుభోవాఽ శుభః పూర్వాదృష్టవశాద్భవేత్సమయవిత్తత్సాక్షిమాత్రం సదా ॥

తా॥ కనురెప్పపాటు కాలములో కోట్యంశ కాలము లగ్నములో శుభకాలము. అది చిత్ర విచిత్ర నిర్మాణ చతురుండగు విధాతకు గూడా తెలియ సాధ్యముకాదు. అట్టి సూక్ష్మ కాలమును మానవుడెట్లు తెలియగలడు. జన్మాంతరీయాదృష్టము వలననే అతి సూక్ష్మమగు శుభకాలము సంప్రాప్తమగును. అది దైవాధీనము. దైవజ్ఞుడు లగ్నమునకు సాక్షిమాత్రుడే కాని లగ్న ప్రదాత కానేరడు. అందువలన అఖిల చరాచర సృష్టి కర్తయు ఆశ్రిత వాత్సల్యైకజలధియునై శేషపర్వతమున వేంచేసి యున్న శ్రీ శ్రీనివాస పరదైవము యొక్క అనుగ్రహము మీద నాధారపడియున్న ఆ సుముహూర్త కాలమును పొందుటకు మానవుడు ఆ మహాప్రభువు యొక్క అనుగ్రహమునకు ఎదురు చూచుటయే ముఖ్యకర్తవ్యమని సమయవేత్తలు వక్కాణించుచున్నారు.



హై మోర్ధ్వపుండ్రమజహన్మకుటం సునాసం మన్దస్మితం మకరకుణ్డలచారుగణ్డమ్ ।
బిమ్బాధరం బహులదీర్ఘ కృపాకటాక్షం శ్రీ వేఙ్కటేశ మజమాత్మనిభావయేఽహమ్ ॥

శ్రీలక్ష్మి వేంకటేశార్పణమస్తు!



కీ.శే. పణ్డిత వేదాన్తం జగన్నాథాచార్య,
తిరుమల తిరుపతి దేవస్థాన పూర్వ ఆస్థాన విద్వాన్